Vol. V

No. 2

27th March, 1974
(Thursday,
6th Chaitra, 1896, S. E

# THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

CONTENTS

| | | PAGES |
|---|---|---|
| Oral Answers to Questions. | . | 71 |
| Message from the Council. | .. | 106 |
| Announcement. | | |
| re: Time for receipt of Amendments to the A. P. Payment of Salaries and Removal of Disqualifications (Second Amendment) Bill, 1974 and other Bills. | .. | 107 |
| Business of the House. | .. | 107 |
| Calling Attention to Matters of Urgent Public Importance | | |
| re: Supply of full quota of water for crops under T.B.P L L.C. by the Govt. of Karnataka at Andhra Pradesh border. | .. | 108 |
| re: Water supply in the K.C. Canal beyond 15 8 1974. | .. | 109 |
| re. Abolition of the system of Honorary Medical Officers in Government Hospitals. | | 110 |
| re: Non-implementation of the decisions of the Tripartite meeting held by the Chief Minister on 6-2-1974 in respect of tobacco | .. | 111 |
| re Opening of English medium sections in Degree Colleges | . | 115 |
| Papers laid on the Table | | |
| Amendments to the A.P. Minor Forest Produce (Regulation of Trade in Abnus Leaves) Rules, 1970. | .. | 118 |

[Contd. on 3rd Cover.

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH
AT THE GOVERNMENT CENTRAL PRESS HYDERABAD.
1975

# THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

## Principal Officers

**Speaker:** Sri P. Ranga Reddy

**Deputy Speaker:** Sri Syed Rahmat Ali

**Panel of Chairmen**

1. Sri Kaza Ramanadham
2. Sri Baddam Yellareddy
3. Smt. D. Indira
4. Sri M. Yellappa

**Secretary:** Sri A. Shanker Reddy, B.A.,LL.B.,

**Assistant Secretary:** Sri E. Sadasiva Reddy

**Chief Reporter:** Sri K. Kutumba Rao

Amendments to the A. P. Forest Produce Transit Rules, 1970. .. 118

Seventh Annual Report of A.P. Vigilance Commission for 1971-72. .. 118

Notification issued under Sub-section (2) of Section 60-A. of the A .P. Revenue Recovery Act, 1864. . 118

Amendment to the A.P. Housing Board (Appointment and Payment of Fees to the Counsel) Rules, 1968. .. 119

Papers placed on the Table :

Statement on the No. of Fair Price Shops and allotment of Rice, in pursuance of assurance given on 20-3-1974 in reply to L.A.Q. No. 3265. .. 119

Report of the Review Committee for the three A. P. State Acadamies. .. 119

Matter under Rule 341 :

re : Bus Accident on Tirumalai Ghat Road on 26-3-1974 .. 119

Government Bills :

The A.P. General Sales Tax (Third Amendment) Bill, 1974. (Introduced) .. 120

The A. P. Appropriation (No. 2) Bill, 1974. (Passed) .. 121

The A.P. Appropriation (No. 3) Bill, 1974. (Passed) . 121

Appendix. ... 173

THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

Twentieth day of the Third Session of the
Andhra Pradesh Legislative Assembly

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Wednesday, the 27th March, 1974

The House met at Half Past Eight of the Clock.

( Mr. Speaker in the Chair )

## ORAL ANSWERS TO QUESTIONS

### CHILD LIFTERS

540—

* 3217 Q.—Smt. J. Eshwari Bai (Yellareddy) :—Will hon. the Chief Minister be pleased to state: 8.30 a. m.

(a) whether the attention of the Government has been drawn to a story published in the PLEDGE Weekly of December, 8, 1973 about this operation of a gang of child-lifters; and

(b) if so, whether any action has been initiated by the city police authorities to trace those who are responsible for these crimes?

The Chief Minister (Sri J. Vengal Rao):—(a) Yes.

(b) Enquiries revealed that the allegations in the News item are false.

(ఎ) అవునండి.

(బి) ఎంక్వయిరీ చేస్తే ప్రకటించిన ఆ న్యూస్ ఐటమ్ సరైనది కాదని ఋజువు అయింది.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అది నిజంకాదని ఎట్లా అంటారు ? ఇది పేపర్లో వచ్చింది. ఒక పిల్లవాడిని పట్టుకొని పోయారు. ఖమ్మమునకో ఎక్కడికో తీసుకొని పోయారు. ఒక ఇంటిలో పెట్టారు. అక్కడ చాలామంది పిల్లలు ఉన్నారు. ఈ పిల్లవానికి 7, 8 సంవత్సరాలు ఉంటాయి.

మిస్టర్ స్పీకర్ :—ఎంక్వయిరీ చేసిన తరువాత లేదని అంటున్నారు కదా.

An asterisk before the name indicates correction by the Member.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—పేపర్సులో వచ్చినప్పుడు పోలీసువారు ఎందుకు కాన్ట్రడిక్టు చేయలేదు ?

శ్రీ జె. వెంగళరావు :—అధ్యక్షా, కొన్ని పేపర్లలో పడిన వార్తలను కాన్ట్రడిక్టు చేయడం మొదలుపెడితే రోజూ అది పెద్ద పని అయిపోతుంది. కాని పనిపాట లేకుండా వ్రాసే పత్రికలు ఉన్నాయి. కాన్ట్రడిక్షను ఎవరు చేస్తూ ఉంటారు. ఈ పర్టిక్యులర్ కేసులో పోలీసు ఎంక్వయిరీ చేసింది. ఆ కుర్రవాడు వాళ్ళ క్లాస్‌మేట్ ఇంటికి వెళ్ళాడు. తరువాత వాళ్ళ తండ్రి దగ్గరకు వచ్చాడు, పేపర్లో వచ్చింది తప్పు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—పట్టుకొని వెళ్ళింది నిజమా ?

శ్రీ జె. వెంగళరావు :—క్లాస్‌మేట్ ఇంటికి వెళ్ళి తెల్లవారిన తరువాత తండ్రి దగ్గరకు వచ్చాడు.

## FAKE RUPEES NOTES

541—

* 3450 (R) Q.—Sri C.V.K. Rao (Kakinada):—Will hon. the Chief Minister be pleased to state :

(a) whether it is a fact that three persons were arrested in Nellore on 2nd January while exchanging fake 5 rupee notes worth about Rs. 1.5 lakhs for genuine notes; and

(b) if so, what action has been taken against them?

Sri J. Vengal Rao :—(a) No, Sir; but 3 persons were arrested at Nellore on 26-10-1973.

(b) The accused were arrested and released on bail. The case is under investigation.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులరెడ్డి :—అరెస్టు చేయబడినటువంటి వ్యక్తుల పేర్లు ఏమిటి ? ఎందుకు అరెస్టు చేసారు ? వారిమీద ఛార్జిషీటు పెట్టారా ?

శ్రీ జె. వెంగళరావు :—శ్రీ తోట రాధాకృష్ణమూర్తి, నెల్లూరు, వేరిమెట్టి సుబ్బయ్య, లక్ష్మీపురం, నెల్లూరు, చక్రపాణి, నెల్లూరు—ఈ ముగ్గురు అరెస్టు చేయబడిన వ్యక్తులు. వీళ్ళు 5 రు.ల నోట్లు ప్రింటు చేసారు. 1,49,415 నోట్లు దొరికాయి. దానిలో ఇంకా 10, 12 మందికి సంబంధం ఉందని ఎంక్వయిరీలో ఋజువు అయింది. అది ఇన్‌వెస్టిగేషనులో ఉంది. కనుక వారి పేర్లు చెప్పడం మంచిది కాదు.

శ్రీ కె. రంగదాసు :—ఈ దొంగ నోట్ల వ్యవహారంలో కొంత మంది జిల్లా పరిషత్తు చైర్మనులు కూడా ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. అది ఎంతవరకు నిజం ?

శ్రీ జె. వెంగళరావు :—వారి పేర్లు శ్రీ రంగదాసుగారు చెబితే ఎంక్వయిరీ చేయిస్తాము.

శ్రీ బి. వెంకటరెడ్డి (నంద్యాల) :—విజయవాడలో దొంగనోట్ల ముఠా ఒకటి ఎన్నో సంవత్సరాల నుంచి పని చేస్తున్నది. ఎంతో మందిని మోసం చేస్తున్నారు. ఆ విషయం ప్రభుత్వానికి తెలుసా ?

శ్రీ జె. వెంగళరావు :—ప్రభుత్వానికి తెలుసు. వారి మీద 2, 3 కేసులు పెట్టడం జరిగింది. కొంతమంది డబ్బు అక్రమంగా సంపాదించాలనే ఆశతో వాళ్ళ ట్రాప్‌లో పడుతున్నారు.

శ్రీ డి. వెంకటేశం :—గుంటూరులో కాని, నెల్లూరులో కాని, విజయవాడలో కాని ఇటువంటి కేసులు పట్టుకున్నట్లు పేపర్లలో వచ్చాయి. ఇప్పటికి రాష్ట్రంలో ఎన్ని కేసులు పట్టుకున్నారు ? దానిపైన దర్యాప్తు ఎంతవరకు జరిగింది ? దానిపైన ప్రభుత్వం వారు తీసుకున్నటువంటి చర్యలు ఏమిటి ?

శ్రీ జె. వెంగళరావు :—వేరే ప్రశ్న పంపించండి, చెబుతాను.

శ్రీ ఎ. శ్రీరాములు (ఏలూరు) .— ఇది 1973 లో జరిగిన విషయం దాదాపు 10 మాసాలు అయినది. ఇన్వెస్టిగేషను ఇంత ఆలస్యం అయితే చివరకు ఎవిడెన్సుకూడా దొరకని పరిస్థితి వుంటుంది. కాబట్టి ఇన్వెస్టిగేషను ఎప్పటికి పూర్తి అవుతుంది ? ఛార్జిషీటు ఫైలు చేయడానికి ఎంతకాలం అవసరం ?

శ్రీ జె. వెంగళరావు :—ఇది 26-10-73 న జరిగింది. తొందరలో చేయడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ ఎస్. వెంకటరత్నం (గుంటూరు) :—ఇటీవల గుంటూరులో ఒక గాంగ్‌ను అరెస్టు చేయడం జరిగింది. అందులో లీడర్ ఒక స్త్రీ. ఆ స్త్రీని ఇన్వెస్టిగేషనుకు తీసుకొని పోతూవుంటే ఒక లారీ క్రిందపడి చనిపోయిందని పేపర్లలో చదివాము. ఈ రాకెట్టు వెనుక చాలామంది పెద్దపెద్ద వాళ్లు ఉన్నారు. ఆ విషయం దర్యాప్తు చేయిస్తున్నారా ?

శ్రీ జె. వెంగళరావు :—నేను ఇక్కడో, కౌన్సిలులోనో ఆన్సరు చేసినట్లు గుర్తు. ఆమె ట్యుటోరియల్ కాలేజి టీచరు. ఆమె బి.ఎ., బి.ఇడి. ఆమె ఇల్లు చెక్ చేస్తే కొన్ని నోట్సు దొరికాయి. ఆమెను హాస్పిటల్ నుంచి సబ్ జైలుకు రిమాండుకు తీసుకొని వెడుతూ వుంటే ఆమె దూకి లారీ క్రిందపడి చనిపోయింది. ఆ కేసు ఇన్వెస్టిగేషనులో వుంది. కరక్టు ఇన్‌ఫర్మేషను ఇప్పుడు నా దగ్గరలేదు.

శ్రీ వి. శ్రీకృష్ణ (మంగళగిరి) :—ఇది సస్పిషియస్ డెత్ అని అనుమానం వుంది. ఇన్వెస్టిగేషనులో బయటపడుతుందని వీళ్ళే ఆ పని చేశారనే అనుమానం వుంది. ఈ కేసులలో ఇంటర్ స్టేట్ రాకెటీర్సు వున్నారు. వీళ్లు పెద్దపెద్ద భవనాలు ఆఫీసులుగా పెట్టి మినిస్టర్సులాగ ఫంక్షను చేస్తూవుంటారు. అవి ఓపెన్‌గా జరుగుతూ వుంటాయి. అందుచేత ఒక స్పెషల్ సెల్ వేసి ఇన్వెస్టిగేషను చేయించి వాళ్లను అక్కడనుంచి లేపే ప్రయత్నం చేస్తారా ?

శ్రీ జె. వెంగళరావు :—ఇదివరకు ఎంక్వయిరీ చేసాము. దీనికి కేంద్రం గుంటూరులో వుంది. నేను హోం మినిస్టరుగా వున్నప్పుడు చేయడం జరిగింది. నెల్లూరు, విజయవాడ మధ్య వీరు ఆపరేట్ చేస్తున్నారు.

శ్రీ వి. శ్రీకృష్ణ :—వాళ్లు డి. ఎస్. పి ని ట్రాన్స్‌ఫర్ చేయిస్తున్నారు. వారికి అంత శక్తి ఉంది.

శ్రీ జె. వెంగళరావు :—అది ఇదివరకటి వ్యవహారం. ఇప్పుడు అది ఏమీ కుదరదు.

شری سلطان صلاح الدین اویسی - یہ ایک سیریس مسئلہ ہے - یہ ایک نیشنل انٹرسٹ کا مسئلہ ہے۔ یہ معلوم ہوا ہے کہ ایک ضلع پریشد کے چیرمن پر کیس چل رہا ہے۔ وہ اسمیں انوالو ہیں۔ چاہوں گا کہ ایسے لوگوں کے نام بتلائے جائیں یہ کس ضلع ~~پریشد~~ کے چیرمن ہیں -

శ్రీ జె. వెంగళరావు :—నాకు తెలియదని చెప్పాను. జిల్లా పరిషత్తు చైర్మన్ అని నాకు తెలియదు. వారిమీద కేసు ఏమీ నడవడం లేదు.

شری سلطان صلاح الدین اویسی - اگر آپ نہیں بتلائے تو کیا محبوب نگر کا ایسا کوئی قصہ ہے -

శ్రీ జె. వెంగళరావు :—అది నిజం కాదు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—ముఖ్యంగా ఇవి ఆంధ్ర సైడులో అవుతున్నాయి. ఈ దొంగనోట్లు ఎట్లా వుంటాయో ఆ శాంపిల్సు మాకు చూపిస్తే బాగుంటుంది. నెల్లూరులో ముగ్గురిని అరెస్టు చేసామని అన్నారు ఇప్పుడు ఆ ముగ్గురు జైలులో వున్నారా ? వీళ్లపైన సీరియస్‌గా యాక్షను తీసుకోవాలి

8-40 a.m.

శ్రీ జె. వెంగళ రావు:— సీరియస్ యాక్షన్ తప్పకుండా తీసుకొంటాము. ఇందులో సందేహాము ఎందుకు. ఇప్పుడు ముగ్గిరిని అరెస్టు చేశాము కోర్టులో వాళ్లకు బెయిల్ ఇవ్వడం జరిగింది. కనుక ఎవరి మీదనో వేగ్‌గా ఛార్జ్ చేయకూడదు. ఎక్కడైనా స్పెసిఫిక్ ఇన్‌స్టెన్సు ఉంటే చెప్పండి. తప్పకుండా యాక్షను తీసుకొంటాము.

శ్రీ వంకా సత్యనారాయణ:—(పెనుగొండ) ఇప్పుడు రెండు రకాల చీటింగు చేస్తున్నారు. ఒకటేమో. కౌంటర్ ఫీట్ డిపార్టుమెంటు. ఇంకొకటి చీటింగు డిపార్టుమెంటు. స్టేట్ మొత్తం మీద ఈ చీటింగు డిపార్టుమెంట్సులో లోకల్ పోలీసు కూడ ఇన్‌వాల్వ్ అయిఉన్నారు. దీనివల్ల స్టేట్ ఇన్‌కం దెబ్బ తింటుంది. కనుక దీనిని అరికట్టాలంటే స్పెషల్ బ్రాంచి సెల్ ఒకటి చేయడానికి ప్రభుత్వము ఎందుకు ప్రయత్నించకూడదు?

శ్రీ జె. వెంగళ రావు:— మన దగ్గర స్పెషల్ సి.ఐ.డి. ఉన్నది. ఈ కేసులను క్రయిం బ్రాంచివాళ్లకు ఎంట్రస్ట్ చేశాము. ఇదివరకు గుంటూరులో అప్లై చేశాము.

శ్రీ కురుపూడి ప్రభాకర రావు (అమలాపురం) :— మా అమలాపురములో చీటింగు ఎక్కువగా జరుగుతున్నది. అక్కడ దొర అని ఒక నాయకుడు ఉన్నాడు. వాడిని లోకల్ పోలీసు పట్టుకోలేకపోతున్నారు వాడిని ట్రాప్ చేయాలంటే ఇక్కడ నుంచి ఒక టీమును పంపిస్తే తప్ప ఈ న్యూసెన్సు తప్పదు. అనేక కుటుంబాలు నాశనం అయిపోతున్నాయి. ఇటువంటివాటి మీద సీరియస్ యాక్షన్ తీసుకొంటే తప్ప, ఇటువంటివాళ్లను అరికట్టడం చాలా కష్టము.

శ్రీ జె. వెంగళ రావు:— అది సి.బి.ఐ. వారికే ఎంట్రస్టు చేసి వాళ్లతోనే వర్కు చేయిస్తాము.

శ్రీ. డి. వెంకటేశం:— వెంకటరత్నంగారు లేవదీసిన ప్రశ్నలో ఒక లేడీ గాంగ్ లీడర్ ఉన్నది, ఆమెను ఇన్వెస్టిగేషన్‌కు తీసుకునివెళ్లేటప్పుడు, లారీ క్రింద పడిపోయింది అంటే, ఇన్వెస్టిగేషన్‌కు తీసుకువెళ్లేటప్పుడు ఎస్కార్టు ఉన్నదా లేదా, ఉంటే లారీ క్రింద ఎట్లా పడుతుంది. The Chief Minister said, it is under investigation. How was that lady able to fall under a lorry?.

శ్రీ జె. వెంగళ రావు:— వెంకటరత్నంగారు అడిగినదానికి నేను ఇదివరకే ఇంకొక చోట అన్సర్ చేశాను. ఇప్పుడు ఈ ప్రశ్నకు దానికి సంబంధములేదు.

శ్రీమతి జె. ఈశ్వరీ బాయి:— ఆ జిల్లా పరిషత్తు వారి పేరు తెలియదంటే నన్ను చెప్పమంటారా? మీకు ఎట్లా తెలియదో నాకు ఆశ్చర్యంగా ఉన్నది. వారు ఖాదీ బోర్డు చెయిర్మెన్ చేసినటువంటి కె.కె. రెడ్డిగారు.

శ్రీ జె. వెంగళ రావు:— ఎప్పుడు వచ్చింది ఆయన పేరు. మీరు వేగ్‌గా చెప్పితే ఎట్లా? ఇదివరకు ఎక్కడా రాలేదు. స్పెసిఫిక్‌గా ఒక కేసు తీసుకురాండి, యాక్షన్ తీసుకొంటాము ఇష్టము వచ్చినట్లు మాట్లాడితే ఏమి లాభము.

శ్రీ సి. వి. కె. రావు :—ముగ్గురిని అరెస్టు చేశామంటున్నారు అక్టోబరులో. అప్పటినుంచి ఇప్పటివరకు దీనిపైన ఏమి ఇన్వెస్టిగేషన్ అవుతున్నది? అసలు మన ప్రభుత్వము సాగేంతవరకు దీని ఇన్వెస్టిగేషన్ కూడ సాగుతుందా?

Mr. Speaker :—All these questions were answered, when you were not here.

Sri C. V. K. Rao :—Because the hostel is in a very peculiar situation I could not be in time. I was rushing. I will never be late. Anyway. I would like to ask when will the Government be in a position to complete the investigation?

శ్రీ జె. వెంగళరావు :—ఇందాకా ఇది అన్సర్ చేశాను. సి.వి.కె రావుగారు లేరు అప్పుడు. దీంట్లో ముగ్గురిని అరెస్టు చేశాము. కోర్టు వాళ్ళకు బెయిల్ ఇచ్చింది. మిగతా 13 మంది మీద ఇన్‌ఫర్మేషన్ వచ్చింది, ఎన్‌క్వయిరీ జరుగుతున్నది. చాలా త్వరగా ఇన్వెస్టిగేషన్ పూర్తిచేసి ఛార్జి షీట్సు ఫైల్ చేస్తాము.

శ్రీ సి వి. కె. రావు :—త్వరగా అంటే అది సరియైన సమాధానము కాదండి.

## SOCIAL BOYCOT OF MUSLIMS IN MUNUGODU VILLAGE

542—

* 8454-(K) Q.—Sri Sultan Salahuddin Owaisi (Yakutpura):— Will hon. the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that the Muslim Community of Munugodu village of Guntur District are subjected to a social boycot;

(b) if so, the reasons therefor;

(c) the steps taken by the State Government to end this social boycot of a whole community;

(d) whether it is also fact that a communal propaganda has been launched in the surrounding areas of Munugodu village against the question of the use of Muslims graveyard in the village; and

(e) if so, steps taken by the Government to prevent such grave threat to public order?

Sri J. Vengal Rao;—(a) No Sir.

(b) & (c) Does not arise.

(d) No Sir.

(e) Does not arise.

شری سلطان صلاح الدین اویسی - کیا یہ صحیح ہے کہ وہاں ایسے واقعات ہورہے ہیں اور یہ پیپرس میں آرہے ہیں ۔

శ్రీ జె. వెంగళరావు :—ఇప్పుడు గుంటూరు జిల్లాలో మునుగోడులో జరిగినదాన్ని గురించి ఇన్‌ఫర్మేషన్ కలెక్టరును అడిగితే ఇక్కడ ఏమీ జరగలేదని తెలియజేశారు.

శ్రీమతి ఫాతిమునిసా బేగం (పెద్దకూరపాడు) :—నా నియోజకవర్గములో ఉన్నది. అక్కడ ఎక్కువ సంఖ్య ముస్లిమ్సు ఉన్నారు. ఆ గ్రామంలో సర్‌పంచ్ మాజీ ఎం. ఎల్. ఏ. గారి అన్నగారు. వారు అక్కడ సోషియల్ బాయ్‌కాట్‌కు కారకులు. అక్కడ కొన్ని నెలల క్రిందట సోషియల్ బాయ్‌కాట్ జరిగిన మాట వాస్తవము. అది వివరంగా చెప్పాలంటే అక్కడ ఎవరినీ స్త్రీలను పోనివ్వలేదు, నీళ్లు తీసుకోకుండా చేశారు, వారి నిత్యావసరాలు ఏవి అమ్మనివ్వలేదు. దాన్ని గురించి ప్రజలు రెప్రజెంట్ చేసుకొంటే, ఎస్. పి. గారికి చెప్పడం జరిగింది. వారు స్వయముగా అక్కడికి వెళ్ళి విచారణచేసి అక్కడ సోషియల్ బాయ్‌కాట్ జరిగిందని పోలీసు రిపోర్టు యిచ్చారు. అప్పుడు తామస్‌గారు అన్నారు అక్కడ. వారు స్వయముగా వారము రోజులు అక్కడ ఉండి దానిని కంట్రోలు చేసి లా అండ్ ఆర్డర్ మెయిన్‌టెయిన్ చేశారు. దీనికి కారణము ఆ సర్‌పంచ్‌గారు. ఒక బరియల్ గ్రౌండ్‌లోనుంచి ఒక రోడ్డు తీశారు. ఆ రోడ్డు వేయడానికి బరియల్ గ్రౌండ్‌లో నుంచి గుంతలు తీసి ఆ మట్టిని రోడ్డుకు వేశారు. అప్పుడు ఆ ముస్లిమ్సు దానికి అబ్జెక్టు చేస్తే, అది సర్‌పంచ్‌గారు పట్టించుకోలేదు. అప్పుడు వారు తాశిల్దారుకు పిటీషన్ పెడితే దానిమీద వారు అక్కడ ఫెన్సింగు వేసుకొమ్మని ఆర్డరు వేసినారు. కలెక్టరుగారు దానికి స్టే యిచ్చారు. ఆ మాజీ ఎం. ఎల్. ఏ. గారు దీన్ని గురించి కలెక్టరుతో సంప్రదించి నేను వెళ్ళి కాంప్రమైజ్ చేశానని చెప్పి కలెక్టరుద్వారా ఆర్డరు ఇప్పించారు. ఇప్పుడు ఆ ఫెన్సింగు లేదు. ముస్లిమ్సు కేసు పెట్టారు. ఇప్పుడు కేసు నడుస్తున్నది. నేను ముఖ్యమంత్రిగారికి మనవిచేసేది కలెక్టరుకు ఇన్‌స్ట్రక్షన్సు ఇచ్చి కలెక్టరుగారు అక్కడికి వెళ్ళి ఆ స్థలాన్ని పరిశీలించి పరిస్థితులను స్వయముగా కనుగొని ఫెన్సింగుకు ఆర్డరు యివ్వాలని నేను మీద్వారా వారిని కోరుతున్నాను.

శ్రీ జె. వెంగళరావు :—గౌరవసభ్యులు చెప్పింది దృష్టిలో పెట్టుకొని కలెక్టరు స్వయంగా అక్కడికి వెళ్ళి వారికేమీ ఇబ్బంది లేకుండా చేయవలసిందిగా వెంటనే ఇన్‌స్ట్రక్షన్సు పంపిస్తాను.

శ్రీ వి శ్రీకృష్ణ :—ఇది సీరియస్‌గా తీసుకోవాలి. ఒక ప్రశ్న పంపిస్తే, ఇక్కడ సమాధానము చెప్పేటప్పుడు సరైన ఇన్‌ఫర్మేషన్ లేకుండా ఏమిలేదంటే ఎట్లా? ఇంత ఇన్‌ఫర్మేషన్ మెంబరు ఇస్తున్నప్పుడు, దీనికి స్పెషల్ ఎన్‌క్వాయిరీ చేయించి, ఇట్లాంటి రిప్లయి వారు ఏ విధంగా పంపించారని అడగవలసియున్నది.

శ్రీ జె. వెంగళరావు :—సోషియల్ బాయికాట్ లేదని వ్రాశారు. కాని నేను కలెక్టరుగారిని స్వయముగా అక్కడికి వెళ్ళి ఎన్‌క్వయిరీ చేయమని చెప్పుతాను.

శ్రీ వంకా సత్యనారాయణ :—సోషియల్ బాయికాట్ ఉన్నదా లేదా అంటే యస్ ఆర్ నో అని ఆన్సర్ ఇస్తే ఎట్లా?

شری سلطان صلاح الدین اویسی - ہیپرس میں آیا ہے۔ وہاں کے لوگ خود بول رہے ہیں۔ متعلقہ رکن اسمبلی فاطمہ النسا بیگم صاحبہ بھی کہہ رہی ہیں کہ وہاں قبرستان کا حصار توڑ دیا گیا اور وہاں کام کرنے کیلئے کوئی جا نہ سکا۔ یہ سوشیل بائیکاٹ وہاں ہوا - وہاں کے رکن خود اس بات کی تصدیق کرینگے - یہ بات بہت بری ہے۔ ایسا نہ ہوناچاہئے۔ ایسا بائیکاٹ چلتارہے تو بڑی مشکل ہوگی - 8–50 a.m.

శ్రీ జె. వెంగళరావు: —నేను మనవిచేశానుకదా. కలెక్టర్‌ను స్వయంగా అక్కడకు వెళ్లి చూసి అక్కడ ఇబ్బంది లేకుండా చేయమని నేను ఆర్డర్ పంపిస్తాను.

శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ (భువనగిరి) :—అధ్యక్షా, సోషల్‌బాయికాట్ చేసినారా అని ప్రశ్న స్పష్టంగా ఉంది. లేదని మీకు తప్పు రిపోర్టు ఇచ్చినట్లు స్పష్ట మవుతున్నది. ఆ ప్రాంతానికి సంబంధించిన గౌరవ సభ్యురాలు వివరాలు స్పష్టం చేసి నపుడు యీ తప్పు రిపోర్టు ఎందుకు యివ్వబడిందో ఆ తప్పు రిపోర్టు ఇచ్చినవారి చేతగాక, వేరే వారిచేత ఎంక్వయిరీ చేయిస్తారా? ఆఫీసర్సు అసెంబ్లీ మెంబర్సు ఇచ్చిన ప్రశ్నలకు సరైన సమాధానాలు ఇన్‌ఫర్మేషన్ ఇవ్వటంలేదని, ఆఫీసర్సు చెప్పినదే మంత్రులు పాటపాడతారనే ఉద్దేశ్యం పెరుగుతుంది ప్రభుత్వ గౌరవం దెబ్బతింటుంది. ఈ సభయొక్క, మెంబర్సుయొక్క, ప్రభుత్వంయొక్క గౌరవం కాపాడవలసిన బాధ్యత ఉందికాబట్టి తప్పు ఇన్‌ఫర్మేషన్ ఇచ్చిన విషయం ప్రత్యేకంగా ఎంక్వయిరీ చేయిస్తారా?

శ్రీ జె. వెంగళరావు :—అధ్యక్షా, సోషల్‌బాయికాట్ ఉన్నదా అంటే లేదని చెప్పారు. అది సరిగా ఎంక్వయిరీ చేయించి, బరియల్ గ్రౌండ్ విషయం మీద కూడ రిపోర్టు తెప్పించి ఎంక్వయిరీ చేయిస్తానని చెప్పానుకాదా.

شری سلطان صلاح الدین اویسی - اس سوال میں دو چیزیں ہیں ایک تو یہ کہ خود چیف منسٹر کو کلکٹر نے غلط انفارمیشن دیا جسے آپ نے هاوز میں کہا - دوسرے میں یہ چاهتا ہوں کہ جب ایسی کارروائی کرتے ہیں تو متعلقہ عہدہ دار کو سسپنڈ کرکے تحقیقات کی جائے۔ اگر کسی کلکٹر کو وہاں برقرار رکھیں تو هاوز کو

غلط انفارمیشن ملتا ہے۔ اسکو سسپنڈ کر کے پوری تحقیقات کریں ورنہ ایسا انفارمیشن ملے تو ہمارا تحفظ بڑا مشکل ہے۔

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అధ్యక్షా, ఇది హౌవుస్‌ను ఒక విధంగా ఇన్‌సల్ట్ చేసినట్లు అవుతుంది. ముఖ్యమంత్రిగారికి జవాబు పంపించేటపుడు కలెక్టర్ నిజానిజాలు చెప్పవలసిఉంటుంది. వారు ఎవరో మంత్రికాదు. వారు మన రాష్ట్రానికి ముఖ్యమంత్రి. ఈ ప్రశ్నలో ఒక్క బాయికాట్ గురించే కాదు అడిగింది. ఇందులో 'Whether it is a fact that the Muslim Community of Munugodu village of Guntur district is subjected to a social boycot if so the reason therefor; (c) the steps taken by the State Government to end this social boycot: అని అడిగారు. కలెక్టర్ సోషల్ బాయికాట్ జరగలేదని చెప్పటం చాలా ప్రమాదకరము. దీనిపైన మీరు ఎటువంటి యాక్షన్ తీసుకొంటారు? మీరు సోషల్ బాయికాట్ జరగలేదని చెప్పారు. ఆ నియోజకవర్గానికి సంబంధించిన గౌరవ, సభ్యులు ఆ విషయాలన్నీ చెబుతూ షల్ బాయికాట్ జరిగిందని చెప్పారు. ఆ తప్పు సమాచారం ఇచ్చిన ఆ కలెక్టర్‌ను సస్పెండ్ చేస్తారా?

* శ్రీ జె. వెంగళరావు:— అవసరం లేదు మాట్లాడితే కలెక్టర్‌ను సస్పెండ్ చేయటం జరగదు. చుట్టుప్రక్కల గ్రామాలలో కమ్యూనల్ ప్రోపగాండ జరిగిందని వారు కూడ చెప్పలేదు, షల్ బాయికాట్ చేశారా అంటే లేదు అన్నారు. బరియల్ గ్రౌండ్ విషయం చూస్తాము. నోటి మాటతో కలెక్టర్‌ను సస్పెండ్ చేయటం జరగదు.

శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ :—ముఖ్యమంత్రిగారు సోషల్ బాయికాట్ లేదని చెప్పినారని అన్నారు. ఆ ప్రాంత గౌరవసభ్యులు సోషల్ బాయికాట్ జరిగిందని, తాము స్వయంగా ఎంక్వయిరీ చేసిందని తెలిపినారు. ఆఫీసర్స్ తప్పు ఇన్‌ఫర్మేషన్ ఇచ్చినారు. సోషల్ బాయికాట్ లేదని చెప్పటం తప్పు. తప్పు ఇన్‌ఫర్మేషన్ యీ హౌవుస్‌లో ఇచ్చినపుడు యీ హౌవుస్ యొక్క రైట్‌ను అధ్యక్షా, మీరు రక్షించాలి.

Government must take action against the wrong information furnished. Inspite of the personal information given by the Hon'ble Member, if it is not going to be enquired into, it would not be good. I request the Hon'ble Speaker to rescue the House and safeguard the interests.

శ్రీ జె. వెంగళరావు :—అధ్యక్షా, ఇది తరో ఎంక్వయిరీ చేసి చెబుతాను అన్నానుకదా.

شری سلطان صلاح الدین اویسی ۔ آپ انکوائری ضرور کروائیے لیکن اسی کلکٹر کے ذریعہ انکوائری کروائیں تو کیسے ہوگا ۔ وہ تو وہاں جاکر ایک رپورٹ دے چکے ہیں ۔ انصاف کا تقاضہ یہ ہے کہ ایک عدالت سے دوسری اعلی عدالت کو جاتے ہیں ۔ پھر یہ کلکٹر خود اپنے خلاف رپورٹ کیسے دیگا ۔ یہ رپورٹ دے چکے جس پر آپ نے ہاوز میں انفرمیشن دیا ۔ یہ ایک اڈمنسٹریشن کا معاملہ ہے۔ آپ اسکو سسپنڈ کر کے دوسرے اعلی عہدہ دار سے تحقیقات کروائیں یا ہاوز

کمیٹی بنا کر تحقیقات کیجائے جو اسمبلی میں رپورٹ پیش کرے کیونکہ یہ مائناریٹی کے تحفظ کا معاملہ ہے -

Mr, Speaker :—Let the Chief Minister look into these affairs,

శ్రీ వి. శ్రీకృష్ణ :—దీని సీరియస్‌నెస్ ముఖ్యమంత్రిగారు గుర్తించటంలేదు. సాధారణంగా ఇటువంటి సోషల్‌బాయికాట్స్ జరిగినపుడు ఆఫీసర్స్ పబ్లిక్‌లో సప్రెస్ చేయటానికి ప్రయత్నించేవారు. ఇపుడు యీ హావుస్‌లో సప్రెస్ పద్ధతి ఇది. దీనిని ముఖ్యమంత్రిగారు సీరియస్‌గా తీసుకొని వెంటనే ఎంక్వయిరీ చేయించి ఫేక్ట్సు యీ హావుస్ ముందు పెట్టటానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ జె. వెంగళరావు :—దానికి అభ్యంతరం లేదు. మీ అంత సీరియస్‌గా నేను ఆలోచిస్తాను. నిజానికి అన్యాయం జరిగితే పనిష్ చేస్తాను. కలెక్టర్ చెప్పింది, గౌరవ సభ్యులు చెప్పింది థరో ఎంక్వయిరీ చేయిస్తాను.

శ్రీ ఎ. శ్రీరాములు :—ఇట్లాంటి ముఖ్యమైన ప్రశ్నలు వచ్చినపుడు రిప్లయి తెప్పించటంలో—They must be careful and they should get the correct and current information available. I would suggest that specific instructions must be issued to supply the full information so that the Minister may not find himself in a very difficult and awkward position in replying to the question in the House.

శ్రీ జె. వెంగళరావు :—వారి రిపోర్టు వారు థరో గానే పంపిస్తారు. అవసరమైతే మేము వేరే కూడ కనుక్కొంటాము. ఈ పర్టిక్యులర్ కేసులో బాయికాట్ జరిగిందా అంటే లేదు అన్నారు. ఈ విషయాలన్నీ నేను మళ్ళీ థరోగా ఎంక్వయిరీ చేయిస్తానని అన్నాను కదా.

### MISUSE OF FUNDS BY THE MANAGING DIRECTOR OF PALAKOL CO-OPERATIVE SUGAR FACTORY

543—

* 3450 Q.—Sri Vanka Satyanarayana :—Will hon. the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that the General Body of Palakol Co-operative Sugar Factory resolved unanimously on 5-11-71 to conduct a public enquuiry on the misuse of funds by the then Managing Director Sri S. Venkataramaiah, I.A.S;

(b) whether it is also a fact that there was representation by Sri Balaram Raju, M.P. on the above subject ;

(c) whether it is also a fact that there have been several audit objections pertaining to the utility of funds of the factory ; and

(c) if so, what action has been taken and if not the reasons therefor ?

The Minister for Power (Sri G. Rajaram) :—(a) No, Sir.

(b) Yes Sir.

(c) & (d) A Special Audit has been got conducted and the Special Audit Report is under consideration of the Registrar of Co-operative Societies who is enquiring into the matter.

శ్రీ వంకా సత్యనారాయణ:— అధ్యక్షా, ఎ–కు నో–అని చెప్పారు అది ఏకగ్రీవంగా తీర్మానము చేసినట్లుగా రికార్డులో బుజువుఅయితే మంత్రిగారు యీ రిపోర్టు ఇచ్చిన ఆఫీసర్ మీద ఏమి చర్య తీసుకొంటారు? బుజువు కాకపోతే నేను హవుస్ నుంచి రిజైన్ చేసి వెళ్లిపోతాను.

The Resolution was unanimously passed. When an Hon'ble Member has given a question, what is this wrong answer? As a matter of fact, I was there.

Srr G. Rajaram:— "On 5.11.1971, whether the General Body meeting of the Palakol Cooperative Sugar Factory has passed a Resolution regarding the mis-use of funds by the then managing Director Sri. S.Venkataramaiah, I A.S." This is the question. But the Resolution referred to the discussion on annual report of the Society during the year 1970-71. It was also recorded that in view of the loss shown to the Factory during the year 1970-71, the general body meeting also resolved to request the Government to arrange for detailed enquiry of the factory management; but no specific resolution was passed regarding specific allegation against the then Managing Director.

శ్రీ వి. శ్రీకృష్ణ:— అధ్యక్షా, దీని మీద చాలా కరస్పాండెన్స్ కూడ జరిగింది. ఎం. ఎల్. ఎ. లెటర్స్ కూడ ఉన్నవి. నేను రిప్రజెంట్ చేశాను. అక్కడ చేసిన రిజల్యూషన్స్ ఉన్నవి మినిట్స్ ఉన్నవి అవి తప్పుడుగా వ్రాశారు. దానిపైన ఎంక్వయిరీ జరుగుతున్నది మరి మంత్రిగారికి తప్పు సమాచారం ఎట్లా వస్తున్నది?

Sri G. Rajaram:— Taking the resolution into consideration a Special Audit party has been sent.

Mr. Speaker:— Mis-use of funds was there and the meeting requested that the matter may be enquired into. What is that now in the answer as 'No'.

Sri G. Rajaram:— In regard to question 'a', it is a specific allegation against the then Managing Director.

The resolutions were in respect of mis-management, misappropriation, mis-use of funds. Therefore, the enquiry by special audit party was conducted and the Party also submited its report in the last month, The Registrar of Cooperative Societies is taking action.

Sri V, Srikrishna:—I am not getting the correct answer, Sir. Why there was wrong information given in the answer given by the Minister? There is much correspondence about it, There are several representations,

శ్రీ జి. రాజారామ్:—గౌరవసభ్యులకు పొరపాటుగా ఉన్నట్లు కనుబడుతున్నది. The following are the allegations made in the representation of Sri Balarama Raju:- 9-00 a.m.

The sale of open sugar was not systematic; Purchase of stores and other materials were effected without prior approval of the Board and without obtaining tenders; That the factory was incurring expenditure towards T.A. for the travels made; That the irrigularities noticed during the periods has not been rectified; That the Annual Reports on the working of the Society has not been presented to the General Body; There has been mis-use of vehicles and drivers; There was no control over the staff; That the Managing Director has created a post of Assistan. Manager without the sanction of the Board.

So, these are the allegations made in the representation of Sri Balarama Raju.

On the basis of the Resolution, a Special Audit Party has been sent and it has conducted a detailed enquiry and submitted its report last month. On the basis of the Report, the Registrar of Cooperative Societies will take suitable action.

శ్రీ వి. శ్రీకృష్ణ :—ఆ జనరల్ బాడి మీటింగ్ లో మినిట్స్ ఉన్నాయి. మిస్ యూజ్ ఆఫ్ ఫండ్స్ ఉన్నాయి ఎంక్వయిరీ చేయమని స్పెసిఫిక్‌గా అంగీకరించారు. ఇంకా కొన్ని చార్జెస్ మినిట్స్‌లో వ్రాయకుండా వదలిపెట్టారని, అది వేరే యిన్ వెస్టిగేషన్ జరపాలని చెప్పారు. దానితో సబ్సీక్వెంట్‌గా మెమొరాండాలు వెళ్ళినాయి దానిమీద రిప్రజంటేషన్స్ జరిగినాయి. మేనేజింగ్ డైరక్టర్‌ను మార్చకుండా ఎంక్వయిరీ చేయించాలని రిప్రజంటేషన్స్ వెళ్లాయి. మార్చలేదు. ఇంత గాధ జరిగిన తరువాత స్పెసిఫిక్ కేసు లేదు, స్పెసిఫిక్ రిజల్యూషన్ లేదు అంటే యింకే రిజల్యూషన్ యున్నది?

శ్రీ జి రాజారామ్: — బలరామరాజుగారు ఒక రిప్రిజంటేషన్ యిచ్చారు. వారి రిప్రిజంటేషన్ లో యాలిగేషన్స్ పెట్టారు. ఆ యాలిగేషన్స్ లో జనరల్ బాడి కాకుండా.

శ్రీ వంకా సత్యనారాయణ :—1971 లో రిజల్యూషన్ యిది. యిప్పుడు మనం 1974 లో ఉన్నాము. ప్రజల డబ్బు. పబ్లిక్ యొక్క డబ్బు స్పెసిఫిక్‌గా యాలిగేషన్స్ రెస్పాన్సిబుల్ పర్సన్స్ పెట్టారు. జనరల్ బాడి పాస్ చేసినారు. ఎందుకు డిలే కావాలి? ఈలోగా సంపాదించిన ఆస్థులతో తూర్పుగోదావరి జిల్లాలో అత్త వారి పేరుతో సినిమాహాలు కట్టడం జరిగింది. ఆ యిన్‌ఫర్మేషన్ గవర్నమెంటుకు తెలియ పరిచాము. డిలే అయినప్పటికి ఎ. సి. బి. కి పంపించి ఎంక్వయిరీ చేయించడంకోసం ప్రభుత్వానికి ధైర్యం యున్నదా?

శ్రీ జి. రాజారామ్ :—గౌరవసభ్యులకు యిన్‌ఫర్మేషన్‌కొరకు మనవి చేస్తాను. నేను కోఆపరేటివ్ షుగర్‌ఫాక్టరీని మినిష్టర్‌గా ఉన్నప్పుడు ఆడిట్ స్పెషల్‌పార్టీ పంపినది నేనే. ఈ మధ్యలో జరిగిన సంగతులన్నీ తెలుసు. ఆడిట్‌పార్టీ రిపోర్టుమీద రిజిష్ట్రార్‌గారు ఏమి యాక్షన్ తీసుకుంటారో అది గవర్నమెంటుకు

వచ్చినప్పుడు అవసరం అయితే ఎ.సి బి గాని ఏ లెవెల్‌లో అయినా గాని ఎంక్వయిరి చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :—మంత్రిగారు ఎ. కి నో అనడం చాల పొరపాటు. తీర్మానంలో అంతా సరిపోతూ ఉన్నది వెంకట్రామయ్యగారి పేరు లేదు, మిగతాది అంతా వారు చెప్పినది సరిపోతూ ఉన్నదనేమాట అప్పుడే అంటే బాగా ఉంటుంది. మెంబరు రాజీనామా చేస్తాను అని అన్న తరువాత మంత్రిగారు ఒప్పు కుంటున్నారంటే ఈ సభకు ఎంతమాత్రం విలువ యిస్తున్నారో అర్థం అవుతుంది. మిస్‌యూజ్ ఆఫ్ వెహికల్స్, ఎన్నో ఉన్నప్పుడు ఆడిట్ పార్టీ విచారణ చేయవలసింది కాదు. ఎ. సి. బి., సి. బి. ఐ. అటువంటివారు ఎంక్వయిరి చేస్తే తెలుతుందిగాని ఆడిట్ పార్టి పోయి లెక్కలు వేసుకుంటూ కూర్చుంటే తేలదు. ఐ. ఎ. ఎస్. ఆఫీసరుమీద అవినీతి ఆరోపణలు ఉన్నప్పుడు ఎ. సి. బి. గాని, సి. బి. ఐ. గాని తేల్చాలి. అవినీతి ఆరోపణలు ఆడిట్ పార్టీ ఎట్లా తేలుస్తుందో నాకు అర్థం కావడం లేదు.

శ్రీ జి. రాజారామ్ :—జనరల్‌బాడి ఏ రిజల్యూషన్ పాసు చేసినదో ఆ విషయం చెప్పినాను వెంకట్రామయ్య విషయం ప్రత్యేకమైన రిజల్యూషన్ పాస్ చేసినారా అంటే లేదు అన్నాను. దానికి సంబంధించిన వివరాలు బలరామయ్యగారు తదితరులు యిచ్చారు. నేను యిదివరకే మనవి చేశాను. ఆడిట్‌పార్టి రిపోర్టు వచ్చిన తరువాత బెస్టు ఆఫ్ దట్ సి. బి. ఐ. ఎంక్వయిరి చేయిస్తానని ఆ సందర్భములో మనవి చేశాను. రిపోర్టు రాగానే తగిన చర్య తీసుకుంటాము.

శ్రీ వి. శ్రీకృష్ణ :—రిపోర్టు వచ్చిన తరువాత అవసరం అయితే సి. బి. ఐ. ఎంక్వయిరీ చేస్తామన్నారు. ఇట్లాంటి మిస్‌యూజ్ యింకా 7 చార్జెస్ స్పెసిఫిక్‌గా ఫ్రేమ్‌చేసి పెట్టిన తరువాత, ఈ ఎంక్వయిరీలో ఉండగా ఆయనకు ప్రమోషన్ యిచ్చారా ?

శ్రీ జి. రాజారామ్ :—అది తెలియదు.

శ్రీ వి. శ్రీకృష్ణ :—ప్రమోషన్ యిస్తే యిప్పుడైనా రివర్టు చేయడానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ జి. రాజారామ్ :—ఎంక్వయిరీ అయిన తరువాత ఆయన మీద బాధ్యత ఋజువు చేస్తే రూల్స్ ప్రకారం శిక్ష యివ్వవలసి యుంటుంది. ఇవ్వబడుతుంది.

Sri A. Sriramulu :—This is a fundamental factor as to how a Minister should answer a question. Facts that have been later intimated by the Minister is different from the answer given earlier· It was highly callous and careless. There should not be any evasive or escapist answers. Some instructions have to be clearly given in this regard. Otherwise, there is no purpose of asking the questions.

Sri G. Rajaram :—I have not given any evasive answer. I have informed the House as to what action has been taken in this regard.

మిస్టర్ స్పీకర్ :— No అనేది అంత టెక్నికల్‌గా ఉండాల్సిన అక్కరలేదు.

శ్రీ జి. రాజారామ్ :— వెంకట్రామయ్యగారిమీద ఏదైనా రిజల్యూషన్ పాస్ చేశారా అని అడిగారు.

మిస్టర్ స్పీకర్ :— అక్కడ ఉన్న మేనేజింగ్ డైరక్టర్ అన్నారు. అక్కడ ఉన్న మేనేజింగ్ డైరక్టరు ఎవరు? Don't defend when an error has been noticed. There is nothing wrong in accepting it.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— మినిస్టర్స్ యిర్‌రెస్పాన్సిబుల్ ఆన్సర్స్ యివ్వడం బాగా ఉండదు. మేము రెస్పాన్సిబిలిటీ తీసుకొని నిజాలు బైట పెట్టేటప్పుడు మినిష్టర్స్ పరిహాసంగా yes, no అని చెప్పకుండా, యింకోసారి యిటువంటిది కాకుండా చూడమని చెప్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :— మంచిది.

Sri C.V.K. Rao :— I would like to know from the Hon'ble Minister whether it is a fact that the person against whom the allegations were made met the Minister and will he be prepared to refer the case to C.B.I. or not?

శ్రీ జి. రాజారామ్ :— ఆడిట్ పార్టీ రిపోర్టుమీద రిజిస్ట్రారుగారు ఎంక్వయిరీ చేస్తున్నారు. అది వచ్చిన తరువాత అవసరం ఉంటే ఆ చర్య తీసుకుంటాము.

శ్రీ డి. వెంకటేశం :— ఇప్పుడు తమరు కరెక్టుగా అబ్జర్వ్ చేసినట్లుగా మంత్రులనుండి ఇవేజివ్ అన్సర్సు వస్తున్నాయి. సభ్యులు గనుక అడగకపోతే యివే కరెక్టు అన్సర్సు అనుకునే పరిస్థితి పట్టింది యీ హౌస్‌కు. నిధులు యీ విధంగా దుర్వినియోగం జరుగుతున్నాయని మూడు సంవత్సరాలక్రిందట రిజల్యూషన్ పాస్ చేయడం జరిగింది. Still it is under enquiry before the Registrar. అంటున్నారు. కనీసం, యీ ప్రశ్న యిప్పుడు వచ్చిందిగదా, దీనిపై రిజిస్ట్రార్‌గారి ఒపీనియన్ ఏమిటి? దానిపై గవర్నమెంటు తీసుకున్న చర్య ఏమిటి? అది చెప్పవచ్చునుగదా. In order to safeguard the officer, this Government is giving such sort of false information to the House. I request the Hon. Minister to kindly apologise for giving such information. 9-10 a.m.

శ్రీ జి. రాజారాం :— అధ్యక్షా, నేనేమీ రాంగ్ ఇన్‌ఫర్మేషన్ హౌస్‌కు యివ్వలేదు. జరిగిన సంగతి చెప్పాను.

శ్రీ డి. వెంకటేశం :— 'No' అని చెప్పడమే......

శ్రీ జి. రాజారాం :— ప్రశ్నను ఒకసారి చదవండి. "Whether it is a fact that the General Body of Palakol Cooperative Sugar Factory resolved unanimously on 5-11-71 to conduct a public enquiry on the misuse of funds by the then Managing Director. Sri S. Venkataramaiah." There was no such specific resolution in respect of the Managing Director to conduct the enquiry. It was a resolution to conduct enquiry into the affairs of the Sugar Factory and there was another representation also. There was no specific resolution by the General Body stating that a specific enquiry must be conducted against the Managing Director. I said there was no such resolution assed.

శ్రీ డి వెంకటేశం :—వారు చదివిన రిజల్యూషన్‌లోనే వున్నది. స్పెసిఫిక్‌గా ఫలానావారు మిస్ యూజ్ చేశారని వున్నది.

శ్రీ జి. రాజారాం :—రిజల్యూషన్‌లో లేదు. రిప్రిజెంటేషన్‌లో వున్నది.

శ్రీ వి. శ్రీకృష్ణ :—అధ్యక్షా, మీరు చెప్పినట్లుగా టెక్నికాలిటీస్‌పై డిఫెన్స్ పెట్టుకోవడం తప్పు. మిస్‌యూజ్ ఆఫ్ ఫండ్స్, ఫ్రాడ్ మొదలయినవి జరిగినట్లుగా చెప్పడం జరిగింది. ఎంక్వయిరీ అతి త్వరితంగా చేయవలసిన అవసరమున్నది. చర్యతీసుకోవలసిన అవసరమున్నది.

శ్రీ జె. వెంగళరావు : ఇందులో డిఫరెన్స్ ఆఫ్ ఒపీనియన్ ఎక్కడవుంది? గవర్నమెంటు తప్పకుండా థరో ఎంక్వయిరీ చేయిస్తుందని, యాక్షన్ తీసుకోవడం జరుగుతుందని చెప్పడం జరిగింది. రిజిస్ట్రార్ గారు రిపోర్టు చేసి పది రోజులైంది. రెండు రోజుల క్రిందటనే వచ్చారు. వారు తప్పు చేస్తే గవర్నమెంటు స్ట్రాంగ్ యాక్షన్ తీసుకుంటుంది. ఇందులో డిఫరెన్స్ ఆఫ్ ఒపీనియన్ ఏమీలేదు.

శ్రీ వంకా సత్యనారాయణ :— అధ్యక్షా, ఇది 5-11-71 న చేసిన తీర్మానం కనీసం రిపోర్టు వచ్చింది కాబట్టి, దానికొక టైమ్ లిమిట్ పెట్టి, ఫలానా టైము లోపల ఫైనలైజ్ చేస్తామని చెప్పవచ్చును గదా.

శ్రీ జె వెంగళరావు — ఇంకా రాలేదు. పదిరోజుల క్రిందట రిజిస్ట్రార్ గారు రిపోర్టు చేశారు. వారు వచ్చి రెండు రోజులైంది. రిపోర్టు వచ్చిన తరువాత యాక్షన్ తీసుకుంటాము.

శ్రీ వంకా సత్యనారాయణ :— కనీసం డిలే జరిగిందని ఫీల్ అవుతున్నారా ?

శ్రీ జె. వెంగళరావు :— ఇది వచ్చి, యిదంతా జరగడం మూడు నెలలనుంచే.

శ్రీ వంకా సత్యనారాయణ :— ఆయన వున్నప్పుడే యాక్షన్ తీసుకోవలసింది, ఇప్పుడయినా వెంటనే చేయించండి.

శ్రీ జె. వెంగళరావు :— తప్పకుండా చేయిస్తాం.

POOR PERFORMANCE OF CO-OPERATIVE SUGAR FACTORIES

744—

* 3709 Q.-Sri M. Narayan Reddy (Bhodhan) :—Will hon. the Chief Minister be pleased to state :

(a) the licenced crushing capacity of various Sugar Factories in the State and the record of their crushing during last 5 years ;

(b) the performance of Co-operative Sugar Factories in the State in relation to earning of profits or sustaining losses during the last 5 years; and

(c) the reasons for the poor and unsatisfactory performance of Co-operative Sugar Factories in the State in general and Nizamabad Co-operative Sugar Factory in particular ?

Sri G. Rajaram :—(a) & (b) Sir, Statements are placed on the Table of the House.

(c) The financial performance of the Co-operative factories in recent years has been better than in earlier years. Losses have been generally due to:

(i) Inadequate cane supplies mainly due to drought.

(ii) Prevalence of high jaggery price and competition from Khandasari resulting in large scale diversion of cane and consequent non-availability of cane to the factories to crush to their rated capacity.

(iii) Heavy accumulation of stocks in the past years when sugar price control was in force.

(iv) Heavy overhead charges.

(Statement)

*Statement Placed on the Table of the House in Answer to clause (a) of L. A. Q. No. 3709*

| S.No. | Name of the Factory and location | Crushing capacity (M.Ts.) per day. | Quantity of cane crushed during seasons. 1968-69 Actual cane crushed. M.Ts. | 1969-70 Actual Cane Crushed M.Ts. | 1970-71 Cane Crushed. M.Ts. | 1971-72 Cane Crushed M.Ts. | 1972-73 Cane Crushed M.Ts. |
|---|---|---|---|---|---|---|---|
| | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) |
| | *Cooperative Factories.* | | | | | | |
| 1. | Amadalavalasa Coop. Agrl. & Indl. Society Ltd., Amadalavalsa | 1,000 | 1,63,116 | 1,92,850 | 50,683 | 51,025 | 44,504 |
| 2. | M/s. Anakapalle Coop. Agril and Indl. Society Ltd., Anakapalle | 1,000 | 82,500 | 1,18,755 | 65,017 | 77,999 | 59,958 |
| 3 | M/s. Chodavaram Coop. Agril and Indl. Socety Ltd., Chodavaram. .. .. .. .. .. | 1,000 | 1,80,521 | 1,88,130 | 1,04,648 | 1,21,485 | 1,08,936 |
| 4. | Etikoppaka Coop. Agril and Indl. Society Ltd., Etikoppaka .. | 1,000 | 1 17,149 | 1,55,315 | 99,070 | 1,27,540 | 1,04,714 |
| 5. | Thanadava Coop. Agrl. & Indl. Society Ltd., Thandava .. | 550 | 43,060 | 40,773 | 30,089 | 34,975 | 36,26,650 |
| 6. | M/s. Palacole Coop. Agril & Indl. Society Ltd., Palacole .. | 1,000 | 2,13,541 | 1,51,000 | 1,00,628 | 1,19,257 | 1651,288 |
| 7. | M/s. Chittoor Coop. Agrl. & Indl. Society Ltd., Chittoor .. | 1,000 | 2,17,873 | 2,09,324 | 76,632 | 1,21,839 | 1,00,715 |
| 8. | M/s. Nizamabad Coop. Agrl & Indl. Society Ltd., Nizamabad .. | 1,000 | 1,18,979 | 1,36,081 | 85,110 | 66,370 | 60,294 |
| | *Private Sugar Factories.* | | | | | | |
| 9. | M/s. Sri Rama Sugars & Industries, Bobbili .. .. | 850 | 63,327 | 1,08,005 | 71,699 | 57,321 | 28,819 |
| 10. | M/s. Sri Rama Sugars & Industries, Seethanagaram .. .. | 650 | 46,403 | 76,273 | 53,849 | 46,127 | 50,696 |
| 11. | M/s. Kirlampudi Sugar Mills Ltd., Pithapuram .. .. | 1,000 | 1,43,034 | 1,10,458 | 71,963 | 91,600 | 86,280 |
| 12. | M/s. The Deccan Sugar and Abhakari Company Ltd., Samalkot . | 1,500 | 1,62,933 | 1,65,172 | 1,17,115 | 1,25,381 | 1,48,233 |

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
|---|---|---|---|---|---|---|---|
| 13. | M/s. Sri Sarvaraya Sugars Ltd., Chelluru .. .. | 1,500 | 2,43,470 | 2,58,120 | 1,36,704 | 1,95,753 | 2,55,412 |
| 14. | M/s. Andhra Sugars Ltd., Tanuku .. .. .. | 2,500 | 3,08,540 | 2,91,219 | 2,47,103 | 3,46,369 | 3,81,731 |
| 15. | M/s. V. V. S. Sugars Ltd., Chagallu .. .. .. | 3,000 | 3,90,950 | 3,57,889 | 2,63,155 | 3,53,118 | 4,02,861 |
| 16. | K. C. P. Ltd., Vuyyur .. .. .. .. | 3,750 | 5,21,315 | 4,36,635 | 4,44,429 | 5,05,989 | 4,54,460 |
| 17. | Challapalli Sugars Ltd., Challapalli .. .. .. | 1,250 | 1,67,779 | 1,33,238 | 92,763 | 1,03,536 | 1,04,488 |
| | *Public Sector Factories.* | | | | | | |
| 18. | M/s. Nizam Sugar Factory Ltd., Shakkarnagar .. .. | 4,250 | 4,83,177 | 5,48,309 | 4,90,009 | 3,95,630 | 2,69,592 |
| 19. | M/s. Nizam Sugar Factory, Zaheerabad .. .. .. | 1,000 | .. | .. | .. | .. | 6,239 |

J. VENGALA RAO,

*Chief Minister.*

Sri M. Narayana Reddy: -Regarding the question under (C), I made a particular reference to Nizamabad Co-operative Sugar Factory which is reported to have sustained a loss of about 95 lakhs of rupees during the last four to five years. In view of the answer that the Co-operative Sugar Factories have sustained losses for different reasons like non availability of cane etc , whether the Government is taking any special steps for the development of cane so that these factories may have sufficient cane to attain the crushing capacity that is allowed to them. In Telangana there is only one Co-operative Sugar Factory. The Co-operative Sugar Factory, Nizamabad had sustained a crore of rupees loss Whether the Government would consider the desirability of giving this factory also to the Nizam Sugar Factory for managing and to wipe out the losses.

Sri G. Rajaram :—The Nizamabad Sugar Factory had incurred losses which are mentioned as follows :

| | | |
|---|---|---|
| 1968-69 | .. | Loss of Rs. 7.19 lakhs |
| 1969-70 | .. | Loss of Rs. 4.37 lakhs |
| 1970 71 | .. | Loss of Rs 3 21 lakhs |
| 1971-72 | .. | Profit of Rs. 11 29 lakhs |
| 1972-73 | .. | Loss of Rs 14 51 lakhs |

Except in one year (1971-72), in all other years it had incurred losses. Last year there was no crushing at all The factory remained closed. In respect of Nizamabad Co-operative Sugar Factory, the area under cane has gone down because of the failure of Nizamsagar. Sufficient water was not supplied. The entire district has been affected and particularly this area The area of operation of the Co-operative Sugar Factory is at the tail-end of Nizamsagar. So. there is no sufficient water. Therefore the cane crop had gone down very much. The ryots have diverted the cane towards the manufacture of Khandasari and gur Therefore, the factory could not crush the rated capacity. As such there are losses.

శ్రీ సి. దాస్ (సత్యవీడు) :— చిత్తూరు జిల్లాలోని కోఆపరేటివ్ షుగర్ ఫాక్టరీ 68–69 వ సంవత్సరంలో 2లక్షల టన్నుల పైచిల్లర క్రష్ చేసింది 69–70వ సంవత్సరంలో 2 లక్షల టన్నులు క్రష్ చేయడం జరిగింది. కాని 70–71లో 76 వేల టన్నులు మాత్రమే క్రష్ చేయడానికి గల కారణాలు ఏమిటి?

శ్రీ జి. రాజారాం .—బెల్లం ధర చాలా హెచ్చుగా ఉండడంవలన. డైవర్షన్ జరిగింది

శ్రీ వి. శ్రీకృష్ణ :—మా కిచ్చిన యిన్‌ఫర్‌మేషన్‌లో ఈ కో ఆపరేటివ్ షుగర్ ఫాక్టరీస్ పర్‌ఫార్మెన్స్ ఇయర్‌బై ఇయర్ ఇంప్రూవ్ అవుతున్నట్లుగా చెప్పారు. కాని, క్వాంటిటీ ఆఫ్ షుగర్‌కేన్ క్రష్డ్ ఇయర్‌బై యియర్ తగ్గుతూ వచ్చింది క్రషింగ్ తగ్గిపోయినా, పంచదార ధర పెంచి కన్‌స్యూమర్‌నుంచి ఎక్కువ ధర వసూలు చేస్తున్నందువలన అదీ పర్‌ఫార్మెన్స్ ఇంప్రూవ్ అయినట్లుగా చూపిస్తున్నారా?

శ్రీ జి. రాజారాం :—క్రషింగ్ కెపాసిటీ తగ్గింది, దానికి నేను కారణాలు చెబుతాను. ఫయినాన్షియల్ పొజిషన్‌వరకు కొంత ఇంప్రూవ్‌మెంట్ జరిగిందని చెప్పాను, ధరలు పెరగడంవలన గతంలో వున్న నష్టాలు కొంత దూరమైనందువలన ఆ విధంగా ఆ పొజిషను కొంత ఇంప్రూవ్ అయినది.

శ్రీ డి. వెంకటేశం :—నిజాంసాగర్‌లో వాటర్ లేనందువలన, నిజాం షుగర్ ఫ్యాక్టరీలో గత రెండు సంవత్సరాలు అనుకున్నంత కేన్ లేదు అన్నారు. కాని, వారు యిచ్చిన రిపోర్టు ప్రకారంగా ప్రతి ఏడూ 15, 20 లక్షలదాకా లాసెస్ వస్తున్నాయి, లాసెస్ రావడానికి కేన్ రాకపోవడమేగాక, యితర కారణాలుకూడా వున్నాయా? ఈ కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీస్‌లో పబ్లిక్ డబ్బు తక్కువ, గవర్నమెంటు డబ్బు ఎక్కువ వుంది. ప్రతి సంవత్సరం లాసెస్ వస్తున్నాయి. ప్రభుత్వం కేన్ రాకపోవడంవలన అని అంటున్నది. బెల్లంరేటు పెరిగినందువలన కూడా కేన్ రావడం లేదు అంటున్నారు. ఈ పరిస్థితిని సక్రమంగా స్టడీ చేయడానికిగాను ఒక కామన్‌బోర్డును కాన్‌స్టిట్యూట్ చేసి, తద్వారా తగు చర్యలు తీసుకుని, కోఆపరేటివ్ సెక్టరులోనున్న ఫాక్టరీస్‌ను డెవలప్ చేయడానికి ఆలోచిస్తారా?

శ్రీ జి. రాజారాం :—డైరెక్టర్ ఆఫ్ షుగర్ వుండనే వున్నారు. వారు కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీస్ వ్యవహారాలు చూస్తున్నారు. లాసెస్ రావడానికి హెవీ ఓవర్‌హెడ్ చార్జెస్, ఎక్యూమలేషన్ ఆఫ్ చార్జెస్...యింకా అనేక రకాలు వున్నాయి. కేన్ రాకపోవడమేకాదు.

## Co-operative Sugar Factory at Gurazala

545—

* 3220 Q.–Sri M. Nagi Reddy, put by Sri V. Srikrishna :– Will hon. the Chief Minister be pleased to state:

(a) whether the work on the Co operative Sugar Factory at Gurazala, Guntur District will be started in the year 1974; and

(b) if not, the reasons therefor?

Sri G. Rajaram:—(a) Share capital collection work is going on.

(b) Does not arise.

## High Power Study Team for Problems of Handloom Industry

546—

* 3528 Q.—Sri M. Nagi Reddy, (put by Sri V. Krikrishna) :— Will hon. the Chief Minister be pleased to state:

(a) whether the Union Government has constituted a High Power Study team to study the problems of handloom industry and suggest development programmes to be included in the Fifth Plan;

(b) if so, the names of the representatives in the team from our State; and

(c) the functions of the said committee?

Sri G. Rajaram (Deputising the Chief Minister):-(a) Yes Sir.

(b) Sarvashri : (1) Sri Konda Laxman Bapuji (Non-official from Andhra Pradesh).

(2) Sri M. Somappa, Government of India, Nominee..

(3) The Secretary to Government dealing with handloom (preferably).

(c) (i) To suggest programmes for development of the handloom industry in the Fifth Plan;

(ii) To suggest measures for the maximum utilisation of the export potential of the handloom sector;

(iii) To suggest measures for building infrastructure and providing adequate inputs, particularly finance to the handloom sector; and

(iv) To review the position regarding reservation and to suggest changes in policy, if necessary.

9-20 a.m. శ్రీ జి. కోటయ్య (చీరాల) :—ఈ రెండు పేర్లు మన రాష్ట్రప్రభుత్వం రికమెండు చేసి పంపించిందా లేక కేంద్రప్రభుత్వమే నామినేట్ చేసిందా?

శ్రీ జి. రాజారాం :—కేంద్రప్రభుత్వమే నామినేట్ చేసింది.

శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ :—స్టేటు గవర్నమెంటుకు ఒక రిప్రజెంటేషన్ మాత్రమే యివ్వడం జరిగింది. ఇండస్ట్రీస్ సెక్రటరీ స్టేటు రిప్రజెంటేటివ్‌గా నామినేట్ చేశారు. అది యదార్థమా?

శ్రీ జి. రాజారాం :—ఔను హ్యాండ్‌లూమ్స్‌తో డీల్ చేస్తున్న—సెక్రటరీ టు గవర్నమెంటు అని ఉన్నది.

Sri Konda Laxman Bapuji :—How did you say that Konda Laxman Bapuji and Somappa are there representing the State?

Sri G. Rajaram :—I did not say that. What is said under Answer (b) (1) is Sri Koda Laxman non-official from Andhra Pradesh; and under (b) (2) Sri M. Somappa, Government of India nominee, (and he belongs to Andhra Pradesh).

Sri Konda Laxman Bapuji: - The question is about the representation given to the State.

Sri G. Rajaram :—Sri Konda Laxman Bapuji represents the state as a non-official Member.

* Sri Konda Laxman Bapuji :—No, Sir. That is also wrong information, that is being given by the Minister. The G. O. is clear. Please refer to the G. O. Only one representation has been given to our State, among 8 States Andhra Pradesh has also been given representation. An officer has been sent according to G. O. The State Government has not sent me as representative but the Secretary, Industries.

* Sri G. Rajaram :— Secretary, Industries, dealing with handlooms is a Member from Andhra Pradesh.

Sri Konda Laxman Bapuji :— So the others are not representatives of the State.

Sri G. Rajaram :— They hail from Andhra Pradesh.

Sri Konda Laxman Bapuji :—The question is whether he represents the State or not. It should not be misleading, when taken he is on the All India plan. The State Governments have sent certain persons to represent their States. So it is not proper to interpret that I and Mr. Somappa represent the State.

Sri C. V. K. Rao :— What is the dispute between the two; May, I know Sir. (Laughter—No reply).

శ్రీ వి. శ్రీకృష్ణ :—స్టడి చేయడం కోసం హై పవర్ స్టడీ టీమును వేశారు. ఇది 5 వ ప్లానుకోసం. 5 వ ప్లాను ఏప్రిల్ 1 వ తేదీనుంచి అమలులోకి వస్తుంది. ఇప్పుడు స్టడీ టీము స్టడీ ఏ దశలో ఉన్నది? 5 వ ప్లాను అమలులోకి వచ్చేసిన తరువాత ఏమి స్టడీ చేస్తారు? ప్రభుత్వానికి ఏమైనా రిపోర్టు వచ్చిందా?

శ్రీ జి. రాజారాం :—అది కేంద్ర ప్రభుత్వం నియమించిన బాడీ. కాబట్టి వారికే రికమెండేషన్సు పంపిస్తారు. మన రాష్ట్ర ప్రభుత్వం రిప్రజెంటేటివ్ కూడా అందులో ఉన్నారు.

శ్రీ వి. శ్రీకృష్ణ :—మన రాష్ట్రంలో 4-5 లక్షల మగ్గాలున్నాయి. కాబట్టి మనకు కూడా ఇందులో ఇంటరెస్టు ఉంటుంది. స్టడీ టీము ఏమి చేస్తున్నదో కనుక్కోవలసిన అవసరం ఉన్నది. 5వ ప్లాను ఏప్రిల్ మొదటి తేదీ నుంచి ప్రారంభమవుతుంటే ఆ టీము ఆ తరువాత కూర్చుని ఏమి చేస్తుంది?

Sri Konda Laxman Bhpuji :—Is it a fact that the representative of the State Government has not attended a single meeting uptil now?

శ్రీ జి. రాజారాం :—ఆ సమాచారం లేదు.

### False-Rebates drawn by the Narasannapeta Weavers Co-operative Society, Velnur.

547—

* 3454-(S) Q·—Sri Vanka Satyanarayana :—Will hon. the Chief Minister be pleased to state :

(a) whether it is a fact that a departmental enquiry into the manipulation of accounts for withdrawing false rebate amounts from Government was conducted into Narasannnapet Weavers Co-operative Society Limited, Velnur in Tanuku taluk ; and

(b) if so, what is the result of the enquiry and what action the Government has taken on the enquiry report ?

Sri G. Rajaram :—(a) Yes, Sir.

(b) The enquiry report revealed that the accounts of the Society have been manipulated to claim rebate to the tune of

Rs. 10,395-62 during the periods of May, 1967 to May, 1971 The Chief Persons involved in this act are (1) Sri Chorapalli Kalikimutyam Manager of the Society (2) Sri Banda Pattabhi Chowdary, Ex-President (3) Sri Palani China Satyanarayana, President. The Manager of the Society Sri Chorapalli Kalika Mutyam was found mainly responsible for these items of fraud and he manipulated the accounts in connivance with the Presidents of the Society. Necessary permission has also been issued to the Circle Officer to launch prosecution against the aforesaid persons

శ్రీ వి. సత్యనారాయణ :—స్పష్టంగా 10 వేల రూపాయలు మిస్‌యూజ్ అయినవని కొన్ని పేర్లు చదివారు. ఆ పేర్లలో పట్టాభి చౌదరిగారనే వారు ఒక మిలియనీరు. ప్రాసిక్యూషను చేయడంకోసం ఎందుకు కేసు పెట్టలేదు? ప్రాసెక్యూటు చేయడానికి డిలే ఎందుకు? ప్రభుత్వం ఎందుకు వెనుకాడుతున్నది?

శ్రీ జి. రాజారాం :—ప్రాసెక్యూటు చేయమని సర్కిల్ ఆఫీసరుకు పర్మిషను యిచ్చాము

శ్రీ వి. శ్రీకృష్ణ :—ఇది 69-71 మధ్య జరిగింది. ఎంక్వయిరీ అయిపోయింది. మంత్రిగారు ప్రాసెక్యూషను చేయడానికి పర్మిషను ఇచ్చామంటున్నారు కానీ అసలు ఆలస్యం ఎందుకు? ప్రాసెక్యూట్ చేయమని ఎందుకు ఆదేశాలివ్వరు?

శ్రీ జి. రాజారాం :— ప్రాసెక్యూట్ చేయమని చెబుతాము.

శ్రీ బి. బసప్ప (ఉరవకొండ) :—చాలా సొసైటీలు యీ రిబేటు కాజేయడానికి లెక్కలలో నంబరు నూలు కొన్నట్లు, మెంబర్సుకు యిచ్చినట్లు, నేత నేసినట్లు, గుడ్డలు అమ్మినట్లు చూపించి. రిబేటు తీసుకోవడం పరిపాటిగా జరుగుతున్నది. దీనిపైన దర్యాప్తు చేయించే పరిస్థితి వుంటే అనంతపురంలో నేను కొన్ని సొసైటీలలో యీ విధంగా జరుగుతున్నట్లు ఋజువు చేస్తాను. చర్య తీసుకుంటారా?

శ్రీ జి. రాజారాం :—స్పెసిఫిక్ యిన్‌స్టెన్సెస్ తీసుకువస్తే ఎంక్వయిరీ చేయిస్తాము.

శ్రీ వి శ్రీకృష్ణ :—మిసెప్రోప్రియేట్ చేసిన మొత్తాన్ని రియలైజు చేశారా వారిదగ్గరనుంచి?

శ్రీ జి. రాజారాం :—ఇంకా రియలైజు చేయలేదు. రికవరీకోసం యింకా ప్రొసీడింగ్సు ప్రారంభమైనవో లేదో తెలియదు.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు :—ప్రైమాఫెసీ కేసు ఎస్టాబ్లిష్ అయిందంటున్నారు. ఎప్పుడు ఎస్టాబ్లిష్ అయింది? ఇంకా కేసు ఫైలు చేయడానికి ఎన్ని రోజులు పట్టుతుంది? ఆలస్యానికి కారణమేమిటి?

Sri G. Rajaram :—The Managing Committee of the Society has been suspended and a Departmental person incharge has been appointed. He assumed charge on 2-11-73. Manager of the Society who is the main delinquent is not in the service of the society now. The Circle Officer is pursuing the matter to recover the amount involved in the fraud from the delinquents also.

PLUROSIN DISEASE UNDER THE NAGARJUNA SAGAR PROJECT AREAS IN NALGONDA AND GUNTUR DISTRICTS

548—

* 3154 Q.—Sri M. Nagi Reddy :—Will the hon. Minister for Health and Medical be pleased to state ;

(a) whether the National Institute of Nutrition (NIN) has surveyed the Nagarjunasagar Project ayacut areas in Nalgonda and Guntur Districts.

(b) whether it is a fact that they has reported that 'Plurosin' disease is prevalent in this area ;

(c) if so, the reasons therefor ; and

(d) the steps taken by the Govt. to arrest the disease ?

* The Minister for Health and Medical (Sri K. Rajamallu) :—(a) Yes. The National Institute of Nutrition, Hyderabad had conducted a Survey during 1973, in about 80 villages covering the Guntur and Nalgonda Districts and they found some cases of Flurosis.

(b) The Survey done by the National Institute of Nutrition revealed, the existance of 'Flurosis' in certain villages in the two Districts.

(c) The water samples collected and analysed in the villages showed high level of flouride content in the water in the villages. The people living at least for a period of 30 years in endemic areas of flurosis develop this disease.

(d) Protected water supply is the only method to arrest this disease. The Penchayat Samithies concerned will be advised to take up the protected water supply schemes according to the nature of urgency, subject to availability of funds

I may add here Sir. that a note on this subject prepared by Sri K. A. V. R. Krishnamachari of National Institute of Nutrition, Hyderabad has been distributed to Honourable Members on the last day of previous meeting.

శ్రీ వి. శ్రీకృష్ణ :—80 గ్రామాలు సర్వే చేశారు. వ్యాధి ఉన్నదని తెలుసు 9-30
కున్నారు. అర్జన్సీకూడా ప్రభుత్వం గుర్తించినట్లు చెబుతున్నారు. పంచాయితీలను a.m.
ప్రొటెక్టడ్ వాటర్ సప్లయి చేయమని చెప్పడంకంటే—అసలు ఫండ్సు ఉన్నాయా లేవా అనేది ముఖ్యం, ఈ వ్యాధి సోకి విసర్తించే ప్రమాదం ఉన్నది కాబట్టి ప్రభుత్వమే వెంటనే ప్రయారిటీ బేసిస్ మీద రక్షిత నీటి సరఫరా చేయడానికి పూనుకొంటుందా ?

*శ్రీ కె. రాజమల్లు :—నిజమే. ఇది చాలా పెద్దపని. పంచాయతీలతోకాదు. దీనికి ఎక్కువ డబ్బు కావాలి. అందువల్లనే మొన్ననే ఛీఫ్ ఇంజనీరు మున్నగు పెద్ద అధికారులతో మాట్లాడి ప్రభుత్వ లెవలులోనే యీ కార్యక్రమం తీసుకోవాలని నిర్ణయింపబడింది. ఆ నిర్ణయం గవర్నమెంటుకు అందజేయబడిందికూడా.

శ్రీ డి. వెంకటేశం :—ఈ వ్యాధి చాలా తీవ్రమైనదని ప్రభుత్వంకూడా ఒప్పుకొంటూ సబ్జెక్ట్ టు ఎవైలబిలిటీ ఆఫ్ ఫండ్స్ అనే కండిషనుతోనే రక్షిత నీటి సరఫరా చేస్తామంటే ఎట్లా ? దీనికి టాప్ ప్రయారిటీ యిస్తారా ?

శ్రీ కె. రాజమల్లు :—దానికి నేను సమాధానం చెప్పాను.

శ్రీ కడిపూడి ప్రభాకరరావు :—ప్రకాశం జిల్లాలో కూడా యీ వ్యాధి ఎక్కువగా ఉన్నట్లు యీమధ్య పేపర్లలో చూస్తున్నాము. సబ్జక్ట్ టు ఎవైలబిలిటీ ఆఫ్ ఫండ్స్ అనేది ప్రభుత్వానికి ఒక స్టాక్ ఆన్సర్ క్రింద వస్తుంది. దీనికి టాప్ ప్రయారిటీ యిచ్చి పంచాయతీరాజ్ నుంచి యీ కార్యక్రమం అమలు జరిగేటట్లు శ్రద్ధ తీసుకుంటారా ?

శ్రీ కె. రాజమల్లు :—నేను ఇప్పుడే మనవిచేశాను. ప్రకాశం, నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాలలోనూ, వేరే ప్రాంతాలలోనూ కూడా యీ వ్యాధి ఉన్నది. టాప్ ప్రయారిటీ యిచ్చి భారీయెత్తున యీ కార్యక్రమం తీసుకోవాలని ఒక నిర్ణయం తీసుకోబడింది. గవర్నమెంటుకు కూడా ఆ నిర్ణయం అందజేయడం జరిగింది.

## FILM SHOOTING IN GANDHI HOSPITAL SEC'BAD

549—

*3198-Q. Sri K. Ranga Das (Kollapur):—Will the hon. Minister for Health and Medical be pleased to state:

(a) the name of the motion picture which was shot in the operation theatre of the Gandhi Hospital, Secunderabad, continuosly for two days, by the producers of a film in the last week of October, 1973;

(b) whether the hospital authorities are not aware of the fact that the operation theatres are likely to be exposed to infection, when hundreds of people enter into the operation theatres with shoes and chappals and smoke beedies and cigaret s; and

(c) by whom and for what resons the permission for the same was granted?

* Sri K. Rajamallu:—(a) M/s. Navashakthee Productions Madras were permitted to take a few shots for their motion picture "NEEDA LENI ADADI" in the main operation Theatre of Gandhi Hospital, Secunderabad on 29th and 30th November, 1973.

(b) Shootings of the film were allowed after 2 p.m When the Theatre routine was over. The sister incharge and R.M O. supervised to make sure that persons entered operation theatre in an authorised manner. No persons were allowed inside the theatre with their shoes neither any one was permitted to smoke. They were allowed after downing masks, caps and gowns and change of footwear etc. However to ensure further asepsis the premises was fumigated on the same night.

On 29-11-1973 shootings were done from about 4 p.m to 8 p.m with intervals and for half-an-hour on 30-11-1973. The routine of the theatre was not disturbed in either day and the services of emergency operation theatre were kept avaialble throughout.

(c) Permission was granted by the former Director of Medical & Health Services on the recommendation of the then Superintendent of Gandhi Hospital, Secunderabad.

శ్రీ కె. రంగదాసు :—ఈ సీడలేని ఆడదానికి మద్రాసులో స్థలం దొరకలేదా? గాంధీ హాస్పటలులోనే ఎందుకు స్థలం కావలసి వచ్చింది? వందలమంది బూట్లతోను సిగరెట్లతోను ప్రవేసిస్తే లేదని అంటున్నారు. అపరేషను థియేటరులోనికి ఈ విధంగా ఎలా చేయడం ధర్మమేనా? ఈ విధంగా చేయడంవల్ల ఎమెర్జెన్సీ పేషెంట్లకు ఇబ్బంది కలిగింది, ఒక రోగి చనిపోయాడు. ఇటువంటి గ్రేవ్ మిస్టేక్ జరిగినప్పుడు ఎందుకు డిఫెండ్ చేస్తారు? చర్య ఎందుకు తీసుకోరు?

మిస్టర్ స్పీకర్ :—డిఫెండ్ చేయడంకాదు. ఇన్‌ఫర్మేషన్ చెప్పారు.

* శ్రీ కె. రాజమల్లు :—డిఫెండ్ చేయవలసిన అవసరంలేదు. అప్పుడు జరిగిన విషయం చెప్పాను. రిపోర్టు ప్రకారం బూట్లు వేసుకున్నట్లు రష్ ఉన్నట్లు లేదు. రొటీన్ వర్క్ అయిన తరువాత పర్మిషన్ తీసుకుని ఆ మాదిరి చేయడం జరిగింది. ఇది 29 న. 30 న అర్థగంట మాత్రమే. మొదటి రోజున 4 పి. ఎమ్. నుంచి 8 పి.ఎమ్.వరకు అన్నారు.

శ్రీ కె. రంగదాసు :—మద్రాసులో ఎన్నో ఆపరేషన్ థియేటర్స్ ఉన్నాయి కదా. మద్రాసు ఫిలింవారు ఈ హాస్పిటలులో చేసుకోవలసిన అవసరం ఏమిటి? మద్రాసులో పర్మిషన్ ఇవ్వలేదు. ఇక్కడ పర్మిషన్ ఇవ్వవలసిన అవసరం ఏమి వచ్చిందో చెప్పాలి.

శ్రీ కె. రాజమల్లు :—ఈ చిత్రం ఆంధ్రప్రదేశ్‌లో ప్రొడ్యూస్ చేశారు. ప్రభుత్వం నుంచి వారికి కొంత సహాయం ఉంటుంది. చిత్రం మొత్తం ఇక్కడనే తయారుచేస్తే కొంత సహాయం వస్తుందనేది దృష్టిలో పెట్టుకుని ఇక్కడ చేసినట్లుగా తెలుస్తున్నది.

శ్రీ పి. జనార్ధనరెడ్డి (కమలాపూర్) :—వారు అక్కడ తీయడంవల్ల హాస్పటల్‌కు ఎలక్ట్రిసిటీకి మరల క్లీన్ చేయించడానికి రు. 500 ల వరకు ఖర్చు ఐనది. అదైనా వారు ఇచ్చారా?

శ్రీ కె. రాజమల్లు :—ఎటువంటి ఫీజు ఛార్జి చేయలేదు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—ఒక శాసనసభ్యుడు అక్కడ ఉండి స్వయంగా చూచారు. నేను చూడలేదు అనుకోండి. అక్కడ ఒకరోగి చనిపోయాడు. అపరేషన్ థియేటరులోనికి ఎట్లా ఎలా చేశారు.

శ్రీ కె. రాజమల్లు :—వారు సూపరింటెండెంటుకు వ్రాసారు. ఆయన డైరక్టరుకు వ్రాసారు పర్మిషన్ ఇవ్వవచ్చునా లేదా అని. డైరక్టరు పర్మిషన్ ఇచ్చారు. రొటీన్ వర్క్‌కు దెబ్బ తగులకుండా తీసుకోడానికి అవకాశం ఉంటే తీసుకోవచ్చునని పర్మిషన్ ఇచ్చారు.

Mr. Speaker:–What is it that the Government gains by permitting such a thing?

Sri K. Rajamallu:—Because the whole picture was produced here and this important item was left over. In order to complete the picture, this would have been done. That is only my assumption.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి:—ఒక నెల మూసివేసారు. ఇన్‌ఫెక్షన్ అయినదని. దాని గురించి వారు చెప్పలేదు. ఒక రోగి చచ్చిపోయాడు.

శ్రీ కె. రాజమల్లు :—రొటీన్ వర్క్‌కు నష్టం లేకుండా చేసినట్లు చెప్పబడింది ఎవరూ చనిపోయినట్లు చెప్పబడలేదు.

శ్రీ వి. శ్రీకృష్ణ :—అక్కడ ఆపరేషన్ జరిగిన పేషెంటుకు ఆపరేషన్ ఐన తరువాత ఇన్‌ఫెక్షన్ వల్ల సెప్టిక్ అయినది. ఆ నాటి గలీజువల్ల సెప్టిక్ ఐనట్లు డాక్టర్లు పేషెంటుకు చెప్పారు. అదే కారణమని అక్కడ చెప్పి ఈ రిపోర్టు మంత్రి గారికి పంపారు. పేరు కూడా చెబుతాను—ఎన్. వెంకటేశ్వర్లు అని ప్రకాశం జిల్లాకు చెందినవారు. అదే కారణమని వారికి చెప్పారు. అసలు హాస్పటలులో పర్మిషన్ ఇవ్వడం తప్పు వారికి వేరే సెట్స్ ఉంటాయి మద్రాసులో ఇవ్వడానికి నిరాకరించారు. ఇక్కడ ఎందుకు యిచ్చారు?

శ్రీ కె. రాజమల్లు :—ఈ విషయాలు దృష్టిలో పెట్టుకుని ఇకముందు ఇట్లా జరుగకుండా చూస్తాం.

9-40 a. m. శ్రీ ఎ. వెంకటరెడ్డి :—ఆ ఫిల్ము తీసినవారు తెలుగువారా మదరాసువారా ?

మిస్టర్ స్పీకర్ :—ఎవరైతేనేం,

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :—స్టాఫ్ నర్సు ఆర్. ఎం. ఓ. అధ్వర్యాన ఖుది జరిగిందని వారు ఆపరేషను చేసినట్లు నటించారని వార్తలు వచ్చాయి. దానికి అనుమతి ఉందా ?

Sri K. Rajamallu :—They also give an undertaking that the medical profession will not be shown in bad light in this film.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :—సిబ్బంది కూడా సినిమాలో నటించారా ? నటించినట్లు ఆధారాలున్నాయి.

శ్రీ కె. రాజమల్లు :—ఆ పిక్చరు నేను చూడలేదు. దాని టైటిలు ఏమిటో థీమ్ ఏమిటో కూడా తెలియదు. ఎటువంటి ఆధారాలు లేవు.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :—ఒక సిస్టరు, ఆర్. ఎం. ఓ. అధ్వర్యాన జరిగిందట. ఆపరేషను చేస్తున్నట్టు నటించమని ప్రొడ్యూసర్ కోరినమీదట నటించారట మీ సిబ్బంది మీ అనుమతితో నటించారా లేక వారి యిష్ట ప్రకారం నటించారా ?

శ్రీ కె. రాజమల్లు :—ఉంచే ఉండవచ్చు, తప్పు ఏమీ లేదు

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు :—మంత్రిగారు చెప్పినది కరెక్టు కాదు. నటిస్తే నటించవచ్చుననడం సరికాదు. ప్రభుత్వ పర్మిషను లేనిదే మరొక అపైను మెంటులో యిష్టంవచ్చినట్లు నటించడానికి వీలులేదు. పర్మిషను కావాలి. శ్రీనివాసుల్ రెడ్డిగారు చెప్పినది కరెక్టు.

శ్రీ జె. వెంగళరావు :—చేయడానికి అర్హత ఉందా లేదా అంటే చేయడానికి వీలులేదు. ప్రభాకరరావుగారు చెప్పినది సరియైనది. బహుశ: వారు ఆ ఉద్దేశ్యంతో మంత్రిగారు చెప్పలేదనుకుంటాను.

శ్రీ జె. రాజమల్లు :– పిక్చరు తీసినప్పుడు వారు అక్కడ ఉన్నట్లు ఆధారాలు లేవు. ఉన్నా తప్పులేదని నా ఉద్దేశ్యం. నటించడం గురించి కాదు.

శ్రీ డి. వెంకటేశం :—ఈ మాదిరిగా ఆపరేషను థియేటరులో ఫిల్ము తీయడానికి పర్మిషను యిచ్చినట్లే ముఖ్యమంత్రిగారు ఒకరోజు ప్రొసీడింగ్సు క్వశ్చనవరు ఫిల్ముతీసే ఏర్పాటు చేస్తారా ?

శ్రీ జె. వెంగళరావు :—అధ్యక్షా, నాకు ఏమి అధికారం ఉంది? తమరు ఉండగా నన్ను అడగడం దేనికి ?

Mr. Speaker :—They do not put a proper question. The whole question is–has the Government permitted or can the Director or the Superintendent act on their own in giving permission in such aserious matter· That is the question which you should put and the Minister should answer.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—దానికి చెప్పమనండి.

శ్రీ డి. వెంకటేశం :—ఆ ప్రశ్నకు సమాధానం చెప్పమనండి.

Mr. Speaker :—I cannot myself put a question.

Sri K. Rajamllu :—The Government has not allowed anybody to take part in the film or act in it·

Sri D. Venkatesham :—Then who has permitted·

Sri K. Rajamallu :—Nobody has acted. Where is the question of permission ?

Sri D. Venkatesham :—Permission for shootting.

Sri K. Rajamallu :—Permission was accorded by the Director.

శ్రీ వి. శ్రీకృష్ణ :—హాస్పిటల్సులో సినిమా తీయాడానికి పర్మిషను యిచ్చే అధికారం డైరెక్టరుకు ఉందా? లేక గవర్నమెంటు పర్మిషను తీసుకోవాలా?

శ్రీ కె: రాజమల్లు :—ఇదివరకే చెప్పాను. రూల్సులేవు. ఇకముందు ఏమి చేయాలనేది ఆలోచన చేస్తాం.

## Student representatives in University Managements

550—

*3452 (T).Q.—Sri Nallapareddi Srinivasulreddy (Gudur):—Will the hon. Minister for Education be pleased to state:

(a) whether there is any proposal to take student representatives into Senate, Syndicate or board of Management of all Universities in Andhra Pradesh ; and

(b) if so, when will the proposal materialise?

Sri B. Sriramamurthy (Deputising the Minister for Education):. The proposals sent by the Universities to give representation to the students on the University bodies are under consideration of Government.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :—ఏ ఏ యూనివర్శిటీలకు సంబంధించిన సెనేటు లకు సిండికేటులకు ఆపర్ట్యునిటీ అఫ్ మేనేజిమెంటుకోసం విద్యార్థులను సభ్యులుగా తీసుకోబోతున్నారు ?

శ్రీ బి. శ్రీరామమూర్తి :— మొత్తం అన్ని యూనివర్శిటీలలోకి రిప్రజెంటేషన్ వస్తుంది ఆక్టు అమెండుమెంటు జరిగిన తరువాత.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :—టెక్నలాజికల్ యూనివర్శిటీ, అగ్రికల్చరల్ యూనివర్శిటీలలో కూడా తీసుకుంటారా లేక ఉస్మానియా, ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీలలో మాత్రమే తీసుకుంటారా ?

శ్రీ బి. శ్రీరామమూర్తి :— ఉస్మానియా, శ్రీ వెంకటేశ్వరా, ఆంధ్ర, ఈ మూడు యూనివర్శిటీలకు మాత్రమే ప్రస్తుతం ఉన్న ప్రపోజలు. తరువాత బహుశః ఎక్స్టెండ్ చేయవలసి ఉంటుంది. ఇప్పుడు ఆ నిర్ణయం లేదు.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు :— ఆంధ్ర యూనివర్శిటీలో ఎప్పుడో 1971 లోనే సెనేటులోకి కూడా స్టూడెంటు కమ్యూనిటీకి రిప్రజెంటేషన్ యివ్వాలని రిజల్యూషన్ పాసు చేయడం జరిగింది. దానిని గవర్నమెంటుకు కమ్యూనికేటు చేయడం జరిగింది. సబ్సిక్వెంటుగా జరిగిన సెనేటు మీటింగులో వైస్‌చాన్సలర్‌ను అడిగితే గవర్నమెంటుకు పంపించాము. యాక్షను తీసుకోలేదని అంటున్నారు. రిమైండు చేయడంటే బాధపడుతున్నారు. ఎప్పుడో తీసుకున్న డెసిషను ఎంతకాలం ఆలోచిస్తారు. Can you put a dead-line to it because there is so much agitation from the student community. Why don't you act upon the same resolution immediately.

శ్రీ బి. శ్రీరామమూర్తి :— అధ్యక్షా. జాప్యం జరిగిన మాట నిజమే తొందరలోనే చర్య తీసుకోవచ్చును. 18-3-74 వ తేదీన సమావేశం జరిగింది. ముఖ్యమంత్రిగారు విద్యాశాఖ మంత్రిగారు, ఆదేరకంగా వైస్ చాన్సలర్స్ స్టూడెంటు రిప్రజంటేటివ్స్ అందరూ కలిసి నిర్ణయాలు తీసుకున్నారు. వారికి రిప్రజంటేషను యివ్వడానికి యిదమిద్ధమైన స్పష్టమైన కొన్ని సూచనలు చేయడానికి ముగ్గురు యూనివర్శిటీ వైస్ చాన్సలర్స్ అంగీకరించారు. ఎన్ని సీట్సు యివ్వాలి, నామినేషనా ఎలక్షనా ఏ రకంగా చేయాలి అనే అంశాలను సిఫార్సు చేస్తారు. తరువాత నిర్ణయం తొందరలోనే జరుగుతుంది.

శ్రీ విజయ శిఖామణి (తిరుపతి) :— అధ్యక్షా, యూనివర్శిటీలలో రిప్రజెంటేషను యివ్వాలని మొదటినుంచి యాజిటేషను చేస్తున్నారు ముఖ్యమంత్రిగారు తిరుపతికి వచ్చినప్పుడు అస్యూరెన్స్ యిచ్చారు. సెక్రటేరియటుకి వ్రాస్తే అండర్ కన్సిడరేషను అని రిప్లయి వచ్చింది 1973 ఆగస్టులో. సరీన్‌గారికి వ్రాస్తే అండరు కన్సిడరేషన్ అని రిప్లయి వచ్చింది. ఈ మూడు సంవత్సరాల లోపల పూర్తి చేస్తారా లేదా ?

శ్రీ బి. శ్రీరామమూర్తి :— అంత ఆలస్యం అక్కరలేదు. కొద్ది రోజుల లోనే అయిపోతుంది.

శ్రీ డి. వెంకటేశం :— గత మీటింగులో —When we went to Waltair to attend the meetings of the Andhra University, we were gheraoed by the students and an assurance was given to the students and Vice-Chancellor has come to our rescue saying that he has requested the Government to settle the matter as early as possible. On that we have assured the students that we will take up the matter with the Government. We are not in a position to attend the next meeting. So I request the Hon'ble Minister to settle it by the end of this month. Otherwise it is highly impossible for us to attend the meeting.

శ్రీ బి. శ్రీరామమూర్తి ;— అధ్యక్షా. నేను మనవిచేశాను. ఒక సమావేశం జరిగింది. కొన్ని సూచనలు రావలసిఉన్నవి. తొందరలోనే నిర్ణయం వస్తుంది. అమెండుమెంటు వస్తుంది.

Sri Narayana Reddi :—Sir, the question is representation in Senate, Syndicate and Board of Management-which is different from each other and whether the proposed representation will be confined to Senate or extended to all the bodies. That is to be clarified. Secondly, different universities-either the Vice-Chancellors or the Syndicates are deciding different policies with respect to this representaion and other very important matters. Does the Government take steps to ensure that a uniform policy is adopted by all the Universities within our State to avoid confusion in such an important matter.

శ్రీ బి. శ్రీరామమూర్తి :—అధ్యక్షా రేపు రాబోతున్న చట్టంలో సవరణ జరిగిన తరువాత అన్ని యూనివర్సిటీలలో యూనిఫారంగా ఉంటుంది. యూనివర్సిటీ గవర్నింగ్ బాడీస్ అన్నింటిలో రిప్రెజెంటేషను ఉంటుంది అని మనవిచేస్తున్నాను.

శ్రీ వంకా సత్యనారాయణ ; — అధ్యక్షా, ఈ సెషనులోతీసుకురాలేని పరిస్థితి గవర్నమెంటుకు ఉంటే సెషను అయిపోయిన తరువాత ఆర్డినెన్సు తెచ్చి నెక్స్టు సెషనులో తేవడానికి ప్రభుత్వానికి అభ్యంతరం ఏముంది ?

శ్రీ బి. శ్రీరామమూర్తి :—అధ్యక్షా. ఉద్దేశ్యంలో తేడా లేదు. ఆత్రుత కూడా వారితోపాటే ప్రభుత్వానికి కూడా ఉందని సవినయంగా మనవిచేస్తున్నాను. వారి దగ్గరనుంచి సూచనలు రావాలి. రిప్రెజెంటేషను ఎంత యివ్వాలి, ఏ మేరకు యివ్వాలి. నామినేషనా ఎలక్షనా, ఎలక్షనైతే మెకానిజం ఏమిటి యివన్నీ వివరాల మీద సూచనలు రావలసి ఉంది. వచ్చిన తరువాత ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని మనవిచేస్తున్నాను.

* Sri Syed Hussan (Charminar):—Is it a fact that in view of the unrest among the students and the changed conditions that the present enactment has become obsolute and therefore, the Government is proposing to bring in fresh enactment for the Universities? 9-50 a.m.

Sri Bhattam Sriramamurthy:—Not that way, Sir. It is the avowed policy of the Governament also to give due representation to the students in the governing bodies of the Universities. The only

point is to give a concrete and definite shape to such a policy of the Government, they have sought the support of both the Universities and also the representatives of the students. This has become a common effort and co-operative effort of all the people concerned.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి :—అధ్యక్షా, అగ్రికల్చరల్ యూనివర్శిటీకి టెక్నలాజికల్ యూనివర్శిటీకి ప్రస్తుతము విద్యార్థులను సభ్యులుగా తీసుకొనడం లేదంటున్నారు. ప్రత్యేకముగా ఆలోచిస్తామని చెప్పడంకంటే ఒకేసారి ఆ రెండు యూనివర్శిటీలలో కూడ తీసుకొంటే బాగుంటుందికదా ? అక్కడ ఎందుకు ఘెరావో చేయిస్తారు ?

శ్రీ బి. శ్రీరామమూర్తి :—ఈ యూనివర్సిటీకి ఏ మేరకు కవర్ అవుతుందనేది ఇప్పుడు చెప్పే పరిస్థితిలోలేను. అదికూడ ఆలోచించే విషయమని మాత్రము అంగీకరిస్తున్నాను.

Sri C. V. K. Rao :—I was a Member of the Committee constituted by the University for the purpose whether the students should be taken as Members of its bodies like Senate and Syndicate. We approved it. It was done long, long back. Now, how is it that the Minister is dillydallying with it and not bringing it for discussion here to ratify that thing ? Well, as for the rules that are to be framed, it may be there. He need not wait, Sir, for some proposal to come from the student bodies. Will he take steps or not ?

శ్రీ బి. శ్రీరామమూర్తి :—గౌరవ సభ్యుల అభిప్రాయముతో ఏకీభవిస్తున్నాను. తొందరపడాలి ఆలస్యము చేయకూడదు. సాధ్యమైనంతవరకు చేయడం మంచిదనే ప్రభుత్వ ఉద్దేశ్యము.

శ్రీ వి. శ్రీకృష్ణ :—సి. వి. కె. రావుగారు కూడ కమిటీ ఏదో ప్రపోజల్స్ యిచ్చినట్లు చెబుతున్నారు. కాంక్రీట్ రిప్రజెంటేషన్ ఎట్లా వుండాలి ? అన్నింటిలో వుండాలా ? ఎలక్టెడా, నాన్ ఎలక్టెడా, ఇన్ఫర్మేషన్ రాక వెయిట్ చేస్తున్నాము అని అన్నారు. అక్కడనుంచి వచ్చినట్లేకదా ?

శ్రీ బి. శ్రీరామమూర్తి :—ఆంధ్ర యూనివర్శిటీనుంచి కొన్ని ప్రపోజల్స్ వచ్చినవి. యు. జి. సి. వారు ఒక స్టాండింగ్ కమిటీని వేసుకొని వారు కొన్ని సూచనలు చేశారు. మూడు యూనివర్శిటీల వైస్ ఛాన్సలర్స్ ప్రత్యేకముగా సమావేశము ఏర్పాటు చేసుకొని కొన్ని నిర్ణయాలను తీసుకొన్నారు. విద్యార్థులనుకూడ కలుపుకొని అందరూ ఏకగ్రీవముగా నిర్ణయానికి రావాలని అనుకొనడము నిజము. 18-3-74 న జరిగిన సమావేశాలలో ఈ రకమైన వివరాలతో మరల చర్చించి సూచన చేస్తామని అంగీకరించారు. ఆ రూపములో వారినుంచి నేడో, రేపో రావలసి వుంటుంది. తొందరలోనే పని జరుగుతుంది అని మనవిచేస్తున్నాను.

## Reservation of Seats in Warangal Engineering College for S. V. University Students

551—

* 8453 (R)-Q.—Sri Vijaya Sikhamani :—Will the hon. Minister for Education be pleased to state :

(a) whether there is any reservation of seats for University area students in Warangal Engineering College ;

(b) if so, the number of seats so reserved ;

(c) the number of seats provided to S. V. University area students in Warangal Engineering College when the college was started and the number of seats now provided ;

(d) whether there is any disparity in allotting the seats in the said college between Andhra, Rayalaseema and Telangana areas ; and

(e) if so, the reasons therefor ?

Sri Bhattam Sriramamurthy (Deputised for the Minister for Education) :—

(a) No Sir.

(b) Does not arise.

(c) Up to the year 1967–68 thirty seven percent of the seats earmarked to Andhra Region of Andhra Pradesh State were reserved for the Students of Southern Region of Andhra area consisting of Nellore and Rayalaseema Districts. At present 50% of the total seats are reserved for Andhra Pradesh candidates. Out of which 1/3rd seats are for Telangana area and 2/3rd seats are for Andhra area students

(d) No Sir.

(e) does not arise.

శ్రీ ఆర్. విజయశిఖామణి :—అధ్యక్షా, వరంగల్లు ఇంజనీరింగ్ కాలేజీపైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అధికారము వుంది. 1959 లో 30 సీట్లు కేటాయించడం జరిగినట్లు యూనియన్ సెక్రటరీగారినుంచి నాకు ఉత్తరము వచ్చినది. "In G. O. No. 1359, dated 4-7-1968 an order was passed clubbing the Sri Venkateswara University area with the Andhra University area treating the whole region as single unit the result of which has been a steep fall in the number of students from Sri Venkateswara University area from about 30 to 3 or 4. We are unable to see any reason for the G. O. more than some political compulsion of the time." 1959 లో 30 సీట్స్ వుండేది. ఈనాడు 3 సీట్స్ వెంకటేశ్వర యూనివర్శిటీ ఏరియాకు యిస్తున్నారు. దానిని ఆంధ్ర ప్రాంతముతో క్లబ్ చేశారు. ఇప్పుడైనా వెంకటేశ్వర యూనివర్శిటీ ఏరియాను విడతీసి సీట్స్ ఎక్కువ చేయడానికి ప్రయత్నము చేస్తారా ?

శ్రీ బి. శ్రీరామమూర్తి :—1968 సం.రం వరకు జోనల్ సిస్టమ్ వుండేది. ఆ బేసిస్‌మీద అడ్మిషన్స్ చేస్తూ వచ్చారు. ఈ విషయము సుప్రీం కోర్టు దృష్టిని ఆకర్షించినది. జోనల్ బేసిస్‌మీద అడ్మిషన్స్ చేయకూడదని వారు తీర్పుచెప్పడము జరిగింది. ఆ కారణముగా జోనల్ బేసిస్‌ని విడిచిపెట్టారు. అప్పుడు జోనల్

సిస్టమ్‌పైన అడ్మిషన్స్‌ని అబాలిష్ చేశారు. ఆంధ్రకు, తెలంగాణాకు ఒక నిష్పత్తిలో అడ్మిషన్స్ జరుగుతున్నవి. తిరిగి ఆలోచించాలని అడుగుతున్నారు. తిరిగి ఆలోచించవలసిన అవసరము లేదని చెప్పడము లేదు.

మిస్టర్ స్పీకర్ :—తెలంగాణా ఆంధ్ర అంటే జోనల్ సిస్టమ్ కాదా ?

శ్రీ బి. శ్రీరామమూర్తి :—జోన్స్ క్రింద రాష్ట్రమును విభజించారు తెలంగాణా అంతా ఒక జోన్, ఆంధ్ర ఏరియాను 3 జోన్స్‌గాను చేశారు. నార్దర్న్, సెంట్రల్, సదరన్ జోన్ అని మూడు జోన్స్‌గా చేశారు. ఈ సిస్టమ్ పనికిరాదని సుప్రీమ్ కోర్టు వారు తీర్పు చెప్పారు. 250 సీట్స్ ఉన్నవి. 50 శాతము ఆంధ్ర ప్రదేశ్‌కి చెందుతాయి. తక్కిన 59 శాతము దేశము మొత్తము మీద చెందుతాయి. అంటే 250 స్థానాలలో, 125 స్థానాలు మనకు కేటాయించారు 1. తెలంగాణా, 2. ఆంధ్ర, ఈ రకముగా జరుగుతోంది ఇది ఉన్న విధానము

శ్రీ వి శ్రీకృష్ణ :—అధ్యక్షా, 125 సీట్స్ ఆంధ్రకు కేటాయించారు కాని గౌరవసభ్యులు శిఖామణిగారు వేంకటేశ్వర యూనివర్శిటీ ఏరియాకు 3 సీట్స్ వస్తున్నట్లు చెబుతున్నారు అది చూసినపుడు అన్యాయమని తోచుచున్నది శిఖామణి గారు చెప్పిన వాస్తవ విషయాల దృష్ట్యా ఐనా యూనివర్శిటీని బట్టి ఇంత పర్సంటేజి అని ఇవ్వడానికి అవకాశము ఉంటుందా ?

శ్రీ బి. శ్రీరామమూర్తి :—వారు చెప్పినట్లు 2, 3 స్థానాలు మాత్రమే వస్తున్నవనేది కరెక్టు అని చెప్పలేను. రిజర్వేషను వున్నప్పుడు వస్తాయనుకొన్నవి రాని మాట నిజము, మరల ఆలోచించాలన్నారు. ప్రభుత్వం ఆలోచనలో వున్నది.

Therefore, I submit that this is a matter for re-examination which the Government will certainly do.

శ్రీ సి దాస్ :—ఆంధ్రకు 125 సీట్స్‌ఉంటే కోస్టల్ ఆంధ్రకే రిప్రజెంటేషన్ వుండే విధంగా వుంది. వేంకటేశ్వర యూనివర్శిటీ ఏరియాకు అన్యాయం జరుగుతున్నది కాబట్టి దానిని పోగొడుతారా ?

(జవాబు లేదు)

శ్రీ డి. వెంకటేశం :—అధ్యక్షా, the Sri Venkateswara University is following the old rigid system of Madras rules. వేంకటేశ్వర యూనివర్శిటీలో ఫస్ట్ క్లాస్‌తో ఏ స్టూడెంట్ రాడు A second class student of Sri Venkateswara University is more brilliant than the 1st Class student of Andhra University. ఆంధ్ర యూనివర్శిటీలో 80 పెర్సంటు వరకు ఇస్తారు. మెరిట్ మార్కులను బట్టి అడ్మిషన్స్ ఇవ్వడము వల్ల వేంకటేశ్వర యూనివర్శిటీ వారికి తక్కువ మార్కులు రావడమువల్ల ఇక్కడ సీట్స్ దొరకడములేదు మెడికల్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ పెట్టినట్లు దీనికికూడ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ పెడితే బాగుంటుంది. లేకపోతే మెరిట్ మార్కులను బట్టి సీట్స్ ఇస్తే ఈ పెర్సంటేజీ కూడ వుండదు. అందువల్ల దాని విషయం ఆలోచిస్తారా ?

శ్రీ బి. శ్రీరామమూర్తి :—3 యూనివర్శిటిల విద్యార్థులకు ఇంకొక పరీక్ష పెట్టాలని వారు చెబుతున్నారు.

శ్రీ డి. వెంకటేశం :—మెరిట్‌పై సీటు సెలక్టుచేస్తే ఆంధ్ర విశ్వవిద్యాలయం వారే వస్తున్నారు కాని వెంకటేశ్వర యూనివర్శిటీ వారు రారు అందువల్ల మార్క్సు మెరిట్ ఫాలో అయితే రాయలసీమ వారికి రావు. కామన్ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్ పెడితే కొంత ప్రయోజనంగా వుంటుంది కనుక...... 10.00 a.m.

శ్రీ బి. శ్రీరామమూర్తి :—వేరే పరీక్ష పెట్టే ఆలోచన లేదు.

శ్రీ విజయశిఖామణి :—వచ్చే ఎకడమిక్ సంవత్సరానికి అయినా ఎగ్జామినేషన్ చేయడానికి వీలు ఉన్నదా ?

Sri B. Sreeramamurthy :— I hope it would be possible. Let us see.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు :—ఆంధ్ర యూనివర్శిటీ ఫస్టు క్లాస్ స్టూడెంట్స్ కంటె వెంకటేశ్వర యూనివర్శిటీ సెకండ్ క్లాస్ స్టూడెంట్స్ ఆర్ మోరు ఇంటలిజెంట్ అని వెంకటేశంగారు అనడం ఇట్ ఈజ్ డిస్‌గ్రేస్ టు ఆంధ్రా యూనివర్శిటీ. దీనిని ప్రొసీడింగ్స్ నుండి ఎక్స్‌పంజ్ చేయాలని కోరుతున్నాను

Mr. Venkatesam cannot make any generalisation. He is also a Senate Member of Andhra University.

Sri D. Venkatesam :— The present position is such, Sir. The Rayalaseema students are completely ignored and deprived of the opportunities.

Mr. Speaker :— It is not a comparison of intelligence between the boys of one University to another. You say Venkateswara University is very rigid in correction. That is all.

Sri D. Venkatesam :— That is what I said earlier, Sir.

Mr. Speaker :— No. Not like that. I am going to the next Question.

## Admission of Telugu Medium Students into English Medium of Intermediate

552—

* 3453-(F) Q-Sri S. Papi Reddy ( Kanigiri ) ;—Will the hon. Minister for Education be pleased to state :

(a) whether there is any proposal with the Government to admit X class passed students with Telugu medium of instruction into English medium Intermediate to facilitate their higher studies ;

(b) if so, from when ; and

(c) if not, the reasons therefor ; and the measures taken by the Government to facilitate students to go to higher studies like Medicine, Engineering etc which are necessarily in English medium ?

Sri B. Sreeramamurthi (Deputising the Minister for Education):-

(a) No, Sir.

(b) Does not arise.

(c) In the year 1968, the Government took a policy decision as follows:—

(i) Telugu medium shall be indroduced in the new 2 Years Intermediate course commencing from 1969-70, which will be taken upto the degree level in the succeeding year. English medium will continue in professional colleges and also in post-graduate studies for some time to come.

(ii) In order to facilitate the change over of medium of instruction to Telugu and make it a success. Telugu should be adopted as medium of instruction in all schools. Private managements may establish schools in other languages as media subject to usual grant-in-aid provisions. Where, however another language is the medium of instruction, Telugu must be taught as compulsory language.

(iii) Parallel English medium sections will be provided for some time in select institutions for those who pass new X class in a medium other than Telugu.

Students who pass the Intermediate Public Examination, through Telugu medium are not debarred from going for higher studies like medicine, Engineering etc. either in this State or in other States.

శ్రీ ఎస్. పాపిరెడ్డి :—ప్రస్తుత విధానాన్నిబట్టి హైయ్యర్ స్టడీస్ చేసుకోటానికి ధనికులకే ఎక్కువ వసతి వుంటున్నది కాని పేద విద్యార్థులకు లేకుండా ఉంటున్నది. పేదలు ఉన్నత విద్యకు పోకుండా ఉండాలనే ప్రభుత్వం పాలసీగా పెట్టుకున్నదా ?

శ్రీ బి. శ్రీరామమూర్తి :—పేద విద్యార్థులు ఉన్నత స్థాయికి, ఉన్నతస్థానానికి రావాలి అనే దానికి ఇది దోహదం చేస్తుందని అనుకున్నాము. గౌరవ సభ్యులకు ఉన్న అభిప్రాయాన్ని కంటెస్ట్ చేయాలనే అభిప్రాయంలో నేను లేను.

REGULARISATION OF SERVICES OF R & B AND HIGH-WAYS STAFF

553—

* 3454-(B) Q.—Sri Nallapareddy Srinivasulreddy :—Will the hon. Minister for Public Works be pleased to state :

(a) whether it is a fact that a number of Non-graduate Assistant Engineers were alloted to the Roads and Buildings Dept. after the new Department came into existence in 1965 merging the R & B and High-ways Dept., if so, their number ;

(b) whether it is also a fact that their services were not regularised and seniority fixed since their transfer to the new department ;

(c) whether the service rendered by them in the parent Departments was taken into consideration for the purpose of fixing the seniority and entitling the other service benefits like selection grade etc., and

(d) if not, the reasons therefor ?

Sri Ch. Venkata Rao (The Minister for Public Works):—(a) Yes Sir, 51 Non-Graduate Assistant Engineers from the Public Works Department (Irrigation Branch) were allotted to Roads and Buildings Department on 1-4-1965.

(b) :-Yes Sir.

(c) & (d) :-Proposals for finalisation of the integrated seniority list of Assistant Engineers of Roads and Buildings Department are under consideration and will be finalised shortly.

శ్రీ ఎన్. శ్రీనివాసుల్ రెడ్డి :—ఇంటిగ్రేటెడ్ లిస్ట్ 1971 డిసెంబర్ ఆఖరుకు తయారుచేయబడింది. ఫైనల్ లిస్టు తయారు చేయడానికి ఇంత ఆలస్యం ఎందుకు అయింది? ఎప్పటిలోగా తయారు చేయగలరో తేదీ చెప్పగలరా?

శ్రీ సి హెచ్. వెంకట్రావ్ :—సాధ్యమయినంత త్వరలో ఫైనల్ లిస్ట్ తయారుచేసి సీనియారిటి ఫిక్స్ చేసి ఎవరికి నష్టం లేకుండా చేస్తాము

Sri A. Sreeramulu :—This is pending since the past 10 years. In 1965 this Department was formed. Men were taken from Irrigation, Highways and now new R & B Dept. was constituted. Will the Hon'ble Minister say by what time the final integrated list will come out and whether that would be given retrospective effect because that will give the consequential benefits to the incumbents retrospectively.

శ్రీ సి. హెచ్. వెంకట్రావ్ :—గౌరవసభ్యులు చెప్పిన విషయాలన్నీ దృష్టిలో పెట్టుకొని పరిశీలిస్తాము.

Sri A. Sriramulu :—That is certainly not the answer.

Mr. Speaker :—It may not be satisfactory to you.

Sri A. Sreeramulu:—If it is not satisfactory, it is not an answer. I put a specific question whether the Government would give all the consequential benefits to the incumbents after finalisation of the list, that means retrospective effect to the list.

After all, these people are working for the past 10 years and just imagine their grievances. Kindly tell us whether the benefits will be extended or not.

శ్రీ సి హెచ్. వెంకట్రావ్ :—జాప్యం జరిగిన మాట వాస్తవమే. వారి బెనిఫిట్స్‌కు నష్టం లేకుండా, వారు పుటప్ చేసిన సర్వీసుకు నష్టం లేకుండా సాధ్యమయినంత త్వరలో సీనియారిటి లిస్టు తయారుచేయబడుతుంది.

Misappropriation of Social Welfare funds by the Districts Social Welfare Officer, Kakinada.

554—

* 3338 Q.—Sri C. V. K. Rao :—Will the hon. Minister for Social Welfare be pleased to state :

(a) whether it is a fact that District Social Welfare Officer, Kakinada, East Godavari District was put under suspension in 1973 on allegation of misappropriation of social welfare funds of the Hostels to the tune of nearly Rs. 2 lakhs ; and

(b) if so, whether Government will furnish the full particulars of the charges on the said official ?

(The Minister for Social Welfare) Sri B. Sreerama Murthy :-

(a) Yes Sir. The actual amount involved will be known only after the police enquiry is completed.

(b) The matter is under investigation by the police.

Sri C.V.K. Rao : - I think the Government has been defaulting in discharging its duties in this respect. This Social Welfare Officer is callous, corrupt and inefficient and he is roaming in Hyderabad and I would like to ask whether the Government would expedite this matter or not. This is a very serious matter and so much so necessary action should be taken immediately.

శ్రీ బి. శ్రీరామమూర్తి :—వారు రిఫర్ చేసిన డిస్ట్రిక్టు సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్‌ను సస్పెండ్ చేయడం జరిగింది. రీఇనిస్టేట్ చేసే ఉద్దేశం లేదు. అతను దరఖాస్తు పెట్టుకొన్నా రిజెక్టు చేయడం జరిగింది. చార్జెస్ ఫ్రేమ్ చేసి ఇంతకంటే కఠినచర్య అవసరమేమో చూడాలి. పోలీసు రిపోర్టు వచ్చినతరువాత విధిగా చేయబడుతుంది సభ్యులకు సంతృప్తి కలిగే పద్ధతిలో పనిచేస్తాము రిపోర్టు వచ్చిన తరువాత వారికి తెలియచేస్తాము. వారి సహకారం తీసుకొంటాము వారిని సంతృప్తి పరచే విధంగా చర్యలు తీసుకుంటాము.

శ్రీ సి.వి.కె. రావు :— ఇటువంటి కేసులలో డిలే చేయడంవల్ల ఆఫీసర్స్‌పై ఇండైరెక్టు ప్రెషర్ తీసుకురావడానికి ప్రయత్నిస్తారు ఇది, 73లో జరిగింది. ఇప్పటికి 4, 5 నెలలు అయింది. ఇప్పటివరకూ ఎందుకు ఆలస్యం చేశారు ? తొందరగా పూర్తి చేస్తారా ?

శ్రీ బి. శ్రీరామమూర్తి :— ఐ. జి. పి. పోలీసు ద్వారా సి. ఐ. డి. ద్వారా సంపూర్ణమైన, సక్రమమైన విచారణ చేస్తున్నారు. ఆ రిపోర్టు రావాలి. నెంబర్ ఆఫ్ పర్సన్స్‌ను ఎంక్వయిరీ చేయాలి. వారిని యీ మధ్యనే ఎక్స్‌పిడైట్ చేయమని
10.10 a.m. కోరడం జరిగింది. ఫిబ్రవరిలో చేశారు. స్పెషల్‌గా రిమైండ్ చేయటం జరుగుతోంది. తొందరగా చేయడానికి ప్రయత్నం చేస్తాము,

## MESSAGE FROM THE COUNCIL

Mr. Speaker : -There is a message from the Chairman, Legislative Council.

"In accordance with Rule 150 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council, I return herewith the Andhra Pradesh Appropriation (Vote on Account) Bill, 1974 which was passed by the Andhra Pradesh Legislative Assembly at its sitting held on 26th March, 1974 and transmitted to the Legislative Council for its recommendations duly signed by me and state that this House has no recommendation to make to the Andhra Pradesh Legislative Assembly in regard to the said Bill."

## ANNOUNCEMENT

re: Time for receipt of amendment to the Andhra Pradesh Payment of Salaries and Removal of Disqualifications (Second Amendment) Bill, 1974 and other Bills.

Mr. Speaker :-I am to announce to the House that the amendments to the following three Bills will be received upto 3 p.m to-day

(1) The Andhra Pradesh Payment of Salaries and Removal of Disqualifications (Second Amendment) Bill, 1974.

(2) The Indian Stamp (Andhra Pradesh Amendment) Bill, 1974.

(3) The Andhra Pradesh Agriculture University (Amendment) Bill, 1974.

## BUSINESS OF THE HOUSE.

Sri C. V. K. Rao :—May I draw your attention. Sir. There is 341 which is intended to bring to the notice of the Speaker. Previously there is Zero Hour. You have dispensed with it. 341 are not given due importance that they deserve. I am very much handicapped.

Mr. Speaker :—When did you give 341 ?

శ్రీ సి. వి. కె. రావు :—నేను హాస్టల్‌కు సంబంధించింది 341 క్రింద యిచ్చి చాలా రోజులు అయింది........

మిస్టరు స్పీకరు :—341 క్రింద యీ దినము యిస్తే అది అడ్మిట్ అవుతే రేపు వస్తుంది.. ...

శ్రీ సి. వి. కె, రావు :—341 క్రింద యిచ్చాను. అక్కడ లేబర్ డిస్ప్యూట్‌కు సంబంధించి–లేబరు మినిస్టరుగారికి ఫెసిలిటీస్ కలుగజేయడము గురించి, సంబంధించిన అదర్ పార్టీస్ యిన్‌ఫ్లూయెన్స్ చేసి స్కటిల్ చేస్తున్నారు. దాని గురించి చూడడము అవసరమని భావిస్తున్నాను. చాలా రోజులు అయింది. యిచ్చి. అసిస్టెంటు సెక్రటరీ గారిని రెఫరెన్స్ అడిగితే నన్ను చూపించుమంటున్నారు. What happened, I don't know.

Mr. Speaker :—That was disallowed. Is that information not given ?

Sri C. V. K. Rao :—When an important matter is disallowed, what are we to do ? It concerns 150 persons.

Mr. Speaker :—First of all, I have not permitted you to raise the question. I don't know why it was not intimated to you. I will find out.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అధ్యక్షా, ఇక్కడ సి. ఐ. డి. లు ఎందుకు వుంటారు ? ప్రతి చోట వుంటున్నారు. లాబీలో వుంటున్నారు, మంత్రులకు భయమా? లేకపోతే రూలింగు పార్టీ అయిన కాంగ్రెస్‌కు భయమా ? మీ పర్మిషన్ లేకుండా సి. ఐ. డీ. లు ఎట్లా వుంటున్నారు ?

మిస్టరు స్పీకరు :—ఎక్కడ వున్నారు ?

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—లాబీస్‌లో వుంటున్నారు, హౌస్‌లోపల బయట వుంటున్నారు, మీ పర్మిషన్ లేకుండా ఎట్లా వుంటున్నారు ?

Mr. Speaker :—I will find out.

శ్రీ సి. వి. కె. రావు :—ఏమీ లేదు, మీకు తెలిసిందే మీ ముందుకు వచ్చింది ముఖ్యమంత్రిగారి ముందుకు వచ్చింది, లేబర్ డిస్ప్యూట్ - డిస్ఎలౌ చేస్తే ఎట్లా ? డిస్ఎలౌ చేసినట్లు మాకు తెలియాలా ? We should not in any way bother and take up the issue. It is a burning issue concerning 150 legislators. Their prestige is affected. I don't like to worry you like this. But I should bring this to the notice of this August House A little facility to get, the Minister for Labour should reply for it. I don't know why I should feel so helpless in this matter.

Sri Syed Hasan : -I wish that the Chief Minister..

Mr. Speaker :—What is the procedure? If one member after another is speaking without my permission, how can I permit.

Sri Syed Hasan :—It is "O" hour.

Mr. Speaker :—Absolutely there is no "O" hour. Right from the beginning I said that there is no "O" hour in this House. I am not permitting you.

## CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE.

re : Supply of full quota of Water for crops under T.B.P L.L.C. by the Government of Karnataka at Andhra Pradesh Border:

Sri H. Satyanarayan (Adoni) :—Sir, the problem of water in the low level Tungabhadra Level Channel requires immediate attention especially in the Taluks of Adoni, Alur etc. Actually we had to get about 731 cusecs of water at the border. As a matter of fact, we are not getting that water to which we are entitled to. Actually the Mysore Government is releasing somewhere about 650 or 660, as late as on 15—3—1974. Especially in the summer as a result of evaporation and also as a result of this water coming down, the standing crops in about 50,000 acres are withering away. I made a number of representations to the local Executive Engineer. But unfortunately, he says that he is in a helpless condition and he cannot do anything. Sir, there are about 2 or 3 Executive Engineers from Andhra Pradesh in the Tungabhadra Board. Even they could not do anything. So I thought that I should bring this by way of Call Attention to the notice of the Chief Minister. This is a serious matter. If immediatelly action is not taken by the Chief Minister or our Government at the highest level with the Karnataka Government, there is every prospect of all the crops drying up resulting loss to the Agriculturists there. So I would respectfully submit that the Chief Minister would take up this matter immediately and contact the Tungabhadra Board or the concerned authorities and do the needful in the matter. Otherwise, all the crops will go waste. There is one more factor for your consideration. This year there are about 6600 acres of land that are developed. So there are three factors. Firstly it is summer.

Secondly more land has been developed and thirdly we are getting less water. So let us get our actual share of water from Tungabhadra authorities: Hence, I request the Chief Minister to take up this matter and do something in this matter.

Sri V Krishnamurti Naidu :—The normal supplies to be ensured by the Tungabhadra Board to serve the ayacut in Tungabhadra Project Low Level Canal in Andhra area is 731 cusecs at the border. It has since been brought to the notice of this Government by the Chief Engineer (Major Irrigation and General) that the discharge of 731 cusecs is not being realised in Low Level Canal at the border of Andhra Pradesh at mile 155/5+100, and that the discharge at the border has gone down to as low as 646 cusecs. On account of the low discharge at the border from 4—3—1974 onwards adequate water supply is not being received at the tail end ayacut. Though the matter was taken up by the Chief Engineer, (Major Irrigation and General) with the Tungabhadra Board, no improvement in the discharge is found. It is reported that the present condition of the canal is very bad. Even though all releases in the distributories are controlled as per schedule fixed by the Board, due to heavy seepages it has become difficult to deliver the scheduled discharges at the border. The Chief Engineer (Major Irrigation and General) has reported that he discussed the matter on 19—3—1974 with the Superintending Engineer Tungabhadra Board, and requested him to take effective stop to ensure that the quantity of 731 cusecs of water is discharged in Low Level Canal at the border by rectifying defects. The Superintending Engineer, Tungabhadra Board has assured that he would make all efforts and deliver full quantities of water at Andhra Pradesh border. The matter is being pursued at Government level and Secretary, Tungabhadra Board was addressed by a D.O. letter on 22—3—1974. It is expected that supply of water will improve.

*re*; WATER-SUPPLY IN THE K. C. CANAL BEYOND 15-3 1974.

శ్రీ బి. వెంకటరెడ్డి :—అధ్యక్షా, కె. సి. కెనాలు విషయం అందరకూ తెలుసు. ప్రతి సంవత్సరమూ మార్చి 15 తరువాత నీటి సప్లయి నిలపాలని పి డబ్ల్యు. డి. శక్రటరీగారు ఉత్తరువులు ఇచ్చారు. ఇంజనీరింగు డిపార్టుమెంటుతో సంప్రదించకుండా ఇటువంటి నిర్ణయాలు చేస్తున్నందువలన రైతులకు చాలా ఇబ్బందిగా వుంది. రైతులకు నాట్లు వేయలేకపోవడంవలన నష్టం కలుగుతోంది. చాలీచాలని ఎరువులతో పైరులు వేస్తుంటే ఆ పైరు ఎదగడంలేదు. రైతులకు చాలా ఇబ్బందిగా వుంది. 10,20 am
15-8-74 నుంచి నీరు నిలపాలన్న పి. డబ్ల్యు. డి. శక్రటరీగారు కర్నూలు జిల్లా కలెక్టరుకు, కడపజిల్లా కలెక్టరుకూ ఆదేశాలు యిచ్చారు. మన ముఖ్యమంత్రిగారు వెంటనే నీరు వదలాలని ఏర్పాటులు చేశారు. వారికి ధన్యవాదాలు చెబుతున్నాను. కాని రెండుమూడు రోజులు నీరు నిలపడంవలన చాలా యిబ్బందిగా వుంది. పంటలు దెబ్బతిన్నాయి. ఈ కాలువద్వారా లక్షల ఎకరాలకు నీటిపారుదల వుంది. ఈ పరిస్థితులలో నీరు ప్రవహించకుండా ఆపుదల చేయడంవలన కొన్ని కోట్ల రూ.లు

నష్టం కలుగుతుంది. కనుక ముఖ్యమంత్రిగారు ఏప్రిలు ఆఖరువరకూ నీరు వదలేట్లుగా ఏర్పాటు చేస్తారని ఆశిస్తున్నాను.

Sri V. Krishnamurthy Naidu:—Mr. Speaker Sir. In Government Memo. No. 2314-Irr. V. 2/73-4, dated 24—1—1973 orders were issued for the stoppage of the supply of water for rabi crop in the K.C. Canal ayacut by 15th March, 1974. The Collector, Cuddapah, has since requested for the supply of water in K.C Canal upto 30th April, 1974 to save the standing crop in about 5,264 acres in Cuddapah District. The Collector, Tungabhadra Project Kurnool, also has requested for the extension of supply of water for a period of one month from 15th March, 1974 to save the soni standing crop in about 30,580 acres in Kurnool District. The matter has been examined and orders were issued in Government Memo. No. 899-Irr. V. 2/74-1, dated 25—3—1974 to supply water to the above ayacut upto the end of April 1974. The Chief Engineer has reported that supplies are being continued in the canal as usual and every effort is being made to see that the standing crops do not fail.

*re*: ABOLITION OF THE SYSTEM OF HONORARY MEDICAL OFFICERS IN GOVERNMENT HOSPITALS.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :- అధ్యక్షా, ఇటీవల రాజమల్లుగారు మంత్రి అయిన తరువాత అభ్యుదయ సంస్కరణలు ఎన్నో చేశారు. కాని ఆనరరీ సర్జన్సు ఫిజిషియన్సుగా వున్నవారు ఇకమీదట పనిచేయడానికి వీలు లేదన్నారు. టీచింగు ఇన్స్టిట్యూషన్సు హైదరాబాదు, గుంటూరు, వైజాగులలో వున్నాయి. ఆనరరీ వైద్యులను తొలగిస్తే శిక్షణ యిచ్చే నిపుణుల కొరత ఏర్పడుతుంది. వారికి జీతాలు కూడా పెద్దగా ఏమీ లేవు. కొద్ది జీతంమాత్రమే వుంది, అదికూడా కొంతమంది తీసుకోవడంలేదు. నిపుణుల సర్వీసు మనం కోల్పోతున్నాము కాబట్టి యీ ఆనరరీ సిస్టము తిరిగి ప్రవేశపెట్టాలని కోరుతున్నాను

Sri K. Rajamallu:--Mr. Speaker Sir, The system of having Honorary Medical Officers with a view to utilise the teaching and professional skill of men of outstanding capacities in the Medical profession in training under-graduates was in vogue in Andhra Pradesh. An amount of Rs. 150/- p.m. was paid as honorarium to such Honorary Medical Officers towards conveyance allowance.

This system was abolished in the year 1968 consequent on the imposition of ban on private practice in this State. Although private practice was restored the system of Honoraries was not revived. A number of honoraries continued to be appointed, on an adhoc basis from time to time.

The Government examined the matter afresh in all its aspects, and decided to abolish the system of Honoraries.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులరెడ్డి :—1968 లో అబాలిష్ చేసినతరువాత తిరిగి ప్రవేశపెట్టారు. గతనెలలో మళ్ళీ రద్దుచేశారు. ఎందుకని రద్దుచేశారో మంత్రిగారు

చెప్పాలి. యంగ్ డాక్టర్సుకు పోస్టింగ్సు యివ్వడానికి అలాగ రద్దుచేశారా అంటె అదికూడా కాదు. ఇండియన్ మెడికల్ కౌన్సిలు వారి నిబంధనం ప్రకారంగా 150 మంది ఉంటె ఆరు యూనిట్స్ ఉండాలన్నారు. కాని ఉపరి సిస్టము రీసివేసిన తరువాత గుంటూరు మెడికల్ కాలేజిలో అలాట్‌మెంటు నాలుగు యూనిట్సుకు తగ్గిపోయింది. ఎలాగ యంగ్ డాక్టర్సును ఎంకరేజి చేస్తున్నట్టు? యీ పద్ధతి ఏ విధంగా బాగుంటుందో చూడాలి.

శ్రీ కె. రాజమల్లు:-రద్దుచేసిన తరువాత ఇప్పుడు కొరత ఏమి లేదు. యంగ్ డాక్టర్సుకు హాండ్‌ఫుల్ ఆఫ్ జాబ్స్ వుండాలని ఆ విధంగా చేశారు. ఇప్పుడు కంప్లెయింట్సు ఏమీ లేవు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులరెడ్డి:—గుంటూరు మెడికల్ కాలేజిలో సర్జరివైపు ఆరు యూనిట్సు నుంచి నాలుగు యూనిట్సుకు తగ్గించారు. యంగ్ డాక్టర్సును ప్రోత్సహించాలని ఉన్నప్పుడు ఎందుకు తగ్గించారు?

శ్రీ కె. రాజమల్లు:—అది సరికాదు. అన్నీ ఎగ్జామిన్ చేశాము.

re: Non-implementation of the decisions of the Tripartite Meeting held by the Chief Minister on 6 2-74 in respect of tobacco.

శ్రీ వి. శ్రీకృష్ణ:—అధ్యక్షా, మన శాసనసభ క్రితంసారి సమావేశం అయిన మరుసటి రోజున మన రాష్ట్రంలో ఉన్న రైతులు, పుగాకు కార్మికులు ఆందోళన చేశారు. రెండు విషయాలకు మంత్రిగారు సమాధానం చెప్పాలి. ముఖ్యమంత్రిగారు ఉండాలి మరి రైతుల అలజడిపైన పుగాకుమీద 20 శాతం రేటు పెంచారు. ఇక్కడ కొన్నప్పుడు తక్కువధర ఇస్తున్నారు. యీ అన్యాయంవలన పుగాకు ఉత్పత్తిదారులు ఆందోళన చేసి ప్రభుత్వ దృష్టికి తెచ్చారు. యీ కంపెని యజమానులు లేబరుకు వేజెస్ ఎక్కువగా ఇవ్వాలని పల్లెటూర్లనుంచి లేబరును తెస్తున్నారు. కంపెనిమూసె ప్రయత్నం చేస్తున్నారు. ఈ సమస్యంవలన లెజిస్లేటరుతోనూ, రైతులప్రతినిధులతోనూ పుగాకు కార్మిక ప్రతినిధులతోనూ మేనేజిమెంటుతోనూ ఒక ట్రిపార్టియిట్ మీటింగు ఏర్పాటు చేశారు. నిర్ణయాలుకూడా చేశారు. 20 శాతం రేటు పెంచారు. కాబట్టి ఆ మేరకు రైతునుంచికొనే రేటుకూడా పెంచాలి అనే సూచన చేశారు. దానికి వందరూపాయలు గత సంవత్సరంకంటె ఎక్కువగా ఇవ్వాలని నిర్ణయించారు. నిరుడు పనిచేసే వారిని తగ్గించరాదని సలహా ఇచ్చారు. అది అంగీకరించారు. కాని సమావేశం అయినతరువాత ప్రభుత్వం అక్కడ ఒక స్పెషల్ ఆఫీసరును వేసి అమలుచేసే బాధ్యత తీసుకుంటామన్నారు. కాని రేటు హెచ్చింపు విషయంకాని ఇచ్చిన హామీలు కాని ఏమీ అమలు చేయలేదు. నేషనల్ టుబాకో కంపెనీ ఇప్పటికి మూసివేసింది. ప్రభుత్వం చెప్పినా నేను మూసివేస్తాను 10.30

అని ఖచ్చితంగా చెబుతున్నది. 20% పెంచాలన్న రేటు పెంచకుండా తక్కువ రేటుకు కొనడం ప్రారంభిస్తే మీకు మెమొరాండములు యిచ్చిన తరువాత ఈ కాలింగు అటెన్షను యివ్వడం జరిగింది. ప్రభుత్వం ఇందులో ఎందుకు విఫలం అయింది. అటు రేటును అమలుపరచటంలేదు. ఇటు ఉన్న లేబరును పనిలో పెట్టుకొనడానికి ఇచ్చినటువంటి హామీని యింప్లిమెంటు చేయడం లేదు. వాళ్లు ఇంప్లిమెంటు చేస్తామని ఎందుకు చేయలేదు? ఇలాగే ఇతర కంపెనీలలోకూడా జరుగుతున్నాయి. అందుచేత వీటిపై తగిన చర్యలు తీసుకోవాలని చెబుతున్నాను.

శ్రీ వంకా సత్యనారాయణ —అధ్యక్షా, ఒక పెద్ద పొరపాటు జరిగింది. ఎప్పుడుకూడా రైతులను, కంపెనీ వాళ్లను, కార్మికులను, లెజిస్లేటర్సును పిలిచి త్రైపాక్షిక మీటింగును వేసి ధరలను నిర్ణయించడం జరగలేదు. ఇప్పుడు అలా జరగడమే ఒక అగ్నిపాతంలాగ రైతులకు తయారైంది. అన్ని కంపెనీలవాళ్లు ఐ ఎల్. టి. డి తో సహా వీళ్లను ప్రభుత్వం దగ్గరకు తీసుకొనివెళ్లి మామీద ఒక ధర నిర్ణయించి రుద్దుతారా అని కార్మికులను తీసివేయమని ఇచ్చిన హామీలను అమలు చేయడంలేదు రెడ్‌సాయిల్సు వచ్చేసరికి చాలా అన్యాయం చేసారు. మీటింగులో వారు 17% పెంచుతామని అన్నారు. ముఖ్యమంత్రిగారు మధ్యవర్తిగా 20% డిసైడ్ చేసారు. వాళ్లు ఆమోదించారు. గత సంవత్సరం రెడ్‌సాయిల్సుకు 1 నికి 380 రూపాయలు ఉంటే ఈ సంవత్సరం వారు ఆమోదించిన ప్రకారం 950 రూ. లు ఇవ్వాలి కాని ఈవారంలో వాళ్లు 760 రూ లు 1 నికి చేసారు ఈ వారం అందరూ తగ్గించివేసారు 2 వికి 450 రూ. లు వేస్తున్నారు. ఒక బేలును రెండుగా చేసి ఒకటి 1 వి వేస్తారు. రెండవది 2వి వేస్తున్నారు రైతులు కంపెనీకి తీసుకొని వెళ్లినతరువాత వాళ్లు పుచ్చుకొనకపోతే అప చేలో ఎరువుగా చేసుకోవాలి. వేరే మార్గం లేదు. ఈ సమావేశం చేసినందుకు కక్ష వహించి రైతాంగంయొక్క రేట్లను పర్పస్‌గా తగ్గించివేసారు. ఐ యల్. టి. డి. వాళ్లను ఇతర కంపెనీలవారు ఫాలో అయ్యారు. అందుచేత ప్రభుత్వం చేసిన ఈ పనికి శిక్ష రైతాంగం అనుభవించవలసిన పరిస్థితి వచ్చింది ఇంకా 40 శాతము సరుకు ఉంది వారు రిజక్టు చేస్తున్నారు రైతులకు తీరని యిబ్బందివచ్చింది. కాబట్టి ప్రభుత్వం దీనిని ఎమర్జెన్సీగా తీసుకొని వారిని పిలిచి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను లేకపోతే ఎస్. టి. సి. ద్వారా ప్రభుత్వమే కొనిపించి ఎక్స్‌పోర్టు చేయకపోతే రైతాంగం సర్వ నాశనం అయిపోతారు. వచ్చే సంవత్సరం పంట దెబ్బతింటుంది. తద్వారా మనకు ఫారిన్ ఎక్ఛేంజి రాదు కొవ్వూరులో అసలు పెట్టలేదు. లేబరు మినిష్టరుగారు లేబరుగురించి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు కాని అసలు నిర్ణయించిన ముఖ్యమంత్రిగారు చేతకూడా లేబరు మినిస్టరుగారి స్టేటుమెంటు ఇచ్చినతరువాత ఇంకొక స్టేటుమెంటు యిప్పించాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

Sri L. Laxmana Dass:—Sir, On 6-2-1974, the Chief Minister convened a meeting of the Representatives of Tobacco Growers, workmen and th eemployers to discuss about the hardships in the industry and the following conclusions have been arrived at the meeting:

The management of the Tobacco Companies should adopt a fair and liberal grading policy, by ensuring stricter supervising over the buying points and personnel and ensure that tobacco to higher grade is not down-graded but paid for as per the proper grade.

2. The Companies should offer a 20% increase in price of last year for each of the grades.

3. The management do purchase bulk of their requirements from the farmers directly and reduce purchases from intermediaries to the minimum.

4. The managements of National Tobacco Co., British India Tobacco Co; and Golden Tobacco Company, do ensure that the workers are engaged on work for the maximum number of days and at the maximum numbers of depots.

5. The Commissioner of Labour should visit Guntur and any other place and examine with reference to the facts of each case, how best closure of Depots may be avoided and the maximum number of workers are employed for the largest number of day.

So far as the payment of enhanced prices over the last years price to the growers was concerned, the Chief Minister suggested that the Companies should offer 20% increase over the last year's price for each grade. On 22-3-1974, I made a statement in the Legislative Council on the alleged non-payment of the price by Tobacco Companies. I have indicated that Government would convene, if necessary, a meeting of the managements and pursue with them for the payment of the price suggested by the Chief Minister.

As decided, the Deputy Commissioner of Labour has been deputed to investigate into the grievances of the tobacco labour. He visited Guntur on 12-2-74, to 15-2-1974. The Deputy Commissioner of Labour has stated in his report that there is no reduction in the employment potential or curtailment of tobacco season to an appreciable extent in any of the big Factories except the National Tobacco Company, and the Golden Company. The Golden Tobacco Company however, decided to reopen all its branches which worked in the last season and they did so. The case of the National Tobacco Company is entirely on a different footing.

It has been reported that all the Tobacco Companies have been operating their branches/Depots.. in 1974 season except the National Tobacco Company, which has not opened all its Depots/Branches. The National Tobacco Company is not operating its branches at Rajahmundry, Kovvur, Vijayawada, Bikkavole and Ganapavaram. The Deputy Commissioner of Labour held a joint meeting on

21-3-1974 and 22-3-1974 in which this management had agreed to re-open its branches at Kovvuru and Bikkavole with depleted complement of workers. The understanding it on the basis of tobacco requirements of the Company both for internal consumption and export purposes. The management pleaded their inability to operate the branches at Rajahmundry and Vijayawada as the volume of work at these places is not much in view of non-availability of the required grade and quality of tobacco at these places.

Even at the meeting before the Chief Minister, the management of the National Tobacco Company, Ltd., has categorically stated that the purchases by the Company would entirely depend upon the foreign trade conditions and that this total requirement of the tobacco has come down year after to about six million KGs. and that if they employ all the 15 000 employees as hitherto the number of working days in the season would be less.

The report of the Deputy Commissioner of Labour also reveals that the purchases of tobocco from small traders is a necessity to make up their deficits in particular grades/quality and that the extent of purchase is very small compared to the total purchases of the tobacco companies.

Government are aware of the present situation and are examining how best the impasse could be resolved. In fact the representative of the National Tobacco Company met the Commissioner of Labour and promised to examine the operation of the branches at Vijayawada and Rajahmundry after consulting their head-office. The decision of the Company is expected in a couple of days. All necessary action will be taken to mitigate the hardships of the employees.

10.40 A.M. శ్రీ వి. శ్రీకృష్ణ :—ఇప్పుడు అమలు జరగలేదు, ధరలు విషయం ఏమి జరిగిందంటే ఏమీ చెప్పలేదు. 20 పర్సెంటు ఎక్కువ ఇచ్చారా లేకపోతే తక్కువ ఇచ్చారా అని. అది ఒకటి. తక్కువకే ఇచ్చి ఉంటారనే విషయం అందరికి తెలిసినదే. ఆ రెండు ఇంప్లిమెంటు కావాలంటే మేము ఒక సూచన చేశాము. 20 పర్సెంటు ఎక్కువ ఇవ్వమని ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తే కూడ జరగదు. వాళ్ల టెండెన్సీ ఎంతసేపటికీ ఎక్కువ లాభాలు తెచ్చుకోవాలని కాబట్టి తక్కువకే ఇస్తారు కాంపిటీషన్‌లో. ఎస్. టి. సి. తరఫున గవర్నమెంటు మార్కెట్‌లో నిలబడి కొనడానికి రంగములో ఉంటేనే ఇది సాధ్యముగాని లేకపోతే సాధ్యము కాదు. అది చేయలేదు. రెండవది, పొగాకు కంపెనీల యొక్క టెండెన్సీ మఫిసిల్‌కు వెళ్లడానికి ఎందుకు జరుగుతున్నదంటే ఎక్కడ కంపెనీలు పెట్టినా ఈ వేజ్‌బోర్డు నిర్ణయించేవన్నీకూడ ఇంప్లిమెంట్ చేయించే పని లేబరు డిపార్టుమెంటు ఖచ్చితంగా చేస్తే తప్ప ప్రయోజనం లేదు. ఈ రెండుకూడ చేయకుండా దీనిని అమలుచేయడం అసంభవము. ఈ రెండూ

చేయలేదు. ఈ రెండూ చేయకపోతే జరగదు అని చెప్పాము: మరి ఆ రెండూ ఎందుకు చేయలేదో చెప్పమంటున్నాను.

శ్రీ పంకా సత్యనారాయణ :—అధ్యక్షా, స్పెసిఫిక్‌గా ఒక అల్లిగేషన్ ఉన్నది. ఈ మీటింగు పెట్టడంవల్ల రైతులు, కార్మికులు నష్టపడిపోయినారు. మరి రైతాంగానికి చేయవలసింది చేయకుండా వారు నష్టపడిపోతూఉంటే ప్రభుత్వము చూస్తూ ఊరికే ఉంటుందా ? లేకపోతే రైతులను రక్షించడానికి, కార్మికులకు పని చూపించడంకోసం ఏదైనా యాక్షన్‌లోకి వస్తుందా ?

శ్రీ ఎల్. లక్ష్మణదాస్ :—అధ్యక్షా కౌన్సిల్‌లో ఈ విషయము వచ్చినతరువాత వెంటనే ఈ ప్రయిజస్ సరిగా ఇస్తున్నారా లేదా అనేది అగ్రికల్చర్ డిపార్టుమెంటుకు పంపించారు. ఆ రిపోర్టు వచ్చిన తరువాత వెంటనే వాళ్లను పిలిపించారు. వాళ్లు ఒప్పుకున్నారు చీఫ్ మినిస్టరు ఎదుట. ఒప్పుకొని వయలేట్ చేసినప్పుడు మ్యానేజ్ మెంటును పిలిపించి నేను చెప్పాను. ఏమైనాసరే మారల్‌గా అంగీకరించారు గనుక దానిని ఇంప్లిమెంట్ చేయనప్పుడు చాలా సీరియస్‌గా తీసుకొంటామని చెప్పాను. వాళ్లు రేపు సాయంత్రంలోగా నేషనల్ టొబాకో వాళ్ళ ఎంప్లాయీస్ విషయంలో చెబుతారు. కాని ప్రయిజస్ విషయం అగ్రికల్చర్ డిపార్టుమెంటుకు సంబంధించింది. కనుక అది కౌన్సిల్‌లో వచ్చిన తరువాత అగ్రికల్చర్ డిపార్టుమెంటుకు పంపించాను. వాళ్లు ఆ ప్రయిజస్ ఇస్తున్నారా లేదా, ఎంతవరకు ఇస్తున్నారు అనేది వాళ్లను మీటింగుకు పిలిచి చీఫ్ మినిస్టరుగారిని పిలవడమో, ఎందుకంటే ప్రయిజస్ విషయం లేబర్ మినిస్టరుకు సంబంధం లేదు. అందుచేత ఆ రిపోర్టు వచ్చిన తరువాత ఈ విషయాలన్ని చీఫ్ మినిస్టరు ఎదుట పెట్టి చీఫ్‌మినిస్టరుగారి యెదుట ఒప్పుకొన్నది చేయనందుకు ఏమి చేయాలి అనే విషయంలో ప్రభుత్వము సీరియస్‌గా తీసుకొంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ వి. శ్రీకృష్ణ :—తరువాత ఏమి జరిగిందో ధరలు గురించి, చీఫ్ మినిస్టరుగారిని ఒక స్టేట్‌మెంటు చేయమనండి.

## re : Opening of English medium sections in Degree Colleges.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :—అధ్యక్షా, ప్రతి డిగ్రీ తరగతిలో ఒక ఇంగ్లీషు మీడియం సెక్షన్ ఖచ్చితంగా ఉండాలని ప్రతి ఒక్కరు కోరుతున్నటువంటి విషయము. ఆ విధంగా జరగడం లేదు. ఇంగ్లీషు మీడియం కోరేటటువంటి వ్యక్తులు సఫిషియంట్‌గా నంబరు ఉన్నా కూడ ప్రభుత్వము ఇంగ్లీషు మీడియం సెక్షన్సును డిగ్రీ క్లాసెసులో కూడ ఓపన్ చేయడానికి నిరాకరిస్తున్నారు. ఉదాహరణకు నెల్లూరు పి. ఆర్. కాలేజీలో బి. ఎ. ఫస్టు ఇయరు చదివేటటువంటి వారు సఫిషియంట్ నంబరు ఉన్నారు. వారు రిక్విజిషన్ కూడ ఇచ్చారు మాకు ఇంగ్లీషు మీడియం సెక్షన్ పెట్టండి అని, కాని పెట్టడానికి నిరాకరించారు. సగము సంవత్సరము కూడ అయిపోయింది. మనము ఇక్కడ సెంట్రల్ యూనివర్సిటి పెట్టుకొంటున్నాము. మరి తెలుగులో బి. ఎ. చదివినటువంటి వ్యక్తి పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సులో చదవాలంటే,

ఎం. ఎ. చదవాలంటే అది సాధ్యము అవుతుందేమో ఆలోచించమని కోరుతున్నాను. ఈ సెంట్రల్ యూనివర్శిటీకి మనవాళ్లందరు, ఆంధ్రులు, అర్హులుకాని వాళ్లుగా అవుతున్నారు. అంతేకాకుండా కాంపిటీటివ్ ఎగ్జామినేషన్సులో ఇతర రాష్ట్రాలవారు మన విద్యార్థులకంటే మిన్నగా తయారయ్యేటటువంటి అవకాశాన్ని మనమే కల్పించిన వాళ్లము అవుతున్నాము. ఐ. ఎ. ఎస్, ఐ. పి. ఎస్ ఈ కాంపిటీటివ్ ఎగ్జామినేషన్సు అన్నీ ఇంగ్లీషులో జరుగుతున్నాయి అయినప్పుడు మన విద్యార్థులను పూర్తిగా తెలుగులో తయారు చేస్తున్నందువలన ఈ కాంపిటీటివ్ ఎగ్జామినేషన్సులో ఇతర రాష్ట్రాలతో మనము పోటీ చేయలేని పరిస్థితులు ఉన్నాయి. పూర్తిగా ఇంగ్లీషు తొలగించమని కోరేవాళ్లు ఏ ఒక్కరు ఉండరు. అదే విధంగా పూర్తిగా తెలుగు ఉండాలని కోరేవాళ్లు ఏ ఒక్కరూ ఉండరు. కనుక డిగ్రీ క్లాసులలో నా, కనీసం సఫిషియంట్ నంబరు ఉన్నచోటయినా ఒక ఇంగ్లీషు మీడియం సెక్షను ఏర్పాటు చేయాలని మంత్రిగారు ఈ విషయంలో స్టేటుమెంటు ఇవ్వాలని కోరుతున్నాను.

Sri B. Sriramamurthy:--The following is the policy of Government in regard to medium of instruction at Collegiate level.

(1) Telugu will be introduced as medium of Instruction in the Degree Courses from the academic year, 1971-72.

(2) English will be the alternative medium of instruction. In Osmania University area, the existing facilities with regard to Hindi and Urdu will continue at the Degree level.

(3) For seeking admission to English Medium a candidate not less than 40% in the English language in the qualifying Examination.

(4) The number of English medium sections and Colleges in which these should be opened will be decided each year by mutual consultation between the Universities and Director of Public Instruction.

2. In pursuance of these decisions, English medium sections are not being permitted by Government in a routine manner in every college whether Government or Private. But wherever, there are individual request from the Degree Colleges whether Government or Aided they are being examined on the merits of each case.

3. Tho criteria for permitting English medium Sections in the Degree Colleges (whether Government or Aided) are as follows :

(1) The College should be located in the District Head Quarters.

(2) The place where the college is located should be a Cosmo-Politan town or big commerical centre etc.

(3) There should be no financial commitment to Government either by way of staff accommodation, equipment etc. for 3 years.

(4) There should be a minimum strength of 45 or 50 in the English Medium Section/Sections if permitted.

4. On the basis of above criteria, the following Colleges have been permitted to open English Medium Sections in the Degree courses during the year 1973-74.

1. V. T. College, Rajahmundry.
2. M. R. College Vizianagaram.
3. Hindu College, Guntur.
4. Adoni Arts and Science College, Adoni.
5. Andhra Mahila Sabha College for Women, Hyderabad.
6. S. R. A. and Science College, Kothagudem.
7. Anwarul-Uloom College for Women, Hyderabad.
8. S. N. Vanitha Maha Vidyalaya, Hyderabad.
9. Arts and Science College, Mahabubnagar.

5. In regard to V. R. College, Nellore, telegraphic orders were issued to the Correspondent, permitting him to start English medium sections in the I year B. A. B. Sc., and B. Com. Classes respectively during 1972-73 without grant-in aid and subject to the condition that the strength in each class should not be less than 45. But the Management has reported that there was no strength and only 32 and 33 students have applied for admission into English Medium Sections in B. A, and B. Sc, Classes respectively and hence permission was not given to the management to start English Medium sections during 1972-73 as there was no prescribed strength. So far as the year 1973-74 is concerned, the Management has not sent any proposal to the Director of Public Instruction for the opening of English Medium section.

It will thus be seen that there is a provision for the starting of English Medium Sections wherever the above criteria are fulfilled and that the Government during 1973-74 have sanctioned the opening of English Medium Sections in degree courses in as many as 9 cases.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి ;—ఇప్పుడు నెల్లూరు వి. ఆర్. కాలేజికి సంబంధించి మ్యానేజ్‌మెంట్‌నుంచి 73-74 లో ఇంగ్లీషు మీడియం సెక్షన్ ఓపెన్ చేయాలని రాలేదు కాబట్టి ఉత్తరువులు ఇవ్వలేదని అన్నారు. విద్యార్థులనుంచి వచ్చింది ఎం. ఎల్. ఏస్. నుంచి రెప్రజెంటేషన్సు వచ్చినాయి. మీరు ఇవ్వడానికి అవకాశము వున్నది. గత సంవత్సరం మీరు పర్మిషన్ యిచ్చినారు. ఈ సంవత్సరం కూడ పర్మిషన్ ఇవ్వవచ్చు. ఆ నిబంధనలు చాలా కటువుగా పెడుతున్నారు. ఇంగ్లీషులో 40 పర్సెంటు మార్కులు ఇంగ్లీషులో వచ్చితీరాలి అని. కాని తెలుగులో చదువుకొన్న వ్యక్తి రేపు ఎం. ఎ. లో చేరాలంటే ఏ విధంగా చేరగలడు? ఇప్పుడు సెంట్రల్ యూనివర్శిటీలో ఇంగ్లీషు మీడియంలో చదవాలంటే చదవగలరు? ఈ నిబంధనలు ఎందుకు? అందులో జిల్లా కేంద్రాలలోనే ఈ ఇంగ్లీషు మీడియం సెక్షన్సు పెడతామని అంటున్నారు. మరి డివిజనల్ హెడ్‌క్వార్టర్సుగతి, తాలూకా హెడ్‌క్వార్టర్సు గతి ఏమి కావాలని? తరువాత ఖచ్చితంగా 45 నంబరు లేకపోతే

ఇంగ్లీషు మీడియం సెక్షను పెట్టడాని వీలులేదని అంటున్నారు. కాస్మాపాలిటన్ టౌన్సుగా ఉండాలని అంటున్నారు. మరి ఈ నిబంధనలతో ఏ విధంగా ముందుకు పోవాలో అర్థంకాకుండా ఉన్నది. కనుక ఈ నిబంధనలను సడలిస్తారా ?

శ్రీ బి. శ్రీరామమూర్తి :—అధ్యక్షా, ఇది కేవలము జిల్లా కేంద్రాలకుమాత్రమే వర్తింపచేయడంలేదు. కాస్మాపాలిటన్ టౌన్సు అన్నిటికి వర్తిస్తుంది. తరువాత, 15 కు తగ్గితే ఎందుకు యివ్వకూడదని అన్నారు. మరి ఈ విధంగా ఏదో ఒక నిబంధన వారు చేశారు, 15 నంబరు ఉండాలని. దానికి అకెడమిక్ కారణము వుండవచ్చు. ఏమైనప్పటికీ ఆ నంబరు తగ్గించబాడానికి స్కోపు ఉన్నదా అని వారు రెయిజ్ చేసిన పాయింటును ఎగ్జామిన్ చేయించమని డిపార్టుమెంటును కోరుతున్నాము

## PAPERS LAID ON THE TABLE

10-50 A. M.

(i) AMENDMENTS FOR THE A. P. MINOR FOREST PRODUCE (REGULATION OF TRADE IN ABNUS LEAVES) RULES, 1970.

The Minister for Endowments (Sri Sagi Suryanarayana Raju) - Sir, on behalf of the Chief Minister I beg to lay on the Table: a copy of the amendment issued in G O. Ms. No. 226, Food and Agriculture (For. III) Deparment, dated 26-2-1974 to the Andhra Pradesh Minor Forest Produce (Regulation of Trade in Abnus Leaves) Rules, 1970, in exercise of the powers conferred by section 19 (3) of the Andhra Pradesh Minor Forest Produce (Regulation of Trade) Act 1971, and published as Notification No 5 of the Rules Supplement to Part II of the extra-ordinary Gazette dated 27-2 1974 "

(ii) AMENDMENTS TO THE A. P. FOREST PRODUCE TRANSIT RULES., 1970.

The Minister for Endowments (Sri Sagi Suryanarayana Raju) :—Sir, on behalf of the Chief Minister, I beg to lay on the Table: ' a copy of the amendments issued in G. O. Ms. No 5, Food and Agriculture Department, dated 2nd January, 1974 to the A. P. Forest Produce Transit Rules, 1970 published in the Andhra Pradesh Gazette dated 7th February, 1974 at pages 91-95, as required under sub-section (3) of section 68 of the Andhra Pradesh Forest Act, 1967.

(iii) SEVENTH ANNUAL REPORT OF A. P. VIGILANCE COMMISSION FOR 1971-72.

The Minister for Finance (Sri N. Ramachandra Reddy) : - Sir, On behalf of the Chief Minister, I beg to lay on the Table ; a copy of the Seventh Annual Report of the Andhra Pradesh Vigilance Commission for the year 1971-72.

(iv) Notification issued under sub-section (2) of sec. 63 A of the A. P. Revenue Recovery Act, 1864.

The Minister for Finance (Sri N. Ramachandra Reddy) :—Sir, On behalf of the Chief Minister, I beg to lay on the Table : a copy of the notification issued with G. O. Ms No. 827, Revenue, dated 15-9-1973 and published at page 1015 of Part I of the Andhra Pradesh Gazette dated 18-10-1973, as required under sub-section (2) of section 60-A of the Andhra Pradesh Revenue recovery Act, 1864.

(v) AMENDMENT TO A. P. HOUSING BOARD (APPOINTMENT AND PAYMENT OF FEES TO THE COUNSEL) RULES, 1968.

The Minister for Finance (Sri N. Ramachandra Reddy) :—Sir, On behalf of the Chief Minister, I beg to lay on the Table. a copy of the amendment to the Andhra Pradesh Housing Board (Appointment and payment of fees to the Counsel) Rules, 1968 issued with G. O. Ms. No 471, P & C dated 17-8-1973 and published in the Rules Supplement to Part I of the A· P. Gazette dated 13-9-1973 as required under sub-section (3) of section 70 of the Andhra Pradesh Housing Board Act 1956.

Mr. Speaker :—Papers laid on the Table of the House.

## PAPERS PLACED ON THE TABLE

(I) STATEMENT ON THE NO· OF FAIR PRICE SHOPS AND THE ALLOTMENT OF RICE, IN PURSUANCE OF ASSURANCE GIVEN ON 20-3-1974 IN REPLY TO L. A. Q. No. 3265*

The Minister for Finance (Sri N Ramachandra Reddy) :—Sir, On behalf of the Chief Minister, I beg to place on the Table a copy of the statement on the number of Fair Price Shops and the allotment of rice to these shops in pursuance of the A· P. Legislative Assembly on 20-3-1974 while answering the L A. Q. No. 3265

(ii) REPORT OF THE REVIEW COMMITTEE FOR THE THREE ANDHRA PRADESH STATE AKADEMIES.

The Minister for Social Welfare (Sri B. Srirama Murthy):—Sir, on behalf of the Minister for Education, I beg to place on the Table a copy of the Report of the Review Committee for the Three Andhra Pradesh State Akademies in pursuance of the assurance given while answering the Short Notice Question No.166-A of Legislative Coucil.

Mr. Speaker :—Papers placed on the Table of the House.

## MATTERS UNDER RULE 341

re : BUS ACCIDENT ON TIRUMALAI GHAT ROAD ON 26-3-1974.

శ్రీ పి. వి. కె. రావు :—అధ్యక్షా, నిన్నటి రోజున తిరుపతి వద్ద హృదయ విదారకమైన సంఘటన జరిగింది. దానిపైన మంత్రిగారు స్టేట్‌మెంటు ఇస్తామన్నారు. నేను 341 క్రింద కూడ ఇచ్చి ఉన్నాను. వారు స్టేట్‌మెంటు చేస్తే బాగుంటుంది,

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :—అధ్యక్షా. 26-3-74 మధ్యాహ్నం 12 గంటలకు తిరుపతి దేవస్థానం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రెవిన్యూ సెక్రటరీకి అందజేసిన సమాచారం ప్రకారం—నిన్న ఉదయం సుమారు 5 గంటలకు తిరుమల ఘాట్ రోడ్‌మీద టి టి.డి బస్సు ఎ పి. సి. 6184 నెంబరు గల బస్సు ప్రమాదం జరిగింది. ఆ బస్సు ఉదయం 5 గంటలకు తిరుపతి నుండి తిరుమలకు వెడుతూ ఒక వేలీలో పడిపోయినందువల్ల డ్రయివర్‌తో సహా ఏడుగురు చనిపోవటము, ముగ్గురికి ప్రమాదమైన దెబ్బలు తగలటము, 32 మందికి గాయాలు తగలటం జరిగింది. తిరుపతి

* Printed as Appendix

దేవస్థానంవారు చనిపోయిన వారి కుటుంబమునకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల చొప్పున, ప్రమాదకరమైన దెబ్బలు తగిలిన వారికి ఒక్కొక్కరికి 500 రు చొప్పున, చిన్న గాయాలు తగిలిన ఒక్కొక్కరికి 200 రు. చొప్పున ధన సహాయం చేయటం జరిగింది వివరాల కొరకు ఎదురు చూస్తున్నాము. రేపు ఉదయం నేను వెళ్ళి ఆ డిటెయిల్స్ అన్నీ తెలుసుకొని చెబుతాను.

శ్రీ సి.వి.కె రావు :— ఈ సందర్భంలో నా మనవి ఏమిటంటే—ఒక జ్యుడిషియల్ ఎంక్వయిరీ కండక్టు చేయటం అవసరము. అక్కడ బస్సు కండిషన్స్ ఏమిటి? అక్కడ పరిస్థితులు ఏమిటి? రూట్ ఎట్లా ఉన్నది? ప్రక్కన ఉన్న పిట్టగోడలు బలంగా ఉన్నవా లేదా? ఇవన్నీ పరిశీలించి విచారించటానికి జ్యుడిషియల్ ఎంక్వయిరీ కండక్టు చేయమని కోరుతున్నాను,

శ్రీ వి. శ్రీకృష్ణ :—చనిపోయిన వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు దెబ్బలు తగిలినవారికి ఒక్కొక్కరికి 500 రూపాయలు ఇచ్చారని చెబుతున్నారు. అది న్యాయంగా ఉంటుందా? డ్రయివర్ నెగ్‌లెజెన్సీ వల్ల యీ యాక్సిడెంటు జరిగిందని అంటున్నారు

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :—ఆ డ్రయివర్ కూడ చనిపోయినాడు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— డ్రయివర్ త్రాగి తోలినాడు అంటున్నారు. డ్రయివర్స్ త్రాగకుండా తోలే ఏర్పాటు చేస్తారా? చనిపోయినవారి కుటుంబాలకు వెయ్యి రూపాయలు వంద రూపాయలు ఇవ్వటం ఏమిటి? అది న్యాయంగా ఉంటుందా? మంత్రిగారు వెంటనే టెలిఫోన్‌లో మాట్లాడి ఎవరి తప్పువల్ల యాక్సిడెంట్ జరిగిందో తెలుసుకొని రేపు ప్రొద్దున ఇక్కడ ప్రకటన చేస్తే బాగుంటుంది. మేము అంతా 341 క్రింద ఇచ్చాము

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :—నేను రేపు ఉదయం అక్కడకువెళ్ళి అన్నీ స్పష్టంగా తెలుసుకొని తర్వాత మీకు చెబుతాను

శ్రీ వి. శ్రీకృష్ణ :— వెయ్యి రూపాయలు ఇవ్వటం ఏమిటండి? కట్టెలు కొనుక్కోటానికి ఇచ్చారా? మీరు వెళ్ళినపుడు కనీసం వారికి 5 వేలు, 10 వేలు రు.లు ఇచ్చే ఏర్పాట్లు చేసి రండి తిరుపతి దేవస్థానంకు వచ్చే ఆదాయంబట్టి చూస్తే ఇపుడు వీరికి ఇచ్చే మొత్తం చాలా తక్కువ కాబట్టి వారికి ఎక్కువ డబ్బు ఇచ్చే ఏర్పాటు చేసి రండి

## GOVERNMENT BILLS

### THE ANDHRA PRADESH GENERAL SALES TAX (THIRD AMENDMENT) BILL, 1974.

Sri N. Ramachandra Reddy (Minister For Finance) :—Sir, I beg to move;— "that leave be gran ted to introduce the Andhra Pradesh General Sales Tax (Third Amendment) Bill, 1974."

Mr. Speaker :—The question is:

"that leave be granted to introduce the Andhra Pradesh General Sales Tax (Third Amendment) Bill, 1974".

The Motion was adopted.

THE ANDHRA PRADESH APPROPRIATION (No. 2) BILL, 1974.

THE ANDHRA PRADESH APPROPRIATION (No. 3) BILL, 1974.

Sri N. Ramachandra Reddy:—Sir, I beg to move: 11-00 A. M.

"That the Andhra Pradesh Appropriation (No. 2) Bill, 1974 be taken into consideration."*

Mr. Speaker: —Motion moved.

"I shall also request the Minister to move The Andhra Pradesh Appropriation (No. 3) Bill, 1974 so that the Members can have discussion both the Bills at a time."

Sri C. V. K. Rao:—What about voting?

Mr. Speaker :—I shall put the Bills separately for voting. Now, Sri Ramachandra Reddy to move the next Bill.

Sri N. Ramachandra Reddy :—I beg to move :

"That the Andhra Pradesh Appropriation (No. 3) Bill, 1974 be taken into consideration."*

Mr. Speaker:— Motion moved.

Now Sri V. Satyanarayana initiate the Discussion.

శ్రీ వంకా సత్యనారాయణ :—అధ్యక్షా, ఈ సప్లిమెంటరి గ్రాంట్స్, బడ్జెట్ అలాట్‌మెంట్స్ అన్నీ ప్రభుత్వానికి ఖర్చుపెట్టడం కొంతు కంప్లీట్ అధికారం ఇవ్వబడుతున్నది. ఈ సప్లిమెంటరి గ్రాంట్స్ చూస్తే, మన హెడ్ ఆఫ్ స్టేట్స్‌కు ఏ డిపార్టుమెంటుకు ఈ సంవత్సరంలో ఎంత డబ్బు ఖర్చుపెట్టాలి, వర్క్స్ ఎంత ఉన్నవి, ఎంత కేటాయింపు చేసుకోవాలి అని అంచనా లేనట్లుగా అర్థం అవుతున్నది. ఇంతింత మొత్తాలతో సప్లిమెంటరి గ్రాంట్స్ ఉండడానికి ఆవకాశం లేదు. మా సోదర సభ్యుడు శ్రీరాములుగారు చెప్పినట్లు పెర్‌ఫారమెన్స్ బడ్జెట్ పెట్టనిదే యిటువంటిలోట్లు జరగకుండా ఆపుచేయలేము. ముఖ్యంగా ఈ బడ్జెట్ విధానాలలో తీవ్రమైన మార్పులు తీసుకురావాలి. హెడ్ ఆఫ్ డిపార్టుమెంట్స్‌కు ఈ విషయంలో హెచ్చరిక చేయవలసి యుంటుంది. తమ డిపార్టుమెంట్‌కు యింత ఖర్చు అవుతుందని ప్లానింగ్ లేకుండా, లెక్కలేకుండా 100 రూపాయలు టోకెన్‌గా తీసుకొని లక్షలు, కోట్ల రూపాయలు ఖర్చుపెట్టే విధానాన్ని మార్పుచేయకపోతే బడ్జెట్‌లో మార్పురాదు. ఈ ముఖ్యమైన విషయాన్ని ఆర్థిక మంత్రిగారు ఆలోచించి ఆమోదిస్తారని అనుకుంటున్నాను. సేల్స్‌టాక్స్ కలెక్టు చేయడంలో ఎక్కువ స్టాఫ్ చేయడంవల్ల ఖర్చు ఎక్కువ చూపించారు. కాని సేల్స్‌టాక్స్ బిల్లులోనే ఒక డిఫెక్టు యున్నది. ఆ డిఫెక్టువల్ల డిపార్టుమెంట్‌లో క్రింద పనిచేస్తున్నవారు లంచాలు తీసుకొనేదానికి వీలుయున్నది.

---

*Printed in the Andhra Pradesh Gazette ot Part IV-A Extraordinary dated 26-3-74.

దానిని వారు ప్రభుత్వ దృష్టికి తీసుకురాలేదు. మేము తీసుకువస్తే ఆలోచిస్తామని అన్నారు. మన రాష్ట్రం నుంచి జాగిరి అంతా కంప్లీట్‌గా పన్ను కట్టకుండా తీసుకు వెడతున్నారు అయిదారుకోట్ల రూపాయలు నష్టం వస్తున్నది. ఏజెంట్స్ వసూలు చేస్తున్నారు. ఏజెంట్స్ రైతులు యితర రాష్ట్రాలకు పంపించారని సర్టిఫికెట్స్ తీసుకువచ్చి డిపార్టుమెంట్స్‌కు రిటరన్స్ చూపిస్తున్నారు. ఈ ట్రాన్సాక్షన్‌లో డిపార్టుమెంట్‌కు డబ్బు మిగులుతుంది. సంవత్సరానికి కోట్లకొలది వసూలుచేసి యిచ్చేస్తున్నారు. ఎక్స్‌చెకర్‌కు రావలసిన దానిలో లోటు వచ్చినప్పుడు గత రెండు మూడు సంవత్సరాలుగా ప్రభుత్వ దృష్టికి డిపార్టుమెంట్ తీసుకురాలేదు. దీనికి సంబంధించిన అమెండ్‌మెంట్ తీసుకురావాలి వచ్చే డబ్బు పోతున్నది. మంత్రిగారు కొబ్బరి బొండాలమీద పన్ను వేశారు అది పెరిషబుల్ కమోడిటి క్రింద వస్తుంది. కురిడీలమీద అయితే వస్తుంది. దీనివల్ల వ్యాపారానికి నష్టం వస్తుంది. ఏరియా మీటింగ్‌లు ఏర్పాటు చేస్తాము తెలంగాణాలో అన్నారు. బిల్లులో రైతుమీద వసూలు చేయాలని యున్నది, అది అసాధ్యం గతంలో బ్రహ్మానందరెడ్డిగారు హామి యిచ్చారు. రైతులదగ్గర వసూలు చేయము, కొనేవారి దగ్గర వసూలు చేస్తామని. రైతులే యితర రాష్ట్రాలకు ఎగుమతి చేసినట్లు రికార్డు తయారుచేసి 5, 6 కోట్ల రూపాయలు నష్టం చూపిస్తున్నారు ఎంత త్వరగా సరిచేస్తే అంత త్వరగా డబ్బు నిలవ వుంటుంది ఈ 5, 6 కోట్ల రూపాయలు అక్కడ పోగొట్టుకుంటున్నది పోకుండా వుంటుందని చెపుతున్నాను

షెడ్యూల్డు ట్రైబ్స్‌కు సంబంధించి అనేక హామీలు యిచ్చాము. షెడ్యూల్ ట్రైబ్స్ ఏరియాలో వారి పరిస్థితులు ఆర్థికంగా, సాంస్కృతికంగా బాగు చేయడానికి కంకణం కట్టుకొన్నామని చెపుతున్నారు షెడ్యూల్ ట్రైబ్స్ ఏరియాలో వెల్లడి వారు భూములు కొనకూడదని యున్నది. కాని భూస్వాములంతా ఆ భూములు ఆక్రమించుకొని వున్నారు. షెడ్యూల్ ట్రైబ్స్ యొక్క భూములను ఎవరయితే ఆక్రమించారో వారందరు క్లియర్ ఆఫ్ చేయాలని ప్రభుత్వం నిర్ణయం చేయాలి. పశ్చిమగోదావరి జిల్లా పోలవరం తాలూకాలో నాలుగువేల ఎకరాలు భూస్వాములు ఆక్రమించుకొని వున్నారు ఆ కోయవారు ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తే వాటిని లిటిగేషన్‌లో పెట్టి కోర్టు చుట్టూ త్రిప్పుతున్నారు. మొన్నకూడ బడ్జెట్ సందర్భంలో ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చాను ఈ సమస్యకు పరిష్కారం చెప్పలేదు. పోలవరం ఏరియాలో జంగారెడ్డిగూడెం ఏరియాలో నక్సలైట్సును పట్టుకొనే పేరుతో పోలీసు క్యాంపులు పెట్టి ఎవరైతే భూస్వాములు ఆక్రమించారో వారిదగ్గర విందులు ఆరగించి వారికే సహాయం చేస్తున్నారు. ప్రభుత్వం ప్రకటన ప్రకారం భూములు వస్తే వాటిని కూడ భూస్వాములు ఆక్రమించారని స్పెసిఫిక్ కేసులు తీసుకువచ్చాము Enquiry చేయండి. వారిని సోషల్ అండ్ ఎకనమికల్‌గా ఏ రకంగా డెవలప్ చేస్తారు? పశ్చిమగోదావరి జిల్లాలో వెస్టరన్ సైడ్ అనేక గ్రామాలలో నీటికొరత యున్నది. కళ్లకు నీళ్లు కనబడతాయి గాని వేసవిలో మైళ్ల దూరం ఇసుకలో పోవలసి యున్నది. కొవ్వూరు మొదలుకొని నరసాపురం వరకు గోదావరిని

అనుకొని ఉన్న ప్రతి గ్రామంలోను నీటి కొరత యున్నవని ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగింది ఆ నీటి సమస్య పరిష్కారం చేయలేకపోయింది. పెద్దవారు అయితే యిళ్లలో పైపులు వేయించుకోగలరు గాని హరిజనులు పేదవారు మాత్రం చాల యిబ్బంది పడుతున్నారు. ఈ గ్రామంలో ప్రతిచోట హరిజన వాడ యున్నది. అక్కడ దీనిని పరిష్కారం చేయడం కోసం ప్రభుత్వం తక్షణమే పూనుకొని నీటి కొరత లేకుండా చేస్తారని కోరుతున్నాను.

మినిమమ్ వేజెస్‌కు సంబంధించి శ్రీకృష్ణగారు ప్రభుత్వ దృష్టికి తీసుకు వచ్చారు. లక్షలాది ప్రజానీకం మినిమమ్ వేజెస్ లేకుండా అనేక ఫ్యాక్టరీలలో, అనేక సంస్థలలో పని చేస్తున్నారు. లక్షల మందికి సంబంధించి ప్రభుత్వం వారు మినిమమ్ వెజెస్ అమలు చేసే విషయమై ఏమి సమాధానం చెప్పలేదు. ఏఏ వర్గాలకు అయితే మినిమమ్ వెజెస్ వర్తించడం లేదో వర్తింప చేస్తామని ప్రకటన చేయవలసి యుంటుంది. ప్రభుత్వం వారిది 50 పర్సెంట్, ప్రైవేటు వ్యక్తులు 50 పర్సెంట్ పెట్టుబడితో నిడదవోలు తాలూకాలో తాడిమళ్ల దగ్గర మోడరన్ రూఫింగ్ ఫ్యాక్టరీ కట్టారు. లక్షల రూపాయలు గడిస్తున్నది. మినిమమ్ వెజెస్ యాక్టు, ఫ్యాక్టరీ యాక్టు ఏమి లేదు. జంగిల్ యాక్టు ప్రకారం నడిపించుకుంటున్నారు. ఎక్కువ మంది హరిజనులు పని చేస్తున్నారు. అది ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చాము. ప్రభుత్వం ఏమి చేయలేకపోతున్నది. ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం చేస్తున్నారు. వారు ఎకరం 500 రూపాయల చొప్పున కొని 10 వేల రూపాయలు వ్రాయించి వాళ్ల వాటా క్రింద లెక్క రాకుండా, వారు పెట్టుబడి పెట్టకుండా ప్రభుత్వ డబ్బుతో వ్యాపారం చేస్తున్నారు, అట్లా ప్రభుత్వం డబ్బు ఉన్నచోట మినిమమ్ వెజెస్ యాక్టు ఫ్యాక్టరీ యాక్టు అమలు జరపకపోతే కార్మికులు ప్రజలు ప్రభుత్వం గురించి ఏమి అనుకుంటారో ఆలోచించమని కోరుతున్నాను.

పోలీసు జబరదస్తీ విషయంలో టిపికల్ కేస్ మీ దృష్టికి తీసుకువస్తున్నాను. సి. కృష్ణప్ప. ఎమ్. ఎ. బి. టి. ఆయన కర్నూలు జిల్లాలో పాణ్యందగ్గర సిమెంట్ ఫ్యాక్టరీ ఏరియా సిమెంట్ నగర్‌లో హెడ్‌మాస్టర్‌గా ఉన్నారు. ఆయనను అక్కడ ఉన్న మేనేజిమెంట్ రాజీనామా చేయమంటే నిరాకరించారు. ఆయన మీద క్రిమినల్ కేస్ పెట్టి స్కూల్‌లో ఉన్న వారిని అరెస్టు చేసి రిమాండ్‌లో పెట్టారు. బాక్‌వర్డ్ కమ్యూనిటీ. కుమ్మరి. ఆయన ప్రభుత్వానికి విన్నవించుకొన్నాడు. దానిమీద ప్రభుత్వం ఏమి చేస్తున్నారో ఒక సారి పరిశీలించండి. రాష్ట్రంలో యిటువంటి ఘటనలు ఎన్నో ఉన్నాయి. మేము చెప్పిన స్పెసిఫిక్ కేస్ గురించి ఎంక్వయిరీ చేయండి. నేను బడ్జెట్ సందర్భంలో మంత్రిగారికి విజిలెన్స్ సెల్, విజిలెన్స్ కమిషన్ గురించి. ఎ. సి. బి. గురించి ముఖ్యమైన సూచన చేయడం జరిగింది. దానికి సమాధానం చెప్పలేదు. గెజిటెడ్ ఆఫీసర్స్, ఐ. పి. ఎస్. ఐ. ఎ. ఎస్. ఆఫీసరుల లంచగొండి కేసులు వచ్చినప్పుడు ప్రభుత్వం యింటర్‌ఫియర్ కాకుండా త్వరత్వరగా పరిష్కారం చేయాలి. ఫలానా ఫలానా కేసులు అని స్పష్టంగా

చెప్పాము. డైరక్టర్ ఆఫ్ ప్రింటింగ్, డిప్యూటి డైరక్టర్, గోవిందరాజన్, శ్రీనివాసాచారి యిటువంటి హేమాహేమీలు కరప్షన్‌లో యిన్‌వాల్వ్ అయినప్పుడు ఎందుకు ప్రభుత్వం తాత్సారం చేస్తున్నది. మన యాక్టులోనే డిఫెక్టు యున్నది. ఆ డిఫెక్టును సరిచేయడం కోసం ప్రయత్నం చేయాలని మనవిచేస్తున్నాను.
11.10 a. m. ఎందుకంటే శాసనసభకు వాటిపైన చెక్ వుండాలి. ఇప్పుడు మాత్రం ఎన్ని కేసులు పెట్టింది, ఎన్ని కేసులు పోయింది రిపోర్టు పెడుతున్నారు. పెద్ద పెద్ద ఆఫీసర్స్‌పై—ఐ.సి.ఎస్, ఐ.ఎ.ఎస్ ఆఫీసర్సు, హెడ్ ఆఫ్ డిపార్టుమెంట్సుపై కంప్లెయింట్స్ వచ్చినప్పుడు ప్రభుత్వం డిఫర్ అయితే ఎందుకు డిఫర్ అయినదో, వాటిపై తీసుకున్న చర్యలేమిటో, ఏ చర్య తీసుకోకపోతే ఎందుకు తీసుకోలేదో ఆ విషయాలన్నీ శాసన సభకు తెలియాలి. నేనింతకుముందు మనవిజేసినట్లుగా శాసనసభకు వాటిపైన చెక్ వుండాలి. అలాగే, ఎ సి బి ని స్ట్రెంతెన్ చేయాలని నేను మనవిజేస్తున్నాను. నాలుగు జిల్లాలకు కలిపి ఒక డిప్యూటీ. యస్.పి.ని పెడుతున్నారు: మొత్తం జిల్లాకు ఇనస్పెక్టర్‌ను పెడుతున్నారు. దీనిని కేవలం అఫీషియల్స్‌కే కాకుండా, నానఫిషియల్స్‌కు కూడా ఎప్లయ్ చేయాలని నేను సూచించాను. కేరళలో వారు బిల్లు తీసుకువచ్చారు. దీని స్టేటస్ పెంచారు నానఫిషియల్స్‌లో కూడా లంచగొండితనాన్ని నిరోధించడానికి వారు అనేక చర్యలు తీసుకుంటున్నారు. ప్రజలలో కాన్ఫిడెన్స్ క్రియేట్ కావడానికి, పరిపాలన సమర్థవంతంగా నడవడానికి యిటువంటి చర్యలు చాలా అవసరం. ప్రభుత్వము ఎందుకు అటువంటి బిల్లుతో ముందుకు రావడం లేదు? అఫిషియల్స్‌ను, నానఫిషియల్స్‌ను లంచగొండితనానికి సంబంధించి దానిని కంట్రోల్ చేయడానికి ఒక మెథడ్ లేకపోతే దీనిని ఏ మాత్రం కూడా అరికట్టలేము. లంచగొండితనాన్ని అరికట్టడానికి ప్రభుత్వం ఏమి స్టెప్స్ తీసుకుంటున్నదో స్పెసిఫిక్‌గా చెప్పాలి.

అట్లాగే, యీ మధ్య బియ్యం ధర తగ్గడానికని, యీ చెక్‌పోస్టుస్ ఎత్తివేస్తే ధర తగ్గిపోతుందని మన ముఖ్యమంత్రిగారు ఏక్‌దమ్‌న—పూర్వం రాజగోపాలచారిగారు కంట్రోల్స్ ఎత్తివేసినట్లుగా—ఒక్కసారి ప్రకటన చేశారు, మేము చెప్పాము—మీరు యీవిధంగా ధరలను అదుపు చేయలేరని; కాని, చూడండీ నా తడాఖా అన్నారు. దానివల్ల యిప్పుడు రూపాయి నుండి కిలో రెండు రూపాయలు, అంతకు పైగా పెరిగింది. ఇప్పుడు అలాగే మరొక సమస్య కూడా వచ్చింది. సిమెంటు డిస్ట్రిబ్యూషన్‌లో మన వద్ద కంట్రోల్ వుంది; ఇప్పుడు కంట్రోల్ తీసివేశాము అన్నారు. 26 నుంచి 28 రు.ల వరకు ఇప్పుడు బస్తా అమ్ముతున్నది. దానిపై ఏమిటి చేస్తున్నారు? గవర్నమెంటు పనులకు మాత్రం కోటాలో 25 పర్సెంట్ తహసిల్దారుకు అధికారం యిచ్చారు, తక్కిన 75 పర్సెంట్ ఓపెన్ మార్కెట్ అన్నారు. అందుచేత వారిష్టం వచ్చినట్లుగా వారు అమ్ముతున్నారు, కొరత సృష్టింపబడింది. ప్రభుత్వానికి తెలిసో, తెలియకో విజయవాడలో ఉన్న సిమెంటు ఫ్యాక్టరీ నాలుగు వేల బస్తాలు బొంబాయికి, కలకత్తాకు ఎగుమతి చేయడం జరిగింది. ఇక్కడ పరిస్థితి,

ఇక్కడ డిమాండును, ఇక్కడి అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఇక్కడ అమ్మకుండా ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేశారు. దానిపై ఎంక్వయిరీ చేశారా? దీనికి సంబంధించి ఏమి చేయదలచుకున్నారు? ఎంక్వయిరీ చేయించండి ఈ సందర్భంలో అతి ముఖ్యమైన విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకురావలసిన అవసరమున్నది. విజయవాడ, గుంటూరు, కాకినాడ, విశాఖపట్నం, రాజమండ్రి మొదలైన అనేక పట్టణాలలో ఐదువేలకు మించి, పదివేలకు మించి బిల్డింగు వర్కర్సు వున్నారు. సిమెంటు కొరత వలన అనేక నిర్మాణాలు, చిన్న పెద్ద రిపేర్సు కార్యక్రమాలు కూడా ఆగిపోయాయి. ఇళ్లు బాగుచేసుకోవడానికి రెండు బస్తాలు, మూడు బస్తాలు, ఐదు బస్తాలు ఆ విధంగా సిమెంటు కావలసి ఉంటుంది. రెండు బస్తాలు కావాలంటే మార్కెట్‌లో బ్లాకులో కొనుక్కోవడానికి తయారు కావాలి. అందుచేత, అంత పెట్టి కొనేశక్తి లేక, అసలు ఆ కార్యక్రమాన్నే వారు మానివేస్తారు. ఇళ్లు బాగుచేసే వర్కర్సు కలిసి పది బస్తాలు కావాలి, మేము ఫలానా చేస్తున్నాము అని తహసిల్దారుకు ఆ లేబర్, గనుక వెడితే బస్తాలవరకయినా ఇచ్చే అధికారం తహసిల్దారుకు ఇవ్వాలి. పదిబస్తాల వరకు యిచ్చే డైరెక్టు మెథడ్ ఇంట్రడూస్ చేస్తే మంచిది. లేకపోతే ఆ వర్కర్సులో నిరుద్యోగం పెరిగి హాహాకారం ప్రారంభమైనది. వారు చాలా బాధ పడుతున్నారు. అందువలన ఆ విధంగా చేయవలసినదిగా మనవిజేస్తున్నాను

అట్లాగే హైకోర్టు విషయంలో ఈ మధ్య జరిగిన నాటకం మంత్రిగారి దృష్టికి తీసుకొచ్చాను. మనకు అధికారం వుంది. కాన్‌స్టిట్యూషన్ ప్రకారంగా మొత్తం జడ్జెస్ అంతా కలిసి లిస్టు మనకు పంపించాలి. అది మన ప్రభుత్వం ఆమోదించి ఉద్యోగాలు ఇవ్వాలి. ఈ సెషన్స్ జడ్జెస్‌కు, 40%, అట్లాగాకుండా, ఒక్క చీఫ్ జస్టిసే ఫైనల్‌గా పంపించారు. ముందు అయిదుగురు అన్నారు. అయిదుగురు అనంగానే వారు తీర్మానంచేశారు, ఇది అన్యాయం సెలెక్టుచేసిన ఆరుగురు కాండిడేట్స్ కరెక్టు కాండిడేట్స్ కాదని గవర్నమెంటుకు తెలియజేస్తే మన చీఫ్ సెక్రెటరీగారు హైకోర్టుకు వ్రాస్తే, హైకోర్టు వారు ఏమని రిప్లయ్ ఇచ్చారు? బార్ అసోసియేషన్ వారు పాస్ చేసిన తీర్మానంలో మూల విషయాలు కరక్టే అన్నారు. తరువాత, వారు ఆరుగురిని స్పెసిఫిక్‌గా సూచించలేదు. అటువంటప్పుడు ప్రభుత్వం ఎట్లా నామినేట్ చేసినట్లు? నిన్నటిరోజున గవర్నమెంటు ప్లీడర్ ఆర్గ్యూ చేస్తూ— చాలా కరెక్టుగానే సెలెక్టు చేయటం జరిగిందని అన్నారు. ఏ బేసిస్‌పై కరెక్టుగా సెలెక్టు చేశారు? ఒక సభ్యుడు స్పెసిఫిక్‌గా, డాటా అంతా యిచ్చి, యిక్కడ కాన్‌స్టిట్యూషన్‌ను వయొలేట్ చేయడం జరిగింది, యిక్కడ తప్పు చేశారు అని చెప్పినప్పుడు ప్రభుత్వం ఎందుకు ఎంక్వయిరీ చేయదు? ఇందులో ప్రభుత్వానికి వున్న యింటరెస్టు ఏమిటి? కాన్‌స్టిట్యూషనల్‌గా కూడా చేయవలసిన పనులు వారు చేయనప్పుడు—ప్రభుత్వానికి రైట్ వుంది ఇంటర్‌ఫియర్ కావడానికి. నేనిప్పుడు ప్రభుత్వ దృష్టికి ఎందుకు తీసుకువస్తున్నానంటే, యివి తేలిగ్గా చూస్తూ, కోర్టులు కూడా వారిష్టం వచ్చినట్లుగా వారు ఏమయినా చేయడానికి అవకాశం అని వారిష్టం వచ్చి

నట్లుగా చేస్తూవుంటే, అడిగే అధికారం కూడా లేకుండా పోవడం సరికాదని నేను యిది స్పెసిఫిక్‌గా ప్రభుత్వ దృష్టికి తెచ్చాను కాబట్టి, యీ విషయమై సమాధానం చెప్పాలని, కనీసం ఎంక్వయిరీచేసి నేనుచెప్పింది తప్పో, ఒప్పో నాకు చెబితే శాటిస్‌ఫై అవుతానని మనవిజేస్తున్నాను. ఇంక బడ్జెటుగురించి, ఆర్థిక మంత్రిగారు స్పష్టంగా అందరికి అర్థమయ్యేట్లుగా, ఎక్కువ సప్లమెంటరీస్ అడగకుండా వుండేట్లు, బడ్జెటింగ్ విధానంలో మార్పులు తీసుకువస్తారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

Sri C. V. K. Rao :--The debate on Appropriation Bills will be restricted to matters of public importance or the administrative policy. As such I take up certain items so draw the attention of the Minister.

అయితే మంత్రులకు కావలసినది తమ హోదా తప్ప, శాసనసభను గౌరవించే దృక్పథం లేకుండా వున్నందుకు నేను చాలా విచారిస్తున్నాను. ఓటింగు సమయంలో ఓడిపోయినట్లయితే తమ పదవులు పోతాయనే భయంతోతప్ప, తమకు వున్న బలాన్ని ఆధారం చేసుకొని శాసనసభలో ఏమి ప్రస్తావనకు వస్తున్నది, ప్రజలకు ఏమి చేసినట్లయితే ఉపయోగకరంగా వుంటుంది అనే ఆలోచన లేకపోవడం చాలా దురదృష్టకరం. ప్రజాస్వామ్యం సోషలిజం, ఎన్నుకోబడి వచ్చిన మనుషులుగా, పూర్తి బాధ్యతతో మంత్రివర్యులు ప్రవర్తించకపోతే యిక యీ దేశం గతి ఏమికావాలి? ఈనాడు యింత డబ్బు ప్రజలు ప్రభుత్వంపాలు చేస్తున్నారుగదా. ఇది ప్రజలకు ఉపయోగం జరిగేటట్లు ఖర్చు పెట్టాలిగదా. అయితే బ్యూరోక్రసిపై వారెంత ఆధార పడుతున్నారో చూడండి. సమర్థవంతమైన మంత్రులు, నిజాయితీగలిగిన మంత్రులు కాని పక్షములో పూర్తిగా బ్యూరోక్రసీపై ఆధారపడతారు. అసమర్థులుగాను, నీళ్లుకారే మనుషులను చెయ్యడానికి బ్యూరోక్రసీ టాప్ ప్రయారిటీ పొందుతుంది. ఈ పరిస్థితిలో శాసన సభలను, ప్రజాస్వామ్యాన్ని ప్రజలు ఎట్లా గౌరవించగలరు? నాకు అనేక దృష్టాంతాలు వచ్చాయి మంత్రి నిస్సహాయుడు అయిపోతున్నాడు ఉత్తరం వ్రాస్తే ఫలానా సెక్రటరీకి పంపించామంటారు, కాని ఆ ఫలానా సెక్రటరీనుంచి వచ్చే సమాధానమేమీ ఉండదు. ఇంక మంత్రి చేసేపని ఏమిటి? పోస్టాఫీసు పనేనా ఆయన చేసేది? ప్రజలకు ప్రాతినిధ్యం వహించే శాసనసభ్యుడు మంత్రి ఒక ప్రజల సమస్యపై ఉత్తరం వ్రాసినప్పుడు దానిని సెక్రటరీకి పంపించాను అంటే ఆ పని శాసనసభ్యుడు చేయలేడా? అని వారు కోల్డు స్టోరేజిలో పడేస్తున్నారు. ఏ సమస్యను తీసుకువచ్చినా ఒకేరకమైన ట్రీటుమెంటుతప్ప, శాసనసభలో ప్రజాప్రతినిధులు ఏ ప్రజా సమస్యలు తీసుకువచ్చినా వాటిని పట్టించుకునే పరిస్థితి లేదు. కొన్ని సంవత్సరాల అనుభవంతో యీ విషయాన్ని నేను చెబుతున్నాను. రానురాను పరిస్థితి మరీ క్షీణించిపోతున్నది ఒక చిన్న విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తాను ఈ విషయాన్ని నేను యింతకు ముందు చెప్పాము, శాసనసభ్యులకు మాకు ఒక విడిది ఏర్పాటు చేశారు. అక్కడొక

క్యాంటీన్, ఒక చిన్న క్యాంటీన్ ప్రొప్రయిటర్ అక్కడి వర్కర్సుకు అన్యాయంచేస్తే ఆ విషయాన్ని దృష్టికి తీసుకువచ్చినాకూడా, ఇక్కడ ప్రభుత్వం ఏమీ పట్టించుకోకుండా వ్యవహారమంతా సాగిపోతున్నది. ఇది సిగ్గుపడవలసిన విషయం కాదా? నేను లేవదియ్యడమేకాదు, అనేకమంది చెప్పడం జరిగినది ఎంతమంది చెప్పినా, ఇంత నిర్లక్ష్యం వహిస్తున్నారంటే, పెద్ద పెద్ద సమస్యలగురించి వీరింకేమిచేస్తారు? సామాన్య ప్రజలకు యింక రక్షణ నిమిటి యిస్తారు? ఇంత దురదృష్టకరమైన పరిస్థితిలో మన మంత్రులు, పరిపాలనా యంత్రాంగం వున్నదని చెప్పడానికి నేను చింతిస్తున్నాను.

జిల్లా పరిపాలన ఈనాడు ఏవిధంగా వున్నదో మనకు తెలుసు. ప్రతి జిల్లాలో కూడ కలెక్టరు పూర్తిగా ఒక డిక్టేటరుక్రింద వ్యవహరిస్తున్నాడు. ఫేయిర్ప్రయిస్ షాప్సుగాని, యింకొకటిగాని అక్కడ జరుగుతున్న అక్రమాలు అన్నీ యిన్నీ కావు. ఎందుకంటే ప్రతినిత్యం ప్రజలకు కావలసిన బియ్యం, పంచదార, కిరసనాయిలు యివి ముడుతున్నాయా, లేదా అని చూస్తూవుంటానుగనుక. అక్కడి పరిస్థితులు ఏ విధంగా వున్నాయో నాకు బాగా తెలుసు. ఆహారపదార్థాల అందుబాటు కార్యక్రమాలలో ప్రతి నిత్యము నేను నిమగ్నమై వుంటాను.

నా అనుభవం చెప్పాలంటే చాలా భాగం బ్లాకు మార్కెటులోకి పోతోంది. విచారణ చేయమంటే దానిని సమర్థించే మంత్రులు, వారి తాబేదారులు తప్ప యింకొకటి లేదు. 11-20 a. m. ప్రత్యేకమైన నిఘా యంత్రాంగాన్ని పంపించమని ప్రభుత్వ యంత్రాంగాన్ని కోరితే కలెక్టరు చూస్తున్నాడు అంటారు. ఈ దుస్థితి అంతా చూచినట్లయితే నిర్లక్ష్యమైన, కూౄరమైన యంత్రాంగం వున్నది. విపరీతమైన విప్లవ పరిస్థితులనుండి ఆంధ్రప్రదేశ్ యీ మధ్యనే బయటపడింది. అగ్నిలో పడిపోవలసినదే. కాని ఆగింది. ఆ పరిస్థితినుండి బయటపడిన తరువాత తక్షణమే సమస్యలను పరిష్కరించే ధోరణిలో వ్యవహరించడం లేదు. ప్రజలు తిండిలేక మలమల మాడుతున్నారు, ఈ సమస్యను ఏ విధంగా పరిష్కరిస్తారు? ఎప్రోప్రియేషను బిల్లు మీద చర్చించేటప్పుడు పాలసీ విధానాన్ని ముందు పెట్టాలి అసమర్థులుగా వున్న మంత్రులను, ప్రజల సమస్యలను అర్థం చేసుకోలేని మంత్రులను డిస్మిస్ చేయాలని కోరుతున్నాను. ఇద్దరు ముఖ్యమంత్రులు పోయారు. ప్రభుత్వ యంత్రాంగంలో వున్న ఉద్యోగులు, కీలక స్థానాలలో వున్నవారు అసమర్థులు, అవినీతిపరులు ఎవరో తెలియదా? వారిని తక్షణమే చెక్‌మేట్ చేయాలని చెబుతున్నాను. లేనిపక్షంలో యీ దేశం సౌభాగ్యవంతం కాలేదు. బాధ్యత నెరవేర్చలేకుండా పోతారు. ఈ శాసనసభలో యీ ప్రక్క సభ్యులు కానీ, ఆ ప్రక్క సభ్యులు కానీ విద్యుక్త ధర్మం పాటిస్తూ ఎలుగెత్తి ప్రజల సమస్యలను గురించి చాటిచెబుతున్నప్పుడు వాటిని ఏ విధంగా పరిష్కరిస్తారో ప్రభుత్వం చెప్పవలసి వుంటుంది. ఏదో సమాధానాలు చెప్పామంటే సరిపోదు.

ఈనాడు పోలీసు యంత్రాంగం, శాంతి భద్రతలు ఎట్లా వున్నాయనేదానికి నేను ఒక ఉదాహరణ చెబుతాను. నేను ఉన్న ప్రాంతంలోనే కొన్ని ఇండ్ల దూరంలో

ఒక చిన్న కుర్రాడిని ధనికులు చంపేశారు. ఇప్పటికి కూడా తగినవిచారణ జరగడం లేదు. పోలీసుకు చెప్పినప్పటికి కూడా తగిన విచారణ జరగడం లేదు. అది విచారణ అయిన తరువాత ఏమి అయినదో చెప్పవలసి వుంటుంది ఆరేడు నెలలైనప్పటికి, నా దృష్టికి తెలిసిన విషయాలు నేను పోలీసులకు చెప్పినప్పటికీ కూడా ఏమి జరగలేదంటే యీనాడు ఎంత అసమర్థతతో యీ యంత్రాంగం వున్నదో వేరే చెప్పనక్కరలేదు. ఈ ప్రభుత్వం వెంటనే కళ్లు తెరిచి అసమర్థులను ప్రక్కనపెట్టి, సమర్థులైనవారికి ప్రమోషనులు యిచ్చి ప్రజల సమస్యలను పరిష్కరించడానికి పూనుకోవాలి. లేకపోతే యీ దేశానికి మోక్షం లేదు. ఈ పరిస్థితిని తక్కువ అంచనా వేయవద్దని నేను యీ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాను. బీహారు. గుజరాతులలో వచ్చిన పరిస్థితి ఎవరూ కోరితే వచ్చినది కాదు. యంత్రాంగం బలహీనమై. అవినీతి బాహాటంగా వుంది, ప్రజల హక్కులను నిర్లక్ష్యం చేసినప్పుడు అటువంటివి తప్పవు. ఆంధ్రప్రదేశ్‌లో మనం బయట పడ్డామనుకుంటే మనలను మనం మోసగించుకోవడమే అవుతుంది అని నేను హెచ్చరిక చేస్తున్నాను దీనిని గమనిస్తారని ఆశిస్తూ నేను విరమిస్తున్నాను.

Sri G. Veeranjaneya Sarma (Sattenapalli):—Sir, while supporing the bills, I would like to draw the attention of the Finance Minister to certain special allocations. The hon. Chief Minister has already observed in this House that the Government is going to take a crash programme for providing house-sites for houseless people and for that normal budget will not be sufficient. In order to complete the work quickly, some special allotment has to be made. I also draw the attention of the Government to the need to develop backward areas. I come from a constituency which has been rightly recognised by the Government as a backward area. That constituency suffers from lack of elementary needs like a bus depot in taluk headquarters and a hospital with 8 beds strength. There is no protected water-supply to the two important towns of Phirangipuram and Sattanapalli. Many representations have been made in this connection and action has been promised. No relief has been accorded for so many years. I would like the Government to take special interest on these three matters and make adequate financial provision, with a special provision for providing these three elementary needs-hospital, water-supply and a bus-depot. I would like the hon. Finance Minister to make a special allotment for a programme of re-localisation of Nagarjunasagar ayacut. The localisation that has been affected in the area is thoroughly defective and is giving causes to constant imposition of fines etc. That is why, in the last session when we have brought this to the notice of the Government. the then hon. Finance Minister promised that the programme will be undertaken and special measure will be taken for completing that work. So, I draw the atention of the hon. Minister to this and I expect that a through programme on the basis of the latest river project areas will be undertaken and the great difficulty experienced by the Nagarjunasagar ayacutdars is removed. I would like to draw his attention about the need to strengthen the Labour Department. The Labour Department has not

strength it has no personal, no funds, no vehicles to impliment the existing laws, not to speak of the laws yet to be made. As pointed out by my friend Sri V. Srikrishna, the Labour Department is not in a position to impliment even the minimum wages legislation, Acts like Payment of Gratuity and Shops and Establishment etc. For strengthening the department the present meagre allotment is totally insufficient and some special interest has to be taken and the department has to be streamlined. With these few words I take leave of the House.

శ్రీ బి. శ్రీరామశర్మ (దేవరకొండ): —అధ్యక్షా, ఎప్రొప్రియేషన్ బిల్లులను 11-30 a.m. ఆర్థిక మంత్రిగారు మన ముందు పెట్టారు. ఏ ఉద్దేశంతో శాసన సభ గ్రాంట్లను మంజూరు చేస్తుందో ఆ ఉద్దేశాలు అమలు జరపడంలో ప్రభుత్వ యంత్రాంగం విఫలం అవుతున్నది. మంత్రివర్గం దానిని అరికట్టలేక పోతున్నది. ఉదాహరణకు అమ్మకం పన్ను పెంచుకుంటూ పోతున్నాం. కాని ప్రతి వ్యాపారస్తుడు రెండు పుస్తకాలను మెయిన్‌టేయిన్ చేస్తున్నాడు. ఇంటిపద్ద ఒకటి, దుకాణంలో ఒకటి. దుకాణంలో పుస్తకం సేల్సుటాక్సు ఆఫీసరుకు చూపుతాడు. రెండవ పుస్తకం సంగతి డిపార్టుమెంటుకు తెలియదు. తెలిసినా ఉద్యోగులు తెలియనట్లు వుంటారు. ప్రతి దుకాణం నుంచి ప్రతి సంవత్సరం వంద, రెండు వందలు మామూళ్లు వారి జేబులలో పడతాయి. ప్రజలనుంచి వసూలు చేస్తున్నది ప్రభుత్వమునకు దక్కకుండా మధ్య దళారీలకు అధికారుల నిర్లక్ష్యంవల్ల పోతున్నది. పోలీసు డిపార్టుమెంటును తీసుకుంటే అది ప్రజలను, పేద ప్రజలను రక్షించవలసి వుంది. దేవరకొండ తాలూకా అంగడిపేట గ్రామంలో విద్యుచ్ఛక్తి అధికారులు సుమారు 1200 రూపాయిలు లంచం తీసుకుని రైతులకు 100 కి.వా ట్రాన్స్‌ఫార్మరును యిచ్చారు. ఆ గ్రామం లోని 55 బావులకు 100 కి.వా ట్రాన్స్‌ఫార్మర్ యిస్తే సరిపోతుందనే ఉద్దేశంతో వారు లంచం యిచ్చారు. 100 కి వా ట్రాన్స్‌ఫార్మర్‌ను వేసారు. ఇంతలో అధికారులలో లంచం ముట్టనివారు కొందరు వచ్చి మీకు 100 కి.వా ట్రాన్స్‌ఫార్మర్ అవసరంలేదు, 20 కి.వా ట్రాన్స్‌మీటరు ఇస్తామంటే రైతులు 100 కి. వా ట్రాన్స్‌మీటరును తీసుకుపోకుండా అడ్డుపడ్డారు. పోలీసు అధికారులకు తెలియచేయగా దేవరకొండ ఎస్. ఐ. పుల్లారెడ్డి బలగం వెళ్ళి అక్కడ వున్న 60 సంవత్సరాల వయస్సు కలిగిన రైతులను, ఆడవారిని, మగవారిని ఎట్టి విచక్షణ లేకుండా ట్రాన్స్‌ఫార్మరువద్ద ఉన్న వారిపై లాఠీఛార్జి చేసారు. అక్రమంగా 24 మందిమీద కేసులు కూడా బనాయించారు. మరొకటి — ఈ మధ్య నల్గొండ జిల్లా హుజూరునగరు తాలూకాలో కోదాడు గ్రామంలో ఒకటవ తేదీ రాత్రి ఒక సినీమా హాలు యజమాని అక్కడ కాంటీనులో పనిచేసే సప్లయిర్ పుల్లయ్య అనే 16 సంవత్సరాల పిల్లవానిని రెండవ సినీమా తరువాత హత్య కావించాడు. తరువాత తల్లిదండ్రులకు తెలిసి వచ్చేసరికి సినీమా హాలు యజమాని శవాన్ని తల్లిదండ్రుల ఇంటికి పంపించాడు. కోదాడు యస్. ఐ. కి చెబితే శవం లేదుకాబట్టి నాకు సంబంధం లేదు, నేను చూడను అని నిరాకరించాడు. ఆ అమాయకుడు తీసుకువెళ్లి పూడ్చిపెట్టడం జరిగింది.

తరువాత ఊరిలోవారు చెబితే వెళ్లి నల్గొండ సూపరింటెండెంటుగారికి చెబితే ఎంక్వైరీ చేయాలి అన్నారు. శవాన్ని తీసి పరీక్ష చేసారు. ఇంతవరకు దానికి బాధ్యులైన వారెవరిని అరెస్టుచేసిన ఉదంతం లేదు. ఈమధ్యనే హుజూరునగరులో ఎరువుల బ్లాక్‌మార్కెట్‌ను అరికట్టడానికి ప్రయత్నంచేసిన రైతులపై కేసులు పెట్టడం జరిగింది. వారిపై లాఠీచార్జి చేసారు. తరువాత కేసులు పెటారు. బ్లాకుమార్కెటు ఆపడానికి వచ్చిన రైతులకు న్యాయం చేకూర్చడంపోయి ప్రజలమీద దాడిచేసే పద్ధతిలో పోలీసు శాఖ ఉందని చెబుతున్నాను. రెవెన్యూశాఖ తల్లివంటిది అనవచ్చు. అందులో అనేక పనులు చేయాలి. కనుక అక్కడకు వెళ్లిన ఫయిల్సు సంవత్సరాలతరబడి పరిష్కారం కావు. రెడ్ టేపిజం పెరిగి రెవిన్యూశాఖలో కేసు పెట్టుకుంటే చెప్పులు అరిగేట్లా తిరగడమే తప్ప పనులు కావు. సివిల్ సప్లయిస్ శాఖను రెవెన్యూవారే చూస్తున్నారు. ప్రతి తాలూకాలోను తహసిల్దారు వ్యాపారస్తులతో ప్రతి సంవత్సరం మాకు ఇంత మామూలు ఇవ్వాలని పెట్టుకుని వారికి రక్షణ కల్గిస్తున్నారు. సివిలు సప్లయిస్‌కు సంబంధించి ప్రజలకు అందుబాటులో ఉంచడంపోయి మిల్లర్లకు అనుకూలంగా ఉంటున్నారు. ప్రతి తాలూకాలోను ఇదే పరిస్థితి అని చెప్పవచ్చును. విద్యా విషయంలో తీసుకుంటే జిల్లా కేంద్రాలలో డిగ్రీ కళాశాలలున్నాయి కాని తాలూకా కేంద్రాలలో లేవు. ఇప్పుడు జూనియర్ కాలేజీలు కొన్నిచోట్ల వచ్చాయి. తాలూకాకు 200 గ్రామాలుంటే పది హైస్కూల్సు ఉన్నాయేమో. ఆంధ్రప్రాంతంలో ప్రతి రెండు గ్రామాలకు ఒక హైస్కూలు చొప్పున ఉంది. ప్రతి తాలూకాకు రెండు డిగ్రీ కళాశాలలు ఉన్నాయి. తెలంగాణాలో అటువంటి కళాలలు లేనందున 70-80 శాతం జనాభా ఉన్నత విద్యకు నోచుకోని పరిస్థితి ఉంది. ఏ జిల్లా కేంద్రానికో పంపి చదివించాలంటే పేదవారికి సాధ్యం కానిపని. దీనిని దృష్టిలో పెట్టుకుని తాలూకా కేంద్రాలలో డిగ్రీకళాశాలలు ఏర్పాటు చేయవలసి వుంది. గ్రామాలలో వ్యవసాయ కార్మికులున్నారు. పట్టణాలలో ఫ్యాక్టరీ కార్మికులున్నారంటే 7-8 రోజులు సమ్మెచేస్తే సమస్య పరిష్కారం అవుతుంది. ఆంధ్రదేశంలో వ్యవసాయ కార్మికులు సుమారు 40 లక్షలమంది ఉంటారని అంచనా. వారికి కనీస వేతనం ప్రభుత్వం నిర్ణయం చేయడం జరిగింది కాని దానిని అమలుచేసే స్టేజిలో కార్మిక శాఖ లేదు. తాలూకాకు ఒక ఇన్‌స్పెక్టరు కూడా లేడు. జిల్లాకు ఒకరుంటే ప్రతి తాలూకాకు వెళ్ళినట్లు వ్రాసుకుంటారే తప్ప వెళ్లడం కాని వెళ్ళి అక్కడ గ్రామాలలో పరిస్థితి చూడడం కాని ఉండదు. భూస్వాములు, రైతులు వ్యవసాయ కార్మికులకు ఆ వేతనాలు ఇస్తున్నారో లేదో పరిస్థితులు ఎట్లా ఉన్నాయనేది కార్మిక శాఖ పట్టించుకోడం లేదు. ధరలు పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితులలో వ్యవసాయ కార్మికుల పరిస్థితి చాలా అధ్వాన్నంగా తయారైనది. వారి పరిస్థితులను పరిశీలించడానికి అవసరమైన సిబ్బందిని ప్రతి తాలూకా కేంద్రంలోనూ ఏర్పాటు చేసి సక్రమంగా అమలు చేయించాలి. నిర్ణయించిన రేట్లనుకూడా ప్రస్తుతం ధరలు పెరుగుతున్న దృష్ట్యా పెంచవలసిఉందని చెబుతున్నాను. రైతాంగానికి తగిన సలహాలు యివ్వడానికి వ్యవసాయ శాఖ వుంది. ఏ సమయంలో ఏ పంటలు వేయాలి, పంటకు జబ్బు వస్తే ఏ మందులు వేయాలి యిటువంటి సలహాలు

యివ్వడం వారు చేయవలసి వుంది. కాని ఏ తాలూకా కేంద్రంలోను యిటువంటిది జరగడం లేదు. అక్కడ ఏ మందులు దొరకవు ఎక్కడైనా దొరికినా ఎట్లా ఉపయోగించుకోవాలో సలహా యిచ్చేవారు లేరు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయంపై ఆధారపడిన రాష్ట్రం. వ్యవసాయ శాఖ అధికారులు సక్రమంగా రైతాంగానికి అందుబాటులో ఉండి సలహాలు యివ్వకపోతే మన రాష్ట్రం దెబ్బ తినే పరిస్థితి వుంటుంది. ఇక రహదారుల శాఖ ఉంది. ఆ శాఖ అధికారులు కాంట్రాక్టర్లతో లాలూచీ పడతారు పర్సెంటులో 5 శాతం వారికి పోతుంది. ఇది పాత రేటు. ఇప్పుడు 10 శాతం యిచ్చుకోవలసిందే ఆ ప్రకారంగా 10 శాతం ఇంజనీర్లకు యిచ్చుకుని కంట్రాక్టర్లు రోడ్లమీద కంకర పోస్తారు. పోసిన మూడు నెలలకే కంకర పైకి లేస్తుంది. రోడ్లు నాశనమైపోతున్నాయి. కంట్రాక్టర్లు ఇంజనీర్లు ఏకమై రోడ్లు సర్వనాశనం చేస్తున్నారు. దీనిని అరికట్టే ప్రయత్నం చేయవలసి ఉంది నాగార్జునసాగరు నుండి హైదరాబాదు వచ్చే రోడ్డు హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ క్రింద వున్న రోడ్డు రెండు మూడు మైళ్ల గండ్లు పడివుంది ఆర్.టి.సి. బస్సులకు రోజూ కొన్ని స్ప్రింగ్సు పోతున్నాయి. రాష్ట్ర రాజధానియైన పట్టణంలో కార్పొరేషన్ రోడ్లు ఈ విధంగా ఉన్నాయంటే అధికారులు ఎంత శ్రద్ధ తీసుకుంటున్నారో అర్థం చేసుకోవచ్చును. ఈ గండ్లు పూడ్చకపోవడంవల్ల ఆర్. టి. సి. బస్సులకు నష్టం, ప్రయాణీకులకు యిబ్బంది కలుగుతోంది. దీనిని పూర్తి చేయాలని కోరుతున్నాను. పశువైద్య శాలలున్నాయి మనుష్యులకే మందులు దొరకని స్థితిలో ఉన్నాం అనుకోండి. ఏ రంగు నీళ్లు పోస్తారో తప్ప ఇంజక్షను కావాలంటే డబ్బు పెట్టుకోవాలి హాస్పటల్సుకు వచ్చిన మందులన్ని డాక్టర్లు బైట అమ్ముకుంటారు 11.40 a.m.
ఇవన్నీ సర్వ సాధారణంగా ఆంధ్రదేశంలో అన్ని తాలూకాలలో జరుగుతున్నవి. పశు వైద్యశాలలు తాలూకాకు సమితికి ఒకటిరెండు చొప్పున ఉంటాయి. ఈ ఏకంగా ఉంటే లక్షల సంఖ్యలో పశువులపైన ఆధారపడి వ్యవసాయం చేసుకుంటున్నారు ట్రాక్టర్సు ఉపయోగించుకునేవారు బహుకొద్దిమంది. లక్షలాది రైతాంగం పశువులను ఉపయోగించుకొని వ్యవసాయం చేస్తున్నారు. కనుక రెవిన్యూ ఫిర్కాకు ఒక హాస్పిటలు చొప్పున ఏర్పాటు చేయాలి లేకపోతే పశుసంపదను రక్షించుకోలేము. వాటి కొరకు ప్రయత్నం చేయాలి. తరువాత సాంఘిక సంక్షేమ శాఖ గురించి చెప్పదలచుకున్నాను. హాస్టల్సు విషయం, తాలూకాకు ఒక హాస్టలు ఉంది. ప్రతిగ్రామంలోను హైస్కూలు ఉన్న చోట హాస్టలు లేదు. తాలూకా హాస్టలులోకి వెళ్లలేరు. అందుచేత హైస్కూలు ఉన్న ప్రతి చోటా హాస్టలు పెట్టి హరిజనవిద్యార్థులకు సౌకర్యం కలుగచేయాలి. సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు తప్పకుండా హైస్కూలున్నచోట హాస్టలు ఏర్పాటు చేయాలని కోరుతూ ముగిస్తున్నాను.

శ్రీ పి. జనార్దనరెడ్డి :—అధ్యక్షమహాశయా. కొన్ని రోజులనుంచి బడ్జెటు పాసు చేయడం జరుగుతున్నది. ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణాలో ప్రభుత్వం ఎవరికి సహాయం చేస్తున్నదని ఒకసారి మనం ఆలోచన చేసినట్లయితే సమాజంలో అట్టఅడుగున ఉన్న పేదల పరిస్థితి ఎలా ఉందోతెలుసుకోవచ్చు. మనం కొన్ని

ఉదాహరణలు తీసుకోవచ్చు. తెలంగాణాలో, ఫిషర్మెన్, బెస్త, తెలక వీరంతా ఎక్కువ సంఖ్యలో గ్రామాలలో ఉన్నారు వీరి పరిస్థితి గిరిజనుల పరిస్థితికంటె దిగజారిపోయిందనే అంశాన్ని ప్రభుత్వం ఒప్పుకున్నారు. పార్లమెంటులో కూడా వారిని ట్రైబల్సుగా గుర్తించాలనే దాని మీద సెంట్రల్ ప్రభుత్వం ఒప్పుకున్న సంగతి తెలుసును. అయినా ఈ బడ్జెటులో వారికి ఏమీ కేటాయించలేదు. గ్రామంలో 10-15% తెలకల, బెస్త కులంవారున్నారు వారి పరిస్థితి పూర్తిగా దిగజారి పోతున్నది వీరు తిండిలేక అన్నమో రామచంద్రా అని స్త్రీలు పురుషులు పిల్లలు ఏడుస్తున్న సంగతి ప్రభుత్వానికి తెలుసును. రజకవృత్తి చేస్తున్నవారు దినదినానికి సంఖ్య పెరుగుతున్నది బెస్తవారికి రజకులకు హౌసింగ్ సౌకర్యం కల్పించడం లేదు హరిజనులకు కొంత కేటాయించాము ఇతరులను తీసుకోమని చెప్పడం జరుగుతున్నది. బెస్తవారికి రజకులకు ఏమయినా బడ్జెటులో కేటాయించామా అంటే గ్రాంటు రూపంలో ఏమీ కనిపించడం లేదు తెలంగాణాలో 500 కోఆపరేటివ్ ఫిషర్మెన్ సొసైటీలున్నాయి వారికి ఏమి కేటాయించలేదు నెట్స్ కొనుక్కుంటామంటే సబ్సిడీలు లేవు ఈ ప్రభుత్వంతో లాలూచీ పెట్టుకునేవారికి లాలూచీ పడేవారికి ఆర్థికంగా బాగా ఉన్నవారికి వేయి రూపాయలున్నవారికి 1500 రూపాయలు శాంక్షను చేయడం జరుగుతున్నది అట్లానే బెస్తవారి సంగతి ఈ హౌసులోనే పోయిన చీఫ్ మినిస్టరుగారు కేటగారికల్‌గా డిక్లేరు చేయడం జరిగింది ట్రయిబలు వారికి ఏ సౌకర్యము జరుగచేస్తున్నామో వారికి అన్ని సౌకర్యములు చేస్తామని చెప్పారు, కాని అవి సున్న. ఒక సౌకర్యం కూడా కల్పించడం జరగలేదు. అట్లానే పోయిన సంవత్సరం కరువు కాటకాలు ఉంటే డ్రాట్ పరిస్థితి తీసుకోవడం జరిగింది. కలెక్టర్లు ఇంజనీర్సు ఆర్డర్సు యిచ్చారు పనులు చేయించారు రోడ్లు వేయించారు కాని వాటికి సంబంధించిన బిల్లులు ఇవ్వడం జరగలేదు. కంట్రాక్టరుకు సర్పంచ్‌లకు బిల్లు ఇవ్వలేదు 8 నెలలు అయినది కారణం ఏమిటని అడిగితే బడ్జెటు ఇంకా రాలేదని చెబుతున్నారు. అందుచేత డ్రాట్ వర్క్సుకు సంబంధించిన పేమెంట్సు వెంటనే రిలీజు చేయించాలి కాంగ్రెసు ప్రభుత్వం అని చెప్పుకుంటూ సోషలిజం అని చెప్పుకుంటూ ఖాదీ పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉంది. మన రాష్ట్ర పరిస్థితి మాత్రమే ఆ విధముగా ఉంది మదరాసు స్టేట్ మహారాష్ట్ర స్టేట్ ఖాదీ పరిశ్రమను ప్రోత్సహిస్తున్నారు. రెండు సంవత్సరాల క్రితం ప్రభుత్వ పర్చేజెస్‌లో 50 శాతము ఖాదీ పర్చేజ్ చేయవలసినదని అమలుపరచారు 50% చేనేత బట్టలు ఇతర మిల్లు బట్టలు కొన్నారు పోయిన సంవత్సరం 10% మాత్రమే ఖాదీ కొనాలని ఆర్డరు వేశారు. అది విచిత్రమైన సంగతి. మళ్ళీ గాంధీగారి పేరు చెప్పుకొంటారు. దానికి వ్యతిరేకంగా పనిచేస్తారు. తెలంగాణా బోర్డును ఖాయం చేశారు. మూడు బోర్డులు పెట్టారు. అభ్యంతరం లేదు తెలంగాణాకు ఎంత కేటాయించారు ఎంత ఖర్చు పెట్టారనేది తెలియాలి అది ప్రతి సంవత్సరం తెలియకపోతే 5 సంవత్సరాల తరువాత ఉద్యమం రావచ్చు. ఇప్పటికైనా బడ్జెటు స్ప్లిట్ చేసి చెప్పండి. లేకపోతే ఉద్యమానికి దారి తీయవచ్చు. ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయి విషయంలో,

తెలంగాణా ప్రాంతీయ సంఘం నుంచి 50–60 స్కీములు తీసుకున్నారు. కాని పనులు జరగలేదు. వాటికోసం ఒకటిన్నర కోట్లు కావాలని చీఫ్ ఇంజనీరు వ్రాసినాడు. అతి త్వరలో బడ్జెటులో కేటాయించి పనులు పూర్తి చేయాలి. బొమ్మకుంటకు ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయి మంజూరైనది. కరెంటు చార్జెస్ నెలకు 2,000 రూపాయలవుతుంది. ఆ గ్రామానికి నీళ్ళ ద్వారా వచ్చే ఆదాయం 300 రూపాయలు మాత్రమే. అది ఎట్లా సరిపోతుంది, అందుచేత కరెంటు చార్జెస్ ప్రొటెక్టెడ్ వాటరు సప్లయిని ఉచితముచేసి తీసికోవాలి. లేకపోతే త్రాగడానికి నీళ్ళు లేక బాధలు పడతారు, కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీస్‌లో లాసెస్ ఉన్నాయి నిజామాబాదు షుగర్ ఫ్యాక్టరీలో 14 లక్షలు లాస్ చూపించారు. అటువంటి వాటిని ప్రభుత్వం ఎందుకు తీసుకోకూడదు ? అట్లానే తెలంగాణాలో బంజరు భూములు ఫారెస్టు లాండ్సు బాగా ఉన్నాయి. ఆ భూములను ఉపయోగించుకోలేక పోతున్నాం. ఫిషరీస్ బోర్డు, మిల్కు బోర్డు, లెదర్ బోర్డు పెట్టారు దానితో ఆ ప్రాంతం వారికి లాభం దొరకడం లేదు. అందుకని ఆర్చర్డ్సు డెవలప్మెంటు బోర్డు పెట్టి పండ్లతోటలను డెవలప్ చేసే అవసరం ఉంది అట్లా చేస్తే మన గ్రామీణ ప్రజలకు లాభం అవుతుందని మనవి చేస్తున్నాను. ఫిషరీస్ బోర్డు కోస్టల్ ఏరియాకే పనికివస్తుందని బడ్జెటు అంతా వారికే పోతుందని ఈ ప్రాంతములో అపోహ ఉన్నది ఇన్‌లాండ్ ఫిషరీస్‌నికూడ డెవలప్ చేయడానికి సగము బడ్జెటు అయినా కేటాయించాలని కోరుతున్నాను. 11.50 a. m.

శ్రీ కె. పి. ఆర్. యస్. పద్మనాభరాజు (శృంగవరపుకోట) : అధ్యక్షా, ఆర్థిక శాఖ మంత్రిగారు ప్రవేశపెట్టిన అప్రాప్రియేషను బిల్లును బలపరుస్తూ 2, 3 ముఖ్య విషయాలను ప్రభుత్వ దృష్టికి తీసుకు రాదలిచాను. ఖాదీ బోర్డు విషయము తీసుకొందాము. కొన్ని లక్షల రూపాయలు ఖర్చు పెడుతున్నారు. విశాఖ జిల్లాలో తీసుకొన్న లోన్స్ విషయము ప్రభుత్వ దృష్టికి తెస్తాను. శృంగవరపుకోట, విజయనగరం, భీమునిపట్నం తాలూకాలలో ఖాదీ బోర్డు నుంచి లోన్స్ తీసుకొన్నారు. ఖండసారీ ఫ్యాక్టరీ పేరుతో, గాజుల పరిశ్రమ పేరుతో, అగ్గిపెట్టెల పరిశ్రమ పేరుతో లోన్స్ తీసుకొన్నారు. 1969-70 లో లోన్స్ తీసుకొన్నా ఈనాటికి ఖండసారి ఫ్యాక్టరీకి పునాది రాయికూడ వేసినదిలేదు. గాజుల పరిశ్రమలేదు. అగ్గిపెట్టెల పరిశ్రమ పేరుతో తీసుకొన్నారు. కాని ఒక్కటి పనిచేయడములేదు. అట్లాగే శ్రీకాకుళం జిల్లాలోకూడ జరిగింది. ప్రభుత్వముయొక్క డబ్బు దుర్వినియోగము అవుతున్నదా, ఈ పరిశ్రమలను ప్రారంభించారా అనేది ప్రభుత్వము చూస్తున్నట్లులేదు. 1969 లో బ్రహ్మానందరెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నారు. తరువాత నరసింహారావుగారు వచ్చారు. తరువాత గవర్నరుగారి పాలన 11 మాసాలు నడిచినది. శృంగవరపుకోట తాలూకాలో 50 వేల రూ.లు షేర్‌హోల్డర్స్‌నుంచి వసూలు చేశారు. 50 వేలు ఖాదీ బోర్డునుంచి తీసుకొని అసలు పునాది రాయికూడ వేసే పరిస్థితి జరగలేదు అంటే ఏమి చెప్పాలి. షేర్‌హోల్డర్స్ డబ్బుకూడ తీసివేశారు ప్రభుత్వానికి యివ్వవలసిన డబ్బును ఇవ్వలేదు. దాన్నిగురించి శాసన సభ్యులు, ప్రజా ప్రతినిధులు ఎన్నిసార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చినా, గవర్నరు పాలనలో తీసుకు

వచ్చినా ఇవాల్టివరకు విచారణచేసిన పరిస్థితిలేదు. ప్రభుత్వ డబ్బు దుర్వినియోగమవుతున్నప్పుడు సరియైన చెక్ లేదు. మన ప్రక్కనవున్న మద్రాసు రాష్ట్రములోని ఖాదీ బోర్డు బాగా పనిచేస్తున్నది. మన రాష్ట్రములో విశాఖజిల్లా పరిస్థితే చెప్పాను కాని, మొత్తము మీద జరుగుతున్నది అదే. దీనిపైన ఒక కమీషన్ వేసి విచారణ చేయాలనే ఆలోచన వున్నట్లు లేదు అధ్యక్షుల టరమ్ అయిపోగానే కొత్తవారు రావడము జరుగుతున్నది కొద్దిమంది వ్యక్తులు తమ లాభాలకోసము ఖర్చు పెట్టుకొంటున్నపుడు ప్రభుత్వము వారి రాజకీయ మొహమాటముద్వారా వారి జోలికి వెళ్ళ లేదు అనేది ఋజువు అవుతున్నది. ఇప్పుడు నూతన ప్రభుత్వము వచ్చినది వీరు అయినా ఆ డబ్బును రాబట్టడానికి ప్రయత్నం చేయాలి, అట్లా చేస్తేనే భవిష్యత్తులో ఖాదీ బోర్డును డెవలప్ చేసుకొనడానికి అవకాశము వుంటుంది. లేకపోతే దారుణమైన పరిస్థితి ఏర్పడుతుందని మనవిచేయక తప్పదు. కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ అని పేరుకు పెట్టడము, 50, 60 మంది షేర్ హోల్డర్స్ వుండడం జరుగుతుంది దాని ద్వారా కో-ఆపరేటివ్ బ్యాంక్స్ నుంచి ఇతర బ్యాంక్స్ నుంచిలోన్సు వ్యాపారము క్రింద తీసుకొని ప్రజలకు అందుబాటులో లేకుండా కొంత మంది వ్యక్తుల కోసము వాడుకొనడము జరుగుతున్నది. శృంగవరపుకోట తాలూకా లోని లక్కవరపుకోటలో ప్రజలనుంచి 50 వేల రూపాయలు వసూలు చేశారు, బిజినెస్ డెవలప్ చేయడానికని ప్రభుత్వమునుంచి రు 1,50,000 లు తీసుకొని మొత్తము రు 2,00,000 లు ఆ బోర్డు డైరెక్టర్సు తినివేశారు అనేది ప్రభుత్వము ఒప్పుకొన్నదే. ఫలానావారు ఈ డబ్బు తినివేసినట్లు, చర్య తీసుకొంటున్నట్లు డెప్యూటీ సెక్రటరీ, కో-ఆపరేటివ్ నుంచి నాకు సమాధానము వచ్చి సంవత్సరంన్నర అయినది. ఆ డబ్బును కలెక్టు చేయడం గాని చర్య తీసుకొనడం గాని జరగలేదు. ప్రభుత్వ చెక్ సరిగా లేకపోతే సహకార సంస్థలు ఎట్లా ముందుకు పోతాయో అనేది ఆలోచించాలి శాసనసభలో సభ్యులు ప్రభుత్వ దృష్టికి తెచ్చినపుడు నిజమా కాదా అనేది తెలుసుకొని సమాధానము యివ్వవలసిన అవసరము వుంది. ఎరువుల పంపిణీలో కుంభకోణము జరిగింది విశాఖ జిల్లాలో ఆఫీసర్స్ సక్రమమైన పద్ధతిలో పంపిణీ చేయలేదు. సుమారు 7, 8 మంది శాసనసభ్యులము 20 రోజుల క్రితము ఉపముఖ్యమంత్రిగారి వద్దకు వెళ్లి అక్కడున్న డెప్యూటీ డైరెక్టరును, ఇద్దరు డి ఏ.ఓ లను ట్రాన్సఫర్ చేసి ఎంక్వయిరీ చేయాలని కోరితే ఈరోజు వరకు చేయలేదు. వారిని అక్కడే వుంచి ఎంక్వయిరీ చేస్తే ఏ విధంగా న్యాయము జరుగుతుందో ఆలోచించాలి అక్కడున్న ఆఫీసర్లను ట్రాన్సఫర్ చేసి ఎంక్వయిరీ చేసి ఎవరివల్ల తప్పు జరిగిందనేది కనిపెట్టాలి విశాఖపట్టణములో కింగ్ జార్జి హాస్పిటల్ వున్నది 10, 12, సం.ల క్రితము వరకు దీనికి మంచి పేరు వుండేది అక్కడ ఇప్పుడు పేదవారికి ట్రీట్ మెంట్ దొరకదనేది వెల్లడి అవుతున్నది ఇటువంటి ముఖ్యమైన విషయాలలో ప్రభుత్వము శ్రద్ధ తీసుకొనడము లేదు కొత్త ప్రభుత్వమయినా కొంచెము శ్రద్ధ తీసుకొని సక్రమమైన పద్ధతిలో చెక్ చేయాలని కోరుతూ శలవు తీసుకొంటున్నాను

ڈاکٹر وی ۔ چکردھر راؤ ( نظام آباد ) محترم صدر صاحب ۔ آج بحث پر مجھے کوئی تنقید کرنا نہیں ہے بلکہ عوام کی دشواریاں ۔ تکالیف اور محرومیوں کو ھاوز کے سامنے رکھنا ہے ۔ آج حکومت کسطرح چل رھی ہے اور کام کیسے ہورہے ہیں وہ میں بیان کرنا چاھتا ھوں ۔ ھمارے پاس آمدنی کے صیغوں میں فارسٹ ۔ ریوینیو ۔ سیلس ٹیکس ۔ ٹرانسپورٹ ۔ رجسٹریشن ۔ پاور اور انڈسٹریز جیسے محکمے ہیں ۔ ان سے ہمیں آمدنی ھونی چاھئے لیکن ٹیکس وصول کرنے میں بڑے دل فریب طریقہ سے کرپشن ھوتا ہے اور اسکو اویڈ ( avo de ) کیا جاتا ہے یا اپنی جیب گرم کیجاتی ہے کیونکہ اسکی ذمہ داری کوئی محسوس نہیں کرتا ۔ اس سے کروڑوں روپئے کا ٹیکس ختم ھوجاتا ہے ۔ سیلس ٹیکس اور سینماوں میں جہاں اڈوانس ٹیکس وصول کرنا چاھئے وہ بھی وصول نہیں کیاجاتا ۔ کئی کئی سالوں تک لاکھوں روپیہ کا ٹیکس رکاھوا پڑا رھتا ہے ۔ اسپر حکومت کوجو منافعہ اور سود ملسکتا ہے وہ بھی نہیں ملنے پاتا ۔

اسیطرح فارسٹ ڈپارٹمنٹ میں کوپس سے جو آمدنی ھونی چاھئے وہ بھی حکومت کو حاصل نہیں ھوتی بلکہ گتہ دار اور چوری کرنے والے اس سے فائدہ اٹھارہے ہیں ۔ حال ھی میں ضلع نظام آباد میں لاکھوں روپئے کے جنگلوں کو برباد کیا گیا ۔ جنگلات کے مددگار ۔ نائب مددگار اور رینجرس اسمیں ملوث تھے لیکن انکو نہ معطل کیا گیا اور نہ برطرف ۔ ایسی صورت میں جب صرف نظام آباد میں لاکھوں روپئے برباد ھوئے تو پورے آندھرا پردیش میں کتنے کروڑ روپئے کی بربادی ھوئی ھوگی اس کا انداز بہ آسانی کیا جاسکتا ہے ۔

اسیطرح اکسائز ڈپارٹمنٹ کو دیکھئے ۔ ھم بلاکس کو کتنے پرسنٹیج پر اور کس حساب سے دئے ہیں اور عوام سے ایک سو گنا بڑھکر وصول کررہے ہیں ۔

ٹرانسپورٹ ڈپارٹمنٹ ہے وھاں جو لوگ کام کرتے ہیں وہ پرنس کی زندگی بسر کرتے ہیں ۔ آج ھم ۔ یم ۔ یل ۔ اے ۔ بنکر معمولی تنخواہ پر عوام کی بھلائی کیلئے کام کررہے ہیں لیکن ھم ان پرنسس کو پال رہے ہیں ۔

12-00 noon میڈیکل اور ھلتھ ڈپارٹمنٹ ہے ۔ ایک ھی ڈائرکٹر مڈیکل ھلتھ اور ڈرگس ڈپارٹمنٹس کو کنٹرول کرنا ہے ۔ یہ سب کام وہ کیسے کرسکیگا ۔ آج جو ڈائرکٹر ہے یا پہلے جو بھی ڈائرکٹرس تھے وہ جب تک ایک آفس میں رھا کرتے تھے انکا کام اورکردار بہت اچھا رھتا تھا لیکن بعد میں وہ کرپٹ ھوگئے ۔ اسلئے یہ بہتر ہے کہ اس ڈپارٹمنٹ کو تین شعبوں میں تقسیم کردیاجائے میڈیکل ۔ ھلتھ اور ڈرگس ۔

ڈرگس ڈپارٹمنٹ کی کارگزاری کو لیجئے ۔ ھر کمپنی کی ایک ھی دوا ھوتی ہے ۔ لیبل الگ الگ ھوتا ہے ۔ فارمولا تو ایک ھی ھوتا ہے ۔ پھر ایک ھی دوا دو روپئے

میں بھی ملتی ہے اور دس روپئے میں بھی - حکومت اسکو کیوں مانتی ہے - ڈاکٹرس جو اسے استعمال کرواتے ہیں اسکا کچھ اثر نہیں ہوتا - اس سے ڈاکٹرس کی بدنامی ہوتی ہے اور ڈرگس کمپنیز کو فائدہ ہوتا ہے - سپیوریس ڈرگس ہیں انکو بھی کنٹرول نہیں کررہے ہیں - اسطرف بڑی توجہ کرنا چاہئیے -

انڈسٹریز ڈپارٹمنٹ کے ذریعہ سے حکومت نے کتنے اسٹینلس اسٹیل - الکوحل کے پرمٹس اور امپورٹ کے پرمٹس دے رکھے ہیں - کتنی ہی کمپنیاں ختم ہوچکی ہیں یا پھر وہ دوسروں کو لائسنس اور پرمٹس بیچ کر پیسہ وصول کررہے ہیں کیا حکومت اسپر بھی توجہ کریگی -

اسکے بعد مجھے یہ عرض کرنا ہیکہ اکسائز ڈپارٹمنٹ کے تحت کوآپریٹیو تاڑی سوسائٹیز بنے ہیں لیکن زمیندار - جاگیردار - پٹیل پٹواریاں اور دیشمکھ اسکے حصہ دار بنکر بیٹھے ہوئے ہیں - اس سے غریبوں اور بیاک ورڈ لوگوں کو کوئی فائدہ نہیں پہنچ رہا ہے -

ایجوکیشن ڈپارٹمنٹ کے تعلق سے مجھے یہ کہنا ہےکہ تلنگانہ میں میونسپالٹیز اور پنچایت راج والے اسکی ذمہ داری قبول کرنے کیلئے تیار نہیں ہیں - وہاں اسکول بلڈنگس نہیں ہیں - آج نظام آباد میں (۱۶) اسکولس مفت میں چل رہے ہیں - اسکے ذمہ دار کون ہیں - عوام - حکومت یا ان اسکولس میں پڑھنے والے بچے - آج ہم عوام کے نمائندے بنکر چیخ و پکار کرتے ہیں تو اسکی کوئی شنوائی نہیں ہوتی - اسیطرح میونسپل اڈمنسٹریشن کے تعلق سے مجھے یہ کہنا ہےکہ بیس پچیس سال پہلے نظام آباد میں پینے کے پانی کا ایک پلانٹ بنایا گیا تھا جو ایک لاکھ آبادی کیلئے تھا لیکن آج وہ ناکارہ ہوگیا ہے - اب نظام آباد کی آبادی ایک لاکھ پچیس ہزار ہے اسلئے پچیس ہزار آدمیوں کو پانی میسر نہیں ہورہا ہے - اور ہماری نمائندگی کے باوجود حکومت اسبارے میں کوئی دلچسپی نہیں لے رہی ہے - اسکے لئے پہلے جو اسٹیمیٹ بنایا گیا تھا وہ پہلے ایک لاکھ کا تھا تو اب دس لاکھ کا ہوگیا ہے - پاپولیشن بڑھتی جارہی ہے اسلئے اسپر توجہ ضروری ہے - حکومت ہمیشہ مالیہ کی کمی کا عذر کرتی ہے لیکن عوامی ضرورت کو پیش نظر رکھنا چاہئیے اور اسکی تکمیل کیجانی چاہئیے -

جیسا کہ میرے محترم دوست نے ابھی فرمایا انیمل ہسبنڈری ڈپارٹمنٹ کا حال بھی کچھ اچھا نہیں ہے - جب انسانوں کیلئے ہی کچھ نہیں ہے تو پھر حیوانوں کیلئے کیا ہوگا - بیچارے غریب زراعت پیشہ لوگوں کو اپنے جانوروں کو پندرہ بیس میل تک لیجا کر دوائیں لینا پڑتا ہے - میں حکومت سے خواہش کرونگا کہ کم از کم تین گاؤں کیلئے ایک ہاسپٹل اور ہر گاؤں کیلئے ایک کمپونڈر مقرر کیا جائے -

کئی لوگ سٹی اور اضلاع میں بولٹری فارمس قائم کئے ہیں بنکس اور حکومت سے لونس بھی حاصل کئے ہیں میں سمجھتا ہوں کہ اسمیں سے بچیس فیصد نہیں چل رہے ہیں۔ بشر اسمیں باہر کے لوگ بھی ہیں جو راتوں رات مرغیاں بیچ کر مدراس وغیرہ بھاگ گئے ہیں۔ معلوم نہیں کہ حکومت اس رقم کو وصول کرنے میں دلچسپی لے رہی ہے یا نہیں۔

ایسا ہی حال سیول سپلائیز کا ہے۔ ویجلنس سل ہے لیکن ہر روز کتنی مقدار میں ہمارے اسٹیٹس سے اجناس اکسپورٹ ہورہے ہیں۔ اسپر کوئی کنٹرول نہیں ہے۔ کہتے ہیں کہ آج کسی چیز کی کمی نہیں ہے لیکن بازار میں کوئی بھی چیز آسانی سے نہیں مل سکتی۔ حکومت نے نرخ مقرر کر رکھا ہے لیکن ہمیں اس سے زیادہ قیمت ادا کر کے چیزیں لینی پڑتی ہیں۔ حد تو یہ ہے کہ آج جس چیز کا زیادہ استعمال نہیں ہے وہ بھی بازار میں آسانی سے نہیں ملسکتی۔

ہمارے چیف منسٹر صاحب نے ایک اسٹیٹمنٹ پیش کیا ہے۔ سٹی کیلئے تو کافی سہولتیں ہیں لیکن اضلاع میں کافی دقتوں کا سامنا کرنا پڑتا ہے۔ نظام آباد کی آبادی چودہ لاکھ ہے مگر صرف دو سو ٹن اجناس کا کوٹا مقرر کیا گیا ہے۔ یہ پورے ضلع میں کیسے تقسیم کیا جائیگا۔ میں حکومت سے استدعا کرونگا کہ وہاں راشن شاپس کھولدے۔ اس سے قیمتوں میں کمی ہوگی۔ میں امید کرتا ہوں کہ چیف منسٹر صاحب اس پر غور فرمائینگے۔

اسکے بعد میں کہونگا کہ الکٹرسٹی ڈپارٹمنٹ میں بہت سی بدعنوانیاں ہیں۔ 12-10
جس زمانہ میں کرنٹ نہیں ملسکتا تھا اسوقت دس ہارس پاور کے موٹر لگائے گئے۔ p.m.
حالانکہ کنزیومر کو صرف تین ہارس پاور کے موٹر کی ضرورت تھی۔ لیکن دس ہارس پاور ریمیونریٹیو نہ ہونے کے باوجود اس سے میگزیمم چارجس وصول کررہے ہیں تو وہ کیسے ادا کرسکتا ہے۔ ایک معمولی غریب آدمی تین چار ایکر کیلئے ایک باؤلی کھدوائے تو وہ میگزیمم چارجس کسطرح ادا کرسکتا ہے۔ لہذا میں پاور منسٹر صاحب سے استدعا کرونگا کہ منیمم چارجس کی وصولی کیلئے احکام دیں اور زیادہ سے زیادہ کلسٹر اسکیمس لاکر الکٹرسٹی کی سہولت بہم پہنچائیں۔

اسکے بعد آر۔ ٹی۔ سی کے تعلق سے یہ کہنا ہے کہ جہاں اپروچ روڈس ہیں وہاں بسس نہیں ہیں۔ جہاں کوشش کرکے پانچ چھ کیلو میٹر کی روڈس بنائی گئی ہیں تو وہاں فارمالٹیز کو پورا کرنے میں دو دو سال لگ گئے۔ کہیں کوئی شخص آڑے آرہا ہے تو اسکو چھوڑیئے۔ ہمارا کہنا ہے کہ فارمالٹیز کو ترک کیجئے اور جلد اسکیمات کو روبعمل لائیے۔ دوسرے یہ کہ آج پٹرول کی قیمت میں اضافہ ہوجانے کی وجہ سے کئی لوگ اپنی موٹروں کو استعمال نہیں کررہے ہیں۔ اسلئے زیادہ سے زیادہ فاصلہ کم سے کم

وقت میں طئے کرنے کیلئے آج بسس کی بہت زیادہ ضرورت ہے۔ اسکے علاوہ روڈس کی حالت بھی بہت خراب ہے۔ جیسا کہ ابھی ایک دوست نے کہا جو روڈس بن رہی ہیں وہ تین چار مہینے میں خراب ہوجاتی ہیں۔ اسکی وجہ کرپشن ہے۔ دو چار میل پر کنکر ملتا ہے لیکن اسٹیمیٹ میں اسکو بیس میل بنایا جاتا ہے۔ اسمیں بھی پلفریج ہے۔ اسکے باوجود بھی آج روڈس نہیں بنائی جارہی ہیں۔ پی۔ ڈبلیو۔ ڈی کا کہنا ہیکہ یہ پنچایت راج اور سمتیز کے تحت ہے۔ پنچایت راج کہتا ہے کہ نئی روڈس بنانے کی کوئی اسکیم نہیں ہے۔ آج نظام آباد میں ایک گاؤں ایسا ہے جہاں تین کیلو میٹر کا فاصلہ طئے کرنے کیلئے ایک طرف سے جائیں تو چھ کیلومیٹر اور دوسری طرف سے نو کیلومیٹر پڑتا ہے۔ وہاں سے زراعت پیشہ لوگ دودھ۔ دھی۔ ترکاریاں اور گنا وغیرہ لیکر آتے ہیں تو انہیں یہ تکلیف اٹھانی پڑتی ہے۔ اسمیں زمین اکوائر (acquire) کرنے اور کمپنزیشن کا مسئلہ ہے۔ اسکو حل کرنے کیلئے پی۔ ڈبلیو۔ ڈی۔ تیار ہے اور نہ پنچایت راج آج سولہ سال سے وہاں کے لوگ یہ ڈیمانڈ کررہے ہیں۔ یہ میالاکول گاؤں کا مسئلہ ہے ہر منسٹر اور چیف منسٹر صاحب کو اسبارے میں میمورنڈم پیش کئے گئے۔ حال ہی میں کہا گیا ہے کہ روڈس کو پی۔ ڈبلیو۔ ڈی سے پنچایت راج کے حوالہ کیا گیا لیکن پنچایت راج ڈپارٹمنٹ کا کہنا ہے کہ انکے پاس نئی روڈس بنانے کی کوئی اسکیمس نہیں ہیں۔ ایسی صورت میں کیسے امید کیجاسکتی ہیکہ وہ اپنی ذمہ داری کو پورا کرینگے۔

اسکے بعد مجھے یہ کہنا ہیکہ اضلاع میں ٹرافک اور کرائمس سکشن علحدہ علحدہ نہیں ہیں۔ وہاں کنٹرول روسس نہیں ہیں۔ میں درخواست کرونگا کہ ہر ضلع میں کنٹرول روسس قائم کئے جائیں۔ اور کرائمس اسٹیشنس اور ٹرافک اسٹیشن علحدہ علحدہ بنائے جائیں۔

ریٹس اینڈ میررس ڈپارٹمنٹ کے تعلق سے مجھے یہ عرض کرنا ہے کہ نظام آبد میں پٹرول پمپس کو چیک کر کے جرمانے عائد کئے جا رہے ہیں۔ دوسری مرتبہ اور تیسری مرتبہ بھی جرمانے عائد کئے جاچکے تو آخر کتنی مرتبہ یہ جرمانے کرتے جائینگے۔ انھیں پنشمنٹ کیوں نہیں دیجاتی ورنہ صرف جرمانہ کرینگے اور اپنا معمول وصول کرینگے۔

حال ھی میں رجسٹریشن ڈپارٹمنٹ میں رجسٹریشن وغیرہ کیلئے شرحیں بڑھادی گئی ہیں۔ اگر کوئی دس لاکھ کی جائداد خریدے تو صرف ایک لاکھ کا اسٹامپ ادا کرتا ہے۔ حکومت کا اسمیں کافی سے زیادہ نقصان ہورہا ہے یہ نہیں سونچا جارہا ہے۔ اسمیں بھی پلفریج ہورہا ہے۔ میں چاہونگا کہ عوام کو اسمیں زیادہ سے زیادہ سہولتیں دیجائیں۔

آپ نے مجھے جو موقع دیا اسکے لئے میں شکریہ ادا کرتا ہوں۔

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అధ్యక్షా, ముఖ్యంగా హైదరాబాదు సికింద్రాబాదు హాస్పిటల్స్‌లో డాక్టర్లు తమదగ్గరకు ప్రైవేటుగా వచ్చిన పేషంట్లనే తీసుకుంటున్నారు ఎవరైనా కొత్త పేషంటు తెలియని వారు వస్తే స్థలము లేకుండా పోతున్నది. బెడ్స్ దొరకవు. ఈ విషయాలు అన్నీ ప్రభుత్వము దృష్టిలో పెట్టుకోవాలి. ఒకటి టి. బి. పేషంటు హైదరాబాదు హాస్పిటల్‌కు పోయాడు. అతనిని అడ్మిట్ చేసుకోలేదు. పోలీసు రాఫిల్ టిక్కెటు కొనమన్నారు అప్పుడే అడ్మిట్ చేసుకొంటామన్నారు. అతను పల్లెటూరునుండి వచ్చిన పేషంటు, డబ్బులేదు చాలా బాధపడుతున్నాడు. అయినా సిస్టర్లు రూపాయి టిక్కెట్టు తీసుకుంటేనే తీసుకొంటాము లేకపోతే లేదు అన్నారు. ఇది పేపర్స్‌లోకూడా వచ్చింది. ప్రభుత్వానికి తెలియాలి. ఇంకొక విషయము, ప్రభుత్వము ఎప్పుడైతే గోధుమలను తన అండర్‌లోకి తీసుకున్నదో అప్పటినుంచి మంచి గోధుమలు బజార్లో దొరకడములేదు రేషన్ షాప్స్‌లో యిచ్చే గోధుమలు ఏమి కలిపి రొట్టెలు చేసినా తినడానికి వీలు లేకుండా వుంటున్నాయి. గోధుమలు అన్నీ వేరే దేశాలకు పంపిస్తున్నారా? ఓట్లు బాగా పడుతాయి అని ఆ విషయం చెప్పాలి ఇక కిరసనాయిల్‌లో నీళ్లు కలుపుతున్నారు. పేద ప్రజలు దీపాలు పెట్టుకుందామన్నా అది దొరకడంలేదు. ఈ ఎలక్ట్రిసిటి మినిస్టరు వచ్చినప్పటినుండి రోజుకు కరంటు పదిసార్లు పోతుండి పదిసార్లు వస్తుంది. ఆయన కూర్చునే వ్రాస్తుంటే ఆరు గంటలకే పోయింది. వెంటనే ఆయన ఫోనుచేసి, నేను చెప్పిన టైము ఒకటి, మీరు చేసే టైము ఒకటి అన్నారు. పోతే ప్రభుత్వము వీకర్ సెక్షన్స్ గురించి అంతా చేస్తున్నామంటున్నది. పేదవారిమీద మోయలేనంత బరువు వేసి కూడా మీకొరకే చేస్తున్నామని చెబుతున్నారు కిరసనాయిలు కొరకు క్యూలో నిలబడవలసిన పరిస్థితులు తీసుకువచ్చింది యీ ప్రభుత్వము. అందులోకూడా నీళ్లు కలుపుతున్నారు. కిరసనాయిలు దొరకడములేదు గాబట్టి సైకిళ్ళపైన పోయేవారిని రాత్రిపూట పోలీసులు లైటులేదని పట్టుకోవద్దని వారికి ఆర్డర్సు యివ్వాలి. పోతే పెట్రోలుసంగతి, మోటార్లు వున్నవారి సంగతి వదిలి వేయండి. 12-20 p.m.
ప్రభుత్వ వుద్యోగులు ముఖ్యంగా, ఎల్. ఐ. సి. ఉ., యు. డి. సి. లు లోన్సు తీసుకొని సైకిలుమోటార్సు, స్కూటర్స్ కొనుకున్నారు. పెట్రోలు ధర లీటరుకు రూ. 3-50 పైసలుంది. స్కూటరుకు అప్పు తీర్చాలి. పెట్రోలు ఇంత ధర పెట్టి కొనలేరు. కాబట్టి వారి విషయం ప్రభుత్వం ఆలోచించాలి. వారు బస్సులలో గంటలకొద్ది నిలబడి ఆఫీసులకు రాలేక స్కూటరు అప్పుచేసుకుని కొంటారు వారికి సహాయం చేయాలని కోరుతున్నాను.

తరువాత మనకు స్వాతంత్ర్యంవచ్చి 27 సంవత్సరాలు అయినప్పటికి పల్లెల సంగతి పట్టించుకోవడం లేదు. మనమంతా పల్లెలలో ఉన్నవారి వోట్లతోనే ఇక్కడకు వచ్చాము. కాబట్టి పార్టి విభేధాలు లేకుండా మనం పల్లెటూళ్ళ అభివృద్ధికి పాటు పడాలనే విషయం ఆలోచించాలి. కొన్ని పెద్ద గ్రామాలు కూడా ఉన్నాయి. అటువంటిచోట్ల కూడా ఒక పోస్టు ఆఫీసుకాని, టెలిగ్రాఫ్ ఆఫీసుకాని లేవు. కనీసం రెండు గ్రామలకయినా ఒక టెలిగ్రాఫ్ ఆఫీసు, ఒక పోస్టు ఆఫీసు ఏర్పాటు చేయాలి.

షెడ్యూల్డు కాస్టువారికి ఎల్లారెడ్డిలో, పోచారంలో 40 ఇళ్ల స్థలాలకు శాంక్షను చేశారు. వారికి ఇళ్లస్థలాలు ఇవ్వకుండా ఆ డబ్బు వేరే వాటికి ఖర్చు చేశారు. రాంపూరు గ్రామంలోకూడా 50 ఇళ్ళ స్థలాలకు కేటాయించి డబ్బు వేరేదానికి ఖర్చు చేశారు వారికి వెంటనే ఇళ్లు కట్టించి ఇవ్వాలని కోరుతున్నాను. తరువాత మోజంజాహి మార్కెటుకు ఎదురుగా ఒక షెడ్యూల్డుకాస్టు హాస్టలు ఉంది, అందులో యం బి బి.యస్ చదివేవారు, ఇంజనీరింగు చదివేవారు, గ్రాడ్యుయేషను చేసేవారు ఉన్నారు. వారి గదులు చాలా హీనంగా ఉన్నాయి. వారికి ఆహారం కుక్కలకు వేసిన మాదిరిగా చిప్పలో ఇన్ని మెతుకులువేసి చాలు పొమ్మన్నారు. వారు చదువుకోవాలంటే స్థలం చాలక పదిమంది పండుకుని సదిమంది మేలుకుని చదువుకుంటారు. బిల్డింగుకొరత ఉంది. ప్రభుత్వం ఎంతో ఖర్చు చేస్తున్నది వారికి ఒక మంచి బిల్డింగు రెంటుకు తీసుకునిఇస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను తరువాత ప్రభుత్వమునకు ఓన్ బిల్డింగ్సు ఉండాలి. రెంటెడ్ బిల్డింగ్సు బెడద ఉండకూడదు. తరువాత గాంధారి అనే గ్రామంలో తాండా ఉంది. చదమల విలేజి అంటారు. అక్కడ లంబాడీలు ఉన్నారు వారివి 80 ఇళ్ళు తగులపడిపోయినాయి వారి ఇళ్లు ఒకే లైనులో వుంటాయి. ఒక ఇల్లుకు నిప్పు అంటుకుంటే మొత్తమంతా తగులపడి పోతాయి. మొత్తం రూ 168,000లు నష్టం వాటిల్లింది కలక్టరు వెళ్ళి చూచి ఒక్కొక్కరికి వంద రూపాయలు ఇచ్చారు. అది చాలదు కాబట్టి ఆలోచించి ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు ఇవ్వాలని కోరుతున్నాను. తరువాత ఎంప్లాయిమెంటు విషయంలో ఎడ్యుకేటెడ్ వారు అంతా కలిసి ఒక సొసైటి ఫారమ్ చేశారు. నిజామాబాదు జిల్లాలో ఫారం చేసుకున్నారు. ముఖ్యమంత్రిగారికి నాకుకూడా వ్రాసుకున్నారు. అక్కడ ఉన్నవారికి జాబ్స్ ఇవ్వకుండా వేరే జిల్లాలవారికి జాబ్స్ ఇచ్చారని వెంటనే వారికి వారి వారి జిల్లాలకు పంపించి అక్కడి వారికె ఆ జాబ్స్ ఇప్పించాలని కోరుతూ వ్రాసుకున్నారు. ఆ కాపి కూడా చీఫ్ శక్రటరిగారికి, సర్వీసు కమిషన్ చైర్మనకు, ఫైనాన్సు శక్రటరి గారికి ఫైనాన్సు మినిస్టరుగారికి ఇచ్చారు. కాబట్టి వారు కోరిన విధంగా చేయాలి తరువాత అగ్రికల్చరల్ యూనివర్శిటి ఉంది. ఇందులో వేరే యూనివర్శిటీల నుంచి తిసుకున్నవారు ఉన్నారు. వారి సర్వీసులు రెగ్యులరైజు చేయలేదు. వారికి 1-1-74 నుంచి డి ఎ. కూడా ఇవ్వలేదు నేను ముఖ్యమంత్రిగారికి వ్రాశాను. వారు ఇస్తామన్నారు. కాని వైస్ చాన్సిలరు గారు డబ్బురాలేదన్నారు. రెండు సంవత్సరాలయినప్పటికి ఎవరి సర్వీసులూ రెగ్యులరైజు కాలేదు. వారి సర్వీసులు రెగ్యులరయిజు చేయాలి వారికి సెలక్షను గ్రేడులు ఇవ్వాలి ప్రొమోషన్సు సీనియారిటి క్వాలిఫికేషను పైన ఇవ్వాలి. ఈ పోస్టులు అన్నీ పెన్షనబుల్ పోస్టులుగా ట్రీట్ చేసి పెన్షనుబెనిఫిట్స్ ఇవ్వాలి. ఈ అమెండుమెంటు త్వరగా పాస్‌చేయాలి. ఎందుకంటె ఇప్పటికి ఎలక్ట్రిసిటి డిపార్టుమెంటులో తీసుకున్నారు. ఆర్.టి.సి. లో కూడా ఇదేమాదిరిగా ఉంది. రెయిల్వేనుంచి వచ్చిన వారుంటె వారికి రెగ్యులరయిజేషను ట్రబులు ఉంది. జి వో కూడా ఇచ్చారు. 45 సవత్సరములు ఉంటే ఎగ్జామినేషను పాసయే అవసరంలేకుండా ప్రొమోషను

ఇవ్వాలని ఉంది. ఇప్పుడున్న సర్కారు ఖర్చలో ఏమి ఉందో తెలియదు. ప్రభుత్వం జి.వో. ఇచ్చినతరువాత ఒక ఆఫీసరు ఐ.ఏ.యస్. ఆఫీసరు ఐ.ఏ. యస్. అనగానే ఏమి వస్తుందో మరి అమలు చేయకుండేనట్లైతే ఎలాగ? త్వరగా అమలు చేయాలి.

తరువాత నిజాము షుగర్ ఫాక్టరివారు స్వీట్స్ తయారుచేస్తారు. ఆ స్వీట్సు ఆంధ్రనుంచి వచ్చినవారికే అమ్ముతున్నారు. ఇవన్నీ అక్కడ అమ్మితే ఇక్కడున్న వారు అనెంప్లాయిడ్ అవుతున్నారు. అట్లాగ కాకుండా చూడాలి. కామారెడ్డిలో బెల్లం అమ్ముతారు. ఫైనాన్సు మినిస్టరుగారికి తెలుసు. రిప్రజెంటేషను ఇచ్చారు. యీ విషయంలో చర్య తీసుకుందామన్నారు. టాక్సులు కలెక్టుచేస్తున్నారు. కొనేవారినుంచి కలెక్టుచేస్తున్నారు. 18 నుంచి 20 లక్షల రూపాయల వరకూ కలెక్టుచేశారు. దానిపైన బిజినెస్ చేస్తున్నవారు లాభాలుదాగా గడించారు. యీ కలక్టు చేసిన డబ్బు ప్రభుత్వముకు రావడంలేదు. బ్లాక్ మార్కెటీర్సు కాజేస్తున్నారు. హైకోర్టు డిసిషను ఇచ్చారు పది వేల మీద ఉంటె టాక్సు వసూలుచేయాలని ఉంది. కానివారు ఇల్లీగల్ గా కలక్టుచేస్తున్నారు. దానిపయిన చర్య తీసుకోవాలి కలక్టుచేసిన 21 లక్షలు కట్టివేటర్సుకు పంపాలి. ఈ విషయంలో చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీమతి బి. కళావతి (మాడుగుల) :—అధ్యక్షా మన ఫైనాన్సు మినిస్టరుగారు ప్రవేశపెట్టిన బిల్లును నేను హృదయపూర్వకంగా ఆమోదిస్తూ విశాఖపట్టణం జిల్లా గురించి కొన్ని విషయాలు మీద్వారా వారికి మనవిచేస్తున్నాను. వరుసగా 4 సంవత్సరాలనుంచి మా విశాఖపట్టణం జిల్లా కరువుకు లోను అయింది. ప్రతి సంవత్సరం కరువు రావడం టెంపరరీగా కొన్ని మెజర్సు తీసుకొనడమే కాని పెర్మనెంటు మెజర్సు ఇప్పటివరకు తీసుకొనడం జరగలేదు. అందుచేత ఈసారైనా ప్రత్యేకించి ఆ జిల్లాను దృష్టిలో పెట్టుకొని ఏవైనా పెర్మనెంటు మెజర్సు తీసుకునే విధానం ఆలోచించాలని కోరుతున్నాను. ముఖ్యంగా విశాఖపట్టణం జిల్లాలో నీటి ఎద్దడి ఎక్కువగా ఉన్నది. కనీసం త్రాగడానికి కూడా నీళ్లు లేకుండా ఎన్నో గ్రామాలలో ప్రజలు అల్లాడిపోతున్నారు. అందుచేత త్రాగేదానికి నీరైనా సప్లయి చేయవలసినటువంటి బాధ్యత ప్రభుత్వానికి ఎంతైనా ఉందని మనవిచేస్తున్నాను. విశాఖపట్టణం జిల్లాలో 600 గ్రామాలలోని ప్రజలు త్రాగడానికి నీరు లేక బాధ పడుతున్నారు. 5 లక్షలు ఇచ్చాము 10 లక్షలు ఇచ్చాము అన్న ప్రశ్న కాదు. అలాగే, 4, 6 రిగ్గులను ఇచ్చామని అంటే మాకు అవసరం లేదు. 25 లక్షలు ఇచ్చినా నీటి ఎద్దడి తగ్గదు అందుచేత ఎంత డబ్బు ఇచ్చారు ఎన్ని రిగ్గులు శాంక్షను చేశారు అన్న ప్రశ్న కాకుండా ఈ 600 గ్రామాలకు డ్రింకింగు వాటర్ ప్రాబ్లమ్ లేకుండా ఎంతకాలంలో చేస్తారన్నదే మాకు కావాలి. ఇదే సమయంలో విశాఖ పట్టణం జిల్లా మొత్తంలో అండర్ గ్రౌండు వాటర్ సర్వే చేస్తే బాగుంటుందేమోనని ఒక చిన్న సూచన చేస్తున్నాను. ఆంధ్ర ప్రదేశ్‌లో విశాఖపట్టణం ఇండస్ట్రియల్ టౌను అన్న విషయం మీకందరికి తెలిసినదే. అందుచేత ఇండస్ట్రియల్ 12-30 p.m.

టౌను అయిన విశాఖపట్టణంలో సెల్ఫు ఎంప్లాయిమెంటు పాలసీ ఒకటి ఇంట్రొడ్యూస్ చేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. అక్కడ ప్రాంతీయులకు ఉద్యోగాలు ఇస్తున్నాము అంటున్నారు. కాని ఎంతమందికి ఇచ్చారు అన్న విషయం ఏమీ చెప్పలేక పోతున్నాము; ప్రాంతీయులకు ఉద్యోగాలు దొరకడం లేదు అందుచేత 500, 600 రూ.లు గల ఉద్యోగాలు మా ప్రాంతీయులకే యివ్వాలని కోరుతున్నాను మాకు ఎన్నో ఇండస్ట్రీసు వస్తున్నాయి. అక్కడ సరైనటువంటి ట్రెయిన్‌డ్ పెర్సన్స్ లేక యితర ప్రదేశాల వారికి వెళ్లుతున్నాయి. కాబట్టి అక్కడ ఉన్నటువంటివారికి ట్రెయినింగు సెంటరు ఒకటి పెట్టాలని కోరుతున్నాను. లేడీసుకు ఒక పాలిటెక్నికు కాలేజి ప్రొవైడ్ చేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. పెద్దపెద్ద ఇండస్ట్రీసుకు ఎన్నో యాన్సిలరీ ఇండస్ట్రీసు రావలసిన అవసరం ఉన్నది. కాని అవి వచ్చే విధానం తెలియడం లేదు. అందుచేత పెద్ద ఇండస్ట్రీసు పెట్టేముందు వాటికి కావలసిన యాన్సిలరీ ఇండస్ట్రీసు లిస్టు తయారుచేసి సెల్ఫు ఎంప్లాయిమెంటు ప్రోగ్రాంలో వాటిని ఇనిషియేట్ చేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. ఎంప్లాయిమెంటు ఎక్చేంజిలో రికార్డ్సు మెయిన్‌టెనెన్సు ఉపయోగకరంగా లేదు. అన్ని పేర్లు కలిపి ఒకే రికార్డులో మెయిన్‌టెయిన్ చేయడం జరుగుతున్నది. ఇది ప్రస్తుతానికి, భవిష్యత్తుకు పనికివచ్చేట్లు లేదు. అందుచేత టెక్నికల్ ట్రెయినింగు అయినవారికి, కెమికల్ ఇంజనీర్సుకు, అగ్రికల్చర్ గ్రాడ్యుయేట్సుకు, టైపు రైటింగు పాస్ అయిన వారికి ప్రత్యేకమైన రిజిస్టర్సు ఏర్పాటు చేయడం మంచిది. ఏ కాటగిరీ వారికి ఆ కాటగిరీ క్రింద చేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను ఇటువంటి ఇండస్ట్రియల్ టౌనులో హెల్తు పాయింట్ ఆఫ్ వ్యూ గురించి కూడా ఆలోచించాలి. అక్కడ ఎయిర్ పొల్యూషన్ గురించి ఆలోచించాలి. ఎయిర్ పొల్యూషన్ వల్ల ఎటువంటి డిసీజెస్ రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను. హాస్పిటల్సు గురించి చాలామంది సోదర సభ్యులు చెప్పారు. ఇందులో పి.హెచ్.సీసు గురించి మాట్లాడుకోవాలంటే ఎన్నో ఉన్నాయి. కాని డాక్టర్సు ఉంటే మందులు లేవు. అందుచేత డాక్టర్సు ప్రజలకు ఉపయోగకరంగా లేకపోతున్నారు. సమితి నిర్వహించినా: పంచాయతీ నిర్వహించినా, గవర్నమెంటు నిర్వహించినా మందులు సరయిన టైములో సర్దుబాటు చేయవలసిన బాధ్యత ఉంది. ప్రజలయొక్క జీవన ప్రమాణం హెచ్చించవలసిందే కాని తగ్గించవలసినటువంటి బాధ్యత ప్రభుత్వానికి లేదు. అందుచేత మందులు సరయిన విధంగా సరఫరా చేసేలాగ గవర్నమెంటు టేక్ ఓవర్ చేయడానికి ఆలోచించాలని కోరుతున్నాను. తిరుపతి, కాకినాడ మెడికల్ కాలేజీలలో డెర్మిటాలజీ పోస్టులు ఉన్నాయి. కాని విశాఖపట్టణం, ఉస్మానియా యూనివర్శిటీలలో యివి సివిల్ సర్జన్ కాటగిరీలో ఉన్నాయి. కాని నేను చెప్పిన రెండు కాలేజీలలో అసిస్టెంటు సివిల్ సర్జన్ కేడర్‌లో ఉన్నాయి. కాని వాళ్లందరూ డెర్మిటాలజీలో ఎమ్. డి. పాస్ అయి ఉన్నారు. కావలసిన క్వాలిఫికేషన్సు ఉన్నాయి. ప్రొఫెసర్ జీతంలాగ వారికి కూడా 600 రూ.లు బేసిక్ దాటి ఉంది. అందుచేత ఆ పోస్టులు కూడా అప్‌గ్రెడ్ చేయాలి. ఫైనాన్షియల్ కమిట్‌మెంటు లేదు కనుక యిది వెంటనే చేసే అవకాశం ఉందని భావిస్తున్నాను. అన్ ఎంప్లాయిడ్

డాక్టర్సు ఎందరో ఉన్నారు. మనం వారికి ఎంప్లాయిమెంటు క్రియేటు చేయలేక పోతున్నాము. అది చాలా విచారకరమైన విషయం. గ్రామాలలో మెడికల్ ఎయిడ్ లేక ప్రజలు చాలా బాధ పడుతున్నారు. అందుచేత ఈ అన్ ఎంప్లాయిడ్ డాక్టర్సును మనం ఏదో విధంగా ఉపయోగించుకొని కొంత స్టయిఫండులాగ యిచ్చి ప్రజలకు మెడికల్ ఎయిడ్ కలుగజేయాలని కోరుతూ నాకు ఈ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎమ్. ఓంకార్ (నరసంపేట) :—అధ్యక్షా, ఇప్పుడు ఎప్రోప్రియేషను బిల్లుమీద జరుగుతున్నటువంటి ఈ చర్చ సందర్భంలో చాలా బాధతో నేను కొన్ని విషయాలు సభ దృష్టికి తీసుకొని వస్తున్నాను. ఇది చాలా విచారకరమైన పరిస్థితి కొత్త మంత్రివర్గం ఏర్పడింది. ఈ మార్చి నెలలోనే మా పార్టీ కార్యకర్తలు 5 మంది హత్య చేయబడ్డారు: మార్చినెల 21 న ఖమ్మం తాలూకా అనాసాగరం గ్రామంలో గుడవర్తి రామయ్య, తాతినేని నారాయణరావుగార్లు హత్య చేయబడ్డారు. అందులో గుడవర్తి రామయ్యగారు పంచాయతీ బోర్డు సభ్యుడు, ఆ గ్రామంలో చాలా కాలంగా ఉంటున్న ఉద్రిక్తతలవల్ల జరిగింది. వాటిని సర్దుబాటు చేసే నిమిత్తం గ్రామంలో కొంతమంది పోలీసులను ప్రభుత్వం పెట్టడం జరిగింది. చివరకు ఆ పోలీసులు పై అధికార్లకు ఊళ్లో ఎప్పుడో హత్యలు జరిగే పరిస్థితి ఉంది మేము కంట్రోలు చేసే స్థితిలో లేము మీరు తగిన శ్రద్ధ తీసుకోవాలని విన్నపం చేసినా పై అధికారులు ఏమీ పట్టించుకోని పరిస్థితి జరిగింది. అందువల్ల 21 వ తేదీ తెల్లవారు జామున వాళ్ళమీద పడి గొడ్డళ్ళు, కత్తులు కటార్లతో హత్య చేయడం జరిగింది. పలుకుబడి కలిగినటువంటి పాలకవర్గానికి సంబంధించినటువంటి వారు చేసినది. ఇవి ఒక రాజకీయ కక్షతో చేసిన హత్యలు. అట్లాగే ఈ నెల 11 వ తేదీన గన్నవరం తాలూకా కొట్టిపాడు గ్రామంలో మా పార్టీ కార్యకర్త పాకలపాటి వెంకటసత్యంగారు సమావేశం నుంచి వస్తూ ఉంటే త్రోవకాచి నానాయుధాలతో హత్య చేసారు. శరీన్‌గారి హయాములో జనం అంతా బియ్యం లేక కటకటలాడి పోతున్న పరిస్థితులలో ఒక్క గన్నవరం ప్రాంతంలోనే కమ్యూనిస్టు మార్క్సిస్టు పార్టీ చొరవ తీసుకొని భూస్వాముల దగ్గర ఉన్న ధాన్యాన్ని సరసమైన రేటుకు తీసుకొని సుమారు 24 గ్రామాలలో చౌకదుకాణాలు తెరచి రూపాయికి కిలో బియ్యం చొప్పున సుమారు 4 నెలలపాటు ప్రజలకు అందించింది. రాష్ట్రంలోనే కాకుండా దేశంలోనే కీర్తి గడించినటువంటి సేవను అక్కడ మా పార్టీ నిర్వహించింది. చివరకు పత్రికలు కూడా చాలా ప్రశంసించాయి. అధికారంలో ఉన్నటువంటి ప్రభుత్వం చేయలేని పనిని అనధికారంలో ఉన్న పార్టీ చేయగలిగినందుకు వాళ్ళు ధన్యవాదాలు కూడా అర్పించారు. భూస్వాముల దగ్గర ఉన్నటువంటి ధాన్యం నిల్వలను బయటకు తీసి ఆ రకంగా చేయడంవల్ల రూపాయికి కిలో బియ్యం అందించడం సాధ్యం అయింది, లేకపోతే కాదు. గ్రామాలనుంచి ధాన్యాన్ని తరలించడానికి అవకాశం ఇవ్వలేదు. ప్రజా సమీకరణ ద్వారా ఆ

గ్రామంలో ఉన్న ధాన్యాన్ని అవసరాలకు నిమిత్తం ఎంత ఉండాలో అంత ఆదేశించి ఆ ప్రకారంగా సేకరించి అందించడం జరిగింది. ఇది భూస్వామ్య వర్గానికి కంటకం అయిపోయింది కమ్యూనిస్టుపార్టీ మార్క్సిస్టును ఏ రకంగా హత్య చేయాలని, దానిని మొత్తంగా నిర్మూలించాలని, ఇది ప్రతినిత్యము జరుగుచున్నటువంటి కుట్ర. ఆ కుట్రలో తారాస్థాయిని అందుకున్నటువంటి భాగము ఏమిటంటే, ఫిబ్రవరి 22న పెదవుటపల్లిలో అక్కడ భూస్వాములు ప్రత్యేకంగా సమావేశాలు జరుపుకొని చేసినటువంటి హత్య 11 వ తారీఖున జరిగింది. అదే రోజున మా పార్టీ జిల్లాకమిటీకి సంబంధించినటువంటి శ్రీ సన్నారాయణగారిని హత్య చేయాలని అనుకున్నారు. కాని అనుకొన్నదానికంటే ముందుగా ఆయన వెళ్లిపోవడంచేత ఆ ప్రమాదము ఆయనకు తప్పింది ఈ విషయం అక్కడ ఉన్నటువంటి ప్రభుత్వ అధికారులకు, అందరికీ తెలుసు ముఖ్యంగా పోలీసులకు సి. ఐ. డి. లకు తెలుసు అయినప్పటికీకూడ ఈ హత్య జరిగిపోయింది ఆ హంతకులంతా పాలక వర్గానికి సంబంధించినటువంటి, పలుకుబడి కలిగినటువంటి సెక్షనులోనివారు అనే విషయముకూడ మరొకసారి ఈ సభవారి దృష్టికి తెస్తున్నాను. అట్లాగే విజయవాడలో మార్చి 1 వ తారీఖున పట్టపగలు 4 గంటలకు పూరపాటి వెంకటేశ్వరరావు అనేటటువంటి ఒక యువకుని కూడ కొట్టి చంపడం జరిగింది. ఇదిగాక రాత్రి నాకు ఒక తాజా సమాచారము అందింది ఇంకా పూర్తి వివరాలు రాలేదు. నల్గొండ జిల్లాలో నకెరకల్లుదగ్గరకూడ మా పార్టీ కార్యకర్తను హత్య చేసినారు ఇవన్నీకూడా మార్చినెలలోనే జరిగిన సంఘటన అనేది సభవారు దృష్టిలో ఉంచుకోవాలని మనవిచేస్తున్నాను. పైగా పాలకవర్గానికి ప్రత్యక్షంగానో పరోక్షంగానో చెందినటువంటి, రాజకీయవర్గాలకు, భూస్వాములకు సంబంధించినటువంటి వ్యక్తులే ప్రత్యక్షంగా ఈ రంగములోకి వచ్చి జరిపినటువంటి సంఘటనలు ఇవి. మరి ఈ రకంగా జరుగుతున్నటువంటి పరిస్థితులలో రాష్ట్రములో ఇంకా శాంతిభద్రతలు ఏవిధంగా ఉన్నాయని భావించగలుగుతాము లేకపోతే ఈ శాంతిభద్రతలను ఏ రీతిగా నిర్వహిస్తుందని భావించగలుగుతామో: ఇది చాలా విచారకరంగా ఉన్నది. ఈ విషయం ముఖ్యమంత్రిగారి దృష్టికి తేవడం జరిగింది. సరే, మేము నిష్పాక్షికంగానే ఉంటున్నాము. చర్యలు తీసుకుంటాము అన్నారు వారు అన్నమాటగురించి సందేహములేదు. కాని ఒక మాట వాస్తవమే. పోలీసు అధికారులు కావాలని చేసినటువంటి నిర్లక్ష్యము లేదా కొన్ని ప్రాంతాలలో కావాలని హంతకులకు యిచ్చినటువంటి ప్రోత్సాహం వలన జరిగిటువంటిదనే విషయం కన్నులు ఉన్న ప్రతివాడికీ తెలుసునన్న మాట. ఈ రకంగా పోలీసుడిపార్టుమెంటు ఏ డిపార్టుమెంటైతే శాంతిభద్రతలు కాపాడేందుకైతే ఉన్నారో, ఆ పోలీసు డిపార్టుమెంటే ఈలాగ హత్యలు జరిపడానికి ప్రత్యక్షంగానో పరోక్షంగానో కారణము అవుతున్నటువంటి పరిస్థితున్నది ఈవిధంగా

కొనసాగించినట్లయితే ఎవరికి ఎవరు? కనీసం ఒంటి మీద పడుకోగలుగుతారా రాత్రిపూట లేకపోతే ఎవరైనా బజారులో తిరుగగలుగుతారా. అంతేకాదు వరంగల్‌లో జరిగినటువంటి సంఘటన చాలా దారుణమైనటువంటిది కుమారపల్లిలో మేము ఉండేటటువంటి ప్రాంతములో అక్కడ గూండాలు సోడాబుడ్లతోను, కర్రలతోను, రాళ్లతోను పది ఇళ్ళమీద పడి దాడిచేశారు. అర్ధరాత్రి అక్కడ వరంగల్ పట్టణములో ఒక ఎం. ఎల్. సి. ఉంటున్నాడు, ఒక ఎం ఎల్. ఏ. ఉంటున్నాడు. జిల్లా పరిషత్తు ఛెయిర్మెన్ ఉంటున్నాడు. ఇంకా చాలామంది పెద్దవాళ్లు ఉంటున్నారు. అందులో నేను ఒక ఎం ఎల్. ఏ. ఉన్నాను. మా ఇంటిమీదికి కూడ దాడిచేయడానికి తయారైనారు గాని మేము కొంత ఎక్కువమందిగా ఉన్నందువలన తలుపులు తెరచి బయటికి వచ్చేటప్పటికి వాళ్లు వెళ్ళిపోయారు. కాని ఏమిటి ఈ పరిస్థితి? ఒక ఎం. ఎల్. ఏ. గా నాకు రక్షణలేదు మా పార్టీ సిటీ కమిటీ సెక్రటరీగా ఉన్న భగవాన్‌దాస్ అనే ఆయనకు రక్షణలేదు ఆయన ఇంటిమీద సోడాబుడ్లతో కొట్టారు, చంటిబిడ్డలకు దెబ్బలు తగిలినాయి. ఈ విషయం అక్కడ జరుగుతున్న సంగతి, జరగబోయే సంగతి పోలీసులకు తెలుసు. కాని అక్కడ ఉన్న సబ్ ఇన్‌స్పెక్టర్, హనుమకొండ ఎస్. ఐ కావాలని ఆ గుండాలకు ఇచ్చిన మద్దతుతో ఇది జరిగింది. వారు వచ్చి దాడిచేశారు. కేసులు మాత్రము ఉభయులమీద ఉంటున్నాయి దెబ్బలకు గురి అయినవాళ్ళు కూడ ఇందులో ఉంటున్నారు, వాళ్ళేమో హంతకులు, దుర్మార్గులు వాళ్ళమీద స్వల్పమైన కేసులు. ఈ విషయము ఎందుకు చెపుతున్నానంటే, దేశంలో శాంతిభద్రతలు చాలా క్షీణించిపోతున్నవి. దేశంలో ఆర్థిక సంక్షోభము పెరుగుతున్న కొలది ప్రజానీకాన్ని తమ వర్గ సమస్యలమీద మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ కదిలిస్తున్న కొలది గ్రామాలలోను, పట్టణాలలోను ఉన్నటువంటి భూస్వాముల వర్గము, స్వార్థపర వర్గములు ప్రత్యేకించి పోలీసు డిపార్టుమెంటును ఆసరా తీసుకొని ఒక పథకము ప్రకారంగా దాడులు చేయడానికి సాగిస్తున్నటువంటి కార్యక్రమము ఇదంతా. మంత్రులు చెప్పుతున్నారు, మేము నిష్పాక్షికంగా ఉంటాము, కఠినమైన చర్యలు తీసుకొంటాము. శాంతిభద్రతలు కాపాడతాము అని ఏదైతే అంటున్నారో దానిని ఆచరణలో పెట్టడానికి పూనుకొన్నప్పుడు మాత్రమే అది సాధ్యమవుతుందిగాని లేకపోతే వట్టి మాటలతో ఏమీ చేయలేరు.

తరువాత, ఈ సందర్భంలో కొన్ని ప్రధానమైన విషయాలు మన సభవారి దృష్టికి తీసుకురాదలచుకొన్నాను. వరంగల్ జిల్లాలో ఏజెన్సీ ఏరియాలో ముఖ్యంగా కోయ ప్రజలకు మంచినీళ్ల వసతి లేదు. పోయినసారి డ్రౌట్ ఫండ్సులో చేతులతో త్రవ్వేటటువంటి బావులకు రిగ్సు పంపిస్తున్నామని అన్నారు, కాని రిగ్గులు రాలేదు, చేతులతో బావులు త్రవ్వనూలేదు. అందుచేత అవి అట్లాగే వున్నాయి. సుమారు 32 రిగ్సు వేయబడినాయి ఆ ఏజెన్సీ ఏరియాలో. వాటిలో 4, 5 మాత్రము పని చేస్తున్నాయి. మిగతావి పనిచేయడంలేదు. వాటికి కనీసం రిపెయిర్సు గనుక చేయించినట్లయితే చాలావరకు పనికివస్తాయి. కాని వాటిని రిపేర్ చేయించే నాథుడు లేడు, స్టాఫ్ లేదు దానికి. నరసంపేట తాలూకాలో ఒక వాగు నీరును చెరువులోకి పంపించినచో ఆ చెరువు వెనుక ఉన్న 600 ఎకరాల భూమికి నీరు గ్యారెంటీ ఉండి ఆ పంటలకు అందించేటటువంటి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీము ఒకటి 6 సంవత్సరముల

నుంచి పెండింగులో ఉన్నది సుమారు లక్ష రూపాయలు మాత్రమే దానికయ్యేటటు వంటి ఖర్చు అందులో నాల్గవ వంతు రైతులు భరిస్తామని హామీకూడ యిచ్చారు. అయినప్పుడు 75 వేలు ఖర్చుపెట్టడానికి ప్రభుత్వము సిద్ధంగా లేక ఇప్పటికి అది పెండింగులో ఉన్నదంటే సిగ్గుచేటుగా వున్నది అట్లాగే సుమారు 14 వేల ఎకరాలు సాగు అయ్యేటటువంటి పాకాలా చెరువుకు పందికంపుల వాగును మలపడంద్వారా దానికి నీటి వసతి కుదురుతుంది. కాని, అది తీసుకోవట్లేదంటే. అన్‌రెమ్యూనరేటివ్ అంటున్నారు నూరు ఆకులుగల బీడీకట్టకు 12 రూపాయిలు కూలి ఇవ్వాలని ఆందోళన చేస్తూవుంటే ప్రభుత్వము అటువంటి సదుపాయము ఈ రోజుకు ఆ కోయ ప్రజలకు కల్పగజేయలేదు. ఈ వేతనాలు నిర్ణయించే కమిటీలో కార్మిక వర్గమునుంచి ఒక ప్రతినిధిని కూడ లేకుండా చేశారు. అదే రకంగా ఇళ్లు తగలపడినప్పుడు అగ్నిబాధితులకు చేసేటటువంటి సహాయము చాలా స్వల్పము. దానిని పెంచవలసిన అవసరం ఉన్నదని మనవిచేస్తున్నాను.

ఆఖరున, యూనివర్శిటీ సిబ్బంది వారంతా సమ్మెలో ఉన్నారు. దయచేసి వాళ్ళ సమస్యలు కూడ పరిష్కరిస్తే మిగతా కార్యక్రమాలు ఆ విద్యార్థులు, అధ్యాపకులు చూసుకొంటారు అని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను

Sri Syed Hassan :—Speaker Sir, Before I come to the Appropriation Bill, I would like to refer to to-day's rude behaviour that has been meted to me by you Sir. I may say that you are one of us and you have been elevated by our votes and have occupied the Chair not to insult or hurt the feelings of the Members but to safeguard our interests. I was very badly hurt. I know how to retort. But we hope that this would be taken care of.

What I was telling you Sir, is that why the police why the C. I. D. is surrounding us in the Lobbies. Whenever we meet some person, one C. I. D. Inspector, a person in mufti sits in between to overhear us You are the Head of this august House and I think we have to bring these facts to your notice.

Police is not meant for us but police should be utilised by sending them to proper places. I told last time also, but it had no effect. I am telling now and I would like to repeat again. Blackmarketers and rowdy elements have to be looked for by the police and not the members of the Assembly. They should not surround the members in this House as we are seeing now.

Vigilance and A. C. B are repeatedly requesting the Government for more staff. Because of the dearth of staff, they say, they are not in a position to deal with cases which is causing delay in taking action. The delay in Justice is as good as doing injustice to both sides—The Government taking up the case and the person against whom the case is taken up. So, police has to be sent to those places and not to surround us here.

12-50 p.m. About Municipal Corporation, as you all know, that heavy taxation is being imposed. Those who are in charge of levying taxes are not at all trained. In Circles 1 and 2 where these are being re-assessed and levied, they are taking bribe openly. They are saying that

these taxes would be reduced to 50% if they give that extra money What action is being taken for this? Is your police. C. I. D. not meant to such corruption.

Similarly with greatest effort, with my effort. the Government had conceded to form an Advisory Board for the Muncipal Corporation where one person rule prevailed the present Special Officer is not conceding to anything, he is not calling the meetings of the Advisory Committee. The proviso of this Advising Committee, the terms and conditions of the Advisory Committes are to call a meeting atleast once in three months but imposing no restriction in calling it any number of times is being mis interpreted. But he is sticking to call the minimum The Members wanted to call for the meetings several times and the members are feeling that nothing is being done.

As I told you earlier, in the Corporation, there were so many corruption charges against the previous Special Officer-I need not refer to them now. Even now the personal clerk in the Special Officer's room is calling girls and many corrupt practices are being performed but no action is taken.

What facilities are given to the old city, I woule like to ask the Government. This morning people came from different localities saying that the entire road is blocked because of the drainage being ckoked and the roads are in a horrible condition; no buses are being provided, even though persons residing there represented quite often.

The condition of the R.T.O. is in a horrible stage. Yesterday, the Principal Judge of the Civil Court was telling me that in Dilshuknagar, if one stands and sees, the police and the Inspector of the R.T.O. collect more than Rs. 300 a day and pocket that money for their own purposes.

Another fact was brought to the notice of the Government that mini-buses were provided to some educated unemployed persons and now they are facing innumberable problems. The R.T.O. people are harrassing them time and again. At Mehboobnagar instances were told. Even Mr. Ibrahim Ali Ansari was aware of that. Even the Inspectors of the R.T.O. use the vehicles for their own personal purposes. These facts were brought to the notice of the Government, but no action was taken.

I would like to ask the Government, as to what the Government is doing for the common man, the down-trodden and the weaker sections of the Society? The replyies clear that nothing is being done. We were told by the Government that the Advisory Board has been formed and it would check the functions of the Muslim Wakf Board. Very seriously discussions were held in this House, but no action has been taken so far. In the Wakf Board there are persons who should have been behind the bars by now and their cases should have been taken by the Police. They are still the same persons who are operating the Wakf Board. They are running the Wakf Board. Tonnes of files are with the clerks in their houses and they are selling those files. No action has been taken. Is this the people's Government? Government has given an assurance that the Advisory Body would be formed by dissolving the present Board. So far, no action has been taken.

Now two incidents I would like to quote. There is a lady, a widow. She was working in the Civil Supplies Department. She was having 23 or 24 years service. She was asked to quit. She went to the High Court. High Court had decided in a writ petition that she should be reinstated. She was reinstated. Since last 10 months she is not getting her salary. She came to me. I told the Director of Civil Supplies. He said that they are thinking to go on an appeal to the higher Court and till such time the salary cannot be paid If she gives an undertaking, that if the case is lost by that lady she should pay back the entire amount which is being to be paid to her as salary. What is the justification in such action being taken against a petty employee of the Government ? Government has to look into these matters.

I have so often drawn the attention of the Chief Minister and so many others who come and visit the old city that the people are being harassed by the Taxes Department, the police and the authorities which claim to be the part of the Government. But no action has been taken. What is it, I fail to understand.

I know that the present Chief Minister is a good administrator. I know that he is a practical person but these things also he should look into. He may be busy with so many other things. But he must realise that the down-trodden people are also a part of the human society. They also have to be looked into by the Government as others. I hope that this time atleast the Finance Minister would try to answer the points raised by me.

శ్రీ జి. సూర్యనారాయణ (పాయకరావుపేట) :- అధ్యక్షా, మన ఆర్థికమంత్రిగారు ప్రవేశపెట్టిన అప్రోప్రియేషన్ బిల్లును నేను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. ఈనాడు మన రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి సక్రమంగా సరఫరా కావటం లేదు. కరెంట్ ఉదయం 6 గంటలకు కేన్సిల్ చేసి 10 గంటలకు ఇస్తున్నారు. సాయంత్రం 6 గంటలకు నిలిపి రాత్రి 10 గంటలకు ఇస్తున్నారు. దీనివల్ల ఎగ్రికల్చర్ కార్య కలాపాలు నిలిచిపోయి క్రాప్స్ దెబ్బతింటున్నవి. మిల్లులు, కంపెనీలు పనిచేయటం లేదు. దీనివల్ల మనరాష్ట్రంలో ప్రజలు చాలా ఇబ్బందులకు గురౌతున్నారు, సాయంత్రం 6 గంటలనుండి 10 గంటలవరకు విద్యుచ్ఛక్తి ఆపివేయటంవల్ల— రైతులు రాత్రి 10 గంటల తర్వాత పొలానికి వెళ్ళి పనులు చేసుకోవటం ఇబ్బందిగా ఉంటుంది. అందువల్ల వ్యవసాయ కార్యక్రమాలు కుంటుపడుతున్నవి. రాత్రి 10 గంటల తరువాత కరెంట్ ఆపివేయండి. కలకత్తాలో, కటక్‌లో రైల్వేవర్కర్సు యూనియన్ వారు స్ట్రయిక్ చేయటం వల్ల రైళ్ల రాకపోకలు స్థంభించి ప్రయాణీకులు చాలా ఇబ్బంది పడుతున్నారు. విశాఖ, శ్రీకాకుళం జిల్లాలనుండి ప్రజలు రాజధానికి రావాలంటే చాలా ఇబ్బందిగా ఉంది కాబట్టి మన ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి రికమెండ్ చేసి గోల్కొండ ఎక్స్‌ప్రెస్‌ను వాల్తేరు వరకు పొడిగిస్తే బాగుంటుంది. అప్పుడు విశాఖ, శ్రీకాకుళం జిల్లా శాసన సభ్యులు రాజధానికి రావటానికి అవకాశం ఉంటుందని మనవిచేస్తున్నాను. మన ఆర్థికమంత్రిగారు, ముఖ్యమంత్రిగారు సెంట్రల్ గవర్నమెంట్‌తో సంప్రతించి ఆ సౌకర్యము కలుగజేస్తారని ఆశిస్తున్నాను.

శ్రీకాకుళం జిల్లాలో ప్రభుత్వ ఆస్పత్రిలో సక్రమంగా జరగడం లేదు. పోతుల గున్నయ్యగారు "పేషంట్స్‌ను సరిగా చూడడంలేదు. డాక్టర్స్, పేషంట్స్ యిబ్బంది పడుతున్నారు. ఎవరికైతే డబ్బు ఉన్నదో వారినే చూస్తున్నారు, లేనిపోని గొడవలు జరుగుతున్నాయని", ఉత్తరం వ్రాశారు ఎవరో వ్రాశారని అక్కడ డాక్టర్లు అంటూ ఉంటే దేశం ఏమైపోతుందో ఆలోచించండి. కె. జి. హాస్పటల్‌లో కూడ అట్లాగే యున్నది పేదవర్గాలు, పేదప్రజలు వస్తూఉంటారు కాబట్టి జాగ్రత్తగా చూసేటట్లు చేయవలసిందని కోరుతున్నాను ఆర్. టి. సి ఆఫీసులకు, ఏ ఆఫీసులకు పోయినా, ఎమ్ ఎల్. ఎ. పోయినా సరే గౌరవం లేదు నేను చదువుకొన్నాను కాబట్టి బోర్డు చదువుకొంటాను. గుడివాడ బస్సు ఎప్పుడు పోతుందంటే చెప్పేవాడు లేడు. చదువుకోని వారు వెళ్ళి అడిగితే చెప్పేవారే లేరు. 7 వ తారీఖున నేను రిజర్వేషన్ చేశాను. 57 రూపాయలు విజయనగరానికి 12 గంటలకు రిజర్వేషన్ చేయించాను ఒంటిగంటకు, కార్యక్రమాలు ఉండడంచేత కాన్సిల్ చేయించాను 18 రూపాయలు కోత కోశారు. నాకు అయితే గవర్నమెంటు బత్తాలు యిస్తుంది కనుక ఫరవాలేదు. అదే సామాన్య ప్రజానీకానికి అయితే ఎంత కష్టమో ఆలోచించండి. ఆర్. టి. సి. సిబ్బందికి ఒక కార్యక్రమము లేదు బస్ వెళ్ళిపోతూ ఉంటుంది గవర్నమెంటుకు ఆదాయం రావాలనే విచారం లేదు. స్టేట్ లెవెల్‌లో ఎమ్. ఎల్. ఎ. గా రిప్రజెంట్ చేయడానికి వెడుతూ ఉంటాము. ఎల్. డి సి. కూడ గుర్తించడు మాకు గుర్తింపు కార్డ్ యివ్వండి. అక్కడికి వెడితే ఎవరూ ఉండరు, ఎప్పుడూ 24 గంటలు మీటింగులే ఇన్ని మీటింగులు పెట్టుకొని దేశాన్ని ఏమి చేస్తారో అర్థం కావడంలేదు. ఎమ్. ఎల్. ఎ వెళ్ళినప్పుడు పని చేయాలి. 10 సంవత్సరాల నుంచి ఆరాచకం అయిపోయింది. ట్రాన్స్‌ఫర్స్ తగ్గించండి. నేను వెళ్లి చెబితే ట్రాన్స్‌ఫర్, మళ్ళీ యింకొకళ్లు చెపితే కాన్సిల్. మళ్లీ ట్రాన్స్‌ఫర్. ఇలాంటి ట్రాన్స్‌ఫర్ గొడవలతో నలిగిపోతున్నది, మూడు సంవత్సరాలకో, అయిదు సంవత్సరాలకో ఒకసారి ట్రాన్స్‌ఫర్ చేయండి. ఈ లోగా ఏ ప్రమాదం వచ్చినాకూడ ట్రాన్స్‌ఫర్ చేయకండి. మూలమూలలకు ట్రాన్స్‌ఫర్స్ చేస్తున్నారు కనుక ఆ విధమైన నిర్ణయం తీసుకొని ఎవరినీ మార్చడానికి వీలులేదని ఖచ్చితంగా చేస్తే బాగా ఉంటుందని నా అభిప్రాయం

ఆహార ధాన్యాల ధరలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ఫుడ్ కార్పొరేషన్‌లో ఉండిపోయాయి ఆంధ్రమూవ్‌మెంట్ అయిన మరునాడు 28 లక్షల రూపాయల సరుకు పనికిరాలేదని 55 వేల రూపాయలకే యిచ్చేశారు. చేపలవారు వెళ్ళారు మంచివి తీసుకుందామంటే ఏమీ లేవు. కళింగపట్టణం, నౌపడ రేవులమీద పోతున్నాయి. ఫుడ్‌కార్పొరేషన్‌వారు చాల అన్యాయం చేస్తున్నారు. వచ్చిన ఆహార ధాన్యాలను మూల పెట్టకుండా ఎప్పటికప్పుడు రిలీజ్ చేసి చౌకధరలకు అందిస్తే బాగా ఉంటుంది. చౌక డిపోలలో కూడ చాల అవినీతి పాలు అవుతున్నారు సరఫరా చేయమని 10 బస్తాలు యిస్తే ఒక బస్తా ప్రజలకు చూపించుతున్నారు. మిగతా బస్తాలు దాచేస్తున్నారు. అది జరగకుండా ప్రభుత్వం అరికట్టి అదుపులోకి తెస్తారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

Smt. Rani Sundarammani (Punganur) :—Speaker Sir, in supporting the Bill moved by the Finance Minister I would like to stress a few and two points in the interests of my constituencey.

The protected water supply scheme, though investigated and estimated was submitted for administrative sanction in 1965, the Government had hitherto been saying that the scheme would be implemented on receipt of the oan from the Life Insurance Corporation. The panchayathi Raj Department has recently requested the Dt. Collector, Chittoor to consider and include the scheme in 1973 74 programme under Rayalaseema Development Board. As there is rapid growth in population in Punganur time and again, scarcity of water is acutely felt. Immediate implementation of the scheme should be taken up without any further delay.

There is no perennial source of water in Punganur taluk. People have to depend or tanks and lift irrigation. As many of the tanks are neglected for a long time, early steps be taken to set up a Works Sub-Division of P. W. D. at Punganur under Minor Irrigation. This would go a long way n agricultural production and also would solve unemployment to a certain extent.

The present State Bank of Mysore is not actually helpful to the Small-scale industries, The State Bank of India is requested to open branch at Punganur. The authorities and the Finance Department should please move the concerned banks. Indian Bank, Bank of India, Syndicate Bank and the Indian Overseas Bank for opening a branch at Punganur.

As the small farmars are put to much inconvenience the Land Mortgage Bank at Punganur my be directed to sanction the loans within a period of three months on short duration. The payment of minimum electricity charges should be removed in the case of atleast farmers who entirely depend on lift irrigation.

The upgrading of the Judicial Second Class Magistrate Court at Punganur is postponed year after year. Provision should be made atleast in 1974-75 Budget for the upgrading of the Court.

I thank you for giving this opportunity Sir.

శ్రీమతి ఎస్. పగడాలు (పాతపట్టణం) : -అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లాలో పాతపట్నం తాలూకాలో బియ్యం, సిమెంట్, యూరియా, అమ్మోనియం యివన్నీ తీసుకురావాలంటే రోడ్డులేదు. ఒరిస్సామీదుగా వెళ్ళాలి. ఒరిస్సామీదుగా వెళ్ళకుండా అలందమీదుగా రోడ్డు వేయిస్తారని కోరుతున్నాను. పోరంబోకు భూములు హరిజనులకు గిరిజనులకు వేగం పంచిపెట్టాలని అడుగుతున్నాను పాత పట్నంలో జూనియర్ కాలేజి పెట్టాలని కోరుతున్నాను. ఆ ప్రాంతాలలో పంచాయితీలలో చిన్న హాస్పటల్ కూడ లేదు హాస్పటల్‌కు పోవాలంటే పాతపట్నం వెళ్ళాలి. లేకపోతే పలాస వెళ్ళాలి. రెండు మూడు పంచాయితీలకు కలిపి హాస్పటల్ కట్టించాలని కోరుతూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. రంగదాస్ :— అధ్యక్షా, ఈ రోజు ఫైయిర్ ప్రైస్ షాప్స్ గురించి ఒక స్టేట్ మెంట్ టేబిల్ మీద పెట్టారు. మొత్తం మన రాష్ట్రంలో 11,016 షాపులు ఉన్నట్లు, వాటికి 16,900 టన్నుల కోర్స్ అండ్ ఫైన్ రైస్ అలాట్ చేసినట్లు యిందులో చూపబడింది. యావరేజ్ చూసుకుంటే ఒక్కొక్క షాపుకు 12 బస్తాల బియ్యం మాత్రమే ఈ కోటాలో కేటాయించినట్లు అర్థం అయింది. ఉన్న షాప్స్ రాష్ట్ర వ్యాపితంగా చాల తక్కువ అయితే ఒక్కొక్క షాపుకు 12 సంచుల ప్రకారం యిస్తే ఎంతమంది భక్తులకు సరిపోతాయి. ఎన్ని రోజులకు సరిపోతుంది అది ప్రభుత్వ దృష్టికి రాక యిలా చేశారో తోచడం లేదు. ఏది ఎట్లా ఉన్నప్పటికి, ఇప్పుడు ఆహార ధాన్యాల ధరలు దినదినానికి పెరిగిపోతున్నవనే సంగతి ప్రభుత్వానికి తెలుసు. అయినా దానికి సరియైన చర్యలు ఏమీ ప్రభుత్వం తీసుకోవడం లేదు. ఈ ఏప్రిల్ నుంచి దాదాపు ఆరు మాసాలవరకు ఆహారధాన్యాలు ప్రజలకు చాలా ఎక్కువగా సప్లయ్ చేయవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నది. ఈ పరిస్థితిలో ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారు ఏదయితే కొనుగోలు చేస్తారో ఆ ధాన్యం సరిపోతుందా? రెండవది—ఆ విధంగా చేయడంలో రైతులకు ఇస్తున్న రేటు ఎంత ఇస్తున్నారో, దానిపై ఎంత హెచ్చింపు చేసి ఇస్తున్నారో, అది నిజంగా చూసినట్లయితే వీరు చేస్తున్న బ్లాక్ మార్కెట్ ఏమిటో తెలుస్తుంది. సెంట్రల్ గవర్నమెంటు క్రింద వున్న సంస్థ ఈ విధంగా, విపరీతంగా బ్లాక్ మార్కెట్ చేస్తుంటే అది మాకు సంబంధం లేదు, అది సెంట్రల్ గవర్నమెంటు క్రింద వున్నది, వారు ఏ రేటు ఫిక్స్ చేస్తే, ఆ విధంగానే విక్రయించవలసి వస్తుందని చెప్పడం అన్యాయం. గత సంవత్సరం కలెక్టుచేసిన బియ్యంపై యీ మూడు మాసాలలో విపరీతంగా రేట్సు పెంచారు. కోర్సు రైస్ రు. 1.15, 1.20 వుండేది రు 1.57 పైసల దాకా పెంచేశారు. ఈ రకంగా, విచ్చలవిడిగా ఎవరిష్టం వచ్చినట్లు, ఏ శాఖకు ఆ శాఖ వారు రేట్సు పెంచడం, ఆ స్టాక్సుపై ధరలు చెల్లించవలసినది ప్రజలు అనే విషయం మరచిపోతున్నారు. అలాగే మోబిల్ ఆయిల్ కూడా. లీటర్ ఒక్కింటికి రెండు రూపాయల నుండి ఇవాళ 11 రు.ల వరకు చెల్లించవలసి వస్తున్నది. సామాన్యమైన మార్కెట్సు కూడా యాభై నుంచి నూరు డ్రమ్స్‌దాకా తెచ్చి వుంచారు. అమాంతంగా పెంచేటప్పటికి బారెల్ రు 700 నుంచి 1400 కు పైగా పెరిగిపోయింది. ఇట్లా పెంచడం వలన కొనుగోలు చేసినవాడు నష్టపడుతున్నాడు, దానివలన ప్రభుత్వానికేమీ లాభం రావడంలేదు. ప్రభుత్వం ఏ రోజు ఆర్డర్ ఇచ్చారో, ఆ ఆర్డర్ ఇస్తున్నప్పటి నుంచి విడుదల అవుతున్న చమురుపై వారు వేసిన అదనపు టాక్సు వస్తుంది తప్ప అంతకుముందు విక్రయించిన దానిపై షావుకార్లు లాభాలకు అమ్మి విపరీతంగా సంపాదిస్తున్నారు. వారిదగ్గర ఉన్న స్టాక్సుమీద కొనుగోలుదారు హెచ్చుడబ్బు పెట్టవలసి వస్తున్నది. దానివలన రైతు నష్టపడుతున్నాడు. ఇప్పుడు కరెంటు సప్లయ్ సరిగా లేక పంట నష్టపడుతున్నది. ఆయిల్ ఇంజన్స్ వున్నవారు అయిల్ ఎంతో ధరపెట్టి కొని, రెండవ పంట పెట్టుకుందామనుకున్నా కరెంటు సప్లయ్ లేక ఎంతో నష్టపడుతున్నారు. అంతేగాక, ఆయిల్ మార్కెట్లో దొరకడం లేదు. చాలాకష్టంగా, అధిక ధరలు పెట్టి కొన్నప్పటికి సరిపోయినంత ఆయిల్ దొరకడం లేదు. 1.10 p.m.

ఈరకంగా పంటలు పాడవుతున్నవి. ఈ పరిస్థితులలో చెబుతాం, చూస్తాం అని అంటే మీరు చెప్పి, చూసి, పరిశీలించి చర్యలు తీసుకునేవరకు పైర్లకు ఓపిక వుండడం లేదు, అవి ఎండిపోతున్నాయి. నీరు యివ్వలేని యీ ప్రభుత్వం, తిండి యివ్వలేని యీ ప్రభుత్వం, బట్ట యివ్వలేని యీ ప్రభుత్వం, వుండడానికి గుడిశె యివ్వలేని యీ ప్రభుత్వం యింకేమీ యిస్తుందో నాకు అర్థం కావడం లేదు తిండి విషయంలో ప్రభుత్వం ఎంతో ఉదాసీన వైఖరి అవలంబిస్తున్నది. నేననుకుంటాను యీ ఉదాసీన వైఖరివలన--మళ్లీ జూన్‌లో మనం సమావేశం అయ్యేటప్పటికి శాసనసభ్యులు తమ నియోజకవర్గం ప్రజల యొక్క ఎన్నోబాధలను గాథలను మోసుకొచ్చే పరిస్థితికి రావచ్చు అలాంటి పరిస్థితిరాకుండా తీవ్రమైన కృషి చేసి, ఎక్కువ స్టాక్సు జాగ్రత్తగా రిలీజ్ చేసి, ధరలు పెరగకుండా చూడవలసిన ప్రధానమైన బాధ్యత ప్రభుత్వంపై వున్నది. అలజడి రాకుండా చూడవలసినదిగా తీవ్రమైన కృషి చేసి, పరిస్థితిని అదుపులో పెట్టవలసినదిగా మీ ద్వారా కోరుతున్నాను.

అధ్యక్షా, మనం ఎన్ని స్కీమ్సు పెట్టుకున్నప్పటికి, యీ పరిస్థిలో, మనకు పవర్ సరిపోదనేది అర్థమైపోయింది. అణువిద్యుత్ కేంద్రం మహబూబ్‌నగర్ జిల్లాలో పెట్టాలని సెంట్రల్ గవర్నమెంటు నుంచి వచ్చిన కమీషన్ వారు పది పన్నెండు సంవత్సరాల క్రిందటనే అంతా పరిశోధన చేసి, చివరకు సోమశిల దగ్గర, మహబూబ్‌నగర్ జిల్లాలో, కృష్ణానదిఒడ్డున యిది సరియైన స్థలమని నిర్ణయించారు. ఆ తరువాత ఆ ప్లేస్‌ను మార్చడానికి, అక్కడ నుంచి, మరొకచోటికి తరలించడానికి ఎందరో అంతరంగికంగా కృషి చేశారు. గౌరవనీయులైన నీలం సంజీవరెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు యీ విషయం నా దృష్టికి తీసుకురాబడింది. జరిగిన పొరబాటు వారు గ్రహించి, ఆ రోజున హామీ యిచ్చారు తప్పకుండా సోమశిల వద్ద దీనిని ఏర్పాటు చేస్తామని. ఆ తరువాత బ్రహ్మానందరెడ్డిగారు కూడా హామీ యిచ్చారు. అవి రికార్డులో వుంటాయి చూడండి. కాని ఫలితం మాత్రం లేదు. ఈ అణువిద్యుత్ కేంద్రం విషయంలో ప్రత్యేకించి రాష్ట్రముఖ్యమంత్రిగారు శ్రద్ధ తీసుకోవాలి తప్ప, మిగతా ఎవరు శ్రద్ధతీసుకున్నా, ఏమి యాజిటేషన్ తెచ్చినా, ఏవిధంగా రిప్రజెంట్ చేసినా ఫలితం మాత్రం ఏమీ వుండదు. ఆ నాడు గనుక అది నిర్మిస్తే 66 కోట్ల రూ లతో పూర్తి అయివుండేది. ఇప్పుడు దానికి దాదాపు రూ. 200 కోట్లవరకు ఖర్చు అవుతుంది. దానిని గురించి మన ముఖ్యమంత్రిగారు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, సెంట్రల్ గవర్నమెంటుతో దీని గురించి పోరాటం చేసి, యిది అతిశీఘ్రంగా వచ్చేటట్లు చూడాలి. ఇంక ప్లేస్ మార్చడానికి కొందరు ప్రయత్నిస్తున్నారు. వారి వత్తిడికి లొంగిపోయి ప్లేస్ మార్చకుండా, కమిషన్ రిపోర్టు ఏమి యిచ్చిందో, టెక్నీషియన్సు చెప్పినట్లు, అది అక్కడనే ఏర్పాటు చేయడానికి గట్టిగా కృషి చేయాలి. మనం అనేక ప్రాజెక్టులకు సంబంధించి చూస్తున్నాం. దాని ప్లేస్ మార్చడానికి అనేక రకాలుగా అనేకమంది వత్తిడి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు, దానికి లొంగిపోకుండా; చలించకుండా అక్కడనే దానిని ఏర్పాటు చేయడానికి కృషి చేయవలసినదిగా మరోకసారి మీద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

హైదరాబాదు పట్టణంలో నీటి సమస్యకూడా ఉహోర సమ స్యమాదిరిగా తయారు కావచ్చును. ఈ సమస్య టి. బి. పేషంటులాగా ఎంతకాలం యీ విధంగా ఉంటుందో తెలియడం లేదు. మాకు శ్రీశైలం ప్రాజెక్టు రాబోతున్నది. కృష్ణనుండి అచ్చం పేటకు కొన్ని మైళ్ళ దూరంనుండి నీళ్లు తెచ్చుకోవలసిన పరిస్థితి వుంది. ఇంతకు ముందు కొంతమంది ఇంజనీర్సు ఒక స్కీము ప్రభుత్వ దృష్టికి తీసుకవచ్చారు. వెంటనే ఆ స్కీమును అమలుజరిపి కృష్ణానదినుండి జంట నగరాలకు నీళ్లు యిచ్చే పరిస్థితి యేర్పాటుచేస్తే బాగుంటుంది. దానికికూడా గట్టిప్రయత్నం చేయవలసినదిగా మీద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అధ్యక్షా, జూరాల ప్రాజెక్టు గురించి యింతకుముందే నేను చెప్పాను. కనీసం అయిదవ ప్రణాళికలోనైనా దాని ఇన్వెస్టిగేషన్‌కొరకు ఒక కోటి రూపాయలు కేటాయించడం అవసరం తప్పకుండా దీనిని అయిదవ ప్రణాళికలో ఇంక్లూడు చేయవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇంక వరిహాబాద్ అచ్చంపేట తాలూకాలో వున్న, చాలా చల్లని ప్రాంతం, చక్కటిప్రాంతం. ఈమధ్య కేరళలో, పర్యటన సమయంలో. చూశాము. అక్కడ కాఫీ, టీ తోటలను బ్రహ్మాండంగా అభివృద్ధి చేశారు మన ఫారెస్టు డిపార్టుమెంటువారు, తోటలను పెంచేవారు అక్కడ జరుగుతున్న అభివృద్ధిని గమనిస్తే బాగుంటుంది. మన అధికారులకు డబ్బు ఎలా ఖర్చు చెయ్యాలో తెలుసుతప్ప, డబ్బు ఖర్చు చేయడంద్వారా మంచి ఫలితాలను సాధించడం మాత్రం తెలియదు. నిజంగా, వారు అక్కడ అంగుళం భూమికూడా వృధా చేయకుండా పచ్చని విప్లవం తీసుకొచ్చారు. అలాంటి ప్రదేశాలు మనకుకూడా వున్నప్పటికి, వాటిని సక్రమంగా అభివృద్ధి చేయడానికి పూనుకోవడంలేదు. వరహాబాద్ చాలా చక్కని ప్రదేశం అక్కడ నీటి వసతి అంతా వున్నది; కాఫీ, టీ తోటలను అక్కడ పెంచేందుకు ఒక స్కీమును ఏర్పాటు చేయవలసినదిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

కుమారి ఎం. కమలమ్మ (నక్రెకల్) :—అధ్యక్షా, ఆర్థికశాఖామాత్యులు ప్రవేశ పెట్టిన బిల్లును బలపరుస్తూ యీసందర్భంలో కొన్నివిషయాలు తమద్వారా వారి దృష్టికి తీసుకురావలయుననుకుంటున్నాను. ముఖ్యంగా, వుమెన్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటుకు సంబంధించి రెండు లక్షలు కేటాయించారు, యిది చాలా తక్కువ. కాబట్టి, యీ డిపార్టుమెంటుకు ఇంకా ఎక్కువ కేటాయింపులు చేయవలసినదిగా నేను కోరుతున్నాను.

ఇప్పుడు ఫామిలీ ప్లానింగ్ అంటున్నారు. దానికొరకు ఎంతో డబ్బు ఖర్చు పెడుతున్నారు. ఫామిలీ ప్లానింగు తప్పకుండా కావాలి. అయితే, అందరూ యీ పద్ధతిని ఎడాప్టు చేసే పరిస్థితి వుండాలి. క్రిస్టియన్స్, ముస్లిమ్స్ మాత్రం ఎడాప్టు చేయడం లేదు. మా వద్ద ఒక బి. డి. ఒ. వున్నారు, ఆయనకు తొమ్మిదిమంది సంతానం. ఫామిలీ ప్లానింగు ఎడాప్టు చేయకపోతే క్రిస్టియన్స్ క్రైస్టు పుడతాడని, ముస్లిమ్స్ మహమ్మద్ పుడతాడని యీ విధంగా చెబుతూ వుంటారు. ఈ విధమైన ఆర్గ్యుమెంటు కాకుండా, ప్రభుత్వం ఒక విధానం తీసుకున్నది కాబట్టి, దాని ప్రకారం అందరికి యిది వర్తించేట్లు చేయాలి. లెప్రసీ వున్నవారికి ఫామిలీ ప్లానింగు అమలు 1.20 p. m

చేయాలి. లెప్రసీ అంటువ్యాధి కాబట్టి వారిని కాలనీలలో పెట్టాలి. హాస్పిటల్సు దగ్గర లెప్రసీ వున్నవారి పిల్లలు ఆడుకుంటూ కనిపిస్తారు వారి విషయంలో ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవాలి.

మన విద్యా విధానంలో మార్పు రావాలి బ్రహ్మానందరెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు 7, 10 తరగతులకు తప్ప ఏ తరగతులకూ ఎగామినేషన్సు లేకుండా చేశారు. విద్యార్థులు మొదటినుంచీ చదివకుండా ఆ పరీక్షలలో ఫెయిల్ అయిపో తున్నారు. వారికి సక్రమమైన విద్య అందడంలేదు విద్యావిధానంలో మార్పుతెచ్చి పంచాయితీరాజ్‌నుండి యీ విద్యను తీసివేయాలి పబ్లిక్ వర్క్సులోనూ. పంచాయితీ రాజ్ డిపార్టుమెంటులోనూ జరుగుతున్న పనిలో నూటికి నూరుశాతం కాంట్రాక్టర్లు తినేయడం జరుగుతున్నది ప్రభుత్వం సరయిన పంథాలో పని జరిగే ఏర్పాటు చేయాలి లేకపోతే కొన్ని కోట్ల రూపాయలు నష్టమైపోతున్నది. లిఫ్ట్ ఇరిగేషను యిచ్చారు. డ్రాటు కండిషన్సులో ఒక కోటి రూపాయలు సెంట్రల్ గవర్నమెంటు గ్రాంటు యిచ్చింది. ఈ సీలింగువల్ల పని లేటు అయినందువల్ల 27 లక్షల రూపాయలు లాప్స్ అయింది. దానిని తిరిగి యిప్పించే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

నా నియోజకవర్గమైన నక్రెకల్‌లో ఒక మర్డరు జరిగిందని ఓంకార్‌గారు చెప్పారు. ఇది మగనిని కొట్టి మొరపెట్టినట్లున్నది. ఆ చనిపోయిన మనిషి కమ్యూనిస్టు కాదు. అది మర్డరు కూడా కాదు ప్రత్యేకంగా చంపితే మర్డరు అవుతుందా లేక యాక్సిడెంటల్‌గా చనిపోతే మర్డరు అవుతుందా ? మా మరిగలపల్లి సమితి ప్రెసిడెంటును చంపడానికి వెళ్ళి ఎటాక్ చేశారు యాక్సిడెంటల్‌గా జరిగిందో ఏ విధంగా జరిగిందో కాని మల్లయ్య యాదవ్ అనేవారు చనిపోయారు వారు ఉద్యమాలు తీస్తున్నారు మార్క్సిస్టులు, నక్సలైట్లు అశాంతి పరిస్థితులకు దారితీసే విధంగా చేస్తున్నారు. అక్కడ అశాంతత వుండడానికి వీలులేదు వారికి సీట్లుకూడ రావడంలేదు కాబట్టి ఏ విధంగానైనా వారు ముందుకు పోవాలనే ఉద్దేశంతో అలజడులు వచ్చేటట్లు చేస్తున్నారు. కాబట్టి యిది మగనిని కొట్టి మొరపెట్టినట్లు వున్నదని మనవిచేస్తూ నేను విరమిస్తున్నాను.

శ్రీ అనంత వెంకటరెడ్డి (అనంతపూర్) :— అధ్యక్షా, ఆర్థిక శాఖామాత్యులు ప్రవేశపెట్టిన ఎప్రోప్రియేషను బిల్లును బలపరుస్తూ కొన్ని విషయాలు మనవిచేస్తు న్నాను రాయలసీమ వెనుకబడిన ప్రాంతము, నిరంతరం కరువు కాటకాలతో పీడింప బడే ప్రాంతం, బ్రిటిషువారి పాలనలో నిర్లక్ష్యం చేయబడిన ప్రాంతం అని మనవి చేస్తున్నాను. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కూడ ప్రజలు పెట్టుకున్న ఆశలన్నీ అడియాసలైనాయి. రాయలసీమలో ఖనిజ సంపదకు కొదువలేదు, సీటివనరులకు, ముడి పదార్థాలకూ కొదువలేదు. అన్నీ వున్నా కూడా అల్లుని నోట్లో శని అన్నట్లుగా ఉన్నది స్వాతంత్ర్యం రాకముందు సర్కారు ప్రాంతంవారూ రాయలసీమ ప్రాంతం వారూ శ్రీబాగ్ ఒడంబడికను చేసుకున్నారు దాని ప్రకారం కృష్ణాజలాలలో హెచ్చు భాగం రాయలసీమ ప్రాంతాలకు ఉపయోగించవలసినదని ఉన్నది. కానీ యింతవరకూ అట్టి ఉపయోగం చేయడం జరగలేదని మనవిచేస్తున్నాను. కాంగ్రెసు ప్రభుత్వం

వచ్చినప్పటికికూడా కృష్ణా జలాల విషయంలో నిర్లక్ష్యం చేస్తూ వచ్చిందని మనవి చేస్తున్నాను బ్రహ్మానందరెడ్డిగారు, తరువాత నరసింహారావుగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు కృష్ణా జలాల విషయం అడిగితే నీటి తగాదా పెండింగులో వున్నది. యిప్పుడేమీ మాట్లాడడానికి లేదని చెప్పేవారు. కృష్ణా నదీజలాల తగవు యీ మధ్యనే పరిష్కారమైందని తెలుసు. ఇప్పుడైనా మన ప్రభుత్వం — ముఖ్యమంత్రి గారూ, ఆర్థిక శాఖామాత్యులూ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని—కృష్ణాజలాల విషయంలో—శ్రీశైలం ప్రాజెక్టును యిరిగేషను ప్రాజెక్టుగా తీసుకుంటారని విశ్వశిస్తున్నాను. రేపు ఆరేడు తెదీలలో ప్రధానమంత్రికూడా యిక్కడకు వస్తున్నారని చెబుతున్నారు. ఈ ప్రాజెక్టు ప్రాముఖ్యాన్ని గురించి ఆమెకు నచ్చచెప్పి దీనిని తప్పకుండా 5వ ప్లానులో చేర్పిస్తారని విశ్వశిస్తున్నాను నా నియోజకవర్గం—అనంతపురం జిల్లా కేంద్రం అది విద్యకు కేంద్రం. అది మొదటి గ్రేడు మునిసిపాలిటీ, జనాభా లక్షకు పైగా ఉన్నది నీటి ఎద్దడి తీవ్రమైన సమస్యగా ఉంటున్నది. అక్కడ జరిగే రగడలు వినోదాత్మకంగా ఉంటున్నాయి. ముఖ్యమంత్రిగారు అక్కడకు వచ్చినప్పుడు నీటి ఎద్దడి గురించి చెప్పాము. వారు తప్పకుండా టేకప్ చేస్తామని చెప్పారు. అది యీ బడటులో చేరలేదు. ఆర్థికమంత్రిగారు కన్సిడర్ చేస్తామని జవాబు చెప్పారు వరంగల్ విషయంలో ఖచ్చితంగా చెప్పారు. అనంతపురం కూడా చాలా ముఖ్య పట్టణం. రాబోయే బడ్జటులో అయినా దీనిని యింక్లూడ్ చేస్తారని విశ్వశిస్తూ నేను సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ సి. హెచ్. కాశయ్య (పాల్వంచ) :—అధ్యక్షా, ఈనాడు యీ బడ్జెటు అంచనాల ప్రకారం హరిజన, గిరిజన వెనుకబడిన జాతులకు సంబంధించిన విద్యార్థులకు —హాస్టల్సులో వుండేవారికి పెంచిన మొత్తం రూ. 40 లు కానీ, 60 రూపాయలు కానీ చాలా తక్కువయని మనవి చేస్తున్నాను. సామాన్య మానవులు, పేదవర్గాల నుంచి వచ్చిన విద్యార్థులు అనేక ఆశలతో, ఆకాంక్షలతో ఉన్నారు. వారికి కనీసం రెండుపూట్ల కడుపునిండా భోజనం అయినా పెట్టే పరిస్థితి లేకుండా ఉన్నది. అందువల్ల యీ హాస్టల్సుకు యిస్తున్న గ్రాంట్సును కాలేజీ విద్యార్థులకు 80 రూపాయలకూ హైస్కూలు విద్యార్థులకు 60 రూపాయలకు పెంచవలసిన అవసరమున్నది. ఈనాడు దేశంలో ఉన్న పరిస్థితి చూస్తే గుజరాతు రాష్ట్రంలో విద్యార్థులు ఆలోచించిన తీరుగానీ, బీహారులో విద్యార్థులు ఆలోచించిన తీరుగాని తిరుపతిలో విద్యార్థులు వారం రోజులు చేసిన ఆందోళనగానీ, అనంతపురంలో అధికధరలకు వ్యతిరేకంగా జరిపిన పోరాటం గానీ-వీటిని దృష్టిలో పెట్టుకొన్నప్పుడు కేంద్ర ప్రభుత్వంగానీ, శాసనలుచేసే మనం గానీ, దేశంలో, రాష్ట్రాలలో యువకులలో, విద్యార్థులలో వస్తున్న ఆలోచనలను. వారిలో పెరుగుతున్న అకాంక్షలనుబట్టి మనం బడ్జటులో అంచనాలు వేయవలసిన అవసరమున్నది. విద్యార్థుల ఆలోచనలకు భిన్నంగా మనం ఏదైనాచేస్తే ఎంతవరకు అమలు అవుతుందనేది కూడా, ప్రజలు ఏ విధంగా దానిని స్వీకరిస్తారనేదికూడా మనం తీవ్రంగా అలోచించవలసిన అవసరమున్నది. రాష్ట్రంలో క్లీన్ ఎడ్మినిస్ట్రేషన్ యిస్తామని చెప్పిన తరువాత ప్రజలలో ఎంతో ఆశ కలిగింది. ఆ క్లీన్ ఎడ్మినిస్ట్రేషన్ ఎంతవరకు యివ్వగలుగుతున్నాము, ప్రజలకు కలిగిన ఆశలు ఎంతవరకు తీర్చగలుగు

తున్నాము. నాలుగు మాసాలైన తరువాత యీ క్లీన్ ఎడ్మినిస్ట్రేషన్ అనేది హైదరాబాదులో వున్న సెక్రటేరియటులో ప్రవేశించిందా. ఆ స్థాయి దాటి తాలూకాస్థాయికి ఎప్పుడు వస్తుంది అని ప్రజలు ఎంతో ఆశ, విశ్వాసంతో ఎదురు చూస్తున్నారు క్లీన్ ఎడ్మినిస్ట్రేషన్ సాగించడంకోసం దేశంలో ప్రజలు, విద్యార్థులు, యువకులు అంతా కూడా సంపూర్ణ సహకారం యివ్వడానికి సిద్ధంగా ఉన్నారు కాబట్టి అందుకు మనం పూనుకోవాలి. బూర్జువా వ్యవస్థగా మారిన యీ యంత్రాంగంలో అవినీతి అన్ని వేళలా నగ్నంగా కనిపిస్తున్నది. దీనిని బద్దలు చేయడానికి విద్యార్థులు పూనుకుంటే పాలకవర్గానికి చెందిన మన శాసన సభ్యులం పూర్తి మద్దతు యివ్వాలి. క్లీన్ ఎడ్మినిస్ట్రేషన్ అనేది అనతికాలంలోనే ఆంధ్రప్రదేశ్‌లో తెచ్చి యావద్భారతదేశంలో కూడా నీతివంతమైన పరిపాలన వస్తుందనే విశ్వాసం ప్రజలలో ఘనం కలుగజేయవలసిన అవసరం చాలా ఉన్నది. దీనిని దృష్టిలో పెట్టుకొనే బడ్జటు అంచనాలు, ప్రభుత్వం పెట్టే ఖర్చులు, అవలంబించే విధానాలు ఉండవలసిన అవసరం చాలా వున్నదని మనవి చేస్తున్నాను అడంబరాలు వద్దని చెబుతున్నప్పటికీ కూడా జిల్లాస్థాయి, తాలూకాస్థాయిల వరకూ అడంబరాలు పెరిగిపోతూనే ఉన్నాయి కానీ ఏ మాత్రం కూడా తగ్గడం లేదు పెట్రోలు ధరలు పెరిగాయని ప్రభుత్వ వాహనాలను-సమితి-జీపులను తీసుకున్నారేగాని కలెక్టర్లు వారి యిష్టం వచ్చినట్లు వాటిలో తిరుగుతూనే ఉన్నారు. ప్రభుత్వం ఖర్చు మాత్రం పెట్రోలు వాడకం మీద ఏమీ తగ్గలేదు. ఆంధ్రప్రదేశ్‌లో 8 జిల్లాలకు సంబంధించిన సమస్య-రెగ్యులేషన్ 1) ఆఫ్ 1970 ఉన్నది, ఇదిచాలా ముఖ్యమైనది
1·30 p. m. కొన్ని లక్షలమంది రైతులకు సంబంధించిన విషయం ట్రైబల్ ఏరియాలలో గిరిజనులు, గిరిజనేతరులు ఉన్నారు. గిరిజనేతరులైన వారి భూమి అమ్ముకునే అధికారం లేకుండా చట్టం ఉన్నది వారికి ఉన్న భూములను కుదువ పెట్టుకోడానికి కాని వాటిపై అప్పు తెచ్చుకోడానికి కాని అవకాశం లేకుండా పోయింది. ఆంధ్రప్రదేశ్‌లో ఏజెన్సీ ప్రాంతాలున్న 8 జిల్లాలకు సంబంధించిన సమస్య ఇది. ప్రభుత్వం తీవ్రంగా ఆలోచన చేసి గిరిజనులకు అవసరమైన రక్షణ ఇదవరకే ఇచ్చారు కనుక దానిని కంటిన్యూ చేస్తూ గిరిజనేతరులపై ఉన్న నిర్బంధాలను వెంటనే తొలగించవలసిన అవసరం ఉందని ప్రభుత్వానికి మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. రామారావు (విజయవాడ-ఈస్టు): -అధ్యక్షా, ఆర్థిక మంత్రిగారు ప్రవేశపెట్టిన బిల్లును సమర్థిస్తూ ముఖ్యమైన కొన్ని సూచనలను తమ ద్వారా చేయదలచుకున్నాను. ప్రతి సంవత్సరం బడ్జెటు సమావేశాలలో తమ తమ నియోజకవర్గాలలో కల సమస్యలను గురించి గౌరవ సభ్యులు చెప్పడం, లాంఛన ప్రాయంగా దానికి మంత్రివర్యులు సమాధానం ఇవ్వడం జరుగుతూంటుంది. లాంఛన ప్రాయంగా కాక అమలు జరిగేటట్లు చేయాలని కోరుతున్నాను. ఆరోగ్యం, వైద్యం క్రింద బడ్జెటులో ఈ సంవత్సరం 11 కోట్ల రూపాయిలు కేటాయించడం జరిగింది ముఖ్య కేంద్రాలైన పట్టణాలలో కూడా ప్రజలకు వైద్య సదుపాయాలు సరిగా లేవని మనవి చేస్తున్నాను. విజయవాడ వంటి పట్టణంలో ప్రభుత్వ హాస్పటలులో పడకలు చాలక

ప్రజలు నానాబాధలు పడుతున్నారు. ప్రవేశం దొరక్క రోగులు బాధపడుతున్నారు. ఒ.పి. లో నిలబడిన ప్రజలకు ఆచ్ఛాదన లేక ఎండకు వానకు గురి అవుతూ నిలబడవలసి వస్తున్నది. ప్రభుత్వ దృష్టికి చాలాసార్లు తెచ్చాము ఏమీ ప్రయోజనం కలుగ లేదు. ఈ సంవత్సరం ప్రత్యేకించి శ్రద్ధ తీసుకుని అటువంటి సౌకర్యం ఏర్పాటు చేస్తారని ఆశిస్తున్నాను. గుంటూరు హాస్పటలు సర్వాంగ సుందరమైనది. కొన్ని సంవత్సరాలుగా అనేక వేలమందికి సేవచేస్తున్నది. అక్కడ కేన్సర్ వ్యాధికి అవసరమైన కోబాల్టు ట్రీట్‌మెంటు లేదు. దానికి కావలసిన పరికరాలు లేవు. ఒంగోలు ప్రాంతంనుంచి వచ్చే రోగులు కూడా ఇటు హైదరాబాదో అటు విశాఖపట్టణమో వెళ్ళవలసి వస్తున్నది. అక్కడ చుట్టుప్రక్కల ప్రజలకు అందుబాటులో ఉండేట్లు గుంటూరు కోబాల్టు ట్రీట్‌మెంట్ ఇవ్వడానికి వసతులు కలిగించాలని మనవి చేస్తున్నాను. ఇటీవల గుంటూరు హాస్పటల్‌కు వెళ్లి చూడడం సంభవించింది. అక్కడ నేత్ర చికిత్స వార్డులో పడకలు ఎంత హీనాతిహీనంగా ఉన్నాయో చెప్పడానికి లేదు. మనుష్యులు పడుకోడానికి లేదు. సామానులు పెట్టుకునే బీరువాలు త్రుప్పు పట్టి ఉన్నాయి. అక్కడ ఒక మెంటల్ వార్డు ఉంది. ఆది పది సంవత్సరాల క్రితం ఏ స్థితిలో ఉందో ఇప్పుడు కూడా అదే స్థితిలో ఉంది. ప్రత్యేకించి శ్రద్ధ తీసుకుని వాటిని బాగు చేస్తారని ఆశిస్తున్నాను. విజయవాడలో మునిసిపాలిటీ నడుపుతున్న హాస్పటల్సు ఉన్నాయి. మునిసిపాలిటీకి డబ్బు లేక హాస్పటల్సును క్లోజ్ చేస్తామని అన్నారు. సుమారు 15 మంది డాక్టర్లు ఉన్నారు 15 సంవత్సరాలుగా పని చేస్తున్న వారు హాస్పటల్సు మూసివేస్తే ఏమి కావాలి? తెలంగాణాలో మునిసిపాలిటీలు నిర్వహిస్తున్న హాస్పటల్స్‌కు ప్రభుత్వం ధనసహాయం చేస్తున్నది. అట్లాగే మునిసిపాలిటీలలో నడుస్తున్న ఆయుర్వేద ఆసుపత్రులకు ప్రభుత్వ సహాయం చేసి వాటిని మూసి వేయకుండాను, అక్కడ పనిచేసే వారిని తీసి వేయకుండాను చూడాలని కోరుతున్నాను. అక్కడ ఒక ఆయుర్వేదిక్ కాలేజి ఉంది. దానికి ఎటాచ్ అయి ఆసుపత్రి కూడా ఉంది. అందులో 5 పడకలు ఉన్నాయి. 30 మంది విద్యార్థులకు 5 పడకలు ఏ విధంగా సరిపోతాయో వారు ఏమి నేర్చుకుంటారో ఆలోచించండి. కనీసం 30 పడకలయినా లేనిదే నేర్చుకునే అవకాశం లేదు. దానికి ధన సహాయం చేసి ఆయుర్వేదిక్ ఆసుపత్రిని ఇంప్రూవ్ చేయాలని కోరుతున్నాను. లోకల్‌గా ఉన్న ఇతర ఆసుపత్రులు అభివృద్ధి చెందిన నాడు ప్రభుత్వ ఆసుపత్రులకు కూడా రద్దీ తగ్గుతుంది. దానికి ఖర్చుచేసే డబ్బు కొంత ఇటువైపు తరలిస్తే వైద్యం ప్రజలకు అందుబాటులో ఉంటుంది. ప్రభుత్వ హాస్పటల్‌కు రద్దీ కూడా తగ్గుతుంది. జాతీయ వైద్యమైన ఆయుర్వేదానికి ప్రభుత్వం తగిన ప్రోత్సాహం ఇవ్వాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జె. దామోదరరావు (బుగ్గారం) :-అధ్యక్షా, మన ప్రభుత్వ యంత్రాంగం ఏ రీతిగా పని చేస్తున్నదో ఒక ఉదాహరణ ఇస్తాను. అనంతరామిరెడ్డి అసిస్టెంటు టీచర్, పి. ఎస్. మెదక్, ఈయనను 28-10-68 నాడు సస్పెండ్ చేసారు, 30-6-71న రీయినిస్టేట్ చేసారు. ఇందుకు మూడు సంవత్సరాలు ఎందుకు పట్టింది.

ప్రజలు నానాబాధలు పడుతున్నారు. ప్రవేశం దొరక్క రోగులు బాధపడుతున్నారు. ఒ. పి. లో నిలబడిన ప్రజలకు ఆచ్ఛాదన లేక ఎండకు వానకు గురి అవుతూ నిలబడవలసి వస్తున్నది. ప్రభుత్వ దృష్టికి చాలాసార్లు తెచ్చాము ఏమీ ప్రయోజనం కలుగలేదు ఈ సంవత్సరం ప్రత్యేకించి శ్రద్ధ తీసుకుని అటువంటి సౌకర్యం ఏర్పాటు చేస్తారని ఆశిస్తున్నాను. గుంటూరు హాస్పటలు సర్వాంగ సుందరమైనది. కొన్ని సంవత్సరాలుగా అనేక వేలమందికి సేవచేస్తున్నది. అక్కడ కేన్సర్ వ్యాధికి అవసరమైన కోబాల్టు ట్రీట్‌మెంటు లేదు. దానికి కావలసిన పరికరాలు లేవు. ఒంగోలు ప్రాంతంనుంచి వచ్చే రోగులు కూడా ఇటు హైదరాబాదో అటు విశాఖపట్టణమో వెళ్ళవలసి వస్తున్నది అక్కడ చుట్టుప్రక్కల ప్రజలకు అందుబాటులో ఉండేట్లు గుంటూరు కోబాల్టు ట్రీట్‌మెంట్ ఇవ్వడానికి వసతులు కలిగించాలని మనవి చేస్తున్నాను. ఇటీవల గుంటూరు హాస్పటల్‌కు వెళ్లి చూడడం సంభవించింది. అక్కడ నేత్ర చికిత్స వార్డులో పడకలు ఎంత హీనాతిహీనంగా ఉన్నాయో చెప్పడానికి లేదు. మనుష్యులు పడుకోడానికి లేదు. సామానులు పెట్టుకునే బీరువాలు త్రుప్పు పట్టి ఉన్నాయి. అక్కడ ఒక మెంటల్ వార్డు ఉంది. అది పది సంవత్సరాల క్రితం ఏ స్థితిలో ఉందో ఇప్పుడు కూడా అదే స్థితిలో ఉంది ప్రత్యేకించి శ్రద్ధ తీసుకుని వాటిని బాగు చేస్తారని ఆశిస్తున్నాను విజయవాడలో మునిసిపాలిటీ నడుపుతున్న హాస్పటల్సు ఉన్నాయి. మునిసిపాలిటీకి డబ్బు లేక హాస్పటల్సును క్లోజ్ చేస్తామని అన్నారు సుమారు 15 మంది డాక్టర్లు ఉన్నారు 15 సంవత్సరాలుగా పని చేస్తున్న వారు హాస్పటల్సు మూసివేస్తే ఏమి కావాలి? తెలంగాణాలో మునిసిపాలిటీలు నిర్వహిస్తున్న హాస్పటల్స్‌కు ప్రభుత్వం ధనసహాయం చేస్తున్నది. అట్లాగే మునిసిపాలిటీలలో నడుస్తున్న ఆయుర్వేద ఆసుపత్రులకు ప్రభుత్వ సహాయం చేసి వాటిని మూసి వేయకుండాను, అక్కడ పనిచేసే వారిని తీసి వేయకుండాను చూడాలని కోరుతున్నాను. అక్కడ ఒక ఆయుర్వేదిక్ కాలేజి ఉంది. దానికి ఎటాచ్ అయి ఆసుపత్రి కూడా ఉంది. అందులో 5 పడకలు ఉన్నాయి. 30 మంది విద్యార్థులకు 5 పడకలు ఏ విధంగా సరిపోతాయో వారు ఏమి నేర్చుకుంటారో ఆలోచించండి. కనీసం 30 పడకలయినా లేనిదే నేర్చుకునే అవకాశం లేదు. దానికి ధన సహాయం చేసి ఆయుర్వేదిక్ ఆసుపత్రిని ఇంప్రూవ్ చేయాలని కోరుతున్నాను. లోకల్‌గా ఉన్న ఇతర ఆసుపత్రులు అభివృద్ధి చెందిన నాడు ప్రభుత్వ ఆసుపత్రులకు కూడా రద్దీ తగ్గుతుంది. దానికి ఖర్చుచేసే డబ్బు కొంత ఇటువైపు తిరిగిస్తే వైద్యం ప్రజలకు అందుబాటులో ఉంటుంది. ప్రభుత్వ హాస్పటల్‌కు రద్దీ కూడా తగ్గుతుంది. జాతీయ వైద్యమైన ఆయుర్వేదానికి ప్రభుత్వం తగిన ప్రోత్సాహం ఇవ్వాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జె. దామోదరరావు (బుగ్గారం) :– అధ్యక్షా, మన ప్రభుత్వ యంత్రాంగం ఏ రీతిగా పని చేస్తున్నదో ఒక ఉదాహరణ ఇస్తాను అనంతరామిరెడ్డి అసిస్టెంటు టీచర్, పి. ఎస్. మెదక్, ఈయనను 28-10-68 నాడు సస్పెండ్ చేసారు, 30-6-71న రీయినిస్టేట్ చేసారు. ఇందుకు మూడు సంవత్సరాలు ఎందుకు పట్టింది.

ఇంతకాలం తీసుకుని ఆయన నిర్దోషి అని నిరూపణ ఐన తరువాత ఇప్పటివరకు ఆయనకు జీతం ఇవ్వకుండా ఉండడం జరిగింది. ఎందువల్ల? ఆ డబ్బును బి.డి.వో. జీతం నుంచి ఎందుకు రికవర్ చేయకూడదు? మూడు సంవత్సరాలు మరొక ప్రభుత్వ ఉద్యోగిని ఐడిల్‌గా ఉంచడంలో ఆయన ఉద్దేశం ఏమిటి? ఒక ఫైలు ఒక చోటునుంచి మరొక చోటికి వెళ్లడానికి సంవత్సరాలు పడుతుంటే మనిషి సర్వీస్ అంతా ఇందుకే సరిపోతుంది. ఇటువంటివి జరగకుండా చూడాలని పి. ఎస్ మెదక్‌కు ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నాను. పల్లె ప్రజానీకం గురించి ప్రభుత్వ విధానం ఏ విధంగా ఉందో ప్రభుత్వానికి మనవి చేయాలి అనుకుంటున్నాను. ప్రభుత్వం రైతుల నుంచి లెవీ వేసి వసూలు చేస్తున్నారు. అటువంటి రైతు ప్రజలకు ప్రభుత్వము ఏ విధంగా సహకరిస్తున్నదో చెప్పండి. రైతు ఇనుము కావాలన్నా సిమెంటు కావాలన్నా బ్లాకు మార్కెట్‌లో కొనుక్కోవలసిందే. తెలంగాణాలో ముఖ్యంగా కరీమ్‌నగర్ జిల్లాలో వ్యవసాయం బావులపై ఆధారపడి ఉంది. బావులకు రిమ్ములు కట్టుకోవాలంటే సిమెంటు కావాలి. అందరు రైతులు తమ తమ బావులకు రిమ్ములు కట్టుకోడానికి సిమెంటు కంట్రోలుధరకు వచ్చేట్లు కోటా ఇప్పించాలని కోరుతున్నాను రైతు పంటను తెచ్చుకుని మీ ఆధీనంలో పెట్టుకోవచ్చును కాని రైతుకు కావలసిన వస్తువులన్నీ బ్లాక్ మార్కెటులలో కొనుక్కోవాలా? ఇదేమి
1.40 p. m. పద్ధతి? హరిజనులను గిరిజనులను ఉద్ధరిస్తాం అంటున్నారు. వారిని ఎంత ఉద్ధరించాలనుకున్నా వారు అదే పరిస్థితిలో ఉండడానికి కారణం ఉంటుంది. కారణం ఏమిటంటే వారి వృత్తి వ్యవసాయం. వ్యవసాయంలోపల మార్పు రావాలి. వారు పండించిన పంటకు సరియైన రేటు ఉంటేనే గాని వారు బాగు పడరు ఎలక్ట్రిసిటీ మంత్రిగారికి ఒకటి జ్ఞాపకం చేయాలనుకుంటున్నాను. ప్రతి గ్రామంలోపల ఎటువంటి పరిస్థితి వచ్చిందంటే ఎలక్ట్రిసిటీ సప్లయి చేసినా గాని ఆ గ్రామంలో మోటరు సరిగా పనిచేయడం లేదు ఒక్కొక్క ట్రాన్స్‌ఫార్మరుకి 100 హార్సు పవరు ఉన్న దానికి 150, 125 వరకు లోడు యివ్వడం జరిగింది. దానివల్ల మోటారు సరిగా పనిచేయడం లేదు. దానిని గురించి గ్రామగ్రామాన చెక్కు చేసి సరియైన లోడు యిచ్చే ఏర్పాటు చేయాలని మనవిచేస్తున్నాను. ఫారెస్టు కంట్రాక్టర్లు చెట్లను కాల్చి పారేయడంవల్ల అది అలానే సాగితే ప్రభుత్వం దానిని అరికట్టకపోతే కొన్నినాళ్లకు జంగిల్ అనేది ఉండకుండా పోతుందని హెచ్చరిస్తున్నాను. ఎక్సైజు విషయంలో చెట్లు సొంతదార్లు అయిన రైతాంగానికి కొంత ఆదాయం యిస్తేనేగాని చెట్లు దక్కవని మనవిచేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి శ్రీకృష్ణ:—అధ్యక్షా, సప్లమెంటరీ డిమాండ్సు మీద అప్రోప్రియేషను బిల్లుకు వచ్చినాం. ముగింపునకు వచ్చినాము. చెప్పినవే మళ్లీ చెప్పవలసి వస్తున్నది కాంగ్రెసు సభ్యులు కూడా చెబుతున్నారు. మేము గట్టిగా చెప్పినవే వారు నెమ్మదిగా చెబుతున్నారు విప్పుకు జడిసి. ధరలు పెరుగుతున్నాయి. పొయ్యి దగ్గర ఉండి వంటచేసేవారు ప్రభుత్వాన్ని శాపనార్థాలు పెడుతున్నారు. పెట్టనిదే వంట చేయడం లేదు. ఈ పరిస్థితికి ప్రభుత్వం చెప్పే కారణాలు చాలా సిల్లీ అనాలి. నాలుగు

కారణాలు చెబుతున్నారు. ఇది ప్రపంచం అంతా జరుగుతున్నదన్నారు. ఆ సాకు చెప్పి దాటవేద్దామనుకున్నారు. పొరుగు దేశాలున్నాయి వారి నాణెం పడిపోకుండా 27 సంవత్సరాలనుంచి ఒక పైసా అయినా ఎసెన్షియల్ వస్తువుల ధరలు పెరగకుండా నిలబెట్టిన దేశాలు ఉన్నాయి. ఆ భాగం ఎందుకు చూడరు? వారు ప్లానింగు అన్నారు మేమూ అన్నాం అని ఆగకుండా వారు టార్గెట్సును ఫుల్‌ఫిల్ చేసిన సంగతి మరచి పోతున్నారు, ఒకసంవత్సరం అయినా యిక్కడ టార్గెట్సు ఫుల్‌ఫిల్ అయినవా. అటువంటి దివాళాకోరుతనం ఎక్కడ ఉందో చూసుకోండి. దానిని అదుపులో పెట్టకపోతే తిరిగి దుస్థితిలో పడబోతున్నాం. రెండవది కొరతవల్ల ధరలు పెరిగిన వన్నారు. దురదృష్టం ఏమిటంటే. పంటలు విస్తారంగా పండినప్పుడు కూడా ధరలు పెరుగుతున్నాయి. గత సంవత్సరం ధాన్యం పంటకంటె ఈ సంవత్సరం రెట్టింపు అయినది, గత సంవత్సరం 41 లక్షల టన్నులుంటే ఈ సంవత్సరం 81 లక్షల టన్నులు పెరిగినవి. అయినప్పటికీ ధరలు పెరిగినవంటే ప్రభుత్వం యొక్క అసమర్థత అనాలా లేక వారి నిజాయితీని శంకించాలా? మూడవది కేంద్రం బాధ్యత మాది ఏమీ లేదన్నారు. కేంద్రం బాధ్యత కొంతవరకు ఉన్నది కాని డిస్ట్రిబ్యూషనుకు సంబంధించి కేంద్రం అడ్డు ఏమీ లేదు అయినా పాలు తప్పులే చేసి ప్రజలను ముంచేస్తున్నారు ప్రొక్యూరు లెవీ, మిల్లర్సు లెవీ, ప్రొక్యూరుమెంటు, జోనులను ఎత్తివేయడం, చెక్‌పోస్టులను పెట్టడం, తీసివేయడం, సేల్సుటాక్సువారిని పెట్టడం, బియ్యాని కైతే రెస్ట్రిక్షనుందని ధాన్యం తీసుకునిపోతే మళ్లీ ధాన్యానికి రెస్ట్రిక్షన్సు పెట్టడం వీటితోనే సరిపెడుతున్నారు గాని ఫుడ్‌గ్రెయిన్సు ట్రేడును టేక్ ఓవరు చేద్దామనుకున్న అఖిలభారత పాలసీని ఎందుకు అమలులో పెట్టరు? ఈ విధంగా బంగిల్ చేసి ముంచే పనులు చేస్తున్నారు. దేశంలో నీతి ఉండాలి అనేవారు పరిపాలన శుద్ధిగా ఉండాలనేవారు మొట్టమొదట అవినీతి తిండిగింజలలోనే కలిగిస్తున్నారు. మిల్లర్సు లెవీ చూడండి. మార్కెట్టులో 76 రూపాయలు ఉన్నదానిని మాకు 58 రూపాయలకు 20 వేలటన్నులు యివ్వండి అన్నారు ఎట్లా యిస్తామంటే 76 రూపాయలకు కొని మాకు 20 వేలటన్నులు యిచ్చిన తరువాత ఎక్కువ 60 వేలు మీ యిష్టంవచ్చిన ధరకు అమ్ముకోండన్నారు ఇది అవినీతి కాక మరేమిటి? ఉత్పత్తిదారునికి కావలసిన ఎరువు యివ్వండి. పనిముట్లు యివ్వండి యితర వసతులు కల్పించండి అతను పండించే పంటను అతని ముఖ్య అవసరాలకు మాత్రం ఉంచి తక్కినవి తీసుకోండి. అలా చేయకుండా బంగిల్ చేసి కొరతవల్ల ధర పెరిగిందని ఒక కారణం చెబుతున్నారు. ఫ్రీ ట్రేడుకి వదిలితే మనం ఎక్కడకు పోతాం? చెక్‌పోస్టులు రద్దుచేస్తే చాలమంది ఆశపడ్డారు, రాజగోపాలాచారి పద్ధతి వస్తుంది బెనిఫిట్సు పొందుదామని. కాని ఫ్రీ ట్రేడ్ ఉన్నచోట ధరలు ఎలా పెరిగాయో మరచిపోకూడదు. ఇనుము ఇష్టంవచ్చినట్లు అమ్ముతున్నారు. ఇనుము 1500 రూపాయలనుంచి 2600 అయినది. సిమెంటు కంట్రోలు తీసేసిన తరువాత 8 రూపాయలు ఉండేది 26 రూపాయలు అయినది. ఫ్రీ ట్రేడు అని పట్టుకున్నదల్లా మట్టి అవుతున్నది అడ్మినిస్ట్రేషను సక్రమంగా స్ట్రీమ్‌లైను చేసి యంత్రాంగంమీద పాపులరు అజమాయిషీ పెట్టించండి అంటే

విననందువల్ల ఈ దుస్థితి వచ్చింది ప్రజల సమస్యలను తీర్చలేని ఏ ప్రభుత్వమైనా దిక్కులేని చావు చస్తుందంటే శాపనార్థాలు పెట్టామంటారు కాని చరిత్ర ఆ విషయం నిర్ధారణ చేస్తుందని గుర్తులో పెట్టుకోవాలి. ఆహార సమస్యమీద ఒక నిర్దుష్టమైన విధానం పెట్టుకుని ఉత్పత్తి చేతిలో పెట్టుకుని మార్కెటబుల్ సర్‌ప్లస్ పెట్టుకుని డిస్ట్రిబ్యూషను పకడ్బందీగా చేయాలి. ఇప్పుడు 16 లక్షల టన్నులు డిస్ట్రిబ్యూషను పెట్టుకుంటే, ట్విన్ సిటీస్‌ను విశాఖపట్టణాన్ని మాత్రం దృష్టిలో పెట్టుకుంటే పక్కన ప్రాంతాలమాట ఏమిటి? వారికి ఎవరు సప్లయి చేస్తారు? రాష్ట్రాన్ని ముంచేస్తారా? ఈ కారణాలు గమనించకుండా తప్పుదారిన పోతున్నారని మళ్ళీ హెచ్చరిస్తున్నాం. మంత్రులు యింటికిపోయి విచారిస్తే వంటచేసే మహిళలు ప్రభుత్వాన్ని శాపనార్థాలు పెడుతున్న విషయం అర్థం అవుతుంది. ఇక హౌస్ సైట్స్ విషయం ప్రతి ఉగాదికి వాగ్దానమే. బంజర్లు హౌస్‌సైట్స్ 1956 నుంచి చూస్తున్నాం. సెంట్రల్ గవర్నమెంటు యిచ్చే 20 లక్షల రూపాయలు గ్రాంటును యుటిలైజ్ చేసుకోలేకుండాపోయింది. కారణం ఏమిటంటే అక్విజిషను ప్రపోజల్సుకి 15 సంవత్సరాలు కోర్టులో లిటిగేషనుకి పడుతున్నది. దీనిని సరిచేసే ప్రయత్నం చేయాలి. మేము కాంగ్రెసు సభ్యులం కలిసి కేరళ వెళ్ళినపుడు హౌస్‌సైట్స్ స్కీమ్సు ఎట్లా అమలు జరిగాయో చూశాము. లక్ష ఎకరాలను వారు మూడు మాసాలలో అక్వయిరు చేశారు. అక్కడకు వెళ్లి నేర్చుకోండి. అడిషనల్ సిబ్బంది లేకుండా చేశారు. మనం అయితే అడిషనల్ సిబ్బంది కావాలంటాము. వారు ఓవర్‌టైమ్ చేసి ఉద్యోగస్థులు ఉత్సాహంగా పనిచేసి అన్ని పార్టీలవారు కలిసి లక్ష యకరాలను మూడు మాసాలలో అక్వయిరు చేశారు. మనం మాత్రం 26 సంవత్సరాలైనా అసమర్థతతో ఏమీ చేయలేకుండా వున్నామనే విషయం దృష్టిలో పెట్టుకోవాలి. అసెంబ్లీ

1-50 p. m. మెంబర్లను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోండి. ఇళ్ళ స్థలాలు కావలసిన ప్రజలను కాన్ఫిడెన్సులోకి తీసుకోండి. సరియైన పద్ధతిలో విధానాలను రూపొందించుకొంటే సాధ్యమవుతుంది. కేరళలో 8 మాసాలలో 30 వేల ఇళ్లు కట్టారు. మేము చూసి వచ్చాము. గవర్నమెంటుకు రిపోర్టును ఇవ్వబోతున్నాము. మనము లాండ్ లెజిస్లేషన్‌ని చేశాము. 9 వ షెడ్యూల్‌లో చేరుస్తామని చెప్పారు. కేంద్రము బిల్లు పెడుతోందని అన్నారు. అది వచ్చేవరకు ప్రిలిమినరీ వర్క్ ఇక్కడ చేయవచ్చు కదా. వేకెంటు లాండ్స్ అమ్మకాలను నిషేధిస్తూ ఆర్డినెన్సును పెట్టారు. 20 ఎకరాల వున్న ఆసామి కూడ 1000 మీటర్స్ ప్లాట్సుగా చేసి దానిలో ఇల్లు వున్నట్లుగా మునిసిపాలిటీ నుంచి అసెస్‌మెంటు నంబరు తీసుకొని వరుసగా అమ్ముతూ వుంటే ఏ పేదవాడయినా కొనుక్కొంటే వాడిని లేవగొడతారు. 10 ఎకరాల లోపల వున్నవారు సర్టిఫికెటు తీసుకొని అమ్ముకోవచ్చుననేటప్పటికి 5 వేల రూ.లు ఖరీదు చేసే భూమి ఏ 2 వేలకో యిచ్చివేస్తామని, ఇప్పుడు సగము డబ్బు యివ్వమని, తరువాత సగము డబ్బు యివ్వవచ్చుననే పద్ధతిలో పేదవారిని దీనిలో ఇరికిస్తున్నారు. ఎవరిని లేవగొడతారు? జమీందారీ ఆక్టు వస్తున్నదనుకొన్నపుడు చల్లపల్లి జమీందార్ గారు ఏమి చేశారు? పేదవారందరిని పిలిచి 2 వేల రూపాయల కిమ్మత్తు వుండే

భూమిని ఏ 200 రూ.లకో యిస్తాను అని చెప్పి యిచ్చేస్తే తరువాత ఆ కొనుక్కొన్న వారిని వెళ్ళగొట్టారు. డబ్బు జమీందారుది, పేరు పేదది. కొనుక్కొన్న వారిని ఇబ్బంది పెట్టారు. అలాంటి పరిస్థితి రాకుండా మెషినరీని సృష్టించి పేదలకు భూమి దక్కేటట్లుగా చర్య తీసుకోండి. 10 లక్షలు ఎకరాలు వచ్చినా అంతో ఇంతో యిచ్చామనే పని చేయండి. అంతేకాని బిల్లు పెట్టాము సెలక్టు కమిటీకి వేశాము అసెంబ్లీలో 5 రోజులు చర్చించాము, 2 లక్షల రూ.లు ఖర్చుచేశాము, పేదవారికి సెంటు పొలము లేదు అంటే ప్రజలు ఏమి అంటారో గుర్తు పెట్టుకొని సక్రమమయిన మెషినరీని సృష్టించుకోకుండా చేయవద్దని మనవిచేస్తున్నాను. ధరలను తగ్గించకపోతే భస్మాసురుని హస్తము మాదిరి అది మరల ప్రభుత్వము నెత్తిమీదకే వస్తుందని హెచ్చరిస్తున్నాను. డి. ఏ. పెంచవలసి వచ్చేటప్పటికి ఇప్పుడున్న తరుగు రూ 17.20 కోట్లు ఎక్కడకు వెడుతుందో ఆలోచించండి. ధరలు పెరుగుతున్నవి. ఇనుము ధర పెంచారు. సిమెంటు రేటు పెంచారు దీనివల్ల వారు అనుకొన్న ప్రణాళిక లక్ష్యాలను సాధించలేరు. ఆ స్థితి వచ్చే ప్రమాదము వుందని మనవిచేస్తున్నాను ఇవాళ 80 లక్షల మంది కనీస వేతనము చట్టముక్రింద వచ్చేవారు కూలి రేటు హెచ్చు చేయాలని అడుగుతున్నారు. వ్యవసాయ కూలీకి రూ. 1.50 లు, బీడీ కార్మికునికి రూ. 2 లు యిస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌లో మూడున్నర రూపాయలు యిస్తున్నారు. కేరళలో డి. ఏ. తో కూడ కలిపి రూ. 5 ల వరకు యిస్తున్నారు. కాని మనము రూ. 2 లుగా నిర్ణయించాము. వ్యవసాయ కూలీకి రూ. 1.50 లు యిస్తున్నాము. ఇవన్నీ ముఖ్యమంత్రిగారికి, ఆర్థికశాఖా మంత్రిగారికి తెలియవా ? రూ. 1.50 ల కనీస వేతనముతో బ్రతకాలని చెప్పే అర్హత నైతికముగా మనకు వున్నదా అని అడుగుతున్నాను. ఎక్కడికి పోతుందో చెప్పలేకుండా వున్నాము. తిరుగుబాటు, అరాచకము, అల్లరి రాదని ఎట్లా చెప్పగలము ? మనకు రూ. 500 లు కావాలని చెప్పేటపుడు కూలి రూ 1.50 ల కనీస వేతనముతో బ్రతకాలని చెప్పే అర్హత లేదని మనవిచేస్తున్నాను. మనము మన దేశములో ఏ సమస్యను పరిష్కరించినవారము కాలేదు. దాన్ని దృష్టిలో పెట్టుకొని చేయవలసిన అవసరము ఉన్నది. మన టెక్స్టైల్ మిల్స్‌లో కనీస వేతనము రూ. 150 లు పెడితే కోయంబత్తూరులో రూ 350 లు వుంది. బొంబాయిలో రూ. 350 ల పైన వున్నది. మనకు లాభాలు తక్కువా ? అందువల్ల పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని చేయకపోతే కార్మికులు మిల్లు యజమానులను, లేబరు మంత్రిగారిని చెమట పట్టేటట్లు చేస్తున్నారని మనవిచేస్తున్నాను. పంచదార మిల్లులను స్వాధీనము చేసుకోవాలంటే అమలు జరగదు. నిర్దుష్టమైన చర్యలు తీసుకొంటే దేశములో పంచదార దొరుకుతుంది. రైతులకు తగిన ధర లభిస్తుంది. కార్మికునికి తగిన వేతనము దొరుకుతుంది. సంవత్సరమునకు 15 కోట్లు లాభము వస్తున్నది. పప్పు, ఉప్పు, ధనియాలు, మిరియాలు, సొంఠి యిట్లా 169 నిత్య జీవితావసర వస్తువులపైన సేల్స్ టాక్సును పెంచే పరిస్థితి ఈ ప్రభుత్వానికి వుండేది కాదు. ఆ పంచదార మిల్లు యజమానులు ఐదుగురు ఈ ప్రభుత్వానికి చుట్టాలా ? లేక సామాన్య

ప్రజలు బ్రతకాలా? సినిమా టికెట్టుపైన టాక్సు పెంచారు. సినీ పరిశ్రమలో బ్లాక్ మనీ విలయతాండవము చేస్తున్నది. స్టాంపు డ్యూటీని పెంచుతున్నారు. సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో లంచాలు ఎట్లా చలామణి అవుతున్నవో అందరికి తెలుసు. అవినీతి, లంచగొండితనము అని మాటలు చెప్పేది. కల్తీ కలిపి అమ్ముతున్నారని అరెస్టు చేసేది, ఉగాదికి కానుకలిచ్చి విడుదల చేసేది. ఇవన్నీ ఆలోచించి సరియైన మార్గములోకి తీసుకురాకపోతే అరాచకము ఏర్పడక ఏ జరుగుతుంది? చేనేత పారిశ్రామికుల మహాసభ చీరాలలో జరుగుతున్నది. 40 లక్షలమంది సమావేశమైనారు. నిన్న, మొన్న, యిపాల ట్రేడ్ యూనియన్ కాంగ్రెసువారు సెక్రటేరియట్ ముందు నిరాహారదీక్ష చేస్తున్నారు. అర్ధరాత్రినుంచి రేపటి వరకు ఊరేగింపు తీస్తున్నారు. యన్. జి. ఓ. లు మొన్న ప్రదర్శన చేశారు. డాక్టర్లు చేశారు. యూనివర్శిటీలో ప్రదర్శన జరుగుతోంది. తిరుపతిలో, అనంతపురములో ప్రదర్శనలు చేశారు. దేశము మొత్తముమీద ఆహార పదార్థాల ధరలను అదుపులో పెట్టాలి. కరువుభత్యమైనా యివ్వాలి. కనీస వేతనాలు నిర్ధారణ కావాలి. నిరుద్యోగ సమస్య పరిష్కారము కావాలి. లేకపోతే వ్యవసాయ కూలీనుంచి చదువుకొన్న నిరుద్యోగి వరకు మొత్తము అంతా కదిలితే ఆ రథమును ఆపడం సాధ్యము కాదని హెచ్చరిస్తున్నాను. బలము వుందనే నిర్లక్ష్యముతో వుండకూడదు. ప్రభుత్వము తన విధానాలను మార్చుకోకపోతే ప్రమాదము వాటిల్లక తప్పదు. 4 మాటలు చెబితే స్వాధీనము కాదు. మంత్రిగారు నేను చెప్పిన వాటన్నింటికి ఇప్పుడు జవాబు చెబుతారని అనుకోను. ప్రభుత్వము కాంగ్రెసు పార్టీవారు చర్చించి, దీనిపైన తమ వైఖరిని మార్చుకోవాలి. డాక్టర్లకు ఏదో కొంత ఎక్కువ చేశారు. హాస్పిటల్సులో మందులు లేకపోతే జనము గోల పెట్టరా? గత 26 సంవత్సరములుగా దేశమును దోచుకొన్న కొద్దిమందిని ఆదుకొంటారో, లేక కష్టజీవులను ఆదుకొంటారో ఆలోచించుకోండి. ఈ రెండింటి మధ్య ఎవరు కావాలో తేల్చుకోండి. దళితవర్గాలని బడుగువర్గాలని, పేదప్రజలని మాటలు చెప్పే పద్ధతికి స్వస్తి చెప్పి పెద్దవారు చేసే దోపిడీని ఆపి ఒక నిర్దిష్టమైన కార్యక్రమము వేసుకొని పేదప్రజలను రక్షించడానికి కృషి చేస్తే అల్లరి ఆగుతుంది. దేశము ఇప్పుడు చాల క్లిష్టమైన పరిస్థితిలో వుంది. స్వాతంత్ర్యము వచ్చిన తరువాత అభ్యుదయ మార్గములో ముందుకు పోవాలి, సోషలిస్టు వ్యవస్థ స్థాపన కావాలి అని చెబుతూ వచ్చారు. దానికి ఏమి తేడా జరిగినా దేశాన్ని ముంచిన బాధ్యత పరిపాలకులది అవుతుందని మనవిచేస్తున్నాను.

2-00 p. m.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :—అధ్యక్షా, ఎప్రొప్రియేషన్ బిల్లుపై దాదాపు 22 మంది గౌరవసభ్యులు మాట్లాడారు. అయితే విశేషమేమంటే బడ్జెట్‌పై మాట్లాడిన వారే, సప్లిమెంటరీ డిమాండ్స్‌పై మాట్లాడినవారే ఎక్సెస్ డిమాండ్స్‌పై మాట్లాడిన వారే, దీనిపై కూడా మాట్లాడారు. అయితే క్రొత్త విషయాలు కూడా చెప్పారనుకోండి. ఇంతమంది ఎన్నో సమస్యల మీద మాట్లాడినప్పుడు అన్నిటికి సమాధానం ఇవ్వవలసిన బాధ్యత నా మీద వుంది. సాధ్యమయినంతవరకూ అన్నిటికి సమాధానం ఇవ్వడానికి ప్రయత్నిస్తాను.

ప్రస్తుతం దేశంలో కాని, రాష్ట్రంలో కాని వున్న పరిస్థితి ఏమిటో అందరికీ తెలుసు. ప్రభుత్వానికి కూడా తెలుసు. ఎంత క్లిష్టమైన పరిస్థితి వున్నదో, ఏవిధమైన ప్రణాళికను వేసుకుని కార్యక్రమాలు నిర్వహించాలనేది ప్రభుత్వానికి తెలుసు. ప్రభుత్వం ఎప్పటికప్పుడు జాగ్రత్తగా పరిశీలించి ఏ కార్యక్రమాలను ఎలా నిర్వహించాలనేది ఆలోచిస్తూనే వుంది. ఎసెన్షియల్ కమోడిటీస్ సామాన్య ప్రజలకు అందించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. ఆ బాధ్యతను గుర్తించి అందుకు చర్యలు తీసుకుంటున్నాము. కేవలం ఉపన్యాసాలు చెప్పి, వాగ్దానాలు చేసి సంతృప్తి పరచాలనే ఉద్దేశ్యం కాదు. అమలు చేయాలనే ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. కాని ఒక సమస్యకు ఇంకో సమస్యకు ముడి పెడితే లాభం వుండదు. ప్రొక్యూర్‌మెంట్ విషయం వచ్చినప్పుడు ప్రొక్యూర్‌మెంట్ లెవీ అక్కరలేదని, పట్టణాలలో కన్స్యూమర్‌కు ధరలు తగ్గాలని, ప్రొడ్యూసర్‌కు ఎక్కించడానికి వీలులేదని, ఇలా పరస్పరం ఒకదానికొకటి విరుద్ధంగా, వ్యతిరేకంగా గౌరవ సభ్యులు చెప్పినప్పుడు సమాధానం చెప్పడం సాధ్యం కాదు. ప్రొడ్యూసర్ పాడీ, కాస్టు ఆఫ్ కల్టివేషన్ దృష్టిలో పెట్టుకుని వారికి రెమ్యునరేటివ్ ప్రైసెస్ ఇవ్వవలసిన అవసరం వుంటుంది. అదే విధంగా కన్స్యూమర్ కొనుగోలు శక్తిని దృష్టిలో పెట్టుకొని ఈ రెంటిని సమన్వయం చేయవలసి వుంది. ధరలు పెరుగుతున్నాయని నేను ఇదివరకే ఒప్పుకున్నాను. దానిని అరికట్టటానికి ప్రభుత్వం చర్యలు తీసుకొనడంలేదు, ప్రభుత్వం తన బాధ్యత నుండి తప్పించుకోటానికి చెబుతున్నదని చెప్పడం న్యాయంకాదు. ప్రపంచంలో జరుగుతున్న వ్యవహారాలు, దేశంలోని వ్యవహారాలు వాటి ప్రభావం రాష్ట్రములమీద పడుతున్నది. ఈ బాధ్యత ప్రభుత్వానిది కాదని నేను మనవిచేయడంలేదు. దాని ప్రభావం ఇక్కడ పడుతున్నదని మాత్రమే మనవిచేస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వానికి బాధ్యత లేదని చెప్పడంలేదు. అయినప్పటికీ ప్రభుత్వం తన శక్త్యానుసారం తనకు వున్న అధికారాలను అనుసరించి వున్న పరిస్థితులలో ధరలను ఎట్లా అరికట్టాలి, ఏ విధంగా సామాన్య ప్రజానీకానికి అందుబాటు చేయాలనేదానిని ప్రభుత్వం పరిశీలించి అందుకు ప్రయత్నిస్తూనే వున్నది. అందుకు చర్యలు తీసుకొంటూనేవున్నామని మనవిచేస్తున్నాను. ప్రొక్యూర్‌మెంటుకు సంబంధించి ఇతర రాష్ట్రాలకంటె మన రాష్ట్రంలో సక్రమంగా జరిగిందో లేదో గమనించండి. అలా చెప్పుకొని మేము ఆత్మసంతృప్తి పడుతున్నామని అనుకుంటే అది పొరబాటు. ఇతర రాష్ట్రాలతో పోల్చిచూస్తే మనం సక్రమంగా వ్యవహరించామని చెప్పే ఆస్కారం మన రాష్ట్రంలో వుంది. ఇంకా రాబోయే సంవత్సరాలలో ఈ మిషినరీని గేరప్‌చేసి, ఎడ్మినిస్ట్రేషన్‌ను టోనప్‌చేసి ప్రొక్యూర్‌మెంట్ ఎక్కువ చేయాలనే ప్రయత్నిస్తున్నాము. ఈ సంవత్సరం 6 లక్షల టన్నులు టార్గెట్ పెట్టుకొన్నాము. ఇంతవరకూ అయిదున్నర లక్షల టన్నులు అయింది. ఇంకా రెండో క్రాప్ వచ్చిన తరువాత హెచ్చు కావడానికి అవకాశం వుంది. కేంద్ర ప్రభుత్వం కోయర్స్ గ్రెయిన్ విషయంలో నిబంధనలు సడలించినందువల్ల కొంత ఇబ్బంది రాష్ట్ర ప్రభుత్వానికి కలిగింది. దానిని కేంద్ర ప్రభుత్వానికి తెల్పడం జరిగిందని ఇదివరకే

మనవిచేశాను. అదే విధంగా బియ్యానికి సంబంధించి సౌత్ జోన్ అంతా ఒకటి చేయాలనే వార్త పత్రికలో రావడం, దానిని మన రాష్ట్రం ప్రొటెస్ట్ చేసిన విషయం చెప్పాను. దానివల్ల ఈ ఇబ్బందులు కలుగుతున్నాయని కేంద్ర ప్రభుత్వానికి చెప్పడం జరిగిందని నిన్ననే చెప్పాను. మనం హెచ్చుగా ప్రొక్యూర్ చేసి తిరుగు రాష్ట్రాలకు పంపించడంలో అభ్యంతరంలేదు కాని జోనల్ సిస్టమ్‌ను విశాలంగా చేస్తే మాత్రం ఈ రాష్ట్రంలో ఇబ్బందులు కొనసాగే పరిస్థితి వుంటుందని కేంద్రానికి మరొకసారి చెప్పడం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

గౌరవసభ్యులు నిరుద్యోగ సమస్య గురించి చెప్పారు. తమ తమ నియోజక వర్గాలలోని సమస్యల గురించి చెప్పారు వాటి గురించి తరువాత చెబుతాను ముఖ్యంగా వారు నిరుద్యోగ సమస్య గురించి, హరిజనులకు ఇండ్ల స్థలాల విషయం గురించి, ధరల పెరుగుదల గురించి చెప్పిన విషయాలలో ప్రభుత్వం తన శక్తిబట్టి వాటిగురించి శ్రద్ధ తీసుకుంటూనే వుంది. దేశంలో వున్న అన్ని సమస్యలను ప్రభుత్వం ఒక్క-సారి తీరుస్తుందని చెప్పడంలేదు ; వాగ్దానాలు చేయడంలేదు మనకు వుండే వనరులలో వుండే పరిస్థితులలో మన రాష్ట్రంలో వుండే పరిస్థితిని బట్టి ఎంత హెచ్చుగా చేయాలో అంత హెచ్చుగా సహాయం చేయాలనే ప్రభుత్వం ప్రణాళిక వేసుకొని, కేటాయింపు చేసి ఆ ప్రకారం చేస్తున్నది. అన్ని అవసరాలు ఒకేసారి, ఒకేసంవత్సరంలో తీర్చడం సాధ్యం కాదు ఇప్పుడుండే స్పిల్ ఓవర్ స్కీమ్సుకు ప్రాధాన్యం ఇచ్చినప్పుడు ఈ కార్యక్రమం ఆ విధంగా తీసుకోటానికి అవకాశం వుంటుంది.

శ్రీ వంకా సత్యనారాయణగారు సేల్స్‌టాక్సు విషయం, దానిలోని లీకేజెస్, లూప్‌హోల్స్ ముఖ్యంగా బెల్లంకు సంబంధించి చెప్పారు దాని గురించి ఇదివరకే వారికి మనవిచేశాను ఏప్రిల్ మొదటి వారంలో కాని, రెండవ వారంలో కాని ఒక సమావేశం ఏర్పాటు చేస్తున్నాము ఇంతకు ముందు తెలంగాణా ప్రాంతం వరకే పిలుద్దామనుకున్నాము ఇప్పుడు రెండు ప్రాంతాల వారిని పిలిచి, చర్చించి ఏ ఎమెండ్ మెంట్సు తీసుకురావాలి, లీకెజెస్ ఎక్కువగా వుంటే అవసరం అయితే ఆర్డినెన్సు వేయడానికి సిద్ధపడాలా అనేది ఆలోచిస్తాము. అంత అవసరమైతే ఆర్డినెన్సు తీసుకు రావడానికి కూడా ప్రభుత్వం వెనుతీయదని స్పష్టం చేస్తున్నాను రిఫండ్సు చాలా ఇచ్చారని చెబుతున్నారు. దానిని సవరించి లూప్‌హోల్స్‌ను సవరించడం జరుగు తుందని మనవిచేస్తున్నాను కోకోనట్స్ విషయంలో వాటర్ కోకోనట్స్ కొబ్రా, టెండర్ కోకోనట్స్ విషయంలో గత సమావేశంలో చర్చించినప్పుడు దానిలో వున్న ఇబ్బందులను అప్పుడు మనవిచేశాను. కేంద్ర ప్రభుత్వ చట్టం అనుసరించి ఇక్కడ కొన్ని మార్పులు తీసుకువచ్చాము. దానివల్ల కొన్ని ఇబ్బందులు కలిగాయి. ఈ మధ్య కేంద్ర ప్రభుత్వం క్లారిఫికేషను ఇచ్చింది కాని వున్న చట్టానికి, ఆ క్లారిఫికేషన్‌కు విభేదం వుందని మనవిచేస్తున్నాను. దానిగురించి కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించ వలసి వుంటుంది. దానికి అనుగుణంగా ఎట్లా మార్పు చెయ్యాలి, హార్డుషిప్ లేకుండా ఎట్లా చేయాలనేది ముఖ్యంగా టెండర్ కోకోనట్స్ విషయంలో తప్పకుండా చూడటం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

ట్రైబల్ ఏరియాస్ విషయం చెప్పారు. నాన్‌ట్రైబల్స్ ఆక్రమణ చేస్తున్నారని చెప్పారు. నాలుగువేల ఎకరాలు పోలవరం తాలూకాలో ఆక్రమణ చేసుకున్నారని వారు చెప్పారు. దానిని పరిశీలించడం జరుగుతుంది. ట్రైబల్ ఏరియాస్‌లో రాస కూడదు అని వున్న నిబంధనను ఉల్లంఘిస్తున్న చోట్లకు సంబంధించి ఇదివరకే కొన్ని ఉత్తర్వులు వున్నాయి. జాగ్రత్తగా చూడవలసిందిగా, చట్టం ప్రకారం అమలు చేయవలసిందిగా తిరిగి కలెక్టర్లకు చెప్పడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. మంచి నీటి కొరత విషయము, అది కేవలము కోవూరు, నర్సాపురంలోనేగాదు చాలా ప్రాంతాలలో కొరత వుంది. మన వనరులననుసరించి మనము తీసుకున్న స్కీమ్సు వున్నవి. తాత్కాలిక ఏర్పాట్లు ప్రభుత్వము చేస్తూనే వున్నది. ఎల్.ఐ.సి. లోన్సు తీసుకొని కొన్ని స్కీమ్సు చేపట్టడం జరిగింది: మొదటి ఏప్రిల్ నుండి కొన్ని కార్యక్రమాలు జరుగుతాయి. మినిమం వేజెస్ యాక్టు గురించి చెప్పారు లేబరు డిపార్టుమెంటు వుంది, ఆయా యూనియన్స్ ఆ విషయము ప్రభుత్వ దృష్టికి తెచ్చి నప్పుడు ప్రభుత్వము చేయవలసిన పరిస్థితి వుంది. మినిమం వేజెస్ యాక్టును ఎక్కడెక్కడ అయితే సవరించవలసి వుందో దానిని పరిశీలనచేసి నేటి పరిస్థితుల కనుగుణంగా ఏ విధంగా మార్పు చేయవలసి వుందో పరిశీలన చేయవలసిందిగా లేబరుశాఖ మంత్రిగారికి వ్రాసి పంపించడం జరుగుతోంది. ఫ్యాక్టరీ యాక్టు కొన్ని ఫ్యాక్టరీలకు ఎక్స్‌టెండ్ కాలేదని చెప్పారు దానిని చూడడము జరుగుతుంది. నిడుదవోలుకు సంబంధించి చెప్పారు, కొన్ని స్పెసిఫిక్ యిన్‌స్టాన్సెస్ చెప్పారు, వాటిమీద చర్య తీసుకోవడం జరుగుతుంది. ఐ. ఎ. ఎస్.., ఐ. పి ఎస్. ఆఫీసర్లమీద వున్న కేసులకు సంబంధించి కొన్ని లీగల్ డిఫికల్టీస్ వున్నాయని గౌరవ సభ్యులు గమనించాలి, జాప్యం చేయాలని, లేకపోతే వారిని షీల్డ్ చేయాలని ప్రభుత్వ ఉద్దేశము గాదు. కోర్టుల పరిధిలో వున్నప్పుడు, పరిశీలనలో వున్నప్పుడు మనము హెచ్చుగా జోక్యము కల్పించుకోడానికి అవకాశము లేదని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. ఏ. సి. బి. పరిశీలన చేస్తున్నవి, తొందరగా చూడవలసిందిగా డైరక్టరు ఆఫ్ యాంటి కరప్షన్‌కు వుత్తర్వులు యివ్వడం జరుగుతోంది. ఎ. సి. బి. ని స్ట్రెంగ్‌థెన్ చేయాలని చెప్పారు. వర్క్ లోడ్ ఎంత వున్నది చూచి యింకా హెచ్చు చేయవలసిన అవసరముంటే ప్రభుత్వము పరిశీలన చేస్తుందని మనవిచేస్తున్నాను. వారు యిచ్చిన సూచన ప్రభుత్వ దృష్టిలో వుంది. లోక్‌పాల్, లోకాయుక్తు ఏర్పాటు చేయవలసిన విషయము ప్రభుత్వ అలోచనలో వుంది. పరిశీలన జరుగుతోంది సిమెంటు బొంబాయికి, కలకత్తాకు ఎగుమతి చేస్తున్నారనే విషయము నోటు చేసుకోవడం జరిగింది. అది చూడడము జరుగుతుంది. జడ్జెస్ విషయము చెప్పారు. The matter is in the Court and it is sub judice. It is not advisable for me to comment on that point. సి. వి. కె రావుగారు సహజ ధోరణిలో మాట్లాడారు.... 2-10 p. m.

శ్రీ సి. వి. కె. రావు :—మీరు సహజ ధోరణిలో మాట్లాడడము లేదా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : – కాంప్లిమెంట్స్ చెబుతున్నాను వారికి, క్రిటిసైజ్ చేసే ధోరణిలో మాట్లాడారని. ముఖ్యంగా వారు చెప్పారు. ఈ ఎగ్జిస్టింగ్ వేకెన్సీస్

బ్యాన్ విషయము ప్రత్యేకంగా సెలవిచ్చారు, జి. ఓ యిష్యూ చేశాము. ఆ బ్యాన్ లిఫ్ట్ చేశాము. ఈ నెలలో ఫిలప్ చేస్తే వుద్యోగుల జీతాలు వచ్చే నెలలో యివ్వడం జరుగుతుంది, కనుక ఖర్చు వచ్చే సంవత్సరములో పడుతుంది. కాబట్టి యిబ్బంది జరుగుతుంది కాని బ్యాన్ లిఫ్టు చేయడం జరిగింది. వెనువెంటనే దాని ప్రకారము వేకెన్సీస్ ఏవైతే వున్నాయో అవి అన్నీ ఫిలప్ చేయడం జరుగుతుంది. దానిలో ఏనామలీ ఏమీ లేదు. వేకెన్సీస్ అన్ని ఫిలప్ చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ సి. వి. కె. రావు :—18 తరువాత వున్నవి...

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి :—ఆ వెకెన్సీస్ ఎన్ని వున్నా, 18 తరువాత వుండినా అంతవరకు వున్నా, అవి అన్ని ఫిలప్ అవుతాయని మనవి చేస్తున్నాను. కొత్త పోస్టు క్రియేట్ చేయవలసివుంటే దానికి వేరే కార్యక్రమము జరుగవలసివుంది. వెకెన్సీసు తరువాత వున్నా ముందు వున్నా వర్డింగ్‌లో కొంత ఏదో వున్నది, అది సవరించడం జరుగుతుంది. క్యాంటీన్ ప్రొప్రయిటర్ విషయము చెప్పారు, దానికి ఏమి చేయాలి ఇంకెవరైనా కొత్తవారు వచ్చి తీసుకుంటామంటే యివ్వడానికి వుంది. గౌరవసభ్యులు శ్రద్ధ తీసుకొని ఎవరినైనా కొత్తవారిని తీసుకువచ్చినట్లయితే లేకపోతే పాతవారిని వర్కర్సుతో మంచి చేస్తే సమస్య పరిష్కారము అవుతుంది. పిల్లవాడిని ఎవరో చంపితే విచారణ జరుగలేదన్నారు, గౌరవసభ్యులు వ్రాసి పంపిస్తే దానిని చూడడం జరుగుతుంది. మనము పరిస్థితులను బాగు చేసుకోడానికి ప్రయత్నము చేస్తున్నప్పుడు గౌరవసభ్యులు ప్రతి ఒకసారి గుజరాతు, బీహారు వ్యవహారము తీసుకు వచ్చి, యిది చేయాలి అది చేయాలి లేకపోతే అది వస్తుంది యిది వస్తుంది అని అనడం న్యాయము గాదు ఏదో దొంగ వచ్చి ముక్కు కొరుకుతాడు అనే విధంగా చెప్పడం న్యాయం గాదు తప్పులు వుంటే చెప్పండి, సరిచేసుకుందాము. అట్లా గాకుండా అది వస్తుంది, యిది వస్తుంది, వారు చేస్తారు, వీరు చేస్తారు అంటే మీరు చేయండి అని చెప్పినట్లు అవుతుంది. అట్లా ఎందుకు చెప్పవలసివస్తుందో గౌరవ సభ్యులు గమనించాలి. అట్లా చేసినట్లయితే యీ శాసనసభలో వుండే అందరము దానిని ఎదిరిస్తాము అనే అభిప్రాయం వుండేట్లు చేయాలి ప్రభుత్వము తప్పులు వుంటే విమర్శించండి, తప్పు లేదు. అట్లాగాకుండా అక్కడ సమ్మె జరుగుతుంది, వారు ఆ విధంగా చేయబోతున్నారు చేస్తారు చేయండి అని చెప్పినట్లు బయట వున్నవారు అనుకోడానికి అవకాశము వుంటుంది. కనుక దయచేసి మనమందరము కలసికట్టుగా వ్యవహారము చేస్తే అటువంటి సమస్య రాకుండా అరికట్టడానికి అవకాశము వుంటుంది దయచేసి గుజరాతు, బీహార్ విషయాలను ఖండించండి-వాయలెన్స్‌ను-మరచి పోవాలి, జ్ఞాపకము చేయవద్దు......

శ్రీ వి శ్రీకృష్ణ :—చిన్న విషయము, 26 ఏండ్లలో ధరలు ఒక సంవత్సరములో తగ్గించడము చేతకాలేదు. రెండు సంవత్సరాలలో 40 శాతము పెరిగినవి.

పెంచుతూపోతే ఏమి కావాలి. మేము యిట్లా చేస్తాము, మీరు చెప్పండి అంటే జనము ఎన్నాళ్లు చూస్తారు......

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :—జనము అంటే మనము నాడిచే ఎన్నుకోబడాము. ఒక్కొక్కరము లక్ష జనాభాను కంట్రోలు చేయలేకపోతాం లేకపోతే ఎన్నిక అనేది ఎందుకు ? లేకపోతే ఓంకార్ గారు చెప్పినట్లు రీకాల్ అనే పద్ధతి వస్తుంది.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—మేము సాధారణ భాషలో చెబుతున్నాము, తేలిగా చెబితేకూడా మీరు వినడము లేదు, అందుకని ఎగ్జాంప్లరీగా నోట్ చేయవలసి వస్తున్నది.

శ్రీ వి. శ్రీకృష్ణ :—ధరలు కంట్రోలులో వుంచే వారు మన కంట్రోలులో వుంటారు.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :—ప్రభుత్వానికి అలసత్వం, కాంప్లిసెన్సీ లేదని మనవి చేస్తున్నాను. శ్రద్ధగా గట్టిగా ప్రయత్నము చేయాలని చూస్తున్నాము. అమ్మకపులు వసూలు చేసుకున్నాము, చేసేది ఏమీలేదు అని ప్రభుత్వము అనుకోవడం లేదు. అదుపులో పెట్టాలని కలక్టర్సుకు యినస్ట్రక్షన్స్ యిచ్చాము. బ్లాకు మార్కెటు చేసేవారిని శిక్షించాలని చెప్పాము, కొంతమందిని వదిలివేస్తే వదిలివేశారేమో ఎక్కడైనా. ఈ సందర్భంలో ఒకటి చెబుతున్నాను, జి. సూర్యనారాయణగారు చక్కని సూచన చేశారు, ట్రాన్స్‌ఫర్స్‌కు స్వస్తి చెప్పండి అని. ట్రాన్స్‌ఫర్ చేయాలని ఎవరికి వుద్దేశము లేదు. ట్రాన్స్‌ఫర్స్ అడ్మినిస్ట్రేటివ్ రొటీన్‌లో జరుగుతాయి. కాని శాసనసభ్యులకు అనుభవము వున్నది, మంత్రులకు అనుభవము వున్నది, రోజు కొన్ని చీటీలు వస్తాయి. వారు వద్దు వీరు కావాలి, వీరు వద్దు వారు కావాలి అని, మనలను మనము సరిచేసుకుంటే బాగుంటుంది. వారు చక్కని సూచన చేశారు అందుకని వారిని అభినందిస్తున్నాను. ఆంజనేయశర్మగారు మాట్లాడుతూ లేబరు వ్యవహారము, ఆ ప్రాంతములో బస్ డిపోలు, హాస్పిటల్స్, డ్రింకింగ్ వాటరు విషయము చెప్పారు. ప్రయారిటీస్ ప్రకారము ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తుంది. లేబరు డిపార్టుమెంటును యింకా కొంత పటిష్టం చేయవలసిన అవసరముందని వారు సెలవిచ్చారు. దానిలో అభిప్రాయభేదము లేదు. ఉన్న మిషనరీని గేరప్ చేసే కార్యక్రమాలు చురుకుగా కొనసాగించడానికి అవకాశము వుంటుందా అనేది పరిశీలన చేసి వుత్తర్వులు ఇవ్వడం జరుగుతుంది. రామశర్మగారు మాట్లాడుతూ స్పెసిఫిక్‌గా కొన్ని కేసులు చెప్పారు, అంగడిపేట కేసు విషయం చెప్పారు, వాటిమీద పరిశీలన చేయడం జరుగుతుంది. వ్యాపారస్తులు డబుల్ ఎకౌంట్స్ మెంటేన్ చేస్తున్నారన్నారు. ప్రభుత్వానికి తెలియదని గాదు. చేసేవారు వున్నారు, చేయనివారు వున్నారు. డబుల్ ఎకౌంట్స్ చేసేవారిని చెక్ చేయాలని ప్రభుత్వము ప్రయత్నము చేస్తున్నది. సివిల్ సప్లయిస్ విషయము చెప్పారు, అది పరిశీలన చేయడం జరుగుతుంది.

2-20 p.m. అగ్రికల్చరల్ లేబర్ ఆర్గనైజుడుగాలేదు. సొసైటీ రిజిస్టరు అయినప్పటికి ఇతర సొసైటీలు మాదిరిగా పనిచేయడంలేదు అంటె అది వారిలోపంకాదు నాయకత్వం సరిగా లేదు. ఇంప్లిమెంటేషను మెషనరి స్ట్రెంగ్తెన్ చేయాలన్నారు. ఇందులో అభ్యంతరంలేదు. ఆసుపత్రులలో మందులకొరతగురించి చెప్పారు. యీ సంవత్సరం ఎక్కువగా కేటాయించాము. డైటుకు ఎక్కువగా కేటాయించారు. షెడ్యూల్డు ఏరియా ఉపన్యాసంలో చెప్పారు. జనార్దనరెడ్డిగారు ట్రయిబల్సుకు, ఫిషర్మన్కు ప్రత్యేకంగా కార్పొరేషను ఏర్పాటుచేయాలన్నారు. యీ సంవత్సరం ఏర్పాటుచేస్తారు. బాక్వర్డుక్లాసెస్ కార్పొరేషనుకూడా ఏర్పాటుచేసి కేటాయింపులు ఎక్కువగా చేస్తున్నారు. కళావతిగారు మందుల సప్లయిగురించి చెప్పారు. గత సంవత్సరం ఆరు వేలు ఉంటె యీ సంవత్సరం పన్నెండు వేలకు పెంచారు. వాటినీ ప్రోత్సహించాలన్నారు. ఒకరు ఖాది బోర్డు ఎత్తేయమన్నారు ఒకదానికొకటి విరుద్ధంగా ఉన్నాయి. లోపాలు ఉంటె సరిదిద్దుకోడానికి ప్రయత్నం చేసుకోవాలి. ఖాది కమీషను నుంచి గ్రాంట్సువస్తున్నాయి. ఖాదికే పని చేయడానికని బోర్డులేదు. ఆయిల్, సోప్, లెదరు, స్మాల్స్కేల్ ఇండస్ట్రీస్ ఉన్నాయి. ఖాదిబోర్డు ఒకటే కాదు.

శ్రీ సి జనార్దనరెడ్డి :- ఖాది 50 శాతం కొనాలి. పది శాతం కొంటామని జి వో ఉంది.

శ్రీ యన్. రామచంద్రారెడ్డి :— చివరలో చెప్పండి. ప్రభుత్వం ఖాదికి కొంత హాండ్లూముకు కొంత ఇలాగ ప్రోత్సహించాలి. తరువాత పబ్లిక్ సెక్టారులో ఎక్కు స్ట్రీము లయిను చేసి లాసెస్ తగ్గించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈశ్వరీబాయిగారు ఆసుపత్రులలో పేషెంట్సుపయిన శ్రద్ధ లేదు, పోలీసు రాఫిల్ టెంట్సు అంటగడుతున్నారన్నారు. కో-యార్సివ్ మెజర్సు తీసుకోవద్దు అని చెప్పడంజరిగింది. కామారెడ్డి జాగరి విషయం చెప్పారు. నేను కామారెడ్డి వెళ్లినప్పుడు యీ సమస్య పరిశీలించాము. కళావతిగారు నీటి కొరత విషయం చెప్పారు. డబ్బు లేదు నీరు కావాలంటె ఎలాగ ? డబ్బు ఇస్తే రిగ్సు వస్తాయి. తరువాత ఎయిర్ పొల్యూషన్, వాటర్ పొల్యూషన్ వాస్తవమే. లైఫ్ నెససిటికి ప్రాధాన్యత ఇస్తున్నాము. ఎసెన్షియల్ టీస్కు ఎక్కువగా ప్రాధాన్యత ఇవ్వాలి. మైనకాలనీ ఫెసిలిటీస్ లేవన్నారు. ఆ విషయం చూస్తాము. ఓంకారుగారు పొలిటికల్ మర్డర్స్ విషయం చెప్పారు. అయిదు కేసులు చెప్పారు. ముఖ్యమంత్రిగారికి వ్రాసుకున్నారు. అధికారులను శిక్షిస్తారు. ఫాక్షన్ ఉండవచ్చు ఇందులో పొలిటికల్ ఇంటర్ఫియరెన్సు ఉండరాదు. పై కేసు సంగతి నాకు తెలియదు. కాని చివరి కేసుకు విమలమ్మగారు వేరే వ్యాఖ్యానం చేశారు. తగిన చర్య తీసుకుంటాము. కుమారపల్లిలో లా అండ్ ఆర్డర్ విషయం వరంగల్ యస్.పి.కి వ్రాస్తాము. యూనివర్శిటి సిబ్బంది సమ్మె విషయం చెప్పారు. ఆ విషయాలు డిపార్టుమెంటు వారు చూస్తారు. హసన్గారు చెప్పారు. నేను జవాబు చెప్పలేను, లాబిస్, సి.ఐ.డి. వ్యవహారం కూడా స్పీకర్గారే చూస్తారు ఏమయినా ఉంటె. మునిసిపల్ కార్పొరేషను ఆధ్వర్యంజరి

బోర్డులు వేస్తారు. స్పెషల్ ఆఫీసరుకు వ్రాసి సమావేశం అయినప్పుడు తొందరగా పిలిచి చర్చించి చర్యలు తీసుకోవాలని చెపుతాము. కరప్షను గురించి చెప్పారు. ఇది తగ్గించడానికి చొక్కారావు గారు శ్రద్ధగా ఉన్నారు. ఎనీ బస్సు ఇబ్బందులు తొలగించడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఈ ఇన్‌ఫర్మేషను వారికి పంపించి చర్యలు తీసుకోమని చెబుతాను. సివిల్ సప్లయిస్‌లో లేడీ విషయం చెప్పారు. అవి చూస్తాము. హైకోర్టు ఆర్డరు అమలు చేయడానికి ప్రయత్నం చేస్తాము. వివరాలు నాకు తెలియదు. సూర్యనారాయణగారు ట్రాన్సుఫరు విషయం చెప్పారు. దానికి ఇందాక చెప్పాను. విద్యుచ్ఛక్తి సరఫరా విషయం చెప్పారు అగ్రికల్చరుకు ప్రాధాన్యం ఇవ్వాలని ఇండస్ట్రీస్‌కు, డొమెస్టిక్‌కు కొంత కట్ విధించాము 15 రోజుల టైమువరకు అగ్రికల్చరల్‌కు అంతగా అవసరంలేదు కాబట్టి ఇండస్ట్రీస్‌కు డొమెస్టిక్‌కు సప్లయి చేస్తాము. ఆర్.టి.సి.లో ఉండే అవకతవకలు చెప్పారు. దాని గురించి చెప్పాను. ధరలు పెరుగుదల విషయం రాణి సుందరమ్మాసిన్ గారు చెప్పారు బాంకు బ్రాంచి ఒకటి కావాలన్నారు. స్టేట్ బాంక్ ఆఫ్ ఇండియా వారికి వ్రాశాను స్టేట్ బాంక్ ఆఫ్ హైదరాబాదువారికి కూడా వ్రాశాము. వర్కు లోడును బట్టి అవసరమును బట్టి బాంకు ఓపెన్ చేయాలని వ్రాశాము. శ్రీమతి పగడాలమ్మగారు జూనియర్ కాలేజీస్ గురించి, హాస్పిటల్సు గురించి చెప్పారు. వీటిని ఆ ప్రయారిటీ బేసిస్‌మీద చూడడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. (2-30 p.m.) ఒరిస్సా ప్రాంతంనుంచి మన ప్రాంతంలోకి వెళ్లాలంటే మధ్యన ఒరిస్సా ప్రాంతంనుంచి పాస్ కావలసిన అవసరం ఉంటుందనే విషయం ప్రభుత్వానికి తెలుసు. దానికి కొన్ని ఇబ్బందులు ఉన్నమాటవాస్తవం. అది చూడడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. శ్రీ రంగదాసుగారు ఫెయిర్ ప్రయిసు షాప్సు గురించి చెప్పారు. ఫెయిర్ ప్రయిసుషాప్సు ఇదివరకే ఉన్నాయి. వాటికి కోటా హెచ్చించడం జరుగుతుంది ఎఫ్.సి.ఐ ఓవర్ హెడ్ ఛార్జెస్ గురించి ఇదివరకు మనం ఎన్నోసార్లు చర్చించాము. రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రయత్నము చేస్తూనే ఉన్నది. గత సమావేశంలో రాష్ట్రం ఫుడ్ కార్పొరేషను పెట్టుకుంటే బాగుంటుందని చెప్పారు. దానివల్ల వచ్చే ఇబ్బందులను గత సెషన్‌లో చెప్పాను. దానిలో కూడా నష్టాలు, బ్లాక్‌మార్కెట్ ఉన్నాయి. మనం కొత్త సంస్థను సృష్టించి ఇవన్నీ చేయడం మంచిది కాదు. ఉన్న ఎఫ్. సి. ఐలో ఉన్నటువంటి ఇబ్బందులను తొలగించడానికి ప్రయత్నం చేయడం జరుగుతుంది. డైరక్టర్ ఆఫ్ సివిల్ సప్లయిస్ ఎఫ్. సి. ఐ. వారితో సంప్రదించి లోపాలన్నీ సరిదిద్దడానికి ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. శ్రీశైలం నీరు హైదరాబాదు సిటీకి తరలించాలని చెప్పారు. బాగానే ఉంది. కాని దీనికి కేటాయింపు ఎప్పుడు జరుగుతుందో నేను చెప్పలేను. దానికి చాలా డబ్బు ఖర్చు అవుతుంది. వరహాబాదులో కాఫీ, తేయాకు వీటన్నింటిని డెవలప్ చేయాలని అన్నారు. సూచన బాగానే ఉంది. కాఫీ బోర్డు అధ్యక్షులు విశాఖపట్టణం ప్రాంతాన్ని చూసి వెళ్లారు. చూసి చాలా సంతృప్తి చెందారు. ఈ ప్రాంతానికి కూడా వచ్చి పరిశీలన చేయాలని ఆహ్వానిస్తే బాగుంటుంది. వారు వచ్చి హైట్, క్లయిమేటు కండిషన్సు సరిపోతాయా లేదా అని పరిశీలన చేయడంలో అభ్యంతరం లేదు.

శ్రీ [illegible]:— ఆయా విద్యుత్ కేంద్రం సంగతి చెప్పలేదు.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:— అది చూడడం జరుగుతుంది. కృష్ణా వాటర్ [illegible] ద్వారా ప్రాజెక్టుకు ఇచ్చినట్టు గౌరవసభ్యులకు [illegible] క్లారిఫికేషన్సు రాష్ట్ర ప్రభుత్వం వ్రాసి పంపించింది. ఆ [illegible] స్థిరమైన నిర్ణయాలు తీసుకొనడానికి అవకాశం ఉంటుంది. [illegible] రాయింపులు తక్కువగా ఉన్నాయని అన్నారు [illegible] సంవత్సరం 96 లక్షలు హెచ్చుగా ఉందనే [illegible] గారి దృష్టికి తీసుకొని వస్తున్నాను. శ్రీ అనంత వెంకటరెడ్డిగారు [illegible] మంచినీటి సరఫరా గురించి చెప్పారు. దీనిని [illegible] ప్రకారంగా [illegible] తీసుకోవలసింది చూడడం జరుగుతుంది. [illegible] ఎఫెక్టెడ్ ఏరియా గనుక ఇది సానుభూతితో పరిశీలన చేయడం జరుగుతుంది. శ్రీ [illegible]గారు హాస్టళ్ళు గ్రాంట్సు పెంచాలని సెలవిచ్చారు. వాటికి [illegible] కొంచెము హెచ్చు చేయడం జరిగింది. దీనిని పరిశీలన చేయడంలో [illegible] లేదని మనవి చేస్తున్నాను. ట్రయిబల్సు, నాన్ ట్రయిబలు విషయం ఇదివరకే మనవి చేసాను. శ్రీ రామారావుగారు హాస్టల్సు విషయం గురించి చెప్పారు. గుంటూరు జిల్లా హాస్పిటల్సులో కొన్ని పరికరాలు కావాలని చెప్పారు. [illegible] మునిసిపాలిటీ స్కూల్సు గురించి చెప్పారు. వీటన్నింటి విషయం పరిశీలన చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. శ్రీ దామోదరరావు గారు సిమెంటు, సీలు పంపకం గురించి చెప్పడం జరిగింది. ట్రీ టాక్సు రెన్‌హాన్సు మెంటు విషయం వారు చెప్పారు. వీటిని పరిశీలన చేయడం జరుగుతుంది. ఒక టీచర్ విషయం చెప్పారు. అది కూడా పరిశీలన చేయడం జరుగుతుంది. శ్రీకృష్ణ గారు ధరల పెరుగుదలను గురించి చెప్పారు. దానిని గురించి ఇదివరకే మనవి చేసాను. ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వంతన యొక్క రెస్పాన్సిబిలిటీని షర్కు చేయడం లేదు. ఆ బాధ్యత స్వీకరిస్తుంది. బాధ్యత లేదని నేను మనవి చేయలేదు. ప్రొక్యూర్ మెంటు విషయమే కాకుండా అన్ని విషయాలు ఆ విధంగా చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. రైసు హోల్‌సేల్ ట్రేడ్ తీసుకోవాలని వారు చెప్పడం జరిగింది కేంద్ర ప్రభుత్వం దీనిని పరిశీలన చేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఒక నిర్ణయం తీసుకొనడానికి హెచ్చుగా అవకాశం లేదని గౌరవసభ్యులకు తెలిసిన విషయమే. ఆల్ ఇండియా పాటరన్ ప్రకారంగా చేస్తున్న నిర్ణయాలు ఇవి. దీనిని కేవలం ఈ రాష్ట్రంలోనే హోల్‌సేల్ ట్రేడ్‌గా తీసుకొనడానికి అవకాశం లేదని గౌరవ సభ్యులకు తెలుసు.

శ్రీ వి. శ్రీకృష్ణ:— అస్సాం, కేరళ రాష్ట్రాలు చేసినవి కదా.

శ్రీ ఎన్. రామచంద్రా రెడ్డి:— పత్రికలలో అందరం చూస్తున్నాము. ఇదివరకు గోధుమలు తీసుకున్నప్పుడు దాని ఇబ్బందులు మనం చూసాము. కొత్త కార్యక్రమం మొదలుపెట్టి అందులో ఇబ్బందులు ఉన్నాయి విఫలం ఆయినాము అని

అనుకొనే కంటె ప్రొక్యూర్‌మెంటును ఇంకా ఎక్కువ చేయండి అంటే బాగుంటుంది. అందుచేత ఉండే పరిస్థితిని అనుసరించి ప్రొక్యూర్‌మెంటు టార్గెట్సు వచ్చే సంవత్సరం ఇంకా ఎక్కువ హెచ్చు చేసి ఎక్కడైతే పార్షియల్ రేషనింగు అవసర ముంటుందో ఆ ప్రదేశాలలో పెట్టడానికి ప్రయత్నం చేస్తాము. కొన్ని గ్రామాలలో ఆ షాపు పెడితే కొనేవారు కూడా లేరు.

శ్రీ వి. శ్రీకృష్ణ:— అక్కడ తినడానికి పనికి రాని బియ్యం ఉండటంవల్ల అలా జరుగుతున్నది.

శ్రీ ఎన్. రామచంద్రా రెడ్డి:— 80 లక్షల టన్నుల ప్రొడక్షను ఉన్నదని మనం అనుకొంటున్నాము. అందులో 6 లక్షల టన్నులు మనం ప్రొక్యూర్ చేస్తున్నప్పుడు మిగతా 74 లక్షల టన్నులు ఏమైనాయనే విషయం మనం ఆలోచించాలి. అవి మిగతా పాపులేషనుకు ఉపయోగపడతాయని ఆలోచించాలి.

శ్రీ వి. శ్రీకృష్ణ:— కిలో 2 రు. లకు ఉపయోగ పడుతున్నాయి.

శ్రీ ఎన్ రామచంద్రా రెడ్డి:— మిల్లర్సు లెవీ జస్టిపై చేస్తూనే ఉన్నామండి. 2.40 p.m.
ఎందుకంటే మరి తక్కువ ధరకు అమ్మాలంటే తక్కువకు ప్రొక్యూర్ చేయాలి. కొనుగోలు శక్తి తక్కువగా ఉన్నవాళ్లు ఫెయిర్ ప్రయిస్ షాపులో తెచ్చుకొంటారు, కొనుగోలు శక్తి హెచ్చుగా ఉన్నవాళ్లు ఓపన్ మార్కెట్‌లో కొనుక్కొంటారు అనే విధానము పైన తక్కువ ధరకు అమ్మాలి గనుక తక్కువతో ప్రొక్యూర్ చేయాలన్నప్పుడు మిల్లర్సు లెవీకి తక్కువగా ఇచ్చి ఆవిధంగా జస్టిపై చేయవలసిన పరిస్థితి ఉన్నది. మిగతా మినిమం వేజస్ ఇవన్నీ కూడ వారు చెప్పడం జరిగింది. దానికి సమాధానము ఎన్‌ఫోర్స్‌మెంట్ మిషనరీని స్ట్రెంగ్‌దన్ చేయవలసిన అవసరం పెరుగుతుంది. ఇంకా ఏమైనా సమస్యలు దీంట్లో మిగిలిపోయిఉంటే వాటిని గురించి గౌరవ సభ్యులు వ్రాయవచ్చు. నా దగ్గర ఆ డిటెయిల్సు ఉన్నాయి, వాటన్నిటికి సమాధానము ఇవ్వడంలో నాకేమీ అభ్యంతరం ఏమీ లేదు. కాని వారు అవి పిన్ పాయింట్‌చేసి వ్రాసి ఇచ్చినప్పుడు, దానికి సమాధానము వ్రాయడానికి అవకాశము ఉంటుంది. కనుక దీనిని ఏకగ్రీవంగా ఆమోదించవలసిందిగా మనవి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ సి.వి.కె. రావు:— ఇప్పుడు మన ప్యూన్సు కొంతమందికి సెలెక్షన్స్ గ్రేడ్ క్రింద గవర్నమెంటు ఆర్డరు ఇచ్చిందండి. ఆ సెలెక్షన్ గ్రేడు జీతాలు ఇవ్వాలని హైకోర్టు కూడ తీర్పు ఇచ్చింది. ఆ తీర్పును అమలుపెట్టమని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రామచంద్రా రెడ్డి:— దానికి అపీలు చేయకపోతే ఏమీ ఇబ్బంది లేదండి.

శ్రీ సి.వి.కె. రావు:— దానిని ఇంప్లిమెంట్ చేయమనండి.

Mr. Speaker :—The question is:

That the Andhra Pradesh Appropriation (No. 2) Bill, 1974 be taken into consideration.

The motion was adopted.

Mr. Speaker .—The question is:

"Clause 2, Schedule, Clause 1, enacting formula and long title of the Andhra Pradesh Appropration (No. 2) Bill, 1974, do form part of the Bill".

The motion was adopted.

Clause 2. Sche-ule Clause 1, Enacting Formula and long title were added to the Bill.

Sri N. Ramachandra Reddi:—I beg to move:

"That the Andhra Pradesh Appropriation (No. 2) Bill, 1974 be passed."

Mr. Speaker :—Motion moved.

(Pause)

Mr. Speaker :—The question is :

"That the Andhra Pradesh Appropriation (No. 2) Bill, 1974 be passed."

The motion was adopted.

Mr. Speaker :—The question is:

"That the Andhra Pradesh Appropriation (No. 3) Bill, 1974 be taken into consideration."

The motion was adopted.

Mr. Speaker :—The question is:

"Clause 2, Schedule, Clause 1, enacting formula and long title of the Andhra Pradesh Appropriation (No. 3) Bill, 1974 do stand part of the Bill."

The motion was adopted.

Clause 2, Schedule ,Clause 1, Enacting Formula and long title were added to the Bill".

Sri N. Ramachandra Reddy :—I beg to move:

"That the Andhra Pradesh Appropration (No. 3) Bill, 1974 be passed."

Mr. Speaker :—Motion moved.

(Pause)

Mr. Speaker :—The question is:

"That the Andhra Pradesh Appropriation (No. 3) Bill, 1974 be passed."

The motion was adopted.

Mr. Speaker :—Now the House stands adjourned to meet again at 8-30 A.M. on 28th March, 1974.

## APPENDIX.

*In pursuance of the assurance given by me on the Floor of the House on 20-3-1974 in connection with the L.A.Q. N.o. 3265, a statement showing the number of Fair Price shops and allotement of rice (in tonnes) during January '74 to April '74 is placed on the Table of the House.*

| S. No. | District. | No. of F.P. Shops. | | | January, '74 | | | February, '74 | | | March, '74 | | | April, '74 | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | as on 10-12-73 | as on 25-1-74 | as on 20-3-74 | Coarse. | Fine. | Total. | Coarse. | Fine. | Total. | Corase. | Fine | Total | Coarse. | Fine. | Total. |
| 1. | Adilabad .. | 629 | 627 | 627 | 200 | — | 200 | 200 | — | 200 | 200 | 200 | 400 | 300 | 300 | 600 |
| 2. | Hyderabad City | 666 | 608 | 608 | 3400 | 3400 | 6800 | 3400 | 4200 | 7600 | 3400 | 3400 | 6800 | 3600 | 3600 | 7200 |
| 3. | Hyderabad Rural | 473 | 473 | 473 | 200 | 100 | 300 | 100 | — | 100 | 100 | — | 100 | 200 | — | 200 |
| 3. | Karimnagar .. | 455 | 455 | 455 | 200 | — | 200 | 100 | — | 100 | 100 | — | 100 | 100 | 100 | 200 |
| 4. | Khammam .. | 426 | 364 | 401 | 200 | — | 200 | 100 | — | 100 | 100 | — | 100 | 100 | 100 | 200 |
| 5. | Mahabubnagar | 642 | 757 | 757 | 200 | 100 | 300 | 200 | — | 300 | 200 | 100 | 300 | 200 | 200 | 400 |
| 6. | Medak .. | 626 | 666 | 666 | 100 | 100 | 200 | 200 | — | 200 | 100 | — | 100 | 200 | 100 | 300 |
| 7. | Nizamabad .. | 538 | 592 | 592 | 100 | 100 | 200 | 100 | 100 | 100 | 100 | — | 100 | 100 | 100 | 200 |
| 8. | Nalgonda .. | 839 | 860 | 867 | 200 | — | 200 | 100 | — | 100 | 100 | — | 100 | 100 | 100 | 200 |
| 9. | Warangal .. | 472 | 477 | 477 | 100 | 100 | 200 | 100 | | 200 | 100 | 100 | 200 | 200 | 200 | 200 |
| 10. | Anantapur .. | 623 | 623 | 623 | 300 | 300 | 600 | 100 | 100 | 200 | 200 | 200 | 400 | 300 | 100 | 400 |
| 11. | Chittoor .. | 423 | 423 | 423 | 200 | — | 200 | 100 | 100 | — | 100 | — | 100 | 200 | 100 | 300 |
| 12. | Cuddapah .. | 618 | 704 | 827 | 200 | — | 200 | 100 | | 100 | 200 | 100 | 300 | 200 | 100 | 300 |
| 13. | Kurnool .. | 466 | 267 | 204 | 200 | — | 200 | — | — | — | 100 | — | 100 | 200 | 100 | 300 |
| 14. | East Godavari .. | 521 | 521 | 521 | 100 | — | 100 | 100 | — | 100 | 100 | — | 100 | 100 | 100 | 300 |
| 15. | Guntur .. | 373 | 634 | 653 | 100 | — | 100 | 100 | — | 100 | 100 | — | 100 | 100 | 100 | 200 |
| 16. | Krishna .. | 388 | 465 | 465 | 200 | — | 200 | 100 | — | 100 | 100 | — | 100 | 600 | 100 | 700 |
| 17. | Nellore .. | 646 | 156 | 402 | 200 | — | 200 | 100 | — | 100 | 100 | — | 100 | — | 100 | 100 |
| 18. | Prakasam .. | 551 | 551 | 865 | 100 | 100 | 200 | 100 | — | 100 | 100 | — | 100 | 200 | 200 | 400 |
| 19. | Srikakulam .. | 616 | 2152 | 2152 | 300 | — | 300 | 400 | — | 400 | 400 | 200 | 600 | 400 | 300 | 700 |
| 20. | Visakhapatnam | 406 | 470 | 955 | 1200 | 1300 | 2500 | 1200 | 1300 | 2500 | 1700 | 1500 | 3200 | 1700 | 1600 | 3300 |
| 21. | West Godavari | 439 | 510 | — | 100 | — | 100 | 100 | — | 100 | 100 | — | 100 | 100 | — | 100 |
| | Total : .. | 11836 | 13362 | 14016 | 8100 | 5600 | 13700 | 7100 | 5800 | 12900 | 7800 | 5800 | 13600 | 9200 | 7700 | 16900 |

Sd. J. VENGALA RAO,
*Chief Minister.*